

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 18+20 వెల: ₹ 5.00

సంపుటి: 10
సంచిక: 144

సోమవారం 14-8-2017



భారత్ జోరు...
లంక తొలి ఇన్నింగ్స్‌లో 135 ఆలౌట్.. ఫాలోఆన్‌లో 19/1 – స్పోర్ట్స్‌లో



బోల్ట్‌కు నిరాశ
కెరీర్ చివరి రేసులో గాయంతో ట్రాక్‌పై కూలబడ్డ జమైకా దిగ్గజం – స్పోర్ట్స్‌లో

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



వెయ్యి 'లైక్'లు పడితే..
లక్ష లోన్!

లైక్‌లతో నడిచొచ్చే పర్సనల్ లోన్

■ లైక్‌లు పడితే రుణమిస్తారా.. అని ఆశ్చర్యపోకండి! మీరు చదివింది అక్షరాలా నిజమే. లైక్‌లు వెయ్యికి మించితే వ్యక్తిగత రుణమిచ్చేందుకు రెడీ అంటున్నాయి కొన్ని ప్రైవేటు ఆర్థిక సంస్థలు. అయితే ఈ లోన్ మీ దరికి చేరాలంటే షరామామూలుగా కొన్ని షరతులు మాత్రం వర్తిస్తాయి. రుణం పొందేందుకు చేయాల్సిందల్లా www.doright.in వెబ్‌సైట్‌లో మీ యథార్థ గాథకు అక్షరరూపం ఇవ్వడం లేదా మీ పరిస్థితిని వివరిస్తూ వీడియోను పోస్ట్ చేయడమే! మీ గాథకు ఆ వెబ్‌సైట్‌లో వెయ్యి కంటే ఎక్కువ లైకులు వస్తే రూ. లక్ష రుణం అందిస్తోంది టాటా క్యాపిటల్ సంస్థ. ఆ కథేంటో మీరే చూడండి..

2 లో

ఎంత రుణమిస్తారు..
25,000 - 1,00,000

వడ్డీ	ఏ వయసు వారికి..
3%	21-60



బండి ధర.. 9 లక్షలు
ట్రాఫిక్ ఫైన్.. 8 లక్షలు

నగర రోడ్లపై యథేచ్ఛగా ఉల్లంఘనలు

- అవన్నీ కమర్షియల్ వాహనాలే..
- ఫైన్ కట్టేసి మళ్లీ ఎప్పట్లాగే తిరుగుతున్న వాహనదారులు
- పెనాల్టీ పాయింట్స్ విధానంతో ఇక ఇలాంటి వారికి చెక్: అధికారులు

సాక్షి, హైదరాబాద్

అదో డీసీఎం.. ఆ బండి ధర దాదాపు రూ.9 లక్షలు.. కానీ గత మూడేళ్లలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు ఆ వాహనానికి పడిన జరిమానా ఎంతో తెలుసా? ఏకంగా రూ.7,64,220. అదో ఆటో.. ఖరీదు రూ.4 లక్షల దాకా ఉంటుంది.. కానీ ట్రాఫిక్ నిబంధనలు పట్టించుకోనందుకు కట్టిన ఫైన్ ఎంతో తెలుసా? రూ.5.73 లక్షలు! హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడి జరిమానా చెల్లించిన 'టాప్ టెన్' వాహనాల జాబితాను అధికారులు రూపొందించారు. అందులో ఇలాంటి

మిగతా 2వ పేజీలో ▶


గత మూడేళ్లలో 'టాప్-10' వాహనాలు కట్టిన జరిమానా
59,80,000

గత మూడేళ్లలో 'టాప్-10' టూవీలర్స్‌కు జారీచేసిన చలాన్లు	వీటిలో హెల్మెట్ ధరించనందుకు ఓ ద్విచక్ర వాహనదారుడికి జారీ అయిన చలాన్లు
650	97

హైదరాబాద్ ఐఐఐటీ గ్రాడ్యుయేట్లకు బంపర్ ఆఫర్


రూ. 13 లక్షల నుంచి రూ. 18 లక్షల జీతాలు

హైదరాబాద్/కోల్‌కతా: హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐఐఐటీ)కి చెందిన బీటెక్ గ్రాడ్యుయేట్లకు క్యాంపస్ సెలక్షన్స్‌లో బంపర్ ఆఫర్లు లభించాయి. వివిధ కంపెనీలు వీరిని ఏడాదికి రూ. 13.4 లక్షల నుంచి రూ. 18.8 లక్షల జీతానికి నియమించుకున్నాయి. ఐటీలో



మాస్టర్ ప్రోగ్రామ్స్ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రముఖ కంపెనీల్లో రూ. 14 లక్షల నుంచి రూ. 17.7 లక్షల వార్షిక జీతాలున్న ఉద్యోగాలు లభించాయి. 'మా విద్యార్థులు మళ్లీ వందశాతం ప్లేస్‌మెంట్ సాధించారు. నియామకాల కోసం తాజాగా మొత్తం 116 కంపెనీలు రిజిస్టర్ చేసుకున్నాయి. విద్యార్థులందరికీ కొలువులు దక్కాయి. మా విద్యార్థులకు సాంకేతిక, పారిశ్రామిక రంగాల నుంచి

మిగతా 2వ పేజీలో ▶



కాలేజీల నిర్వాకం...
స్కాలర్‌షిప్‌లకు గండం

రాష్ట్రంలోని మొత్తం కాలేజీలు	'ఈ-పాస్'లో రిజిస్ట్రేషన్ చేసుకున్నవి	వర్సిటీలు, బోర్డులు ధ్రువీకరించినవి	'ఈ-పాస్'లో రిజిస్ట్రేషన్ చేసుకోనివి
7,010	4,462	2,873	2,548

మరో 15 రోజుల్లో ముగియనున్న దరఖాస్తుల గడువు

- ఇప్పటికీ ఈ-పాస్‌లో నమోదు చేసుకోని వేల కాలేజీలు
- లక్షల మంది ఫీజులు, ఉపకార వేతనాలకు దూరమయ్యే ప్రమాదం
- గతేడాది 13.67 లక్షల దరఖాస్తులు.. ఈ సారి వచ్చినవి 4.37 లక్షలే

సాక్షి, హైదరాబాద్

కాలేజీల నిర్లక్ష్యంతో లక్షలాది మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి దూరమయ్యే ప్రమాదం నెలకొంది. ఈ-పాస్ వెబ్‌సైట్‌లో ఇప్పటికీ వేల సంఖ్యలో కాలేజీలు నమోదు చేసుకోకపోవడంతో అందులో చదివేవారంతా దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. ప్రస్తుతం ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి సంబంధించి దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నెల 30తో దరఖాస్తు గడువు ముగియనుంది. కానీ ఇప్పటికీ 2,548 కాలేజీలు ఈ-పాస్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోలేదు. దీంతో ఆయా కాలేజీలకు చెందిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోలేని

మిగతా 2వ పేజీలో ▶

రాష్ట్రంలో 4 రోజులు వర్షాలు

నేడు, రేపు మోస్తరు.. తర్వాత రెండ్రోజులు భారీ వర్షాలు

- ఇప్పటివరకు 16 శాతం లోటు వర్షపాతం

6 లో



బస్సులో చిక్కుకున్న ప్రయాణికురాలిని బయటకు తీస్తున్న దృశ్యం

46 మంది దుర్మరణం

కొండచరియలు విరిగిపడి లోయలో పడిపోయిన బస్సులు

హిమాచల్‌ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

జీపులో వెళ్తున్న నల్లగొండ జిల్లాకు చెందిన కొండల్‌రెడ్డి, యాదాద్రి జిల్లాకు చెందిన రాజిరెడ్డి కూడా మృతి

మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం ప్రకటించిన హిమాచల్ ప్రభుత్వం

సంతాపం ప్రకటించిన ప్రధాని మోదీ

18 లో



ముగ్గురు హిజ్బుల్ ఉగ్రవాదుల హతం

■ దక్షిణ కశ్మీర్‌లోని షోపియాన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కశ్మీర్ హిజ్బుల్ వ్యవహారాల చీఫ్ కమాండర్ యాసిన్ ఇట్టూ అలియాస్ గజ్‌నవీతో సహా ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి.

- వివరాలు 11లో



శ్వేతజాతీయుల నిరసనలో హింస

- అమెరికాలోని చార్లట్స్‌విల్‌లో ఘటన
- గుంపులోకి కారు దూసుకురావడంతో ఒకరి మృతి
- సమీపంలో పోలీసు హెలికాప్టర్ కూలి ఇద్దరి దుర్మరణం

- వివరాలు 11లో

✦ వైఎస్ జగన్ కృష్ణాష్టమి శుభాకాంక్షలు



సాక్షి, హైదరాబాద్: శ్రీకృష్ణాష్టమి పండుగను పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉభయ రాష్ట్రాల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ అత్యంత ఉత్సాహంగా జరుపుకునే ఈ పండుగ ధర్మానికి స్ఫూర్తిగా నిలుస్తుందని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

✦ ఎస్సీ వర్గీకరణ బిల్లు వద్దు

కేంద్ర మంత్రి అఠావలేను కోరిన మాలమహానాడు

సాక్షి, న్యూఢిల్లీ: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టవద్దని కేంద్ర మంత్రి రాందాస్ అఠావలేను మాలమహానాడు నేతలు కోరారు. ఆదివారం అఠావలేను ఢిల్లీలో కలుసుకున్న ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య తదితరులు ఈ మేరకు వినతిపత్రాన్ని సమర్పించారు. వర్గీకరణపై అన్ని రాష్ట్రాల అభిప్రాయాలు తీసుకోవాల్సి ఉందని, ఇది ఇప్పట్లో తేలే అంశం కాదని ఆయన తమతో చెప్పారని చెన్నయ్య తెలిపారు.

వర్గీకరణను అడ్డుకోండి: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అడ్డుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఎంపీ రవీంద్రబాబును తెలంగాణ మాలమహానాడు నేతలు కోరారు. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు పసుల రాంమూర్తి తదితరులు ఆదివారం ఆయనను కలసి వినతిపత్రాన్ని సమర్పించారు.



✦ ఢిల్లీకి చేరిన 'త్రివర్ణ పతాక జైత్రయాత్ర'

సాక్షి, న్యూఢిల్లీ: ప్రజల్లో జాతీయ భావాన్ని పెంపొందించేందుకు, జాతీయ సమైక్యతను కాపాడేందుకు ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఈ నెల 10న జార్ఖండ్‌లో ప్రారంభించిన జర్నలిస్టుల 'త్రివర్ణ పతాక జైత్రయాత్ర' ఆదివారం ఢిల్లీకి చేరింది. ఢిల్లీలోని అమర్‌జవాన్ల జ్యోతి (ఇండియా గేట్) వద్దకు చేరుకున్న ఈ యాత్రకు ఐఎఫ్‌డబ్ల్యూజే అధ్యక్షుడు కె.విక్రమ్‌రావు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జర్నలిస్టులు ఘనస్వాగతం పలికారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు పి.ఆనందం తదితరులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్ర ఢిల్లీ నుంచి కత్రాలోని శ్రీ వైష్ణవిమాత దేవాలయం చేరుకొని అక్కడి నుంచి శ్రీనగర్‌లోని లాల్‌చౌక్ చేరుకోనుంది.



నాంపల్లి హజ్‌హౌస్ వద్ద హజ్‌యాత్రను ప్రారంభించిన దృశ్యం

✦ రాష్ట్రం కోసం ప్రార్థించండి

హజ్ యాత్రను ప్రారంభించిన మహమూద్ అలీ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని.. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ దేవుడిని వేడుకోవాలని ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ హజ్ యాత్రికులను కోరారు. అదివారం రాత్రి 11.30 గంటలకు రాష్ట్ర హజ్ కమిటీ ఆధ్వర్యంలో 452 మంది యాత్రికుల మొదటి బ్యాచ్‌కు జెండా ఊపి హజ్ యాత్ర–2017ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది హజ్ క్యాంప్ నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలోని నాలుగు జిల్లాల నుంచి దాదాపు 7వేల మంది హజ్ యాత్రికులు హజ్ యాత్రకు వెళ్లనున్నారన్నారు. హజ్ కమిటీ యాత్రికులకు అన్ని రకాల వసతులు కల్పించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందన్నారు. రుబాత్‌లో రాష్ట్రం నుంచి వెళ్లే 1,270 మంది యాత్రికులకు ఉచిత వసతి కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి సయ్యద్ ఉమర్ జలీల్, హజ్ కమిటీ ప్రత్యేక అధికారి ఎస్‌ఎ.షుకూర్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ ఐఐటీ గ్రాడ్యుయేట్లకు బంపర్ ఆఫర్

▶ మొదటి పేజీ తరువాయి

మంచి డిమాండ్ ఉంది' అని ఐఐటీ ఆదివారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ సంస్థ 16వ స్నాతకోత్సవం శనివారం జరగ్గా, 473 మంది విద్యార్థులు పట్టాలు పుచ్చుకున్నారు. వీరిలో రికార్డు స్థాయిలో 16 మంది పీహెచ్‌డీలతోపాటు 84 మంది పరిశోధక విద్యార్థులు ఉన్నారు. సంస్థ పాలకమండలి చైర్మన్ ప్రొఫెసర్ రాజ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ సీఈఓ జీవీ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఖరగ్‌పూర్ ఐఐటీలో 118 ప్రీప్లేస్‌మెంట్ ఆఫర్లు

ఖరగ్‌పూర్ ఐఐటీలోని కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ తదితర విభాగాలకు చెందిన ఇంటర్న్‌షిప్ విద్యార్థులకు వందకుపైగా ప్రీప్లేస్‌మెంట్ ఆఫర్లు(పీపీఓ) లభించాయి. ఈ సెమిస్టర్ మొదట్లో ప్రముఖ కంపెనీల నుంచి 118 పీపీఓ ఆఫర్లు లభించాయి. ఈ నెల 11 నాటికి మైక్రోసాఫ్ట్, విప్రో అత్యధికంగా 14, క్వాల్‌కామ్ 13, శామ్‌సంగ్ 12, టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్ 11 ఆఫర్లు ప్రకటించాయని ఐఐటీ కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఇన్‌చార్జి ప్రొఫెసర్ దేబాశిష్ దేబ్ చెప్పారు.

వావ్ ఫ్యాక్టర్



యు.కె.లోని గ్రీన్‌విచ్ ప్రాంతంలో కొత్తగా అందుబాటులోకి వచ్చిన 'కార్గోపాడ్'

వస్తుంది.. ఇస్తుంది.. వెళుతుంది..

సరుకులైపోతే ఇంట్లోంచి కదలకుండానే ఆన్‌లైన్ ద్వారా ఆర్డర్ చేయడం నగరజీవులకు అలవాటైన విషయమే. కానీ ఎవరో ఒకరు వీటిని కొట్టునుంచి మోసుకొచ్చి మనకు ఇవ్వాల్సి ఉంటుంది. ఇకపై ఆ బాధా ఉండదు. ఎందుకంటారా? ఫొటో చూడండి. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని గ్రీన్‌విచ్ ప్రాంతంలో ఇప్పుడిప్పుడే అందుబాటులోకి వస్తున్న కొత్త సర్వీస్ ఇది. దీని పేరు కార్గోపాడ్. ఆక్స్‌బోటికా అనే సంస్థ అభివృద్ధి చేసిన స్వతంత్ర (డ్రైవర్ అవసరం లేని) రవాణా వ్యవస్థ ప్రస్తుతం ఒకాడో అనే సూపర్‌మార్కెట్‌కు అనుబంధంగా పనిచేస్తోంది. పూర్తిగా విద్యుత్తుతోనే నడిచే ఈ వాహనంలో ఇంటెల్ ఐకోర్ –7 మైక్రోప్రాసెసర్ ఆధారంగా పనిచేసే కంప్యూటర్ వ్యవస్థ ఉంటుంది. వాహనం చుట్టూ రకరకాల సెన్సర్లు, కెమెరాలు అమర్చారు. వీటి ఆధారంగా ఈ వాహనం తన పరిసరాలను గమనిస్తూ ముందుకు సాగుతుందన్నమాట. మనకు కావాల్సిన సరుకులను స్టోర్ వెబ్‌సైట్‌పై ఆర్డరిచ్చిన వెంటనే కార్గోపాడ్ తన పని మొదలుపెడుతుంది. ఇచ్చిన ఆర్డర్ తాలూకూ అడ్రస్‌ను బట్టి వాహనంలో ఖాళీని కేటాయిస్తుంది. స్టోర్ సిబ్బంది సరుకులతో రాగానే ఆ ఖాళీ తాలూకూ తలుపు తెరుచుకుంటుంది. ఆ వెంటనే సరుకులతో అడ్రస్‌కు బయలుదేరుతుంది. అడ్రస్‌ను చేరుకోగానే ముందుగానే నిర్ధారించుకున్న కోడ్ ఆధారంగా బాక్స్ తలుపు తెరుస్తుంది. ఆర్డర్ చేసిన వాళ్లు సరుకులు తీసేసుకుంటారు. కార్గోపాడ్ పని అయిపోతుంది. స్టోర్‌కు తిరిగి వెళ్లిపోతుందన్నమాట. ప్రస్తుతం ఈ స్వతంత్ర వాహనం పనితీరును పరీక్షిస్తున్న నేపథ్యంలో ముందు జాగ్రత్తగా ఒక డ్రైవర్‌ను అందుబాటులో ఉంచుతున్నారు. అంతేకాకుండా అనుకోని పరిస్థితులు ఎదురైతే వాహనాన్ని నియంత్రించేందుకు ఒక స్టీరింగ్ వీల్, బ్రేకులు కూడా ఉన్నాయి.

- సాక్షి నాలెడ్జ్ సెంటర్

వెయ్యి 'లైక్'లు పడితే లక్ష లోన్..!



లైక్‌లతో నడిచొచ్చే పర్సనల్ లోన్ • 'సలాం లోన్స్'పేరిట వినూత్న సదుపాయానికి శ్రీకారం చుట్టిన టాటా క్యాపిటల్

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్‌కు చెందిన ధనలక్ష్మి భాయ్ వృత్తిరీత్యా టైలర్. భర్త చనిపోవడంతో కుమారుడితో కలిసి జీవిస్తోంది. అతడికి కూడా ఉద్యోగం లేకపోవడంతో బతుకు భారమైంది. తెలిసిన వారి సాయంతో తన దుర్భర పరిస్థితికి అక్షర రూపమిస్తూ టాటా క్యాపిటల్ వెబ్‌సైట్‌లో ఆమె ఇటీవల ఓ పోస్టు చేసింది. దాన్ని పరిశీలించిన నిర్వాహకులు ఆ పోస్టును తమ సైట్‌లోని 'సలామ్ స్టోరీస్' పేజీలో పెట్టారు. ఆమె యథార్థ గాథకు వెయ్యి మంది చలించారు. లైక్‌లు(సలామ్) కొట్టారు. ఈ లైకులు చూసి టాటా క్యాపిటల్ సంస్థ.. టైలరింగ్ దుకాణం పెట్టుకునేందుకు ధనలక్ష్మికి రూ.లక్ష రుణం మంజూరు చేసింది. ఈ రుణాలకు సదరు సంస్థ 'సలామ్ లోన్స్'అని నామకరణం చేయడం విశేషం. ఈ ఏడాది ఆగస్టులో ఈ వినూత్న రుణ సదుపాయానికి శ్రీకారం చుట్టినట్లు ఆ సంస్థ నిర్వాహకులు తెలిపారు. నిరుపేదలు, చేతివృత్తిదారులు, ప్రైవేటు వడ్డీ వ్యాపారుల చేతిలో చితికిపోతున్న బాధితులకు అండగా నిలిచేందుకే సామాజిక బాధ్యతలో భాగంగా ఇలాంటి వినూత్న రుణ ప్రక్రియను ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

◗ ఇదే బాటలో మరిన్ని సంస్థలు?

ఇటీవలి కాలంలో వ్యక్తిగత, వాహన, గృహ రుణాల జారీలో ప్రైవేటు ఆర్థిక సంస్థలు, ప్రైవేటు బ్యాంక్‌లు, బ్యాంకింగేతర సంస్థల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో ఇలాంటి వినూత్న రుణ జారీ ప్రక్రియలను పలు ఆర్థిక సంస్థలు ప్రారంభించే అవకాశాలున్నట్లు బ్యాంకింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి రుణ చేయూత దొరికితే స్వయం ఉపాధి పొందాలనుకునే నిరుపేదలు, అల్పాదాయ వర్గాలు ఆర్థికంగా బలోపేతమయ్యే అవకాశాలున్నాయని అంటున్నారు.

◗ పూర్తి పారదర్శకంగా..

ఇవి పూర్తిగా పారదర్శకంగా జారీ చేసే రుణాలని సదరు కంపెనీ వర్గాలు చెబుతున్నాయి. రుణ జారీకి సంబంధించిన దరఖాస్తులు పూరించడం, పూచీకత్తు పత్రాల వంటి అంశాల్లో రుణ గ్రహీతలకు సాయపడతామని చెబుతున్నారు నిర్వాహకులు. ఇప్పటివరకు 700–800 మంది నిరుపేదలు రుణాల కోసం తమ దీనగాథలను సంస్థ వెబ్‌సైట్‌లో పోస్ట్ చేసినట్లు తెలిసింది. మరో ఏడాదిలో ఈ సంఖ్య రెట్టింపు కానుందని సంస్థ వర్గాలు చెబుతున్నాయి.

అర్హతలు, నిబంధనలు ఇవీ..

- ❖ ఈ విధానంలో వ్యక్తిగత రుణాలు మాత్రమే మంజూరు చేస్తారు
- ❖ తమ కుటుంబ, వ్యక్తిగత, సామాజిక, ఆర్థిక పరిస్థితిని ప్రతిబింబించేలా ఉండే ఫొటోలు, అందుకు సంబంధించిన వివరాలు, వీడియోలు, రుణంతో తాము ఏం చేయాలనుకుంటున్నదీ వివరిస్తూ సదరు సంస్థ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి
- ❖ ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందినవారే రుణం పొందేందుకు అర్హులు
- ❖ రూ.3 లక్షల లోపు వార్షిక ఆదాయం కలిగిన వారు, దారిద్ర్య రేఖకు దిగువనున్న వారు కూడా అర్హులే
- ❖ రుణం జారీ స్థాయి రూ.25 వేల నుంచి రూ.లక్షలోపు మాత్రమే. వడ్డీరేటు పావలా.
- ❖ రుణం కోసం దరఖాస్తు చేసుకునే వారి వయసు 21 నుంచి 60 ఏళ్లలోపు ఉండాలి
- ❖ రుణ గ్రహీతల యథార్థ గాథకు (కథనానికి) వెయ్యి లైక్స్ (సలామ్స్)రావాలి
- ❖ ఇలాంటి రుణాలను పొందినవారు ఐదు నుంచి ఆరేళ్ల కాల వ్యవధిలో వాయిదాల పద్ధతిలో చెల్లించే వెసులుబాటు ఉంటుంది
- ❖ ఏడాది తర్వాత ఈ రుణాల జారీతో లబ్ధి పొందినవారి వివరాలు బహిర్గతం చేయడంతోపాటు, పథకంలో మార్పులు చేర్పులు చేసే యోచనలో ఉన్నారు
- ❖ ప్రధానంగా కుటీర పరిశ్రమలు, స్వయం ఉపాధి పొందాలనుకునే వారు, చేతివృత్తిదారులు, మహిళలకు ఇలాంటి రుణాలు ఆదరువుగా నిలవనున్నాయి.

దోషికి మరణశిక్షపై 'సుప్రీం' స్టే



న్యూఢిల్లీ: ఆరుగురి హత్య కేసులో దోషిగా తేలిన ఓ వ్యక్తికి కిందికోర్టు విధించిన మరణ శిక్షపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఉత్తర ప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ జిల్లాలో 2003లో పంచాయతీ ఎన్నికల గొడవల్లో మదన్ అనే వ్యక్తి మరికొందరితో కలసి ప్రత్యర్థి వర్గంలోని ఆరుగురిని కాల్చి చంపాడు. ఈ కేసులో మదన్‌తోపాటు మరో దోషికి ట్రయల్‌కోర్టు 2015లో మరణశిక్ష విధించింది. తర్వాత అలహాబాద్ హైకోర్టు మదన్ మరణశిక్షను సమర్థించడంతోపాటు మరో దోషి శిక్షను జీవితఖైదుగా మార్చింది. అనంతరం మదన్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా, శిక్ష అమలుపై జస్టిస్ దీపక్‌మిశ్రా, జస్టిస్ అమితవ రాయ్, జస్టిస్ ఏఎం ఖాన్విల్కర్‌ల ధర్మాసనం తాజాగా స్టే విధించింది. కింది కోర్టుల రికార్డులను పరిశీలిస్తామని ధర్మాసనం పేర్కొంది.

స్కాలర్‌షిప్‌లకు గండం

▶ మొదటి పేజీ తరువాయి

పరిస్థితి నెలకొంది. సంక్షేమ శాఖ గణాంకాల ప్రకారం రాష్ట్రంలో అన్ని కేటగిరీలకు చెందిన కాలేజీలు 7,010 ఉన్నాయి. ఇవన్నీ ఈ–పాస్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుంటేనే దరఖాస్తు సమయంలో విద్యార్థులకు కాలేజీ వివరాలు అగుపిస్తాయి. కానీ ఇప్పటివరకు కేవలం 4,462 కాలేజీలు మాత్రమే ఈ–పాస్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నాయి.

వసతుల్లేవ్.. రెన్యూవల్ రాదు..

ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం నిబంధనలను ప్రభుత్వం కఠినతరం చేస్తోంది. ఏటా కాలేజీలో మౌలిక వసతులు, స్థితిగతులను పరిశీలించి పథకాన్ని వర్తింపచేయాలని నిర్ణయించింది. ప్రతి కాలేజీ సంబంధిత వర్సిటీ/బోర్డు నుంచి అనుమతి పత్రాన్ని తీసుకోవాల్సి ఉంది. అనుమతి పొందిన తర్వాతే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వర్తింపునకు సంబంధించి ఈ–పాస్ వెబ్‌సైట్‌లో ఆమోదం లభిస్తుంది. ప్రభుత్వం విధించిన నిబంధనలు కళాశాల యాజమాన్యాల్లో వణుకు పుట్టిస్తోంది. రాష్ట్రంలో ఉన్న మెజారిటీ కాలేజీల్లో అనేక లొసుగులున్నాయి. బోధన సిబ్బందిని నిర్దేశిత సంఖ్యలో నిర్వహించడంలేదు. మౌలిక వసతులు కూడా సరిగ్గా లేవు. ఉన్నతాధికారుల తనిఖీల్లో ఈ లొసుగులన్నీ అనేక సందర్భాల్లో బయటపడ్డాయి. దీంతో పలు కాలేజీల గుర్తింపును సంబంధిత వర్సిటీలు/బోర్డులు రెన్యూవల్ చేయడం లేదు. కాలేజీల్లో సరైన వసతులు లేనందున వాటి ఫైళ్లన్నీ ఉన్నతాధికారుల వద్ద పెండింగ్‌లో ఉండిపోతున్నాయి. కొన్ని జూనియర్ కాలేజీలు షిఫ్టింగ్(మార్పు) కోసం దర ఖాస్తు చేసుకున్నాయి. వాటిని పూర్తి స్థాయిలో పరిశీలించాకే అనుమతి ఇవ్వాలని నిర్ణయించిన అధికారులు ఆ కాలేజీలకు సంబంధించిన ఫైళ్లను పక్కనబెట్టారు. సదరు కాలేజీలు ఈ–పాస్ వెబ్‌సైట్‌లో నమోదు కావడం లేదు. 2017–18 విద్యా సంవత్సరానికి సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి కేవలం 2,873 కాలేజీలు అర్హత సాధించడంతో అధికారులు వాటి వివరాలను ఈ–పాస్ వెబ్‌సైట్‌లో నమోదు చేశారు.

రిజిస్ట్రేషన్‌కూ వెనుకడుగు

విద్యార్థి ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే అతడు చదివే కాలేజీ వివరాలు ఈ–పాస్‌లో కనిపించాలి. ఇలా నమోదు చేసుకోకుంటే వాటిల్లో చదివే విద్యార్థులు ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు దరఖాస్తు చేసుకోలేరు. ఇప్పటిదాకా మొత్తం 7010 కాలేజీల్లో.. కేవలం 4,462 కాలేజీలు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకున్నాయి. ఈ కాలేజీలకు కూడా సంబంధిత యూనివర్సిటీ/బోర్డులు ధ్రువీకరణ వస్తేనే విద్యార్థులకు ఫీజులు, ఉపకారవేతనాలు వస్తాయి. మరోవైపు 2,548 కాలేజీలు కనీసం రిజిస్ట్రేషన్ కూడా చేసుకోలేదు. మరో పక్షం రోజుల్లో దరఖాస్తు గడువు ముగియనుంది. ఆలోపు రిజిస్ట్రేషన్ చేసుకోకుంటే ఆయా కాలేజీల విద్యార్థులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండదు. గతేడాది 13.67 లక్షల దరఖాస్తులు వచ్చాయి. 2017–18 విద్యా సంవత్సరంలో 13.5 లక్షల దరఖాస్తులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. కానీ ఇప్పటివరకు కేవలం 4.37 లక్షల దరఖాస్తులే రావడంతో అధికారులు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

భారత మిలిటరీ ఆధునీకరణకు సాయం

అమెరికా హామీ

వాషింగ్టన్: భారత మిలిటరీ ఆధునీకరణకు సహకరిస్తామని అమెరికా హామీనిచ్చింది. గడిచిన దశాబ్ద కాలంలో అమెరికా, భారత్‌ల మధ్య రక్షణ వాణిజ్యం రూ. 96.12 వేల కోట్లకు చేరుకుందని, భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉందని అమెరికన్ కమాండర్ హ్యారి హారిస్ తెలిపారు. అమెరికాకు చెందిన అత్యాధునిక మిలిటరీ పరిజ్ఞానం వైపు భారత్ చూస్తోందని చెప్పారు. ఈ నేపథ్యంలో భారత్ మిలిటరీని ఆధునీకరించేందుకు అమెరికా కచ్చితంగా సహాయపడగలదని విశ్వాసం వ్యక్తంచేశారు. దీనికి భారత్ కూడా తోడ్పాటు అందిస్తే అవసరమైన, అర్థవంతమైన మార్గాల్లో మిలిటరీ సామర్థ్యాన్ని పెంచేలా కృషి చేయొచ్చని తెలిపారు. ప్రస్తుతం రెండు దేశాల మధ్య కొనసాగుతున్న రక్షణ సహకారంపై హర్షం వ్యక్తంచేశారు. చాలా ఏళ్లుగా భారత్‌తో కలిసి వరుసగా మలబార్ విన్యాసాలను కొనసాగించామని ఇందులో జపాన్ కూడా భాగమైందని గుర్తుచేశారు. భారత్, జపాన్, అమెరికాల మధ్య త్రైపాక్షిక బంధం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

పాక్ స్వాతంత్ర్య వేడుకలకు చైనా ఉపప్రధాని

ఇస్లామాబాద్: ఆగస్టు 14న జరగనున్న పాకిస్తాన్ స్వాతంత్ర్య వేడుకల్లో ప్రత్యేక అతిథిగా చైనా ఉపప్రధాని వాంగ్ యాంగ్ పాల్గొంటారని ఆ దేశ మీడియా తెలిపింది. పాక్ 70వ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనడానికి అత్యున్నత ప్రతినిధి బృందంతో కలిసి యాంగ్ ఆదివారం పాకిస్తాన్‌కు చేరుకున్నట్లు వెల్లడించింది.

బండి ధర 9 లక్షలు.. ట్రాఫిక్ ఫైన్ 8 లక్షలు

▶ మొదటి పేజీ తరువాయి

విచిత్రాలెన్నో వెలుగుచూశాయి. ఈ టాప్ టెన్ వాహనాలు గత మూడేళ్లలో రూ.59.8 లక్షల ఫైన్ కట్టినట్టు లెక్క తేలింది. ఇక హెల్మెట్ ధరించనందుకు ఓ ద్విచక్ర వాహనదారుడికి 97 చలాన్లు జారీ అయ్యాయి. ఇలా టాప్ 10 టూ వీలర్స్‌కు ఏకంగా 650 చలాన్లు జారీ అయినట్టు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటివరకు ఇలా ఫైన్లు కట్టేస్తూ మళ్లీ దర్జాగా రోడ్డెక్కుతున్న వాహనదారులకు తాజాగా ప్రవేశపెట్టిన పెనాల్టీ పాయింట్ల విధానంతో చెక్ పడుతుందని అధికారులు చెబుతున్నారు.

అన్నీ కమర్షియల్ వాహనాలే

హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు అత్యధిక మొత్తం జరిమానాగా చెల్లించిన టాప్ టెన్ వాహనాలన్నీ కమర్షియల్, సరుకు రవాణా కేటగిరీకి చెందినవే కావడం గమనార్హం. పౌర సరఫరాల శాఖతో పాటు అత్యవసర సేవలకు సంబంధించిన రవాణా వాహనాలకు మాత్రమే నగరంలో 24 గంటలూ తిరిగేందుకు అనుమతి ఉంటుంది. మిగిలిన వాణిజ్య వాహనాలు, లారీలను కేవలం రాత్రి వేళల్లోనే సిటీలోకి అనుమతిస్తారు. అయితే నగరంలో నిత్యం కూల్‌డ్రింక్‌లు, తినుబండారాలు, సరుకులు డెలివరీ చేసే అనేక వాహనాలు సంచరిస్తున్నాయి. ఇవన్నీ ఆయా దుకాణాలు పనిచేసే వేళల్లోనే తిరగాల్సి ఉండటంతో రోడ్లెక్కడం తప్పడం లేదు. దీంతో వాటికి పోలీసులు ఓ వెసులుబాటు కల్పించారు. ట్రాఫిక్ రద్దీ తక్కువగా ఉండే 'నాన్ పీక్ అవర్స్'(మధ్యాహ్నం 12



నుంచి సాయంత్రం 4 వరకు)లో వాటికి అనుమతినిచ్చారు. మిగిలిన సమయంలో సిటీ రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ పోలీసులు చలాన్లు విధిస్తుంటారు. అయితే కేవలం ఆ నాలుగు గంటల్లోనేగాకుండా మిగిలిన సమయంలోనూ రోడ్లపై యథేచ్ఛగా తిరుగుతున్నాయి.

ఒక్కసారి ఫైన్ కట్టేసి.. రోజంతా..

నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా వాహనాన్ని నడిపితే ట్రాఫిక్ పోలీసులు గరిష్టంగా రూ.1,000 వరకు జరిమానా విధిస్తుంటారు. నిబంధనల ప్రకారం ఓ ఉల్లంఘనకు ఒకసారి జరిమానా విధించిన తర్వాత మళ్లీ 24 గంటలు దాటే వరకు మరోసారి ఫైన్ విధించేందుకు అవకాశం లేదు. దీన్ని ఆసరాగా చేసుకుంటున్న అనేక వాణిజ్య, సరుకు రవాణా వాహనాలు నగర రోడ్లపై తిరుగుతున్నాయి. రోడ్లపైకి వచ్చిన వెంటనే ఏదో ఓ చోట ట్రాఫిక్ పోలీసులు విధించిన జరిమానా చెల్లించేసి ఇక ఆ రశీదుతో రోజంతా నడుపుతున్నారు. తమ వ్యాపారంలో వచ్చే లాభం కంటే చెల్లించే జరిమానా అతి తక్కువ కావడంతో వాహనదారులు ఇలా చేస్తున్నారు. ఇలా టాప్–10 వాహనాలు మూడేళ్ల కాలంలో రూ.59,80,580 జరిమానాగా చెల్లించాయి. ఈ వాహనాలు అనుమతి లేని వేళల్లో తిరగడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కానీ అప్పటికే అవి ఆ రోజుకు సంబంధించిన జరిమానా చెల్లించి ఉండటంతో పోలీసులు కూడా ఏం చేయలేకపోతున్నారు.

'పాయింట్స్'తో స్వైర విహారానికి చెక్

ద్విచక్ర వాహనదారులు కూడా యథేచ్ఛగా నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. కచ్చితంగా హెల్మెట్ ధరించాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. ఫైన్ విధించినా మళ్లీ అదే కారణంతో దొరికిపోతున్నారు. ఇలా గత మూడేళ్ల లెక్క తీస్తే అందులో తొలి పది మంది వాహనదారులకు 650 'హెల్మెట్' జరిమానాలు పడ్డట్టు తేలింది. ఈ నెల 1 నుంచి ప్రవేశపెట్టిన పెనాల్టీ పాయింట్స్ విధానంతో ఇలాంటివారికి కళ్లెం పడుతుందని చెబుతున్నారు. ఇప్పటివరకు చలాన్‌కు సంబంధించిన నగదు చెల్లిస్తే సరిపోయేది. కానీ కొత్త విధానంలో రెండేళ్లలో కాలంలో 12 పాయింట్లు పడితే సదరు వాహనదారుడి లైసెన్స్ రద్దు కానుంది.

గత మూడేళ్లలో అత్యధిక జరిమానాలు చెల్లించిన 'టాప్-10'కమర్షియల్ వాహనాలివీ..

వాహనం నంబర్	చెల్లించిన ఫైన్		
ఏపీ09వీ6780	రూ.7,64,220	ఏపీ29డబ్ల్యూ0814	రూ.5,73,830
ఏపీ29వీ3285	రూ.6,63,625	ఏపీ28యూ2078	రూ.5,59,455
ఏపీ28యూ2081	రూ.6,55,635	ఏపీ28యూ2139	రూ.5,36,885
ఏపీ09వీ8015	రూ.5,99,345	ఏపీ09వీ6872	రూ.5,25,575
ఏపీ28యూ1711	రూ.5,78,330	ఏపీ09వీ6735	రూ.5,23,680
		మొత్తం	రూ.59,80,580

'హెల్మెట్'చలాన్లు కట్టిన టూ వీలర్స్

వాహనం నంబర్	చలాన్లు		
ఏపీ10ఎఫ్8737	97	పీ12ఏ9424	58
ఏపీ11ఏఈ8321	90	ఏపీ12ఈబీ9658	57
ఏపీ09బీఈ3503	68	ఏపీ09సీడీ4775	55
ఏపీ12ఈడీ6291	60	ఏపీ13హెచ్6054	54
ఏపీ12కే1366	58	ఏపీ28డీఎం0568	53
		మొత్తం	650

ఇదం జగత్



నవంబర్‌లో మెట్రో పరుగులు!



30 కి.మీ. మార్గంలో మెట్రో ప్రారంభిస్తామన్న ఎన్వీఎస్ రెడ్డి

- కార్యక్రమానికి హాజరుకానున్న ప్రధాని మోదీ
- మియాపూర్–అమీర్‌పేట్, అమీర్‌పేట్–నాగోల్ రూట్లు ప్రారంభం
- ఆసియాలోనే అతిపెద్ద ఇంటర్ చేంజ్ స్టేషన్‌గా అమీర్‌పేట్

సాక్షి, హైదరాబాద్: గ్రేటర్‌వాసులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మెట్రో రైలు నవంబర్‌లో పరుగులు పెట్టనుంది. ఈ ఏడాది నవంబర్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మెట్రోను ప్రారంభించనున్నారు. తొలి విడతగా నాగోల్–అమీర్‌పేట్(17కి.మీ), మియాపూర్–అమీర్‌పేట్ (13 కి.మీ).. మొత్తంగా 30 కి.మీ మార్గంలో మెట్రో పరుగులు తీయనున్నట్లు హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. నవంబర్‌లోగా ఈ 2 రూట్లలో మిగిలిన స్టేషన్లు, రైలు ఓవర్ బ్రిడ్జీలు, ఇతర నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారన్నారు. నగర మెట్రో ప్రాజెక్టులో మరో అద్భుతం చోటుచేసుకుందని.. ఆసియాలోనే అతిపెద్ద విశిష్ట మెట్రో స్టేషన్‌గా అమీర్‌పేట్ ఇంటర్ చేంజ్ స్టేషన్ ఖ్యాతి గడించిందని ఆయన పేర్కొన్నారు. అమీర్‌పేట్ మెట్రో స్టేషన్ మియాపూర్–ఎల్‌బీనగర్ (కారిడార్–1), నాగోల్–రాయదుర్గం (కారిడార్–3) కారిడార్లు కలిసే చోట నిర్మిస్తోన్న ఇంటర్‌చేంజ్ స్టేషన్ ఇదేనన్నారు. సుమారు 2 లక్షల చదరపు అడుగుల సువిశాల విస్తీర్ణంలో ఈ స్టేషన్‌ను నిర్మిస్తున్నామన్నారు. ఆదివారం ఈ పనులను ఇతర అధికారులతో కలిసి ఆయన తనిఖీ చేశారు.

స్టేషన్ విశిష్టతలివే..

- మూడు అంతస్తులుగా విభజన ఉండే ఈ స్టేషన్ మధ్యభాగంలో సాంకేతిక గదులు, ఆటోమేటిక్ టికెట్ కలెక్షన్ గేట్లు, టికెటింగ్ గదులుంటాయి.
- ఈ స్టేషన్‌కు ఇరువైపులా 16 లిఫ్టులు, 12 ఎస్కలేటర్లు, 12 మెట్ల దారులున్నాయి.
- రెండు కారిడార్లలో రాకపోకలు సాగించే ప్రయాణికులు ఒక కారిడార్ నుంచి మరో కారిడార్‌కు మారేందుకు విశాలమైన మెట్లు, స్కైవేస్ ఏర్పాటు.
- రోజుకు దాదాపు 30 వేల మంది ప్రయాణికులు ఉపయోగించే ఈ స్టేషన్‌లో ఏ సమయంలోనైనా ఒకేసారి 6,000 మంది ప్రయాణికులు సులువుగా రాకపోకలు సాగించవచ్చు.
- స్టేషన్ కింది భాగం(రోడ్ లెవల్) పాదచారులు నడిచేందుకు ప్రత్యేకమైన దారులు, బస్సులు, ఆటోలు ఇతర వాహన మార్గాలను అనుసంధానించేందుకు సర్వీస్ లేన్లు, ఫీడర్ సౌకర్యాలను రూపకల్పన చేస్తున్నారు.
- ప్రస్తుతం ఈ స్టేషన్ నిర్మాణం కోసం 800 మంది కార్మికులు.. 24 గంటల పాటు శ్రమిస్తున్నారు.
- స్టేషన్‌లో ప్లాట్‌ఫాం ఎత్తు 92 అడుగులు కాగా..పైకప్పు ఎత్తు 112 అడుగులు.

✦ కొత్త జిల్లాల్లో... జెండా ఎగరేసేదెవరు!

మంత్రులతో పాటు ఇద్దరు ఐఏఎస్‌లు, విప్‌లకు చాన్స్

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనే మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, అధికారుల వివరాలను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. పెరిగిన జిల్లాల సంఖ్యకు తగిన సంఖ్యలో రాష్ట్రంలో మంత్రులు అందుబాటులో లేరు. మొత్తం 31 జిల్లాలుంటే ముఖ్యమంత్రిసహా 18 మంది మంత్రులున్నారు. దీంతో మిగతా 13 జిల్లాలకు మంత్రులు అందుబాటులో లేకపోవటంతో జాతీయ జెండా ఎగురవేసే బాధ్యతలను ప్రభుత్వం అసెంబ్లీ, కౌన్సిల్‌లో ప్రభుత్వ విప్‌లు, సీనియర్ ఐఏఎస్ అధికారులకు అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏయే జిల్లాలో ఎవరెవరు పంద్రాగస్టు వేడుకల నిర్వహణ బాధ్యతలు చేపడతారనే వివరాలను ఇందులో పొందుపరిచారు.

✦ 20న ఓసీ ఉద్యోగుల జాతీయ సదస్సు



హైదరాబాద్: ఓసీ ఉద్యోగుల జాతీయ సదస్సును ఈ నెల 20న జైపూర్‌లో నిర్వహించనున్నట్లు ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి తెలిపారు. పదోన్నతుల్లో రిజర్వేషన్లు సమీక్షించాలని సుప్రీంకోర్టు, వివిధ రాష్ట్రాల న్యాయస్థానాలు ఇటీవల అభ్యంతరాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో సదస్సును నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. గత 15 ఏళ్ల నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమలు చేస్తుండటంతో ఓసీ, బీసీ ఉద్యోగులు విరమణ దగ్గరపడుతున్నా రెండో పదోన్నతీ లభించక మానసిక క్షోభకు గురవుతున్నారన్నారు. కుల ప్రాతిపదికన అవసరానికి మించి పదోన్నతులు కల్పించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఇటీవల అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిందని తెలిపారు.

12 మంది ఐఏఎస్‌లకు ఎక్సలెన్స్ అవార్డులు

పంద్రాగస్టు వేడుకల్లో పురస్కారాలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని 12 మంది ఐఏఎస్ అధికారులు, వారి బృందాలకు రాష్ట్ర ప్రభుత్వం 2017 ఎక్సలెన్స్ అవార్డులను ప్రకటించింది. పంద్రాగస్టు వేడుకల సందర్భంగా ప్రభుత్వం అవార్డు గ్రహీతలకు పురస్కారాలను అందజేయనుంది. మూడు కేటగిరీల్లో ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది. వినూత్న కార్యక్రమాల అమలు, ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాల అమలు, పనితీరు కేటగిరీల్లో వ్యక్తిగత, గ్రూపు, సంస్థలుగా అవార్డులను నిర్ణయించింది. సాధారణ పరిపాలనా శాఖ ముఖ్య కార్యదర్శి శాలిని మిశ్రా ఆదివారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

వినూత్న కార్యక్రమాలు: 1. ఎ.దేవసేన–జనగాం కలెక్టర్ (ప్రభుత్వ పాఠశాలల బాలికలకు మార్షల్ ఆర్ట్స్, స్వీయ రక్షణ శిక్షణ కార్యక్రమాలు)
2.జ్యోతి బుద్ధ ప్రకాశ్–ఆదిలాబాద్ కలెక్టర్, ఐఏఎస్‌లు ఆర్వీ కర్ణన్, అనురాగ్ జయంతి (ఉట్నూర్ ఐటీడీఏలో స్టార్–30 కార్యక్రమం)
3. టి.చిరంజీవులు–హెచ్ఎండీఏ కమిషనర్, హెచ్ఎండీఏ (డెవలప్‌మెంట్ పర్మిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్)
జనరల్: 1.డి.యోగితారాణా–నిజామాబాద్ కలెక్టర్ (మానవతా సదన్, హెచ్ఐవీ బాధిత పిల్లల పునరావాస ప్రాజెక్టు) 2. ఏ.మురళి–భూపాలపల్లి కలెక్టర్, డీఎంహెచ్‌వో అప్పయ్య, ములుగు–గోపాల్, చిట్యాల–రవి ప్రవీణ్‌రెడ్డి, ఏటూరునాగారం–అపర్ణ, మహదేవ్‌పూర్–వాసుదేవరెడ్డి (జిల్లాలోని ప్రభుత్వాసుపత్రులపై ప్రజలకు విశ్వాసం కల్పించడం) 3. డాక్టర్ శరత్–జగిత్యాల కలెక్టర్, జిల్లా సివిల్ సప్లైస్ విభాగం (ధాన్యం సేకరణ)
ప్రతిష్టాత్మక కార్యక్రమాలు: 1. మిషన్ భగీరథ: వెంకట్రామరెడ్డి–సిద్దిపేట కలెక్టర్, ఆర్‌డబ్ల్యూఎస్ విభాగం **2. మిషన్ కాకతీయ:** రాజీవ్‌గాంధీ హన్మంతు–భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్, ఇరిగేషన్ విభాగం **3. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్:** జ్యోతి బుద్ధ ప్రకాశ్–ఆదిలాబాద్ కలెక్టర్, కె.కృష్ణారెడ్డి–జాయింట్ కలెక్టర్, సీహెచ్.సూర్యనారాయణ–ఆర్‌డీవో, ఆర్.అరవింద్‌కుమార్–సూపరింటెండెంట్ **4.హరితహారం:** సురేంద్రమోహన్–సూర్యాపేట కలెక్టర్ **5. హరితహారం:** ప్రస్థాన్ జె.పాటిల్–వరంగల్ రూరల్ కలెక్టర్ **6. ఆరోగ్యలక్ష్మి:** గౌరవ్ ఉప్పల్–నల్లగొండ కలెక్టర్, మహిళా శిశు సంక్షేమ విభాగం.

ముగ్గురికి ‘విశిష్ట’ పురస్కారాలు

- అశోక్‌తేజ, జయరాజు, భాష్యం ఎంపిక
- రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం
- పంద్రాగస్టునాడు అందజేత

సాక్షి, హైదరాబాద్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముగ్గురు సాహితీ ప్రముఖులకు విశిష్ట పురస్కారాలు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రముఖ గీతరచయితలు సుద్దాల అశోక్‌తేజ, జయరాజ్‌లతో పాటు ప్రముఖ సంస్కృత, తెలుగు విద్వాంసుడు శ్రీభాష్యం విజయసారథిలను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. స్వాతంత్ర్య వేడుకల్లో ఈ ముగ్గురికి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా పురస్కారాలు ప్రదానం చేయనున్నారు. పురస్కారం కింద ఒక్కొక్కరికి లక్షా నూట పదహారు రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని కూడా అందజేస్తారు.



అశోక్‌తేజ

అశోక్‌తేజ..
అవిభాజ్య నల్లగొండ జిల్లాలోని గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన అశోక్‌తేజ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా కెరీర్‌ను ప్రారంభించారు. చిన్ననాటి నుంచే ఆయన సినిమాలకు పాటలు రాశారు. ఒసేయ్ రాములమ్మ, నిన్నే పెళ్లాడుతా చిత్రాలకు పాటలు రాసిన తర్వాత ఆయన మంచి గుర్తింపు పొందారు. ఠాగూర్ సినిమా కోసం ఆయన రాసిన ‘నేను సైతం’అనే గీతానికి 2003లో జాతీయ అవార్డు కూడా లభించింది.

జయరాజు..
మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం బయ్యారం గ్రామానికి చెందిన జయరాజు సింగరేణి ఉద్యోగి. ఇప్పుడు కార్మికోద్యమంలో పనిచేసిన ఈయన తన చైతన్యవంతమైన పాటలతో ప్రజా కళాకారుడిగా గుర్తింపు పొందారు. ప్రకృతి, మానవసంబంధాలపై జయరాజు ఎక్కువ రచనలు చేశారు. వానమ్మ... వానమ్మ, వందనాలమ్మా లాంటి గీతాలతో ఆయన ప్రాచుర్యం పొందారు.

శ్రీభాష్యం విజయసారథి..
కరీంనగర్ జిల్లా చేగుర్తి గ్రామానికి చెందిన శ్రీభాష్యం విజయసారథి ప్రాథమిక విద్యాభ్యాసం ఉర్దూ మీడియంలో జరిగింది. ఏడేళ్ల వయసులోనే ఆయన సంస్కృత కవిత్వం రాయడం ప్రారంభించారు. ఆలిండియా రేడియో ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి కవి సమ్మేళనాలకు ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఈయన వాస్తు శాస్త్రంలోనూ పాండిత్యం సంపాదించారు.

జాతీయ పంచాయతీ పురస్కారాలకు దరఖాస్తులు

ఈ నెల 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం

సాక్షి, హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఉత్తమ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లకు అవార్డులు ఇచ్చేందుకుగాను దరఖాస్తులను కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ఆహ్వానిస్తోంది. ప్రతి రాష్ట్రం నుంచి అత్యుత్తమ గ్రామపంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లను ఎంపిక చేసి ప్రతి ఏడాది జాతీయ పంచాయతీరాజ్ దివస్ రోజైన ఏప్రిల్ 24న ఆ శాఖ అవార్డులను ప్రదానం చేస్తోంది. 2016–17కుగాను అవార్డులకు ఈ నెల 31లోగా panchayataward.gov.inలో దరఖాస్తు చేసుకోవాలి. 3 కేటగిరీలుగా అవార్డులను ప్రదానం చేస్తారు. దీనదయాళ్ ఉపాధ్యాయ్ పంచాయతీ సశక్తి కరణ్ పురస్కార్ కింద రాష్ట్రం నుంచి ఒక జిల్లా పరిషత్, 2 మండల పరిషత్‌లు, 4 గ్రామ పంచాయతీలకు అవార్డులు దక్కుతాయి. జిల్లా పరిషత్‌కు రూ.50 లక్షలు, మండల పరిషత్‌కు రూ.25 లక్షలు, పంచాయతీలకు జనాభా ప్రాతిపదికన రూ.8 లక్షల నుంచి రూ.12లక్షల వరకు నగదు పురస్కారం అందజేస్తారు. రెండో విభాగంలో నానాజీ దేశ్‌ముఖ్ రాష్ట్రీయ గౌరవ్ గ్రామసభ పురస్కార్ కింద రాష్ట్రంలోని ఒక గ్రామ పంచాయతీని ఎంపిక చేసి రూ.10 లక్షల నగదు ప్రోత్సాహకం అందజేస్తారు. మూడో విభాగంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసిన పంచాయతీకి ఉపాధి హామీ అవార్డుతో పాటు రూ.10 లక్షల నగదు పురస్కారం అందజేస్తారు.

ఖాకీల భూదందా!

సంగారెడ్డిలో భూ వివాదంలో రాచకొండ అడిషనల్ డీసీపీ

- నిర్బంధించి రూ.60 లక్షల చెక్‌లపై సంతకం
- సహకరించిన మరో ముగ్గురు పోలీసులు
- బాధితుడి ఫిర్యాదుతో పోలీసులపై కేసు నమోదు



ఎస్ఐ రాజశేఖర్



సీఐ దుర్గాప్రసాద్



పులిందర్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: భూసెటిల్‌మెంట్ వ్యవహారంలో బాధితుడిని నిర్బంధించి..రూ.60 లక్షల చెక్కులపై బలవంతంగా సంతకాలు పెట్టించుకున్న కేసులో రాచకొండ ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ అడిషనల్ డీసీపీ పులిందర్‌రెడ్డిపై కేసు నమోదైంది. ఇందులో అతనికి సహకరించిన రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్, ఎస్ఐ రాజశేఖర్, కానిస్టేబుల్ లక్ష్మీనారాయణలపైనా సైబరాబాద్ సీపీ సందీప్ శాండిల్య ఆదేశాలతో కేసులు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

అడ్వాన్సులిచ్చి కాలయాపన...
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని ముత్తంగి గ్రామంలో ఇరువురు రైతులకు ఎకరం భూమి ఉంది. దీన్ని కొనుగోలు చేస్తానంటూ వారిని సంప్రదించిన ముజీబ్.. రూ.కోటికి ఒప్పందం కుదుర్చుకుని, రూ.10 లక్షలు అడ్వాన్స్‌గా ఇచ్చాడు. మిగిలిన డబ్బులివ్వకుండా ముజీబ్ కాలం వెళ్లదీస్తున్నాడు. అదే సమయంలో రియల్‌ఎస్టేట్ బ్రోకర్ అబూబకర్, అతని సోదరుడు అబ్దుల్లా ఆ భూమిని రూ.కోటికి కొంటామని రైతులను సంప్రదించారు. ముజీబ్ ఇచ్చిన అడ్వాన్స్‌ను తాము అతనికి చెల్లిస్తామని రైతులను ఒప్పించారు. అండగా ఉంటాడని తనకు పరిచయమున్న రాచకొండ ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ అడిషనల్ డీసీపీ పులిందర్‌రెడ్డికి విషయాన్ని చెప్పాడు అబూబకర్. భవిష్యత్తులో తలనొప్పులు రాకుండా ఉం డేందుకు అగ్రిమెంటులో తన కుమార్తె ఐశ్వర్యారెడ్డి పేరునూ చేర్చాలని పులిందర్ సూచించాడు. అందుకు ఓకే అన్న అబూబకర్.. రైతులకు రూ.20 లక్షలు చెల్లించి, అగ్రిమెంటులో ఐశ్వర్య పేరూ రాయించాడు. అయితే ఎన్ని రోజులవుతున్నా మిగిలిన డబ్బు సమకూరక అబూబకర్ సోదరులు రైతుల నుంచి తప్పించుకు తిరుగుతున్నారు. ఈ క్రమంలో సదరు భూమిని కొనుగోలు చేస్తామని వచ్చిన గంగాధర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డిలతో రూ.1.10 కోట్లకు రైతులు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సమయంలో ముజీబ్ ఇచ్చిన అడ్వాన్స్ రూ.10 లక్షలకు అదనంగా రూ.15 లక్షలు, అబూబకర్ సోదరులు ఇచ్చిన రూ.20 లక్షలకు అదనంగా రూ.10లక్షలు కలిపి గంగాధర్, రవీందర్ వారికి చెల్లించారు. మిగిలింది రైతులకు ఇచ్చేసి అంతా క్లియర్ చేసుకున్నారు.

మరో రూ.75 లక్షలొచ్చేవి..!: విషయం తెలుసుకున్న పులిందర్‌రెడ్డి రంగంలోకి దిగాడు. తనకు తెలియకుండానే రైతుల నుంచి అడ్వాన్స్ వెనక్కి ఎందుకు తీసుకున్నావంటూ అబూబకర్‌పై ఫైరయ్యాడు. అక్కడ ఎకరం దాదాపు రూ.2కోట్లు పలుకుతుందని, అడ్వాన్స్ తిరిగివ్వకుంటే మరో రూ.75 లక్షలు వచ్చేవని వాపోయాడు. అగ్రిమెంటు చేసుకున్న అబూబకర్ తనను మోసం చేశాడంటూ కుమార్తె ఐశ్వర్యారెడ్డితో పులిందర్‌రెడ్డి జూలై 25న రాయదుర్గం ఠాణాలో ఫిర్యాదు చేయించాడు. మరుసటి రోజు ఉదయం 9కి పుప్పాలగూడలో ఉండే అబూబకర్ ఇంటికి మరికొంతమందితో వెళ్లిన పులిందర్‌రెడ్డి.. అతడిని రాయదుర్గం ఠాణాకు తీసుకొచ్చాడు. రాత్రి 10 వరకు స్టేషన్‌లోనే నిర్బంధించి రూ.60 లక్షల విలువైన ఐదు చెక్కులు, తెల్లకాగితాలపై బలవంతంగా సంతకాలు చేయించాడు. అబూబకర్ వద్దనున్న రూ.49 వేల నగదు కూడా లాక్కుని వదిలేశాడు.

ఫిర్యాదుతో వెలుగులోకి..

దీనిపై అబూబకర్ శనివారం సైబరాబాద్ సీపీ సందీప్‌శాండిల్యను కలసి ఫిర్యాదు చేశాడు. సీపీ ఆదేశాలతో పులిందర్‌రెడ్డితో పాటు, మరో ముగ్గురిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. బాధితుడు పీఎస్‌కు వచ్చి వెళ్లిన సమయమంతా సీసీటీవీ ఫుటేజీని స్వాధీనం చేసుకున్నారు. మాదాపూర్ ఏసీపీ రమణకుమార్‌ను విచారణాధికారిగా నియమించారు. 2015లో సైబరాబాద్‌లో ట్రాఫిక్ అడిషనల్ సీపీగా ఉన్న సమయంలో వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలతో పులిందర్‌రెడ్డిని డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు.

✦ సీపీఎస్‌ను రద్దు చేసేవరకు పోరాటం: జాక్టో

సాక్షి, హైదరాబాద్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాటాలు చేయాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) పిలుపు ఇచ్చింది. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన జాక్టో సమావేశంలో సీపీఎస్‌పై చర్చించి పలు తీర్మానాలు ఆమోదించింది. సీపీఎస్ రద్దుకోసం ఈనెల 28న అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన ర్యాలీలు నిర్వహించాలని, జిల్లా కలెక్టర్లకు విజ్ఞాపన పత్రాలు అందజేయాలని పేర్కొంది. సెప్టెంబర్ 1న మూకుమ్మడిగా సెలవులు పెట్టి, దీక్షలు, నిరసన ర్యాలీల్లో అధిక సంఖ్యలో పాల్గొనాలని జాక్టో స్టీరింగ్ కమిటీ సభ్యులు భుజంగరావు, రఘునందన్ కోరారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘం సెప్టెంబరు 1న తలపెట్టిన సామూహిక సెలవు (ఖిలాఫత్ దివస్) ఉద్యమంలో ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొనాలని పేర్కొంది.

✦ ఇంటర్మీడియెట్ బోర్డుకు అవార్డు

సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వ రంగంలో ఆన్‌లైన్ సేవలను విస్తృతం చేసినందుకుగాను తెలంగాణ ఇంటర్మీడియెట్ బోర్డుకు ‘బెస్ట్ డిజిటల్ ఇనీషియేటివ్ ఇన్ గవర్నమెంట్’అవార్డు లభించింది. ఢిల్లీలో జరిగిన వరల్డ్ ఎడ్యుకేషన్ సమ్మిట్‌లో ఈ అవార్డును శ్రీలంక విద్యాశాఖ మంత్రి వీఎస్ రాధాకృష్ణన్ చేతుల మీదుగా బోర్డు కార్యదర్శి అశోక్ అందుకున్నారు. బోర్డు సేవలను 90 శాతం ఆన్‌లైన్ చేయడం, పరీక్షల మూల్యాంకనంలోనూ ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టినందుకు ఈ అవార్డు లభించింది.

✦ మహావీర్, ఆర్వీఎం కాలేజీల్లో అడ్మిషన్లు రద్దు

సాక్షి, హైదరాబాద్: మహావీర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఆర్వీఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో 2017–18, 2018–19 విద్యా సంవత్సరాలకు సంబంధించిన అడ్మిషన్లను రద్దు చేస్తూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్‌లోని నాలుగు కాలేజీలు ఉన్నాయి. అలాగే దేశంలోని మొత్తం 16 కాలేజీల్లో ప్రవేశాలను కేంద్రం రద్దు చేసింది.

✦ ఫీజు బకాయిలు విడుదల చేయండి: జాజుల



సాక్షి, హైదరాబాద్: రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఫీజు నిధులను సకాలంలో విడుదల చేయకపోవడంతో విద్యార్థుల సర్టిఫికెట్లు కాలేజీల్లోనే ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలు విడుదల చేయాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

✦ కార్గో విమానానికి తప్పిన ముప్పు

శంషాబాద్ (రాజేంద్రనగర్): శంషాబాద్ విమానాశ్రయం నుంచి షార్జాకు బయలుదేరిన టీజెడ్ఎస్ 310 కార్గో విమానానికి ముప్పు తప్పింది. ఆదివారం ఉదయం 9.30 గంటలకు విమానాశ్రయంలోని కార్గో టెర్మినల్ ముందు ఉన్న రన్‌వే నుంచి విమానం టేకాఫ్ తీసుకున్న సమయంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో అప్రమత్తమైన పైలట్ ఎయిర్‌ట్రాఫిక్ అధికారులకు సమాచారం అందించాడు. వారి సూచనల మేరకు విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశాడు.

• అల్మార

1917 అక్టోబరు విప్లవం ఎందుకు ఓడిపోయింది?

సోవియట్ రష్యాలో ఏం జరిగింది?


చార్లెస్ బెతల్‌హామ్ రాసిన 'క్లాస్ స్ట్రగుల్స్ ఇన్ ది యు.ఎస్.ఎస్.ఆర్.' అనే 4 సంపుటాల సంక్షిప్త పరిచయం: రంగనాయకమ్మ; పేజీలు: 456(రాయల్ సైజులో, హార్డ్‌బౌండుతో); వెల: 100; ప్రతులకు: అరుణా పబ్లిషింగ్ హౌస్, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002. ఫోన్: 0866-2431181



సుప్రసిద్ధ వ్యక్తుల జీవితాల్లో


అప్రసిద్ధ గాథలు

రచన: కోడూరి శ్రీరామమూర్తి; పేజీలు: 118; వెల: 70; ప్రచురణ: క్లాసిక్ బుక్స్, 32-13/2-3ఎ, అట్లూరి పరమాత్మ స్ట్రీట్, మొగల్‌రాజపురం, విజయవాడ -520010. ఫోన్: 9866115655



ఆలోచించండి





రచన: అనిశెట్టి ఆనంద స్వరూప్; పేజీలు: 130; వెల: 100; ప్రచురణ: సావిత్రీబాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్, 1-225, సుసర్ల కాలనీ, బాజీ జంక్షన్, గోపాలపట్నం, విశాఖపట్నం-530027. ఫోన్: 0891-2716225



• సందర్భం

నూటపాతికేళ్ల కన్యాశుల్కం నాటకం

కన్యాశుల్కం నాటకంపై వందలకొద్దీ వ్యాసాలు, పరిశోధనాత్మక గ్రంథాలు, విశేష సంచికలు, తులనాత్మక పరిశీలనలు వచ్చాయి. అయినా ఆ నాటకం ఓ అక్షయ పాత్ర. చదివినకొద్దీ కొత్త విషయాలు బయటపడుతూ ఉంటాయి. కన్యాశుల్కం మొదటి ప్రదర్శనకు 125 ఏళ్లు అయిన సందర్భంగా కన్యాశుల్కం తాలూకు కొన్ని విశేషాలు:



మీకు తెలుసా?

గురజాడ 'కన్యాశుల్కం' నాటకాన్ని మొదటిసారిగా విజయనగరంలో 1892 ఆగస్టు 13న జగన్నాథ విలాసినీ సభ వారు ప్రదర్శించారు.

ఎన్నో గ్రంథాలకు, కావ్యాలకు మొదటి నుండి రూపాంతరాలు జరుగుతూనే ఉన్నాయి. ఆధునిక మహేతిహాసమైన 'కన్యాశుల్కం' కూడా వివిధ ప్రక్రియలుగా రూపాంతరం చెందింది. కన్యాశుల్కం మొదటి ముద్రణ 1897లో జరిగింది. ఆ తర్వాత సవరించి, పెంచి మళ్ళీ 1909లో ముద్రించారు గురజాడ. ఆ తర్వాత ఎన్నో పునర్ముద్రణలు పొందింది. కన్యాశుల్కం నాటకాన్ని మొదటిసారిగా విజయనగరంలో 1892 ఆగస్టు 13న జగన్నాథ విలాసినీ సభ వారు ప్రదర్శించారు. తర్వాత వందలకొద్దీ ప్రదర్శనలు జరిగాయి.

'కన్యాశుల్కం' పలు భాషల్లోకి అనువాదమైంది. 1927లో కన్నడలోకి కె.క్రిష్ణయ్యంగార్, తమిళంలోకి 1964లో ముదునూరు జగన్నాథరావు అనువాదం చేశారు. ఫ్రెంచ్ భాషలోకి 1960-61 ప్రాంతాల్లో అనువాదమైంది. 1962లో రష్యన్‌లోకి పెర్తూనిచెవోయ్, అగ్రానిన అనువదించారు. ఆంగ్లంలోకి మూడు నాలుగుసార్లు అనువాదమైంది. ఎస్.ఎన్.జయంతి చేసిన అనువాదాన్ని 1964లో గురజాడ మెమోరియల్ రీసెర్చ్ సెంటర్, హైదరాబాదు ముద్రించింది. తర్వాత ఎస్.జి.మూర్తి, కె.రమేష్ చేసిన అనువాదాన్ని 1976లో సాహిత్య అకాడమీ ప్రచురించింది. సి.విజయశ్రీ, టి.విజయ్ కుమార్ చేసిన అనువాదాన్ని బుక్ రివ్యూ లిటరరీ ట్రస్ట్, న్యూ ఢిల్లీ 2002లో ప్రచురించింది. ఆ తర్వాత వేల్చేరు నారాయణరావు 'గర్ల్స్ ఫర్ సేల్: కన్యాశుల్కం, ఎ ప్లే ఫ్రమ్ కలోనియల్ ఇండియా' పేరుతో అనువదించారు. దీన్ని ఇండియానా యూనివర్సిటీ ప్రెస్ 2007లో ప్రచురించింది.

కన్యాశుల్కం నవలా రూపంలో వచ్చింది. నవలీకరణ సెట్టి ఈశ్వరరావు. 156 పుటల్లో వివిధ శీర్షికలు పెట్టి, ప్రధాన కథకు ఏమాత్రం భంగం కలగకుండా నవలీకరించారు. 1993లో దీని ప్రచురణ విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. 1960ల్లోనే ఆకాశవాణి విజయవాడ కేంద్రం అంత నిడివిగల నాటకాన్ని ఒక గంటకు కుదించి రేడియో నాటకంగా ప్రసారం చేసి ప్రేక్షకుల ఆదరణ పొందింది. ఆ తర్వాత చాలాసార్లు పునఃప్రసారం అయ్యింది.

పూర్వం రాసిన ఉద్గ్రంథాలకూ, కొరుకుడుపడని పద్యాలకూ టీకా టిప్పణులు వచ్చిన సందర్భాలున్నాయి. ఆధునిక వ్యవహార భాషలో రాసిన కన్యాశుల్కానికి కూడా వచ్చాయంటే ఆశ్చర్యపోనక్కరలేదు! 125 ఏళ్ల క్రితం రాసిన కన్యాశుల్కంలో ఈనాటి యువతరానికి అర్థంకాని భాష, పలుకుబడులు ఎన్నో ఉన్నాయి. వాటిని విడమర్చి చెప్పాలనే ఉద్దేశంతో కన్యాశుల్కం రెండవ కూర్పుకు 'కన్యాశుల్కం టీకా టిప్పణి' తయారు చేశారు కె.వి.రమణారెడ్డి. దీన్ని వెలుగు రామినీడు 1991లో ప్రచురించారు. దీనికంటే ముందే 1980ల్లో కన్యాశుల్కం మొదటి కూర్పుకు వివరణాత్మక ఫుట్ నోట్స్ రాసి మనకందించారు బంగోరెగా ప్రసిద్ధులైన బండి గోపాలరెడ్డి.

అబ్బూరి రామకృష్ణారావు 1924లో రామవిలాస సభను ఏర్పాటు చేసి, ఆ సంస్థ తరపున శతాధిక ప్రదర్శనలు ఇచ్చారు. బక్షి శ్రీరామ్ త్రీడి వేదికను ఏర్పాటుచేసి, 300 స్పాట్ లైట్లు అమర్చి నాటకాన్ని రంగుల హరివిల్లులా ప్రదర్శించారు. రెండుసార్లు టీవీ సీరియల్‌గా ప్రసారమైంది. 1990లో దూరదర్శన్ తెలుగు డివిజన్‌లో పదమూడు వారాలపాటు ప్రసారమైంది. అందులో జె.వి.రమణమూర్తి 'గిరీశం'గా, శ్రుతి 'మధురవాణి'గా నటించారు. ఆ తర్వాత 2005లో 'మాటీవీ'లో 26 వారాలపాటు ప్రసారమైంది. దీనికి రావి కొండలరావు దర్శకుడు. గిరీశంగా గొల్లపూడి మారుతిరావు, మధురవాణిగా జయలలిత నటించారు.

రామారావు, సావిత్రి ప్రధాన పాత్రధారులుగా పి.పుల్లయ్య దర్శకత్వంలో డి.ఎల్.నారాయణ కన్యాశుల్కం సినిమాను నిర్మించారు. ఇది 1955 ఆగస్టు 26న విడుదలైంది. ఇందులో సామాన్య పాత్రగా ప్రవేశించి అసామాన్య పాత్రగా ఎదగడం మధురవాణి పాత్ర ప్రత్యేకత. అందులో గొప్పగా ఒదిగిపోయారు సావిత్రి. వేశ్య పాత్ర అయినప్పటికీ అశ్లీలం, ఎబ్బెట్టు లేకుండా సావిత్రి నటించిన తీరు అమోఘం. ఇక దగాకోరుగా, మాయలమారిగా గిరీశం పాత్రలో అద్భుతంగా జీవించారు ఎన్టీఆర్. అయితే నాటకం సినిమాకు అనుగుణంగా కొన్ని మార్పులకు లోనైంది. 'నాటకమును యథాతథంగా చిత్రించుటకు వీలుపడనందున, కొన్ని సన్నివేశములలోను, సంభాషణలలోను యథోచితంగా మార్పులు చేయవలసి వచ్చింది. రసజ్ఞులు సహృదయంతో స్వీకరించవలెనని ప్రార్థన' అని ప్రారంభంలోనే చెప్పారు. అయిదారు గంటల నిడివిగల నాటకాన్ని మూడు గంటల్లో కుదించి చెప్పడం కత్తి మీద సామే! నాటకంలోని ఆత్మ చెడుతుందని చిత్రీకరణకు ముందే విమర్శలను ఎదుర్కొన్నప్పటికీ కన్యాశుల్కం నాటకంలాగా సినిమా కూడా క్లాసిక్‌గా నిలిచింది.


❖ జె.రాయమల్లు
9951428183

• కోట్

పూర్ రిచ్చర్డు చెప్పినట్టు...

గురజాడ అప్పారావు తన కన్యాశుల్కం నాటకంలో గిరీశం చేత ఒకటి లేదా రెండు మూడు పాదాలుగా ఆంగ్ల సూక్తులనో, ఆంగ్ల పద్యాలనో కొన్నింటిని చెప్పించారు. అందులో ఒకటి: పూర్ రిచ్చర్డు చెప్పినట్టు, పేషన్సు ఉంటేనే కానీ లోకములో పని జరగదు.

గిరీశం చేత గురజాడ పలికించిన ఆ ఉవాచ బెంజమిన్ ఫ్రాంక్లిన్‌ది. దాని మూలం: He that can have patience can have what he will.


బెంజమిన్ ఫ్రాంక్లిన్

బెంజమిన్ ఫ్రాంక్లిన్(17 జనవరి 1706- 17 ఏప్రిల్ 1790) అమెరికాకు చెందిన పరిశోధకుడు, దౌత్యవేత్త, అమెరికా సంయుక్త రాష్ట్రాల నిర్మాతల్లో ఒకడు, రచయిత, ముద్రాపకుడు, రాజకీయ సిద్ధాంతకర్త, రాజకీయ నాయకుడు, 'పోస్టు మాస్టర్', శాస్త్రవేత్త, అన్వేషకుడు, ప్రజాసేవకుడు. పిడుగు నిరోధకాన్నీ, చత్వారపు కళ్లద్దాలనీ కనుగొన్నారు. ఆనాటి అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని వలస ప్రాంతాల ఐక్యత కోసం ఎంతగానో పాటుపడినందువల్ల The First American బిరుదుతో గౌరవింపబడిన వ్యక్తి. ఆయన తనకు 'పూర్రిచ్చెర్డు' అని మారుపేరు పెట్టుకున్నారు. ఆయన సూక్తులు ఎంతగానో పేరు పొంది, ఎందరో ఉపయోగించుకున్నారు. అలా గురజాడ కూడా పేషన్స్ మీద ఆయన చెప్పిన సూక్తిని తన కన్యాశుల్కంలో వాడేరు.

❖ వేదప్రభాస్
9490791568

• కవిత



చరాచర

నీడల చేతులతో
ఎత్తుకుని ముద్దాడుతావు
పిల్లల మీద
రెప్పలతో దరువేస్తూ
లోతులు చూస్తావు

నీతో సుఖించి, నిద్రించి
వేకువనే ఉడాయించే
చీకటి చెలికాండ్రను
సాగనంపి
బిడ్డల తల్లివవుతావు

నెత్తిన కొంగుతో
పరుగెత్తుకొచ్చి
నీ పాదాల వద్ద
ముడుచుక్కూచుంటుంది నేల
దారుల చద్ది మూటవు


నీ దెప్పుడూ పరిమళ భాష
నువ్వొదిలే పుక్కిలి
మల్లెల ముల్లె
నీ ఊపిరి ఉద్యాన వనం

చక్రవర్తి నెత్తుటి చేతులు
కడిగిన నీటితో పుట్టావు
తిరగబడి శిరసులిచ్చినవారి
చరిత్రను గానం చేస్తావు
కదలవు, కదిలిస్తావు

❖ నిజం

• కవిత

పూలు వికసించే వేళ



గాలి దిగులుగా కదలక ముడుచుకుంది
ఆకాశం కూలి వర్షం కురుస్తూనే వుంది ఆగకుండా
పూలన్నీ వికసించి, ఇక తలలు వాల్చి, రాలేందుకు ఎదురుచూస్తున్నాయి
తూనీగ రెక్కలపై మోస్తున్న గడచిన జ్ఞాపకాలు కరిగిపోతున్నాయి
ఇంకా మేల్కొనని కలలు కూడా నెమ్మదిగా మరణించాయి
సన్నటి నొప్పేదో పాత గాయాల్ని రేపుతూ జరజరా పాకుతోంది
ఎన్నెన్నెటికో పగిలిపోయిన మనసు మాత్రం నవ్వుతుంది మెత్తగా

ఎందుకో మళ్లీ గుర్తుకొస్తాయి
ఇసుక ఎడారులలో తుపాను గాలి పాడే వాయులీన గానాలు
తగలబడుతున్న సముద్రాలు నారింజ రంగు చేతులు చాచి చేసిన నృత్యాలు
అడవులు నేలకూలుతూ చేసిన ఆర్తనాదాలు
వెన్నెలను మింగి, ఆనాటి రాత్రి, కొండచిలువలా బద్ధకంగా నిదరోవడం
ఎందుకో మళ్లీ గుర్తుకొస్తుంది


పూలు సుతిమెత్తగా విచ్చుకుంటున్న చప్పుడు జోలపాడే వేళ
అలలుగా కదులుతున్న మేఘాల శిఖరాగ్రాలపైన, లోయలలోనా
బాధలను, దుఃఖాలను పోగొట్టే చిరునవ్వుల వెలుగు రవ్వలు ఏవో
తళుక్కున మెరుస్తూ, అందుకొమ్మని కవ్విస్తాయి
అనేక ఏళ్లుగా మిగిలిన, ఏదో ఇంకా దొరకని దేనికోసమో
ఎక్కడెక్కడో వెతికిన దివారాత్రులు ఇహ ముగిసినట్లనిపిస్తుందొక ఘడియ

సరిగ్గా అప్పుడెప్పుడో జరిగినట్లు
పూలు, ఆకులు అన్నీ రాలిపోయి, మంచు గడ్డకట్టిన దినాలలో
పసిపిల్లల లేత పాదాలు నడిచిన మేరా ఆ జాడలలో
గరికపూలు తలయెత్తి వెర్రిగా నవ్వినట్లు
రంగురంగుల పూలు తిరిగి అంతటా మొగ్గలేస్తాయి నెమ్మనెమ్మదిగా.
చల్లటి మంచు అప్పుడిక మెల్లగా కరుగుతుంది.
పసరు వాసనలతో గాలి రివ్వున వీస్తుంది నలుదిక్కులా
తొలకరి జల్లులలో తడిసిన కలల విత్తనాలు మొలకెత్తి చిగురిస్తాయి
పూలు మళ్లీ వికసించే వేళ లోకానికి ఎలాగోలా తెలిసిపోతుంది

❖ విమల

• కొత్త పుస్తకాలు


సదానంద్ శారద కథలు



పేజీలు: 276; వెల: 180; ప్రతులకు: నవచేతన పబ్లిషింగ్ హౌస్, గిరిప్రసాద్ భవన్, జి.ఎస్.ఐ. పోస్టు, బండ్లగూడ(నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 24224453

అర్ధాంగి పేరును తనకు జోడించుకున్న కథకుడు సదానంద్ శారద. 'ఒక ప్రభుత్వం దేశాన్ని పాలించగలదేమో కాని సమాజాన్ని పాలించలేదు. సమాజాన్ని ప్రభావితం చేసేదీ, సంస్కరించేదీ సాహిత్యం' అని నమ్ముతారు. ఆ లక్ష్యంతోనే ఆయన 1970, 80ల్లో కథలు రాశారు. 30 కథలతో ఈ సంకలనాన్ని నవచేతన అందుబాటులోకి తెచ్చింది.

తలకిందుల లోకం



మూలం: మనీషా సేఠి 'కాఫ్కాలాండ్'; తెలుగు: ఆర్.శశికళ; పేజీలు: 168; వెల: 150; ప్రచురణ: మలుపు, 2-1-1/5, నల్లకుంట, హైదరాబాద్-500044. ఫోన్: 9866559868

'తలకిందుల లోకం కౌంటర్ టెర్రరిజానికి ఉన్న చీకటి కోణాలను వెలికి తీస్తుంది. ముంబై నుండి బెంగళూరు దాకా, ఢిల్లీ నుండి మధ్యప్రదేశ్ దాకా ఉన్న చాలా ముఖ్యమైన కేసులను పరిశీలించి, టెర్రర్ కేసుల విచారణ అంటే ఏదో ఒక మేరకు చట్టాన్ని ఉల్లంఘించడం మాత్రమే కాదనీ, తామేమి చేసినా ఎవ్వరూ ఏమీ అనరనే భరోసాతో ముందే ఏర్పరుచుకున్న దురభిప్రాయాలతో, క్రూరహింసను అమలుపరచడమనీ రచయిత నిరూపిస్తుంది'. అయితే అనువాదం మరింత సాఫీగా ఉండాల్సింది.

• నాకు నచ్చిన 5 పుస్తకాలు

బలిపీఠం నుంచి భాగవతం దాకా


డా॥ నలిమెల భాస్కర్
9704374081

1969వ సంవత్సరానికి కాస్త అటో యిటో 'బలిపీఠం' చదివాను. రంగనాయకమ్మ రచన. ఒక నవలలోని ఇతివృత్తం ఉదాత్తంగా వుండాలనీ, పాత్రలు సమాజంలోంచి రావాలనీ, సంభాషణలు సహజంగా వుండాలనీ, శిల్ప సంయోజనం కళాత్మకంగా వుండాలనీ... యింకా యిటువంటి పెద్దపెద్ద మాటలు తెలియని వయస్సు నాది. అప్పటికి నాకు పదమూడేళ్ళే! అయితేనేం... భాస్కర్‌ను పెళ్ళి చేసుకోవాలని ఆశించిన తారలోని భంగపాటూ, హరిజనుడూ ఆదర్శ యువకుడూ అయిన భాస్కర్ బ్రాహ్మణ బాల వితంతువైన అరుణను వివాహం చేసుకొని పడిన బాధలూ, నవల చివరలో అరుణ తన అవసాన దశలో పశ్చాత్తాపపడుతూ భాస్కర్‌తో మాట్లాడిన మాటలూ నన్ను కళ్ళనీళ్ళ పర్యంతం చేశాయి. నా పఠన ప్రస్థానంలో చిన్నతనంలోనే బలంగా నాటుకున్న స్మృతి శకలం అది.

1977 వచ్చేసింది ఎమర్జెన్సీ పీడ తొలగిపోయింది. కరీంనగర్‌లో కల్లోలంగా ఉంది. అప్పటికి నాకు ఇరవై ఏళ్ళు. ఉడుకు నెత్తురు ఉరకలేస్తున్న ప్రాయం. 'మహాప్రస్థానం' కంటబడింది. నేను వెంటపడ్డాను. అది నా ఒంటపట్టింది. మంచి కండపుష్టి కలిగిన ఆ కవిత్వం దాదాపు కంఠతాపాఠమైంది. శ్రీశ్రీ సామాన్యుణ్ణి సాహిత్యంలో మాన్యుణ్ణి చేశాడు. కష్టజీవులు ఇష్టజీవులయ్యారు. కర్మవీరులు ధర్మ ధీరులయ్యారు. 'కవితా ఓ కవితా' చదివి కదిలిపోయాను. మా తరాన్ని ఒక ఊపు ఊపి, కొత్త చూపు నిచ్చి, ఓ రకం కైపులో ముంచి, ప్రజల వైపు నిలబెట్టిన మహాప్రస్థాన స్థానం తెలుగు సాహిత్యంలోనే నిరుపమానం.

ఆ తర్వాత తిలక్ 'అమృతం కురిసిన రాత్రి' చదివాను. ఆ రాత్రికి జడవలేదు. అమృతంలో తడిసాను. ఆ అమృతం వల్ల మరణాన్ని జయించామో లేదో కాని అద్భుతమైన కవిత్వ పఠనంతో జీవించనైతే జీవించాము. 'ఆర్తగీతం' చదివి నా కార్జాలు కాలిపోయినై. గుండెలు కూలిపోయినై. 1956 నాటి పరిస్థితుల్లో పెద్దగా యిప్పటికీ మార్పులు లేకపోవటం పెద్ద విషాదం. తిలక్ వల్ల కవిత్వం ఒక ఆల్కెమీ అని తెలిసింది. కవితకు అభ్యుదయ కాంక్ష వున్న వస్తువే కాదు, కళాత్మకమైన శైలీ రమ్యత కూడా అవసరం అన్న అవగాహన కలిగింది.

1995 వచ్చింది. పరిస్థితులు మారినై. ప్రపంచీకరణ దుష్ప్రభావం మొదలైంది. అస్తిత్వవాద ఛాయలు సాహిత్యంలో కనిపించినై. సమాజంలో ఆ అస్తిత్వ పరివేదనలో భాగంగా తెలంగాణ ఉద్యమం మొదలవుతున్నది. తెలంగాణ కవుల్ని ఒక ప్రత్యేకమైన అభినివేశంతో చదవాలన్న తపన పెరిగింది. పోతన్న దగ్గరికి పోయాను. అతను బాగ్రవతం చేసి రాసిన భాగవతం ఎనిమిది స్కంధాలూ చదివాను. అతని భక్త్యావేశ పారమ్యానికి పరవశుణ్ణి అయ్యాను. కవిత్వమే కాదు, కవుల వ్యక్తిత్వాలూ ఉన్నతంగా వుండాలన్న నా అభిమతానికి అతి దగ్గరగా పోతన కన్పించాడు. పోతన భావజాలంతో నాకు పూర్తిగా ఏకీభావం లేకున్నా ఆ కవిత్వంలోని నిమగ్నత నన్ను ముగ్ధుణ్ని చేసింది. ఇప్పటికి భాగవతాన్ని మూడుసార్లు చదివాను. మిల్టన్ 'పారడైజ్ లాస్ట్'లోని ఉదాత్త శైలి పోతన్నలో కనిపించింది.

ఇక ఆ తరువాత 'మట్టి మనిషి' దగ్గరికి వెళ్ళాను. వాసిరెడ్డి సీతాదేవి నవల. గొప్ప రచన. మట్టిలో మట్టిగా మారి నేలలోంచి రత్నాల రాశులు తీస్తున్న సాంబయ్య కనిపించాడు. అతని కొడుకు కోడలు వరూధిని వల్ల పట్నం వెళ్ళాడు. పట్టణ ప్రలోభంలో మాయలో వరూధిని గల్లంతైంది. చివరికి ఆత్మహత్య చేసుకుంది. ఆమె భర్త వెంకటపతిదీ అదే దుర్గతి. వాళ్లకో కొడుకు. వాడు పల్లెలో వున్న తాతను ఆశ్రయించాడు. ఆద్యంతం మలుపులతో, ఆసక్తికరమైన కథనంతో, దున్నేవాడిదే భూమి అంటూ, తుపాకితోనైనా దాన్ని సాధిస్తానని రవి నోట పలికించిన మాటలు నవలకు మంచి ముక్తాయింపునిచ్చాయి.

తెలుగు సాహిత్యానికి మాత్రమే పరిమితమై ఆలోచించినప్పుడు ఈ ఐదు పుస్తకాలూ నాకు బాగా నచ్చిన పుస్తకాలు ఆయా సన్నివేశాల్లో.

• ఈవెంట్

ఈశాన్య, దక్షిణ సమాగమం

కేంద్ర సాహిత్య అకాడెమీ ఆధ్వర్యంలో నిన్నటి నుంచి 'ఈశాన్య, దక్షిణ రచయితల సమాగమం' విజయవాడ లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్లో జరుగుతోంది. నేడు తెలుగు తరపున పి.సత్యవతి, నల్లపనేని విజయలక్ష్మి, బండ్ల మాధవరావు, ఎస్.నాగమల్లేశ్వరరావు పాల్గొంటున్నారు.

కవయిత్రులకు అధ్యయన శిబిరం

తెలంగాణ సారస్వత పరిషత్తు ఆగస్టు 27, 28 తేదీల్లో 15-40 ఏళ్ల మధ్య గల వర్ధమాన కవయిత్రులకు శిక్షణా శిబిరం ఏర్పాటుచేయనుందని ప్రధాన కార్యదర్శి జె.చెన్నయ్య తెలియజేస్తున్నారు. ఆసక్తిగలవారు తెల్ల కాగితంపై పూర్తి వివరాలు రాసి, ఇటీవల రాసిన ఒక కవితను జత పరిచి ఆగస్టు 16లోగా స్వయంగా గానీ, మెయిల్ ద్వారా గానీ అందజేయాలి. చిరునామా: తిలక్ రోడ్, అబిడ్స్, హైదరాబాద్-1. ఫోన్: 040-24753724. మెయిల్: telanganasaraswatha parishath@gmail.com

వానమామలై జయంతి వేడుక



వానమామలై వరదాచార్యులు 105వ జయంతి వేడుక ఆగస్టు 17న సాయంత్రం 6:15కు రవీంద్రభారతిలో జరగనుంది. వక్తలు: వానమామలై రవీంద్రాచార్యులు, రావికంటి వసునందన్, డి.సురేశ్ కుమార్, పెండ్యాల కిషన్ శర్మ, ఆచార్య ఫణీంద్ర. కె.వి.రమణ, తిరుమల శ్రీనివాసాచార్య, మామిడి హరికృష్ణ అతిథులు.

సంస్కృతి- చరిత్ర ఆవిష్కరణ

శైలజ బండారి 'మన సంస్కృతి-చరిత్ర' ఆవిష్కరణ ఆగస్టు 18న సాయంత్రం 6 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనుంది. పాశం యాదగిరి, శిలాలోలిత. జె.వి.వి.రమేశ్, కొండవీటి సత్యవతి, కాసుల ప్రతాప్‌రెడ్డి అతిథులు.

పద్యకవుల కోసం విజ్ఞప్తి

'అనంతపురం జిల్లా పద్య సాహిత్య వికాసం' గ్రంథాన్ని సమగ్రం చేయడానికి అనంతపురంలో నివసించిన పద్యకవుల వివరాలు, రచనలు ఆగస్టు 31లోగా పంపవలసిందిగా కోరుతున్నారు ఆమళ్లదిన్నె వేంకట రమణప్రసాద్. ఫోన్: 9440596127. ఈమెయిల్: avemrapra@gmail.com

దిమాక్ ఖరాబ్ ఆవిష్కరణ

మోహన్ రుషి 'దిమాక్ ఖరాబ్' ఆవిష్కరణ ఆగస్టు 20 ఉదయం 10 గంటలకు మిర్యాలగూడలోని మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంలో జరగనుంది. కట్టా శేఖర్ రెడ్డి, సుబ్బారావు సార్, సురేంద్రరాజు, గోరేటి, కార్టూనిస్ట్ శంకర్, సంగిశెట్టి, పసునూరి, వేనేపల్లి, పున్నా కృష్ణమూర్తి పాల్గొంటారు.

రష్యన్ జానపద కథలు...

అనిల్ బత్తుల అనువదించిన 'రష్యన్ జానపద కథలు' ఆవిష్కరణ ఆగస్టు 19న ఉదయం 10:30కు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరగనుంది. ఆవిష్కర్తలు: చిన్నారి, బబ్లు. అతిథులు: మోహన్, కుమార్ కూనపరాజు, చైతన్య పింగళి.

కవిసంగమం- ఆవిష్కరణ

ఆగస్టు 20న సాయంత్రం 6 గంటలకు గోల్డెన్ త్రెషోల్డ్, హైదరాబాద్‌లో జరిగే కవిసంగమంలో జూపల్లి ప్రేమ్‌చంద్, వనపట్ల సుబ్బయ్య, రజిత కొమ్ము, ధర్ మురళి, గరిగె రాజేష్ తమ కవితల్ని వినిపిస్తారు. ఇందులోనే అశోక్ అవారి కవితాసంపుటి సహజవాక్యం ఆవిష్కరణ కానుంది.

గ్రహం అనుగ్రహం

శ్రీ హేవిళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు, శ్రావణ మాసం. తిథి బ.సప్తమి సా.6.00 వరకు, తదుపరి అష్టమి. నక్షత్రం భరణి రా.3.14 వరకు, తదుపరి కృత్తిక. వర్జ్యం ప.1.34 నుంచి 3.04 వరకు. దుర్ముహూర్తం ప.12.29 నుంచి 1.20 వరకు, తదుపరి ప.3.01 నుంచి 3.51 వరకు. అమృత ఘడియలు రా.10.40 నుంచి 12.11 వరకు.

సూర్యోదయం : 5.46
సూర్యాస్తమయం : 6.24
రాహుకాలం : ఉ.7.30 నుంచి 9.00 వరకు
యమగండం : ఉ.10.30 నుంచి 12.00 వరకు

నమాజ్ వేళలు



ఫజర్	4.43
జొహార్	12.21
అసర్	4.48
మగ్రీబ్	6.43
ఇషా	7.58



మైనింగ్‌పై తరచుగా అడిగే ప్రశ్నలు (FAQలు)

ప్రశ్న 1 రూ. 75 లక్షల కంటే తక్కువ గల టర్నోవర్ గల చిన్న మైనింగ్ లీజ్ హోల్డర్లు కాంపోజిషన్ స్కీమ్ క్రింద నిర్వహించవచ్చునా?
జవాబు కేంద్ర వస్తు, సేవల పన్ను చట్టం, 2017 (CGST చట్టం, 2017)లోని సెక్షన్ 10(1) ప్రకారం గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం టర్నోవర్ రూ. 75 లక్షలకు మించని నమోదిత వ్యక్తి కాంపోజిషన్ స్కీమ్ క్రింద GST చెల్లింపునకు అర్హులవుతారు.

ప్రశ్న 2 కాంపోజిషన్ పథకంలో ఖనిజాలు మరియు ముడి లోహాల కోసం GST రేటు ఎంత?
జవాబు ప్రక్రియ తయారీకి సంబంధించిన ది అయినందున, పన్నురేటు 1% (CGST) మరియు 1% (SGST/UTGST) గా ఉంటుంది మరేఇతర విషయంలోనైనా రేటు 1/2% (CGST) మరియు 1/2% (SGST/UTGST)గా ఉంటుంది.

ప్రశ్న 3 వారు SGST/CGST హెడ్స్ క్రింద విడివిడిగా GST డిపాజిట్ చేయాలా?
జవాబు అవును. సింగిల్ రిటర్న్ క్రింద కామన్ పోర్టల్ ద్వారా సింగిల్ చలాన్ జెనరేట్ చేయడం ద్వారా CGST మరియు SGST/UTGST క్రింద విడివిడిగా GSTచెల్లించాలి.

ప్రశ్న 4 చిన్న మైన్ లీజ్ హోల్డర్ అంతర్‌రాష్ట్ర సరఫరా చేపట్టవచ్చునా? దానికి కాంపోజిషన్ స్కీమ్ వినియోగించుకోవచ్చునా? చేపట్టవచ్చునా, దానికి కాంపోజిషన్ స్కీమ్ వినియోగించవచ్చునా?
జవాబు లేదు. సరఫరాదారు కాంపోజిషన్ స్కీమ్ వినియోగించుకోవాలని ఎంచుకుంటే, అతను అంతర్‌రాష్ట్ర సరఫరా చేపట్టకూడదు.

ప్రశ్న 5 అంతర్‌రాష్ట్ర సరఫరా విషయంలో ఖనిజాలు మరియు ముడిలోహాలకు IGST రేటు ఎంత?
జవాబు ప్రస్తుతం, IGST రేటు CGST మరియు SGST/UTGST రేట్ల మొత్తం గా ఉండి ఈ రేట్లు ప్రకటించబడినవి మరియు ప్రజలకు లభిస్తాయి.

ప్రశ్న 6 కాంపోజిషన్ స్కీమ్‌లో గని యజమాని నుంచి ఖనిజాల సరఫరాపై కొనుగోలుదారు ఇన్‌పుట్ క్రెడిట్ పొందగలరా?
జవాబు లేదు. కాంపోజిషన్ స్కీమ్ క్రింద పన్ను చెల్లించే వ్యక్తి పన్ను ఇన్వాయిస్ జారీ చేయలేరు మరియు అతని సరఫరాలపై పన్ను వసూలు చేయలేరు. కనుక కాంపోజిషన్ స్కీమ్ క్రింద సరఫరాదారు చెల్లించే పన్ను క్రెడిట్‌ను కొనుగోలుదారు వినియోగించలేరు.

ప్రశ్న 7 స్వీకర్త రివర్స్ చార్జ్ క్రింద పన్ను చెల్లించాలా?
జవాబు నమోదుకాని సరఫరాదార్ల నుంచి కొనుగోళ్ళ విషయంలో మాత్రమే CGST చట్టం, 2017లోని సెక్షన్ 9(4) క్రింద రివర్స్‌చార్జ్ మెకానిజంపై GST చెల్లించాలి. కాంపోజిషన్ స్కీమ్ క్రింద పన్ను చెల్లించే గని యజమాని నమోదు కాబడినందున స్వీకర్తలు రివర్స్ చార్జ్ మెకానిజంపైన GST చెల్లించనవసరం లేదు.

ప్రశ్న 8 కాంపోజిషన్ స్కీమ్ క్రింద చిన్న గని యజమాని/లీజు హోల్డర్ పూర్తి GST విధానికి మారినపుడు ప్రభావిత పరిమితి ఎంత, నిబంధనలు ఏమిటి?
జవాబు CGST చట్టం, 2017లోని సెక్షన్ 10(3) ప్రకారం చిన్న గని యజమాని/ లీజుహోల్డర్‌చే వినియోగించబడిన ఆప్షన్ ఆర్థిక సంవత్సరంలో అతని మొత్తం టర్నోవరు రూ.75 లక్షలకు మించితే ఆరోజు నుంచి అమలుతో అది రద్దు అవుతుంది. ఇతర నిబంధనలకు సంబంధించిన వివరాల కోసం CGST చట్టం, 2017లోని సెక్షన్ 10 మరియు అందులో రూపొందించిన నిబంధనలను గమనించవలెను.

ప్రశ్న 9 కాంపోజిషన్ స్కీమ్ క్రింద రటర్న్ దాఖలు, పాటింపు సరళతరంగా ఉంటుందా?
జవాబు అవును. రిటర్న్ ఫైలింగ్ మరియు పాటింపు కాంపోజిషన్ పథకం క్రింద సరళంగా ఉంటుంది. నమోదిత వ్యక్తి ఫారం GSTR-4లో మూడునెలల ప్రాతిపదికపై ఒక రిటర్న్ మాత్రమే దాఖలు చేయాలి.

ప్రశ్న 10 GST నుంచి మౌలిక మినహాయింపు పరిమితి మైనింగ్‌లోని అతిచిన్న మరియు సూక్ష్మ రంగానికి వర్తిస్తుందా?
జవాబు అవును. రూ. 20 లక్షల మౌలిక మినహాయింపు పరిమితి (ప్రత్యేక కేటగిరి రాష్ట్రాల విషయంలో రూ. 10 లక్షలు) మైనింగ్‌లో కూడా అతిచిన్న మరియు సూక్ష్మ రంగానికి వర్తిస్తుంది. అయితే, పన్ను విధించతగు సరఫరాలో నిమగ్నమైన మరియు మొత్తం వార్షిక టర్నోవర్ కలిగి ఉన్న వ్యక్తి (ప్రత్యేక కేటగిరి రాష్ట్రాలు కాకుండా ఏ రాష్ట్రంలోనైనా రూ. 20 లక్షలకు మించితే) GST క్రింద నమోదు చేయించుకోవలసి ఉంటుంది. క్రమబద్ధమైన పన్ను విధించ తగు వ్యక్తులద్వారా నెలవారీ పద్ధతిపై మరియు కాంపోజిషన్ స్కీమ్ క్రింద నమోదైన పన్ను విధించతగు వ్యక్తులచే త్రైమాసిక పద్ధతిపై రిటర్న్ దాఖలు చేయాలి.

ప్రశ్న 11 మొత్తం టర్నోవర్ అంటే ఏమిటి?
జవాబు CGST చట్టం, 2017లోని సెక్షన్ 2(6) ప్రకారం మొత్తం టర్నోవర్ అంటే పన్ను విధించతగు సరఫరాల (రివర్స్‌చార్జ్ పద్ధతిపై వ్యక్తి చెల్లించే పన్నుపై ఇన్‌వార్డ్ సరఫరాల విలువమినహా) మినిహాయింపు సరఫరాలు, వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి ఎగుమతి మరియు అదే పర్మనెంట్ అకౌంట్ నంబరు గల వ్యక్తుల అంతర్‌రాష్ట్ర సరఫరాల మొత్తం విలువ అఖిల భారత ప్రాతిపదికపై చేయాలి, అయితే ఇందులో కేంద్ర పన్ను, రాష్ట్ర పన్ను కేంద్రపాలిత ప్రాంత పన్ను, సమీకృత పన్ను మరియు పరిహారసెస్ మినహాయించబడతాయి.

ప్రశ్న 12 నమోదు కాని వ్యక్తి నుంచి వస్తువుల కొనుగోలుదారు రివర్స్ పన్ను చెల్లించాలా?
జవాబు నమోదుకాని వ్యక్తి అయిన సరఫరాదారు నుంచి పన్నువిధించతగు వస్తువులు లేదా సరఫరాలు స్వీకరించే నమోదిత వ్యక్తి రివర్స్ చార్జ్ మెకానిజం క్రింద GST చెల్లించుటకు బాధ్యులౌవుతారా. అయితే ప్రకటన నంబరు 8/2017-కేంద్ర చట్టం (రేటు) తేది 28 జూన్, 2017 ప్రకారం అతను నమోదు చేయించుకోనట్లయితే ఎవరేని లేదా సరఫరాదార్ల అందరినుంచి నమోదిత వ్యక్తిచే స్వీకరించబడే వస్తువులు మరియు /లేదా సేవల సరఫరాల మొత్తం విలువ ఒకరోజులో ఐదువేల రూపాయల వరకు ఉంటే రివర్స్ చార్జ్ మెకానిజం క్రింద పన్ను నుంచి మినహాయించబడతారు. విలువ రూ. 5000/- మించితే ఈ మినహాయింపు వర్తించదు.

ప్రశ్న 13 వస్తువులు మరియు సేవల కొనుగోలుదారు సేవలు/ వస్తువులు విలువను సరఫరాదారుకు చెల్లించవచ్చునా మరియు సరఫరాదారు ఖాతాలో ఇన్వాయిస్ యొక్క GST కాంపోనెంట్ డిపాజిట్ చేయవచ్చునా. అలాచేస్తే కొనుగోలుదారు ఎప్పుడు ఇన్‌పుట్ క్రెడిట్ క్లెయిమ్ చేయవచ్చును. సరఫరాదారు ఖాతా నుంచి టాలీ అయిన అదే క్రాస్ ఎంట్రీ అతను పొందగలడా?
జవాబు లేదు. ఈ ఆప్షన్ GST చట్టం క్రింద లభించదు.

ప్రశ్న 14 కొనుగోలుదారు మరియు సరఫరాదారు మధ్య నాణ్యత, బరువు మొదలైన వాటికి సంబంధించి ఏవేని వివాదాలు ఉంటే మరియు వినియోగం కోసం తగినవిగాలేనట్లు కనుగొనబడినందున వస్తువులు పూర్తిగా లేదా పాక్షికంగా తిరిగి ఇవ్వబడితే , అధికంగా చెల్లించిన పన్ను కాంపోనెంట్‌ను భవిష్యత్ పన్ను లయాబిలిటీ నుంచి సర్దుబాటు చేయవచ్చునా?
జవాబు అట్టి సందర్భాలలో, సరఫరాదారు CGST చట్టం, 2017లోని సెక్షన్ 34(1) నిబంధనలకు అనుగుణంగా స్వీకర్తకు క్రెడిట్ నోట్ జారీ చేయవచ్చును.

ప్రశ్న 15 కాంట్రాక్టర్ బిల్స్ నుంచి లిక్విడిటీ డ్యామేజ్ (LD) తగ్గింపు/పెనాల్టీ తగ్గింపు ఉంటే మరియు లక్షిత కనీసస్థాయి నుంచి వార్షిక కాంట్రాక్ట్యువల్ పరిమాణం (ACQ) వరకు బొగ్గు లిఫ్టింగ్ చేయనందుకు పెనాల్టీ విధింపునకు GST విధించబడుతుందా?
జవాబు అవును, CGST చట్టం,2017లోని షెడ్యూలు II ప్రకారం ఇది "టాలరేటింగ్ యాన్ యాక్ట్" సర్వీసుగా ఉంది, అందువల్ల GST వర్తిస్తుంది.

ప్రశ్న 16 మైనింగ్ లీజు హోల్డర్ నుంచి వస్తువుల సరఫరా కోసం ఇన్వాయిస్ ఇచ్చే సమయంలో GST చెల్లించాలా లేదా ఆర్డర్ బుకింగ్ కోసం మైనింగ్ కంపెనీచే స్వీకరించే అడ్వాన్స్ మొత్తంపై అది వర్తిస్తుందా?
జవాబు CGST చట్టం, 2017లోని సెక్షన్ 12(2) నిబంధనల ప్రకారం వస్తువుల సరఫరా సమయంలో ఇన్వాయిస్ జారీ తేది లేదా చెల్లింపు స్వీకరణ తేదీ, ఏది ముందైతే అది అవుతుంది. ఆ ప్రకారం ఇన్వాయిస్ జారీకి ముందు స్వీకరించిన అడ్వాన్స్ చెల్లింపుపై GST చెల్లించాలి.

ప్రశ్న 17 సరఫరాదారు స్వీకరించిన ప్రతీ అడ్వాన్స్‌పై "రిసిప్ట్ వోచర్" జారీ చేస్తారా?
జవాబు అవును, CGST చట్టం,2017లోని సెక్షన్ 31(3)(d) ప్రకారం, సరఫరాదారు స్వీకరించిన ప్రతీ అడ్వాన్స్ కోసం "రిసిప్ట్ ఓచర్" జారీ చేయాలి.

ప్రశ్న 18 GSTR-1 లో స్వీకరించిన అడ్వాన్స్‌ను నేను ఎలా చూపించాలి?
జవాబు అడ్వాన్స్ పై అదే పన్ను కాలంలో ఇన్వాయిస్ జారీ చేయబడుతుంది. అడ్వాన్స్‌ల ఫారం GSTR-1లో విడిగా చూపించనవసరం లేదు. అయితే ఇన్వాయిస్‌లో పేర్కొన్న వివరాలు సిస్టమ్‌లోకి నేరుగా అప్‌లోడ్ చేయబడతాయి. పన్ను కాలము చివరి వరకు ఇన్వాయిస్‌లు జారీ చేయని అడ్వాన్స్‌ల వివరాలన్నీ ఫారం GSTR-1 లోని పట్టిక 11లో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికపై తెలియజేయాలి. ఈ అడ్వాన్స్‌లపై ఇన్వాయిస్‌లు జారీ చేయబడితే, వాటిని ఫారం GSTR-1లో ప్రకటించాలి మరియు ఫారం GSTR-1లో అప్‌లోడ్‌చేసిన ఇన్వాయిస్‌లపై చెల్లించబడే పన్నుపై అడ్వాన్స్‌లపై చెల్లించిన పన్ను సర్దుబాటుకు ఫారం GSTR-1లోని పట్టిక 11లో చేయాలి.

ప్రశ్న 19 అడ్వాన్స్‌పై సరఫరాలు చేయనట్లయితే డీలర్ GST తోపాటు అడ్వాన్స్ కోసం లేదా అడ్వాన్స్ కోసం మాత్రమే "రిఫండ్ ఓచర్" జారీ చేయాలా?
జవాబు GST మొత్తంతో పాటు అడ్వాన్స్ పూర్తి విలువ కోసం రిఫండ్ ఓచర్ ఇవ్వాలి.

ప్రశ్న 20 వివిధ లోడింగ్ పాయింట్‌ల నుండి మరియు సమయంలో చేసే బొగ్గు లిఫ్టింగ్ కోసం ఎన్నో కోట్లను మొత్తంగా ముందస్తుగా కొనుగోలుదారులు నగదును డిపాజిట్‌చేసే చోట నగదు అమ్మకం (రైల్/రోడ్)/ఇ-వేలం మొ॥ వాటిపై అమ్మకాల బిల్లింగ్ విషయంలో, ప్రత్యేకంగా రైల్ నగదు అమ్మకం విషయంలో " అడ్వాన్స్ రశీదు ఓచర్" మరియు ఇన్వాయిస్‌ల మధ్య అనుసంధానానికి క్లిష్టతరమా, అటువంటి సందర్భంలో నిర్దేశించిన సమయంలో అతని వద్ద ఇన్వాయిస్ ఇచ్చేటపుడు సర్దుబాటు కోసం ఎంత " బ్యాలెన్స్ అడ్వాన్స్" ఉందో ఒక పాయింట్ వద్ద బిల్లింగ్ వ్యక్తి ఎలా తెలుసుకుంటారు?
జవాబు GST క్రింద అడ్వాన్స్ స్థూల మొత్తాన్ని తెలియజేయాలి మరియు పన్ను చెల్లించబడాలి. అడ్వాన్స్‌ను పూర్తి మొత్తంపై సర్దుబాటు చేయవచ్చును. అడ్వాన్స్ స్వీకరణకు తదుపరి ఇన్వాయిస్‌ను ఇచ్చేటప్పుడు చెల్లించవలసిన పన్ను అడ్వాన్స్‌పై చెల్లించే పన్ను మొత్తం ద్వారా తగ్గుతుంది మరియు అడ్వాన్స్‌లో మిగిలిన మొత్తం భవిష్యత్ సరఫరాల కోసం సర్దుబాటు చేయవచ్చు.

ప్రశ్న 21 ఒక మైనింగ్ కంపెనీ ద్వారా JCB, టిప్పర్లు/డంపర్లతో సహా ఎర్త్ మూవింగ్ మెషినరీలన్నిటి కొనుగోలుపై విధించబడే GST ఇన్‌పుట్ క్రెడిట్‌గా అనుమతించబడుతుందా?
జవాబు CGST చట్టం, 2017లోని సెక్షన్ 17(5) (9)లోని నిబంధన అందులో ఇచ్చిన నిర్దేశిత ప్రయోజనాల కోసం మోటార్ వాహనంపై క్రెడిట్‌ను నిరోధిస్తుంది. తదుపరి, CGST చట్టం, 2017లోని సెక్షన్ 2(76)లోని నిబంధన ప్రకారం 1 మోటార్ వాహనం, అంటే మోటారు వాహన చట్టం, 1988లోని సెక్షన్ 2లోని క్లాజు(28)లో దానికి కేటాయించిన అదే అర్థాన్ని కలిగి ఉంటుంది. అందులో మైనింగ్ ఎక్విప్‌మెంట్ అనగా టిప్పర్లు, డంపర్లు చేరీ ఉండవు. అందువల్ల ప్రస్తుత నిబంధనల ప్రకారం, మైనింగ్ కంపెనీ ద్వారా వస్తువుల రవాణా కోసం ఉపయోగించే టిప్పర్లు, దంపర్లతోపాటు ఎర్త్ మూవింగ్ మెషినరీ కొనుగోలుపై విధించబడే GST ఇన్‌పుట్ క్రెడిట్‌ను అనుమతించబడతాయి.

ప్రశ్న 22 రాష్ట్ర ప్రభుత్వంచే మంజూరుచేయబడిన మైనింగ్ లీజు కోసం రాయల్టీ (ప్రభుత్వానికి చెల్లించేది) పైన GST చెల్లించాలా?
జవాబు అవును, రాయల్టీ పైన రివర్స్ చార్జ్ మెకానిజం క్రింద GST వర్తిస్తుంది. తదుపరి రివర్స్ చార్జ్ మెకానిజం క్రింద అట్టి GST చెల్లింపు కోసం, GST చెల్లింపు కోసం సరఫరా స్వీకర్త చేతులలో ITC గా అర్హమవుతుంది.

ప్రశ్న 23 మైనింగ్ కార్యకలాపాలకు వీలుకల్పించడానికి స్థిరాస్తులు (భూమి, ఆఫీసు, వేర్‌హౌస్, ప్రాసెసింగ్ యూనిట్, స్టాక్ యార్డ్) హైరింగ్ పైన ITC ఉంటుందా?
జవాబు అవును, భూమి, ఆఫీసు, వేర్‌హౌస్, ప్రాసెసింగ్ యూనిట్, స్టాక్ యార్డ్ హైరింగ్‌పైన చెల్లించిన GST, ఇవి ఉపయోగించినప్పుడు లేదా తదుపరి వ్యాపారం చేసినప్పుడు ITC గా అనుమతించబడును.

ప్రశ్న 24 GST క్రింద ఇన్‌పుట్ క్రెడిట్ వినియోగించుకునేందుకు కాలపరిమితి ఏమిటి?
జవాబు CGST చట్టం, 2017లోని సెక్షన్ 16(4)లోని నిబంధనల ప్రకారం మరుసటి సంవత్సరం సెప్టెంబరు నెల కోసం రిటర్న్ దాఖలుచేసిన గడువు తేదీ తరువాత లేదా వార్షిక రిటర్న్ దాఖలుచేసిన తరువాత ఏది ముందుంటే దాని ప్రకారం వర్తించదు.

ప్రశ్న 25 ఉపయోగించని ఇన్‌పుట్ క్రెడిట్ రిఫండ్ మొత్తం ప్రభుత్వం వాపసు ఇస్తుందా?
జవాబు CGST చట్టం, 2017లోని సెక్షన్ 54(3)లోని నిబంధనల మేరకు నిబంధనలకు లోబడి ఉపయోగించని ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ రిఫండ్, జీరో రేటెడ్ సరఫరాకు సంబంధించిన లేదా ఔట్‌పుట్ సరఫరా పైన పన్ను రేటు ఎక్కువగా ఉన్నా ఇన్‌పుట్స్ పైన పన్ను రేటు అకౌంట్ పైన ప్రోగైన ITC ఉన్నపోట వర్తిస్తుంది. అయితే, అట్టి ITC రిఫండ్, భారతదేశం వెలుపల అధిరోగా ఎగుమతిచేసిన ఎగుమతి సుంకం ఉంటే వర్తించదు.

ప్రశ్న 26 ఇన్‌పుట్ క్రెడిట్‌గా అనుమతించే మైనింగ్ కంపెనీలకు ట్యాక్స్ కన్సల్టెంట్స్, అడ్వకేట్స్, చార్టర్డ్ అకౌంటెంట్స్, ఎన్విరాన్‌మెంటల్ కన్సల్టెంట్స్, క్యాంటీన్ సర్వీస్ ప్రొవైడర్స్ మరియు ఇతర సర్వీస్ ప్రొవైడర్స్‌చే GST విధించబడుతుందా?
జవాబు CGST చట్టం, 2017లోని చాప్టర్-V లోని నిబంధనల ప్రకారం పరిమితులు మరియు ఇతర నిబంధనలకులోబడి కాలక్రమంలో లేదా తదుపరి వ్యాపారంలో ఉపయోగించే ఏదైనా ఇన్‌పుట్ సర్వీస్/ ఉపయోగించిన ఇన్‌పుట్స్ పైన ITC వుంటుంది. అయితే, క్యాంటీన్ సర్వీస్ ప్రొవైడర్స్ విషయంలో చెల్లించిన పన్ను క్రెడిట్‌గా లభించదు.

ప్రశ్న 27 ప్రతి ఉద్యోగి రూ. 50,000/- కంటే తక్కువ విలువతో వేతన ఒప్పందం ప్రాతిపదికన మరియు ఉపాధి కాలంలో ఉద్యోగులకు చెల్లించిన బొగ్గు ఉచిత జారీపైన GST వర్తిస్తుందా?
జవాబు యజమాని ద్వారా ఉద్యోగికి ఆర్థిక సంవత్సరంలో యాభైవేల రూపాయల విలువకు మించకుండా కానుకలు, వస్తుసేవలు లేదా రెండింటి సరఫరాగా పరిగణించబడవు(CGST చట్టం, 2017లోని షెడ్యూలు 1 ప్రకారం) వేతన ఒప్పందం పైన ఆధారపడి ఉచిత బొగ్గు జారీ కానుక కాదు. అందువలన ఈ కేసులో ఉచిత బొగ్గు జారీకి GST వర్తిస్తుంది.

ప్రశ్న 28 రవాణా వాహనం యొక్క యాజమాన్యంతో నిమిత్తం లేకుండా, గని నుండి కొనుగోలుదారుకు ఖనిజాల రవాణాపై ట్రాన్స్‌పోర్ట్ బిల్ ప్రకారం విధించబడే GST కొనుగోలుదారుకు ITC గా అనుతించబడుతుందా?
జవాబు గని నుండి కొనుగోలుదారుకు ఖనిజాల సరఫరా కొరకు FOR కాంట్రాక్టు విషయంలో రవాణా ఖర్చు కలుపుకుని పరిగణించబడే ఒక కాంపోజిట్ సరఫరాగా ఉంటుంది. అందువలన ఫార్వర్డ్ చార్జిపై GST ని ఖనిజాల సరఫరాదారుచే చెల్లించబడుతుంది మరియు క్రెడిట్ ఇతర విధంగా లభించే కొనుగోలుదారుకు లభిస్తుంది. ఖనిజాల సరఫరాదారు GTA చే చార్జి చేయబడిన రవాణా చార్జిపై రివర్స్ ఛార్జి ప్రాతిపదికపై కూడా పన్ను చెల్లించాల్సి ఉంటుంది మరియు దాని క్రెడిట్ ఖనిజాల సరఫరాదారుకు లభిస్తుంది. సరఫరా గత పనుల కాంట్రాక్టు విషయంలో GTA సర్వీస్ కొనుగోలుదారు మొదటిగా సరఫరాదారుగా నిర్ధారణ చేయబడి మరియు సర్వీసును కొనుగోలుదారుకు GTA ద్వారా బిల్లు చేయబడి మరియు ఖనిజాలు కొనుగోలుదారుకు ఖనిజాల సరఫరాదారుచే బిల్లు చేయబడితే, తదుపరిగా దాని క్రెడిట్‌ను తీసుకునేందుకు హక్కు కలిగిన కొనుగోలుదారుచే రివర్స్ చార్జి చెల్లించబడాలి. ఖనిజాలపై పన్ను ఖనిజాల సరఫరాదారుచే ఫార్వర్డ్ ఛార్జిపై చెల్లించబడుతుంది మరియు క్రెడిట్ ఇతర విధంగా లభించే కొనుగోలుదారుకు లభిస్తుంది.

ప్రశ్న 29 దూర ప్రాంతాలకు సరకు రవాణాలో రవాణా ఖర్చు కంటే ఖనిజాల విలువ తక్కువగా ఉన్నట్లయితే పైన తెలిపిన విధంగా సందర్భం విభిన్నంగా ఉంటుందా?
జవాబు పైన తెలిపిన ఉదాహరణ FOR కాంట్రాక్టుకు సంబంధించింది. కాంట్రాక్టు క్రింద సరఫరా కాంపోజిట్ సరఫరాగా వర్గీకరించబడుతుంది. అయితే అక్కడ ప్రాథమిక సరఫరా మరియు ఇతర సరఫరాలు సహజంగానే కట్టలు కట్టి మరియు మాములు వ్యాపారంలో ఒక దానితో మరొకటి కలపబడి సరఫరా చేయబడుతుంది. ప్రాథమిక సరఫరాపై GST రేటు ఈ కేసులో అనగా ఖనిజాలకు వర్తించు విధంగా GST వర్తించబడుతుంది.

ప్రశ్న 30 పరిశోధనా కంపెనీలు దేశంలో వివిధ రాష్ట్రాలలో వేలం కొరకు మైనింగ్ బ్లాకులను సిద్ధంచేయుట కొరకు పరిశోధనా కార్యకలాపాలను చేపడతాయి. అవి పరిశోధన కోసం రిగ్గులను ఉపయోగిస్తాయి. ఇంతకు ముందరి చట్టం క్రింద రిగ్ ఆపరేషన్స్‌పై CENVAT క్రెడిట్ లభిస్తుంది. GST కింద్ర ITC ని తీసుకొనుటకు కంపెనీ అర్హత పొందుతుందా?
జవాబు ఉత్పాదక వస్తువులుగా అకౌంట్స్ పుస్తకాలలో మూలధనంగా చేయబడిన రిగ్స్ కోర్సులో లేదా వ్యాపార తోడ్పాటులో ఉపయోగపడతాయి. అయితే ఇవి ఉత్పాదక వస్తువులుగా అర్హత పొందుతాయి మరియు దీనికి GST క్రింద ITC లభిస్తుంది.

ప్రశ్న 31 ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ (EC) మరియు ఫారెస్ట్రీ క్లియరెన్స్ (FC) మీటింగ్స్ పొందుట కొరకు మరియు గనులను నిర్వహించడానికి అనుమతిని పొందడం కొరకు ITC లభిస్తుందా?
జవాబు అవును కోర్సులో లేదా వ్యాపార తోడ్పాటులో భరించబడే వ్యయాలపై ITC లభిస్తుంది.

ప్రశ్న 32 టౌన్ షిప్స్, హాస్పిటల్స్ మరియు స్కూల్స్ నిర్మించడానికి మైనింగ్ కంపెనీలు ITC ని పొందడానికి అర్హమవుతాయా?
జవాబు లేదు. కోర్సులో లేదా వ్యాపార తోడ్పాటులో వినియోగించబడినప్పటికీ అటువంటి కార్యకలాపాలపై ITC కోసం మైనింగ్ కంపెనీలు అర్హత పొందవు. దీనికి సంబంధించి CGST చట్టం, 2017లోని సెక్షన్ 17(5) (C)లో ఏర్పాటు చేసిన నిబంధనలను చూడండి.

ప్రశ్న 33 ప్రాసెస్ చేసిన లేదా పూర్తిగా ముడి సరుకు రూపంలో ఎగుమతి చేయడానికి ఖనిజాలను పంపితే GST లేదా IGST నుండి మినహాయింపు లభిస్తుందా?
జవాబు IGST చట్టం, 2017లోని సెక్షన్ 16(1) నిబంధనల ప్రకారం వస్తువుల ఎగుమతిని సున్నా రేటుగల సరఫరాలుగా పరిగణించబడతాయి. తదుపరిగా IGST చట్టం, 2017లోని సెక్షన్ 16(3)లో నిబంధనల ప్రకారం ఒక నమోదిత వ్యక్తి (i) బాండ్/లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్ మరియు వినియోగించుకున్న ITC రిఫండ్ క్లెయిమ్ పై IGSTని చెల్లించకుండా లేదా (ii) అర్హతగల ITCని వినియోగించుకుంటూ IGST చెల్లింపుపై మరియు అటువంటి IGST రిఫండ్‌ను క్లెయిమ్ చేస్తూ వస్తువులను ఎగుమతి చేయవచ్చును.

ప్రశ్న 34 GST క్రింద వస్తువుల రిటర్న్ కొరకు విధానం ఏమిటి?
జవాబు CGST చట్టం, 2017లోని సెక్షన్ 34(1)లో నిబంధనల ప్రకారం, సరఫరా సమయంలో చెల్లించిన GST పై వస్తువుల రిటర్న్ విషయంలో అటువంటి వస్తువుల సరఫరాదారు, స్వీకరణదారు పేరును GST మొత్తంతో సహా పూర్తి విలువ కొరకు క్రెడిట్ నోట్ జారీ చేయవచ్చును మరియు దీని నుండి అటువంటి సరఫరా యొక్క సరఫరాదారుల అటువంటి GST క్రెడిట్‌ను పొందనట్లయితే మరియు ఒక వేళ పొందినట్లయితే అదే దానిపై విపర్య ITCని అతను కలిగి ఉంటాడన్న నిబంధనలకు లోబడి అతని అవుట్‌పుట్ ట్యాక్స్ చెల్లింపు తగ్గించేందుకు హక్కుదారుడవుతాడు.

ప్రశ్న 35 దేశంలోని జిల్లాలలో గల భారీ గనులు ప్రత్యేకించి రూరల్ మరియు వెనుబడిన ఏరియాలలో ఉన్న ప్రకారం మరియు ఏదేని IT మౌలిక సదుపాయాలు లేకుండా నిర్వహిస్తున్న అసంఖ్యాక భారీ గనులుగా సమస్యను పెద్దది చేయడం రిటర్న్‌లు దాఖలు కాలంలో మనం మద్దతును ఎలా పొందగలము?
జవాబు అటువంటి రిటర్న్‌లు దాఖలు కొరకు అవసరమైన మౌలిక సదుపాయాలతో ప్రాంతాలలోగల కంపెనీచే కేంద్ర కార్యాలయం నుండి రిటర్న్‌లను దాఖలు చేయవచ్చును.

ప్రశ్న 36 వర్క్స్ కాంట్రాక్ట్ జాబ్స్ (సేవల సరఫరాగా పేరు మార్చబడినది) పై GST TDS గానీ వర్తిస్తుందా? ఒకవేళ PSUs విషయంలో, CGST చట్టం, 2017లోని సెక్షన్ 51(1) క్రింద అటువంటి GST TDS a) శాఖ లేదా కేంద్ర ప్రభుత్వ లేదా రాష్ట్ర ప్రభుత్వ సంస్థ, లేదా b) స్థానిక అథారిటీ, లేదా c) ప్రభుత్వ ఏజెన్సీలు, లేదా d) అటువంటి వ్యక్తులు లేదా కౌన్సిల్ సిఫారసులపై ప్రభుత్వ ఏజన్సీలు, లేదా d) అటువంటి వ్యక్తులు లేదా కౌన్సిల్ సిఫారుసులపై ప్రభుత్వంచే గుర్తించబడిన విధంగా వ్యక్తుల కేటగిరీపై వర్తిస్తుందా?
జవాబు CGST చట్టం, 2017లోని సెక్షన్ 51(1) క్రింద TDS, TDS కొరకు ప్రభుత్వంచే తప్పనిసరి చేయబడిన విధంగా అటువంటి ఏజెన్సీలకు చేసిన సరఫరాలకు వర్తిస్తుంది. ఇప్పటికీ ఈ సెక్షన్ ప్రకటించబడలేదు మరియు అందువలన సరఫరాల వేటిమీద TDS వర్తించదు.

ప్రశ్న 37 సెక్టార్లు నిర్వహించబడే కంపెనీల కోసం ఇ-వేబిల్లు ఆవశ్యకత ఏమిటి?
జవాబు CGST రూల్ 2017లోని రూల్ 138 ప్రకారం ప్రకటన ద్వారా ప్రభుత్వంచే తుది నిబంధనలు జారీ చేయబడతాయి. కన్వేయన్స్ పర్సన్ ఇన్-చార్జ్ వస్తువుల రవాణా చేయునప్పుడు లేదా ట్రాన్సిట్ స్టోరేజ్‌లో ఉన్నప్పుడు తీసుకువెళ్ళవలసిన డాక్యుమెంట్లను నిర్దిష్టపరచాలి. కొత్త ఇ-వేబిల్ రూల్స్ ప్రకటించినప్పుడు వస్తువులను రవాణా చేసే వ్యక్తి ఇన్వాయిస్‌తో పాటు కామన్ పోర్టల్ నుంచి జనరేట్ చేయబడిన సదరు ఇ-వేబిల్లు తీసుకువెళ్ళాలి. (సరఫరా ద్వారా కాకుండా రవాణా విషయంతో చలాన్)

ప్రశ్న 38 నిర్ధారిత తేదీ తర్వాత అంటే జూలై 17న కాంట్రాక్టర్లచే ఇన్వాయిస్‌లు ఇచ్చిన, దాఖలు చేసినప్పటికీ ఏప్రిల్ 17 నుంచి జూన్ 17 వరకు గల కాలంలో స్వీకరించిన సర్వీసులకు సంబంధించి ఇన్‌పుట్ సర్వీస్ డిస్ట్రిబ్యూషన్ (ISD) ITC పంపిణీ చేయడానికి అర్హులవుతారా?
జవాబు CGST చట్టం 2017లోని సెక్షన్ 140(7) నిబంధనల ప్రకారం నిర్ధారిత తేదీ తర్వాత ఇన్వాయిస్ స్వీకరించినప్పటికీ లభించే క్రెడిట్‌ను ISD పంపిణీ చేయగలరు.

ప్రశ్న 39 GST - TRAN-1 లోని పట్టిక 5(b) లో ఫారం C, F మరియు H/I వివరాలు 15 ఏప్రిల్ నుంచి 17 జూన్ కాలానికి (27 నెలలకు) ఇవ్వబడినాయి అది బృహత్తరమైన పని. గత 27 నెలల కోసం వివరాల దాఖలు కారణాలను స్పష్టీకరించండి?
జవాబు ఫారాలు C, F, H మరియు I చే అమ్మకాలు కవరు చేయబడిన సందర్భంలో, CST చట్టం క్రింద అమ్మకం/ స్టాక్ బదిలీపై రాయితీ/ పన్ను నిల్ రేట్ ప్రయోజనాన్ని పన్ను చెల్లించుటకు వినియోగించుకున్న కారణంగా పన్ను చెల్లింపుదారు ఖాతాలో ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ ఉంటుంది. చట్టబద్ధమైన ఫారాల దాకలు షరతుపై రాయితీ రేటు/ నిల్ రేటు ప్రయోజనం లభిస్తుంది. అందువలన రాయితీ రేటు/ నిల్ రేటుపై చేయబడిన అమ్మకం/ స్టాక్ బదిలీ విషయంలో జమ అయిన క్రెడిట్ మార్పిడి అనుమతించబడును. ఇతరత్రా పన్ను చెల్లింపుదారు ఈ ITC వాపసును క్లెయిమ్ చేస్తారు మరియు అట్టివారు చట్టబద్ధమైన ఫారాల దాఖలుపై మాత్రమే ఇవ్వబడుతుంది. ఏప్రిల్ 15 లోగా కాలాలకు ఫారాలను దాఖలు చేయాలి లేదా చట్టబద్ధమైన ఫారాలను దాఖలు చేయకపోతే రాష్ట్రం చెల్లించవలసిన అదనపు పన్నును రికవరి చేస్తుంది. ఈ ఫారాల దాఖలు చట్టబద్ధమైన బాధ్యత మరియు పన్ను చెల్లింపుదార్లు ఇప్పటికే ఈ సదుపాయాన్ని వినియోగించుకున్నారు.

ప్రశ్న 40 ఎడ్యుకేషన్ సెస్ మరియు S & H ఎడ్యుకేషన్ సెస్ ER-1 లో ముందుకు తీసుకు వెళ్ళబడుతుంది. CGST చట్టం 2017 క్రింద ITCకి అర్హులవుతారా ?
జవాబు లేదు. ఎడ్యుకేషన్ సెస్ మరియు SH ఎడ్యుకేషన్ సెస్ క్రెడిట్ ముందుకు తీసుకువెళ్ళబడదు.

ప్రశ్న 41 సెంట్రల్ ఎక్సైజ్ క్రింద కరెంట్ అకౌంట్ (PLA)లో ఎవరైనా పన్ను చెల్లింపుదారు అడ్వాన్స్‌గా నగదు డిపాజిట్ చేస్తే లభించే మిగిలిన మొత్తం ఏమవుతుంది?
జవాబు PLA లో మిగిలినది GST కి మారలేదు ఎందుకంటే అది ప్రభుత్వ ఖాతాకు అనుగుణంగా ఉంటుంది, అది అపరిష్కృతంగా ఉన్న మదింపు తర్వాత నిర్ణయించబడును. కేంద్ర ఎక్సైజ్ చట్టం క్రింద దానిని రిఫండ్‌గా క్లెయిమ్ చేయవచ్చును.

ప్రశ్న 42 బొగ్గుపై చెల్లించిన మరియు ట్రాన్సిషన్ సమయంలో లభించే గ్రీన్ సెస్ (క్లీన్ ఎనర్జీ సెస్) క్రెడిట్ ముందుకు తీసుకెళ్ళేందుకు అర్హమౌతుందా?
జవాబు లేదు. క్లీన్ ఎనర్జీ సెస్ క్రెడిట్ ట్రాన్సిషన్ పైన ముందుకు తీసుకువెళ్ళరాదు.

ప్రశ్న 43 మైనింగ్ కంపెనీలు కలిగి ఉన్న స్టాక్ పైన చెల్లించిన క్లీన్ ఎనర్జీ సెస్‌పై GST విధానంలో కాంపన్‌సేషన్ సెస్ విధించబడుతుందా?
జవాబు అవును. అట్టి స్టాక్ సరఫరా పైన కాంపన్‌సేషన్ సెస్ విధించబడుతుంది.

ప్రశ్న 44 నిర్దిష్ట ఆర్డర్ క్రింద లేదా FSA (ఇంధన సరఫరా ఒప్పందం) క్రింద బొగ్గు సరఫరాలు వస్తువుల నిరంతర సరఫరా నిర్వచనం క్రింద అర్హమౌతాయా?
జవాబు ఇన్వాయిస్‌లు కాలానుగతంగా ఇవ్వబడతాయి కనుక అట్టి సరఫరాలు నిరంతర సరఫరా స్వభావం కలిగి ఉంటాయి. వ్యక్తిగత బట్వాడాలు డెలివరీ చలాన్‌లు క్రింద కవర్ చేయబడతాయి మరియు కాంట్రాక్టు ప్రకారం గల కాలంలో చేయబడే సరఫరాలకు ఇన్వాయిస్ జారీ చేయబడును.

ప్రశ్న 45 బొగ్గు విషయంలో వర్తించబడే కాంపన్‌సేషన్స్ సెస్ ఒక్కొక్క MT కి రూ.400/- నిర్ణీత మొత్తంగా ఉంటుంది. పై పరిస్థితిలో "అడ్వాన్స్" సింగిల్ బల్క్ రిసీట్‌పైన స్టాక్ లభించే ప్రకారం సర్దుబాటు చేసే విధంగా బొగ్గు వివిధ గ్రేడ్‌ల సరఫరా, FSA అమ్మకం విషయంలో అట్టి విభజన ఎలా సాధ్యం అవుతుంది?
జవాబు పన్ను రేటు నిర్ణయించబడనిదైతే, పన్ను రేటు నిర్ణయించబడి మరియు అట్టి అడ్వాన్స్ మొత్తం పైన 18% వంతున చెల్లించాలి.

ప్రశ్న 46 మైనింగ్ పరిశ్రమలో రైల్వే సైడింగ్ ప్రత్యేకించి పన్ను విధించబడే వస్తువులు అంటే బొగ్గు కోసం వర్తించేలా ఉపయోగించాలా (అంటే కాలక్రమంలో నేరుగా ఉపయోగించే లేదా వ్యాపారం కోసం ఉపయోగించే) ప్లాంట్ అండ్ మెషినరీగా పరిగణించబడునా మరియు GST క్రింద ITC అనుమతించబడుతుందా లేదా సివిల్ స్ట్రక్చర్‌గా భావించబడుతుందా మరియు ITC నిరాకరించబడుతుందా?
జవాబు CGST చట్టం 2017లోని సెక్షన్ 17లో నిర్వచించిన విధంగా రైల్వే సైడింగ్ ప్లాంట్ అండ్ మెషినరీ కానందున ITC ఉండదు.

ప్రశ్న 47 HSN కోడ్ 2516 అనుగుణంగా సున్నపు నిర్మాణ రాయి 5% పన్ను రేటు క్రిందకు వస్తుంది అయితే అదే విధంగా HSN కోడ్ 6802 క్రింద అది 28% పన్ను రేటు క్రిందకు వస్తుంది. దాని విషయంలో స్పష్టతను ప్రభుత్వం అందజేయాలి.
జవాబు చాప్టర్ 68 శాండ్ స్టోన్ విలువ అధారిత వస్తువులను కవర్ చేస్తుంది. అవి తదుపరి ఉన్నవి ఉన్నట్లుగా లేదా అలా కాకుండా బ్లాక్‌లు లేదా స్లాబ్‌లుగా కట్ చేసి వాటికి లెక్క కట్టబడతాయి.

ప్రశ్న 48 మైనింగ్ కార్యకలాపాల కోసం ఉచితంగా HSD సరఫరా ఉంటుందా, GST విధించబడుతుందా మరియు సర్వీస్ ప్రొవైడర్‌చే ఆ విధంగా విధించబడే GST కోసం ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ ఉంటుందా?
జవాబు HSD GST పరిధిలో లేదు మరియు అందువలన ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ అనుమతించబడదు.

ప్రశ్న 49 రక్షణ అవసరార్థం రక్షణ పరికరం ఏర్పాటు చేయడానికి భూగర్భ గనులలో ఉపయోగించబడే స్టీల్, టింబర్ మరియు కొన్ని సమయాల్లో సిమెంట్ పైన ITC లభిస్తుందా?
జవాబు స్థిరాస్తి నిర్మాణం కోసం ఈ వస్తువులు సరఫరా చేయబడితే క్రెడిట్ లభించదు. అయితే రక్షణ అవసరార్థాల కొరకు ఇవి ఒకవేళ తాత్కాలికంగా ఉంచబడితే క్రెడిట్ లభిస్తుంది.

ప్రశ్న 50 సెక్షన్ 54(3) ప్రకారం ఎగుమతి సుంకంకు లోబడి ఉత్పత్తి ఉన్న కేసులలో ఎగుమతి కొరకు లభ్యమగు ITC తిరిగి ఇవ్వబడదని స్పష్టం చేయబడింది. ఇనుప ధాతువు ఎగుమతి, ఎగుమతి సుంకానికి లోబడి ఉంటుంది. ఇంతకు ముందరి విధానంలో ఎగుమతులపై చెల్లించిన సర్వీస్ ట్యాక్స్ వాపసు తీసుకునేందుకు ఎగుమతిదార్లు అనుమతించబడేవారు. ITC రిఫండ్ లభ్యం కానందున మా ఎగుమతులు పోటీ లేనివి అయిపోవా?
జవాబు CGST చట్టం 2017 సెక్షన్ 54(3)కు రెండవ అనుబంధ నిబంధన దృష్ట్యా ITC క్రెడిట్ రిఫండ్ వర్తించదు.

గమనిక: *CGST* చట్టం, 2017కు నిర్దేశంలో *SGST* చట్టం, 2017 మరియు *UTGST* చట్టం, 2017 నిర్దేశం కూడా చేర్చబడి ఉంది. అదేవిధంగా *CGST* నిబంధనలు 2017కు నిర్దేశంలో *SGST* నిబంధనలు 2017కు నిర్దేశం కూడా చేర్చబడి ఉంది.

డిస్‌క్లెయిమర్: పైన ఇవ్వబడిన సమాధానాలు అవగాహనకు మరియు మార్గదర్శకత్వం నిమిత్తం మాత్రమే ఇవ్వబడినవి మరియు దానికి ఎటువంటి చట్టబద్ధమైన చెల్లుబాటు ఉండదు.



జలసౌధలో కాళేశ్వరం ప్రాజెక్టుపై సమీక్షిస్తున్న మంత్రి హరీశ్‌రావు

కొత్త ఏడాదిలో మిడ్ మానేరుకు ఎల్లంపల్లి నీళ్లు

కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై సమీక్షలో మంత్రి హరీశ్‌రావు

సాక్షి, హైదరాబాద్: ఎల్లంపల్లి, మిడ్ మానేరు పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ డిసెంబర్ చివరి కల్లా పూర్తి చేయాలని అధికారులను నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు ఆదేశించారు. వచ్చే ఏడాదిలో అడుగుపెట్టే నాటికి ఎల్లంపల్లి నీళ్లు మిడ్ మానేరులో పడాలన్నారు. ఆదివారం జలసౌధలో కాళేశ్వరం ప్రాజెక్టు పనుల పురోగతిని హరీశ్‌రావు సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ ప్రాజెక్టు ఏడు జిల్లాల రైతుల జీవితాలతో ముడిపడిందని మరోసారి గుర్తు చేశారు. ప్రాజెక్టులోని 6, 7, 8 ప్యాకేజీల పనులు జరుగుతున్న ప్రాంతంలో వారంలో రెండు రోజులపాటు ఉండి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమీక్షించాలని ఎత్తిపోతల పథకాల సలహాదారు పెంటారెడ్డిని ఆదేశించారు. నవంబర్ చివరి కల్లా ఎలక్ట్రికల్, మెకానికల్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. డిసెంబర్ నాటికి ప్యాకేజీ 6, 7, 8 పనులన్నీ పూర్తి చేయాలని సూచించారు. నవంబర్ కల్లా పంప్‌హౌజ్‌లు, టన్నెల్ పనులు, ఇతర నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు పనులన్నింటినీ ఎట్టి పరిస్థితుల్లోనూ టార్గెట్ వ్యవధిలోగా పూర్తి చేయాలన్నారు. మేడారం రిజర్వాయర్ పనులను వేగవంతం చేయాలని, రిజర్వాయర్‌కు సంబంధించిన రైతులకు పంట పరిహారం వెంటనే ఇవ్వాలని సూచించారు. క్రాప్ హాలిడేకు సంబంధించిన ఫైలును వెంటనే క్లియర్ చేయాలని ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాసరాజ్‌ను కోరారు. సమీక్షలో ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జోషి, ఈఎన్సీ మురళీధర్ రావు, కాళేశ్వరం సీఈ నల్లా వెంకటేశ్వర్లు, భూసేకరణ సలహాదారు జి.మనోహర్, ఈఈ నూనె శ్రీధర్, వివిధ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

✦ అడ్డంకులెదురైనా ఆగేదిలేదు

స్ఫూర్తి యాత్ర ద్వారా ప్రజా చైతన్యం: కోదండరాం



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ అమరుల స్ఫూర్తియాత్రకు ఎన్ని అవాంతరాలు, అడ్డంకులు ఎదురైనా ప్రజల పక్షాన పోరాటాలు ఆగేది లేదని తెలంగాణ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ ఎం.కోదండరాం ఆదివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. స్ఫూర్తియాత్ర ద్వారా ఉద్యమ ఆకాంక్షల అమలుకోసం ప్రజలను చైతన్యం చేయాలనుకున్నామని అన్నారు. ప్రజలు తమ అధికారాలు తెలుసుకుంటేనే ప్రజాస్వామ్యం బలపడుతుందన్నారు. యాత్రను అడ్డుకుని, సభలు నిర్వహించుకునే హక్కుపై ప్రభుత్వమే దాడికి పాల్పడిందని కోదండరాం విమర్శించారు. ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం జేఏసీ చట్టబద్ధంగా ఎదిరించిందన్నారు. జేఏసీ యాత్రకు, చట్టబద్ధమైన హక్కుల పరిరక్షణకు, పోరాటానికి అనేక పార్టీలు, ప్రజాసంఘాలు అండగా నిలిచాయన్నారు. మద్దతుగా నిలిచిన కాంగ్రెస్, సీపీఐ, టీడీపీ, సీపీఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) పార్టీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. స్ఫూర్తి యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషిచేసిన విద్యార్థి సంఘాలకు, తోడ్పాటు అందించిన ప్రజాసంఘాలకు, మద్దతునిచ్చిన బీజేపీ, సీపీఎంకు కోదండరాం కృతజ్ఞతలను తెలియజేశారు. జేఏసీ స్టీరింగ్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని, తర్వాత కార్యాచరణను ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు.

✦ ప్రతిపక్షాల గొంతు నొక్కడం సరికాదు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ



హుజూరాబాద్: ప్రజా సమస్యల పరిష్కారానికి గొంతెత్తుతున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడం ప్రజాస్వామ్యానికి విఘాతమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం హుజూరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు సకల జనులను ఐక్యం చేసి, రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం చేపట్టిన స్ఫూర్తి యాత్రను పోలీసులు అడ్డుకుని, ఆయన్ను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. టీజేఏసీ సభపై దాడికి పాల్పడిన టీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి, కోదండ రాంకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన వారిపై కేసులు నమోదు చేస్తూ, దాడులకు పాల్పడటం, తెలంగాణ ఏర్పాటుకు వ్యతిరేకంగా వ్యవహరించిన వారు మంత్రి పదవుల్లో కొనసాగుతున్నారని, ఇందుకేనా ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నది అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలనే అమలు చేయాలని ప్రతిపక్షాలు అడుగుతున్నాయని, ప్రాజెక్టులను ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని ప్రభుత్వం చేస్తున్న గోబెల్స్ ప్రచారంలో వాస్తవం లేదన్నారు. ఏ ప్రతిపక్ష పార్టీ కూడా అభివృద్ధిని అడ్డుకోవడం లేదని స్పష్టం చేశారు.

✦ తెలంగాణలో మాఫియాల రాజ్యం: తమ్మినేని



సంగారెడ్డి క్రైం: రాష్ట్రంలో ఇసుక, డ్రగ్స్, ల్యాండ్ మాఫియాలు రాజ్యమేలుతున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. సంగారెడ్డిలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అభివృద్ధి అంటే రోడ్లు, భవనాలు నిర్మించడం కాదని, సంపద పెరిగినంత మాత్రాన ప్రగతి సాధించినట్లు కాదన్నారు. ప్రజలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందినట్లన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాద శక్తులు విజృంభిస్తూ దళితులు, మైనార్టీలపై దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. గో సంరక్షణ పేరుతో దాడులకు పాల్పడటం దారుణమని చెప్పారు. ప్రభుత్వమే యథేచ్ఛగా ఇసుక మాఫియాకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రశ్నించిన నేరెళ్ల దళితులను పోలీసుల అండతో థర్డ్ డిగ్రీ ప్రయోగించి హింసించిందన్నారు. ఎస్పీని వదిలేసి ఎస్ఐని బలిచేయడం వింతగా ఉందన్నారు. కేసీఆర్ పాలనను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉన్నారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడకుండా తప్పించుకుంటున్న కేసీఆర్‌ను పదేపదే ప్రశ్నిస్తున్న ఆచార్య కోదండరాంను అరెస్టుల పేరుతో అడ్డుకునే ప్రయత్నం చేస్తోందన్నారు.

✦ వేధింపులు తాళలేక...

భర్తను రోకలిబండతో కొట్టి చంపిన భార్య

హైదరాబాద్: భర్త వేధింపులు భరించలేక ఓ మహిళ రోకలిబండతో కొట్టడంతో భర్త అక్కడికక్కడే మృతిచెందాడు. హైదరాబాద్ జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాప్రా సాయిబాబానగర్‌లో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ఈ ఘటన వివరాలను సీఐ ఉమామహేశ్వరరావు ఆదివారం మీడియాకు వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన హనుమదాసు(40), రోజమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. బతుకుదెరువు కోసం వలసవచ్చి కాప్రా సాయిబాబానగర్‌లో నివాసముంటున్నారు. హనుమదాసు ప్రతీ రోజు మద్యం సేవించి రోజమ్మను వేధించడంతోపాటు కొట్టేవాడు. పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ఆమె ఏమీ అనకుండా కుటుంబాన్ని వెళ్లదీసేది. శనివారం రాత్రి హనుమదాసు అతిగా మద్యం సేవించి రోజమ్మపై దాడికి యత్నించాడు. ఈ క్రమంలో రోజమ్మ.. హనుమదాసు తలపై రోకలితో బాదడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటనపై బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, రోజమ్మను అదుపులోకి తీసుకున్నారు.

వరుడే.. వధువాయె..!



వివాహం పూర్తయ్యాక.. పెళ్లి కుమారుడు చీర కట్టి స్త్రీ వేషధారణతో రావడంతో పెళ్లికి వచ్చినవారంతా అవాక్కయ్యారు. ఊరేగింపుగా ముత్యాలమ్మ గుడి వరకు నడిచి మొక్కులు చెల్లించి, ఇది తమ కుటుంబ ఆచారమని తెలపడంతో అంతా వింతగా చూశారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం చొప్పకట్లపాలెంకు చెందిన కాటేపల్లి చంద్రశేఖర్‌కు కృష్ణాజిల్లా అనిగండ్లపాడుకు చెందిన కృష్ణవేణితో ఆదివారం వివాహమైంది. పెళ్లికుమారుడు కుటుంబ ఆచారం ప్రకారం పెళ్లి జరిగాక చీరకట్టి, స్త్రీ వేషధారణలో నడిచి వస్తుంటే.. పాదం నేలపై తాకకుండా గుడివరకు చీరలు పరుస్తూ.. వారి కుటుంబ సభ్యులు ఊరేగింపుగా తీసుకెళ్లారు. దీంతో స్థానికులు, పెళ్లికి వచ్చిన బంధువులంతా ఆశ్చర్యంగా చూశారు. – బోనకల్

ఐటీఐఆర్ ప్రాజెక్టుకు నిధులివ్వండి

కేంద్ర మంత్రి రవిశంకర్‌కు మంత్రి కేటీఆర్ లేఖ

- కేంద్రం మద్దతు లేక ముందుకు కదలని ప్రాజెక్టు
- రూ.3,275 కోట్లు మంజూరు చేసినా విడుదల చేయలేదు
- అంగీకరించిన మేరకు నిధులివ్వాలని విజ్ఞప్తి



సాక్షి, హైదరాబాద్: నాలుగేళ్లుగా కేంద్రం నుంచి మద్దతు లేకపోవడంతో ఐటీఐఆర్ ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని ఐటీ శాఖ మంత్రి కె.తారకరామారావు పేర్కొన్నారు. కేంద్రానికి ఈ ప్రాజెక్టు పట్ల స్పష్టత లేకపోవడం వల్ల అనేక అనుమానాలు నెలకొన్నాయని, వీటివల్ల గందరగోళం తలెత్తిందన్నారు. ఐటీఐఆర్ ప్రాజెక్టుపై విధాన పరమైన స్పష్టత ఇవ్వడంతోపాటు ఇప్పటికే ప్రాజెక్టులో భాగంగా నాలుగేళ్ల కిందట ఆమోదించిన నిధులను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని కోరారు. హైదరాబాద్ ఐటీఐఆర్ ప్రాజెక్టుకు నిధుల విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ఐటీ శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్‌కు ఆదివారం లేఖ రాశారు.

రెండు సార్లు డీపీఆర్ సమర్పించాం..

2013 సెప్టెంబర్‌లో ప్రతిష్టాత్మక ఐటీఐఆర్ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతివ్వడం జాతీయ స్థాయిలో ఆసక్తి రేకెత్తించిందని, అయితే ఇప్పటివరకు ఎలాంటి నిధులు విడుదల కాలేదని పేర్కొన్నారు. ఐటీ, ఐటీ అనుబంధ రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు 2008లో కేంద్రం వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఐటీఐఆర్‌లను మంజూరు చేయాలని నిర్ణయించిందని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టులకు మౌలిక వసతుల కల్పన కోసం కేంద్రం అవసరమైన వయబిలిటీ గ్యాప్ ఫండ్ (వీజీఎఫ్) ఇవ్వాల్సి ఉంటుందన్నారు. హైదరాబాద్‌లో 202 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఐటీఐఆర్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ఐటీ శాఖ 2010లో ప్రతిపాదించగా, అప్పటి కేంద్రం ఆమోదించిందన్నారు. మౌలిక వసతుల కల్పన కోసం రూ.4,863 కోట్లను రెండు దశల్లో సహాయం చేయాలని కేంద్రాన్ని కోరుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత రెండు సార్లు ఐటీఐఆర్ డీపీఆర్ సమర్పించామన్నారు. ఈ ప్రతిపాదనలను పరిశీలించి రూ.3,275 కోట్లను (తొలి దశ రూ.165 కోట్లు, రెండో దశ రూ.3,110 కోట్లు) కేంద్రం మంజూరు చేసిందన్నారు. అనేక సార్లు విజ్ఞప్తి చేసినా పూర్తిస్థాయి నిధుల విడుదల మాత్రం జరగలేదన్నారు. తాను స్వయంగా కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్‌ను కలసి ఐటీఐఆర్‌కు సహకరించాల్సిందిగా కోరానని గుర్తుచేశారు. కేంద్రం అంగీకరించిన మేరకు నిధులను విడుదల చేయాలని కోరారు. కేంద్రం ఇచ్చే ఈ సాయం హైదరాబాద్‌కు మరిన్ని పెట్టుబడులు తేవడంతోపాటు యువతకు ఉద్యోగాలు వస్తాయని విజ్ఞప్తి చేశారు.

కాకతీయ టెక్స్‌టైల్స్ పార్కు శంకుస్థాపన వాయిదా

సాక్షి, హైదరాబాద్: వరంగల్ జిల్లాలో ఈ నెల 16న నిర్వహించ తలపెట్టిన కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్ శంకుస్థాపన కార్యక్రమాన్ని వాయిదా వేశామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణ తేదీని త్వరలోనే ప్రకటిస్తామని ఆదివారం ఆయన ట్వీటర్ ద్వారా తెలిపారు.

ఐటీలో తెలంగాణ మేటి

సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఐటీ, అనుబంధ రంగాల్లో రాష్ట్రం సాధిస్తున్న ప్రగతిని కేటీఆర్ తన లేఖలో ప్రస్తావించారు. తెలంగాణ ఐటీ ఎగుమతులు జాతీయ సగటు కన్నా అధికంగా ఉన్నాయన్నారు. 2016–17లో జాతీయ సగటు కన్నా 4 శాతం అధిక ఐటీ ఎగుమతులను రాష్ట్రం సాధించిందని పేర్కొన్నారు. గత మూడేళ్లలో ఐటీ రంగంలో ప్రత్యక్ష ఉపాధి 3,23,396 నుంచి 4,31,891 మందికి పెరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన టీఎస్ఐపాస్ విధానం ద్వారా ప్రపంచ ప్రసిద్ధ సంస్థలైన గూగుల్, యాపిల్, అమెజాన్, సేల్స్ ఫోర్స్ వంటి కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టాయని వివరించారు. ఇన్నొవేషన్ రంగంలోనూ తెలంగాణ దూసుకుపోతోందన్నారు. దేశంలోనే అతిపెద్ద ఇంక్యుబేటర్ టీ–హబ్‌ను ఏర్పాటు చేశామన్నారు. టీ–హబ్‌ను కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ గతేడాది స్వయంగా సందర్శించి, స్టార్టప్‌లపై ప్రశంసలు కురిపించారని గుర్తుచేశారు. తెలంగాణ యువతకు వృత్తి నైపుణ్యం అందించడానికి టాస్క్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు.

నేరెళ్ల దళితులపై దాడి రాజ్యహింసే

- టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో నేతలు
- ఇసుక మాఫియాను అరికట్టాలని డిమాండ్
- రైతులను టీఆర్ఎస్ ప్రభుత్వం బిచ్చగాళ్లు చేసిందని విమర్శ



ఆదివారం గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌సీ కుంతియా. చిత్రంలో ఉత్తమ్ తదితరులు

సాక్షి, హైదరాబాద్: సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో దళితులపై పోలీసుల దాడి రాజ్యహింసేనని టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం అభివర్ణించింది. థర్డ్ డిగ్రీ జరిపిన పోలీసులపై చర్యలు తీసుకునేవరకు, బాధితులకు న్యాయం జరిగేవరకూ కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని పార్టీ నేతలు స్పష్టం చేశారు. ఇసుక మాఫియాను అరికట్టి, దళితులకు న్యాయం కోసం పోరాడుతామన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశం జరిగింది. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి రామచంద్ర కుంతియా హాజరయ్యారు. సమావేశంలో చేసిన తీర్మానాలను టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి, దాసోజు శ్రవణ్, అద్దంకి దయాకర్ మీడియాకు వివరించారు. ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీపై గుజరాత్‌లో దాడిని సమావేశం ఖండించినట్లు వారు తెలిపారు. ఉత్తర ప్రదేశ్‌లో వారంలో 60మంది చిన్నపిల్లలు చనిపోవడం అక్కడి బీజేపీ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని విమర్శించారు.

రీడిజైన్ పేరుతో టీఆర్ఎస్ లూటీ

నీళ్ళు, నిధులు, నియామకాల నినాదాన్ని టీఆర్ఎస్ నీరుగార్చిందని మల్లు రవి, దాసోజు శ్రవణ్ విమర్శించారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా ఉద్యోగాలను భర్తీ చేయకున్నా సభ్యులు, చైర్మన్ జీతాలను 3 రెట్లు పెంచుకున్నారన్నారు. రైతును రాజు చేస్తామన్న ప్రభుత్వం వారిని బిచ్చగాళ్లు చేసిందన్నారు. ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో ప్రభుత్వం భారీగా లూటీకి పాల్పడుతోందని శ్రవణ్ ఆరోపించారు. రైతులకు రుణాలివ్వాలని, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం తీర్మానించినట్లు పేర్కొన్నారు. కర్ణాటక నుంచి తెలంగాణకు నీటి విడుదలకు పార్టీ పరంగా కృషి చేస్తామన్నారు.

రాష్ట్ర పార్టీకి సాంస్కృతిక విభాగం

పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని సమావేశంలో నిర్ణయించామని మల్లు రవి, శ్రవణ్ తెలిపారు. బూత్, గ్రామ, మండల, డివిజన్,జిల్లా స్థాయి, అనుబంధ విభాగాల కమిటీలను సెప్టెంబర్ నెలాఖరులోగా భర్తీ చేయాలని సూచించామన్నారు. రాష్ట్ర కాంగ్రెస్‌కి సాంస్కృతిక విభాగం ఏర్పాటు చేస్తామన్నారు. పార్టీలో రీసెర్చ్ అండ్ ఎనాలసిస్ కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో రాహుల్ సందేశ్ యాత్రలు నిర్వహిస్తామని, గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ నినాదంతో ముందుకెళ్తామన్నారు. 2019లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి సమావేశంలో దిశానిర్దేశం జరిగిందన్నారు. ఇన్‌చార్జి కార్యదర్శి సతీశ్ జార్కొలి, సీఎల్పీ నేతలు కె.జానారెడ్డి, షబ్బీర్ అలీ, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లు భట్టివిక్రమార్క, మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, పార్టీ నేతలు, మాజీ మంత్రులు, పార్టీ ముఖ్య నేతలు, జిల్లా పార్టీల అధ్యక్షులు పాల్గొన్నారు.

అధికారంలోకి రావాలంటే ఏం చేద్దాం!

కాంగ్రెస్ నేతలతో కుంతియా

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే ఏం చేయాలన్న అంశంపై పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి రామచంద్ర కుంతియా ఆదివారం గాంధీ భవన్‌లో ముఖ్యనేతలతో సమాలోచనలు జరిపారు. మల్లు భట్టివిక్రమార్క, పొన్నాల లక్ష్మయ్య, రేణుకాచౌదరి, దామోదర రాజనర్సింహ, దానం నాగేందర్, పొన్నం ప్రభాకర్, జగ్గారెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి తదితరులతో ఆయన విడివిడిగా సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ వైఫల్యాలపై పాదయాత్ర చేస్తానని పార్టీ ఇన్‌చార్జి కుంతియాకు చెప్పినట్టుగా టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లు భట్టివిక్రమార్క వెల్లడించారు. పార్టీ ముఖ్యనేతలందరినీ కలుపుకొని పోవాలని మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. ప్రస్తుత నాయకత్వం ఏకపక్షంగా పనిచేస్తోందని ఆరోపించారు. మూడు నెలలకోసారి భారీ బహిరంగసభను నిర్వహించాలని, ఒక్కో జిల్లాలో ఒక్కో అంశంపై సభను పెట్టాలని జగ్గారెడ్డి సూచించారు.

హే 'కృష్ణా'.. తాగునీటికీ కటకటేనా?

కృష్ణా బేసిన్ ప్రాజెక్టుల్లో దారుణ పరిస్థితులు

- పడిపోతున్న మట్టాలు.. సాగర్ నిల్వలు ఐదారు రోజులకే
- నీటి విడుదలపై తేల్చని కర్ణాటక



సాక్షి, హైదరాబాద్: కృష్ణా బేసిన్ ప్రాజెక్టుల్లో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. తాగునీటికి సైతం కటకట ఏర్పడే దుస్థితి తలెత్తుతోంది. శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం లభ్యతగా ఉన్న జలాలు ఐదారు రోజులకు మించి సరిపడని నేపథ్యంలో పూర్తిగా కర్ణాటకపైనే ఆధారపడాల్సి వస్తోంది. ఎగువ నారాయణపూర్ నుంచి తాగునీటి కోసం కనీసం 10 టీఎంసీలైనా విడుదల చేయాలని వారం రోజులుగా రాష్ట్రం కోరుతున్నా కర్ణాటక పట్టనట్టుగానే వ్యవహరిస్తోంది. రెండ్రోజుల కింద ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్య అధ్యక్షతన జరిగిన కృష్ణా భాగ్య జల నిగమ్ బోర్డు భేటీలో నీటి విడుదలపై ఏమీ తేల్చకపోవడంతో ఆశలు మరింత అడుగంటాయి.

సీఎంల స్థాయి చర్చలే మార్గం

ప్రస్తుతం సాగర్, శ్రీశైలంలో నిల్వలు పూర్తిగా అడుగంటాయి. శ్రీశైలంలో 215 టీఎంసీలకు గానూ కేవలం 19.78 టీఎంసీల నిల్వలు మాత్రమే ఉన్నాయి. 778 అడుగుల మట్టానికి నిల్వలు పడిపోవడంతో నీటి విడుదలకు ఏపీ అంగీకరించే పరిస్థితి లేదు. దీంతో సాగర్‌కు ప్రవాహాలు కరువై నీటి నిల్వ తగ్గుతోంది. ప్రస్తుతం నీటి నిల్వ 500.4 అడుగుల మట్టానికి పడిపోయింది. ఈ జలాలతో అక్కంపల్లి, ఉదయసముద్రం రిజర్వాయర్ల ద్వారా ఐదారు రోజులకు మించి నీటి సరఫరా చేసే అవకాశాలు లేవు. ప్రస్తుతం ఉదయసముద్రంలో 0.1 టీఎంసీ, అక్కంపల్లిలో 0.14 టీఎంసీ లభ్యత మాత్రమే ఉంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నారాయణపూర్ నుంచి సుమారు 15 టీఎంసీలు లేదా కనీసం 10 టీఎంసీలైనా విడుదల చేయాలని కర్ణాటకను కోరుతోంది. ఈ మేరకు లేఖ రాసి వారం గడుస్తున్నా ఆ రాష్ట్రం ఏమీ తేల్చలేదు. ఇక అధికారులు, మంత్రుల స్థాయి చర్చలతో ఫలితం ఉండదని సీఎంల స్థాయి చర్చలే మార్గమని నీటి పారుదల శాఖ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

కోయినా నీటిపైనా చర్చలు.. ఆవిరి భయంతో వెనక్కి

మహారాష్ట్రలోని కృష్ణా బేసిన్‌పై ఉన్న భారీ విద్యుదుత్పత్తి ప్రాజెక్టు కోయినా డ్యామ్ నుంచి నీటి విడుదలపైనా తెలంగాణ దృష్టి పెట్టింది. ఆ డ్యామ్‌లో విద్యుదుత్పత్తి కోసం వినియోగిస్తున్న నీటిని తాగునీటి అవసరాల నిమిత్తం రాష్ట్రానికి తీసుకొని, ఆ మేరకు విద్యుత్ కొనడానికి అయ్యే నిధులు లేదా అంతేస్థాయి కరెంట్‌ను మహారాష్ట్రకు ఇవ్వాలని యోచించింది. ఈ మేరకు నీటి పారుదల శాఖలో చర్చలు కూడా జరిగాయి. కానీ కోయినా డ్యామ్ నుంచి తెలంగాణలోని సాగర్‌కు సుమారు 600 కిలోమీటర్ల దూరం ఉండటం, భారీగా నీటి ఆవిరి, సరఫరా నష్టాలు, మధ్యలో కర్ణాటక ప్రాజెక్టులను సైతం దాటి నీరు రావాల్సి ఉన్న నేపథ్యంలో ఈ ప్రతిపాదనపై వెనక్కి తగ్గింది.



సమావేశంలో అభివాదం చేస్తున్న స్వామిగౌడ్, గంగాధర్‌గౌడ్, సుమన్ తదితరులు

ఊరూరా పాపన్న జయంతి

సాక్షి, హైదరాబాద్: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహరాజ్ జయంతిని ఈ నెల 18న రాష్ట్రంలో గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని శాసన మండలి చైర్మన్ కె.స్వామిగౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం రవీంద్రభారతిలో జైగౌడ్ ఉద్యమం–జాతీయ కమిటీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతి వారోత్సవాలను నిర్వహించారు. జమీందారీ, దొరల వ్యవస్థ రూపుమాపితేనే బహుజనులకు మేలు జరుగుతుందని భావించిన గొప్ప వ్యక్తి పాపన్న అని స్వామిగౌడ్ కొనియాడారు. సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని గోల్కొండనే గెలిచారన్నారు. వివాహ శుభలేఖల్లో పాపన్న బొమ్మను ముద్రించుకోవాలన్నారు. పార్టీలు కాదని జాతి, కులం, బంధుత్వం ప్రధానమన్నారు. ప్రతి గౌడ తమ వాహనాలపై సర్దార్ అని రాసుకోవాలని సూచించారు. వట్టికూటి రామారావు ఎంతో కష్టించి గౌడ బంధువుల్ని కలుపుకుని జైగౌడ ఉద్యమం గ్రామగ్రామన తీసుకెళ్లటంతోనే సర్దార్ పాపన్న గౌడ గుండెల్లో నిలిచిపోయారని తెలిపారు. సినీ నటుడు తల్వార్ సుమన్‌గౌడ్ మాట్లాడుతూ పాపన్న విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రికి విన్నవిద్దామన్నారు. నగరంలో గౌడ భవన్ నిర్మించాలని ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వమే సర్దార్ పాపన్న జయంతి ఉత్సవాలను నిర్వహించాలని, పాపన్న గీత కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి రూ.5వేల కోట్లు కేటాయించాలని జైగౌడ ఉద్యమం జాతీయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వట్టికూటి రామారావుగౌడ్, డాక్టర్ చిర్రా రాజుగౌడ్ కోరారు. గౌడ హాస్టల్ అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్, ఆర్‌టీవోలు చక్రవర్తిగౌడ్, రవీందర్‌గౌడ్, పీపీ కృష్ణమూర్తిగౌడ్, టీఆర్ఎస్ నాయకులు మదన్‌మోహన్‌గౌడ్, వ్యాపారవేత్త బాలగోని బాలరాజ్‌గౌడ్, విద్యావేత్త సుభాష్ గౌడ్, తెలుగు యువత అధ్యక్షుడు తూళ్ల వీరేందర్‌గౌడ్, జాతీయ ఉత్సవ కమిటీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, పులుస మురళీగౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బూర మల్సూర్‌గౌడ్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో నాలుగు రోజులు వర్షాలు

- నేడు, రేపు మోస్తరు.. తర్వాత రెండ్రోజులు భారీ వర్షాలు
- ఇప్పటివరకు 16 శాతం లోటు వర్షపాతం



ఆదివారం ముషీరాబాద్‌లో...

సాక్షి, హైదరాబాద్: కోస్తాంధ్రలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అలాగే ఈ నెల 16, 17 తేదీల్లో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. రాష్ట్రంలో 50 శాతం భూభాగంలో వర్షాలు కురుస్తాయని ఆ కేంద్రం డైరెక్టర్ వై.కె.రెడ్డి ఆదివారం తెలిపారు. గత 24 గంటల్లో హైదరాబాద్‌లోని గోల్కొండలో 4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. బోథ్, నాగరెడ్డిపేటల్లో 3 సెంటీమీటర్లు, సరూర్‌నగర్, సంగారెడ్డి, ఉట్నూరులలో 2 సెంటీమీటర్ల చొప్పున వర్షం కురిసింది. ఈ వానలతో వర్షాధార పంటలకు మరింత ప్రయోజనం చేకూరనుంది. పత్తి, సోయా, మొక్కజొన్న, కంది తదితర పంటలకు ప్రాణం పోసినట్లయింది. అయితే చెరువులు, కుంటలు, జలాశయాలపై ఆధారపడిన చోట్ల అవి ఇంకా నిండకపోవడంతో వరి నాట్లు పూర్తిస్థాయిలో పడలేదు. దీంతో చాలామంది రైతులు ఆందోళనలో ఉన్నారు.

ఆగస్టులో 36 శాతం లోటు వర్షపాతం...

రాష్ట్రంలో మోస్తరుగా వర్షాలు కురుస్తున్నా సాధారణంతో పోలిస్తే ఇప్పటికీ లోటు వర్షపాతమే రికార్డయింది. కాగా జూన్ నుంచి ఇప్పటివరకు 16 శాతం లోటు నమోదైంది. ఈ ఏడాది జూన్‌లో 47 శాతం అధిక వర్షపాతం నమోదవ్వగా, జూలైలో ఏకంగా 40 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఈ నెల ఒకటో తేదీ నుంచి 13 వరకు సాధారణం కంటే 36 శాతం లోటు వర్షపాతం రికార్డు అయింది. జూన్‌లో సాధారణంగా 128.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, ఏకంగా 188.8 మి.మీ.లు నమోదైంది. జూలైలో 242.7 మి.మీ.లు కురవాల్సి ఉండగా, కేవలం 146.2 మి.మీ. వర్షమే కురిసింది. ఇక ఈ నెల 13 రోజుల్లో 91.6 మి.మీ. కురవాల్సి ఉండగా, కేవలం 58.3 మి.మీ. కురిసింది. రాష్ట్రంలోని మొత్తం 584 మండలాల్లో 259 మండలాల్లో సాధారణ వర్షపాతం, 236 మండలాల్లో లోటు వర్షపాతం నమోదైంది. రెండు మండలాల్లో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ప్రస్తుత వర్షాలు వర్షాభావ పంటలకే ప్రయోజనం కలిగిస్తున్నాయి. చెరువులు, కుంటలు, జలాశయాలు నిండే పరిస్థితి లేకుండా పోయింది.

ఆ 2 జిల్లాలు మినహాయిస్తే..

పాత జిల్లాల ప్రకారం జూన్ 1 నుంచి ఈ నెల 13 వరకు హైదరాబాద్, ఖమ్మం జిల్లాల్లో మాత్రమే కురవాల్సిన దానికన్నా అధిక వర్షపాతం నమోదైంది. మిగతా అన్ని జిల్లాల్లో కురవాల్సిన దాని కన్నా.. తక్కువ వర్షపాతమే నమోదైంది.

జూన్ 1 నుంచి ఇప్పటివరకు పాత జిల్లాల ప్రకారం కురిసిన వర్షం (మి.మీ.లలో)

జిల్లా	కురవాల్సింది	కురిసింది	తేడా (శాతం)
ఆదిలాబాద్	626.3	420.7	-33
హైదరాబాద్	370.4	409.6	+11
కరీంనగర్	512.4	390.6	-24
ఖమ్మం	555.0	588.1	+6
మహబూబ్‌నగర్	316.6	264.5	-16
మెదక్	459.5	388.8	-15
నల్లగొండ	318.2	287.6	-10
నిజామాబాద్	579.9	403.7	-30
రంగారెడ్డి	369.8	326.9	-12
వరంగల్	522.2	486.1	-7
మొత్తం	470.6	396.7	-16

సాక్షి
ఫ్యామిలీ
హైదరాబాద్
సోమవారం ॥ 14-8-2017



సుజాతా గిడ్ల

ఘీంకరించేది ఏనుగు... నలిగిపోయేది చీమ!
అలాంటప్పుడు ఈ ప్రయోగం ఏంటి?
అసలు చీమ ఘీంకరించడం ఏంటి?
చీమ శబ్దమంటూ ఏదైనా వినపడితే
పుటుక్కున కాలికింద నలిగిపోవడమే!
అసలు వాయిస్ ఉండదు కదా!
కష్టపడే చీమ.. పెత్తనం చలాయించే
ఏనుగు మధ్య ఉన్న ఘర్షణే ఈ ఘీంకారం!
సుజాతా గిడ్ల ఘీంకారం!!

ఘీంకరించిన చీమ

''మా అమ్మ (మేరీ మంజుల) వాళ్లది కృష్ణాజిల్లా, మా నాన్న (లూథర్ ప్రభాకర్‌రావు) వాళ్లది తూర్పుగోదావరి జిల్లా. ఇద్దరూ లెక్చరర్లే. నేను పుట్టింది మాత్రం ఖాజీపేటలోని మేనమామ వాళ్లింట్లో. నాకు ఒక తమ్ముడు, చెల్లి. మా కుటుంబం కాకినాడలో స్థిరపడ్డది. కెనడియన్ బాప్టిస్ట్ మెషినరీ స్కూల్లో చదివాను. ఇంటర్, డిగ్రీ.. పీఆర్ గవర్నమెంట్ కాలేజ్‌లో చేశాను. డిగ్రీ తర్వాత వరంగల్ ఆర్‌ఈసీలో ఎమ్మెస్సీ–టెక్నాలజీలో సీట్ రావడంతో అక్కడ చేరాను.

సోమర్‌సెట్ మామ్.. రావిశాస్త్రి, బీనాదేవి

నాన్న ఇంగ్లిష్ లెక్చరర్. దాంతో ఇంట్లో తెలుగు పుస్తకాలతోపాటు ఇంగ్లిష్ పుస్తకాలూ ఉండేవి. రెండిటినీ బాగా చదివేవాళ్లం. అప్పట్లో మొబైల్ లైబ్రరీస్ ఉండేవి. సైకిల్‌మీద వచ్చి అద్దెకు పుస్తకాలు ఇచ్చి వెళ్తుండేవారు. వాటినీ వదిలిపెట్టేవాళ్లం కాదు. నాక్కాస్త ఊహ తెలిశాక.. రావిశాస్త్రి, బీనాదేవీ రచనలు చదవడం మొదలుపెట్టా. సోమర్‌సెట్ మామ్, రావిశాస్త్రి రచనలంటే భలే ఇష్టం.

ఆర్‌ఎస్‌యూ పరిచయం.. లెఫ్ట్ ఉద్యమం

నేను టెన్త్‌లో ఉన్నప్పుడు.. కొంతమంది స్టూడెంట్స్ మా వీధిలో డ్రమ్స్ కొడుతూ పాటలు పాడుతుంటే అక్కడికి వెళ్లాను. ''మీరు ఎవరు?'' అని అడిగితే ''ఆర్‌ఎస్‌యూ'' అని



చెప్పారు. ఆ పాటలు నచ్చి నేనూ జాయిన్ అయ్యా. ఆ తర్వాత తెలిసింది దాని వ్యవస్థాపకుల్లో మా మామయ్యా (కేజీ సత్యమూర్తి) ఒకరని. అప్పటి నుంచి పీజీ వరకు ఆర్‌ఎస్‌యూలో కొనసాగాను. ఒకరకంగా సాహిత్యం వల్లే లెఫ్ట్‌కి మొగ్గ చూపాను. ఎన్‌కౌంటర్స్ అయినప్పుడు.. 'సమాజం కోసం వాళ్లెంత త్యాగం చేస్తున్నారు!' అనిపించేది. ఉద్వేగంగా, పాషనేటింగ్‌గా ఉండేది. నేను, చెల్లి పాటలు పాడేవాళ్లం. డాన్స్ చేసేవాళ్లం. ఆ పాటలు పాడుతున్నప్పుడు నాకైతే కళ్లల్లో నీళ్లొచ్చేవి. ఏమీ తెలియని వయసు కదా.. నా చుట్టుపక్కల ఉన్నవాళ్లను లిబరేట్ చేస్తున్నానే ఫీలింగ్ ఉండేది.

నేరమేమీ చేయకుండానే అరెస్ట్

1985, పీజీ ఫైనలియర్‌లో ఉన్నప్పుడు ఒక ప్రొఫెసర్ తన క్యాస్ట్ వాళ్లకు ఎక్కువ మార్క్స్ వేస్తూ మిగిలిన వాళ్లకు తక్కువ మార్కులు వేస్తూ పక్షపాతం చూపిస్తుంటే అతనిమీద ప్రిన్సిపల్‌కి కంప్లయింట్ చేశాం. ఆయనేమీ యాక్షన్ తీసుకోలేదు. దాంతో స్ట్రైక్ మొదలుపెట్టాం. తర్వాత నేను కాకినాడ వచ్చేశాను. ఈ లోపు వరంగల్ నుంచి పోలీసులు వచ్చి ఆర్‌ఈసీలో మేం చేస్తున్న స్ట్రయిక్ గురించి జస్ట్ క్వశ్చన్స్ అడుగుతామని చెప్పి నన్ను తీసుకెళ్లి అరెస్ట్ చేశారు. ఏ చార్జెస్ పెట్టకుండానే వరంగల్‌లో రోజుకొక స్టేషన్ తిప్పడం మొదలుపెట్టారు. దాంతో మా అమ్మ.. కన్నాభిరాన్‌గారిని కలిసి జరిగిన విషయం చెప్పారు. ఆయన హెబియస్‌కార్పస్ వేశారు. అప్పుడు నన్ను వరంగల్ జైల్‌కి మార్చారు. టూ మంత్స్ జైల్లోనే ఉన్నాను. బయటకు వచ్చాక ఆర్‌ఈసీలో నేను చదవడానికి వీల్లేదు, అసలక్కడ ఉండకూడదు అన్నారు. అప్పుడు వరంగల్‌లో అరవిందరావు ఏఎస్పీ అనుకుంటా. మా పేరెంట్స్ ఆయనను కలిసి 'మా అమ్మాయి ఆర్‌ఎస్‌యూ యాక్టివిటీస్‌లో పార్టిసిపేట్ చేయదు.. ఈ ఒక్కసారికి పర్మిషన్ ఇవ్వండి' అని రిక్వెస్ట్ చేసి పర్మిషన్ తీసుకున్నారు. అలా ఎమ్మెస్సీ పూర్తి చేశాను.


మామయ్యంటే... హీరో వర్షిప్

మామయ్య (కేజీ సత్యమూర్తి) అంటే చిన్నప్పటి నుంచీ హీరో వర్షిప్పే. 1970ల్లోనే ఆయన యూజీలోకి వెళ్లాడు కాబట్టి ఆయన గురించి వినడమే. అప్పుడప్పుడు ఆయన రాసిన ఉత్తరాల్లో ఆయనను చూసుకునేవాళ్లం. ఆ మాటల్లోని జ్ఞానం నాకెప్పుడు బోధపడుతుందా అనుకునేదాన్ని. మామయ్యంటే మా అందరికీ భయంతో కూడిన గౌరవం, ఆరాధన. ఉద్యమాన్ని, బంధుత్వాన్ని ఆయనెప్పుడూ ముడిపెట్టలేదు. అందుకే నన్ను ఆయన ఎక్‌నాలెడ్జ్ చేసుంటాడేమో కాని స్పెషల్‌గా అయితే ట్రీట్ చేయలేదెప్పుడూ. మామయ్య గురించి అమ్మ చాలా చెప్పేది. అల్లూరి సీతారామరాజు సినిమా వచ్చినప్పుడు .. ''మీ మామయ్య కూడా ఇలాంటివాడే'' అని చెప్పి మమ్మల్ని అందరినీ ఆ సినిమాకు తీసుకెళ్లింది. అప్పటి నుంచి మామ్మయ్యంటే మరింత గౌరవం పెరిగింది. నేనూ ఆయనలాగే ఉండాలని.. కిందపడుకోవడం లాంటి కఠినమైన లైఫ్‌స్టయిల్‌ను ఇంప్లిమెంట్ చేసేదాన్ని. ఆయన కవిత్వాన్ని పాటలు కట్టి పాడుతుంటే 'మామయ్య ఇంత గొప్పవాడా!' అనుకునేవాళ్లం. అయితే నేను అమెరికా వచ్చేవరకు ఆయన కవిత్వాన్ని చదవలేదు. శ్రీశ్రీ, మామయ్యల కవిత్వమంటేనే ఇష్టం.

మద్రాస్ ఐఐటి... కామెంట్స్

పీజీ అయిపోగానే మద్రాస్ ఐఐటీలో రీసెర్చ్ అసోసియేట్‌గా జాబ్ వచ్చింది. వెళ్లాను. అయితే ఇక్కడ ఒక విషయం చెప్పాలి.. నేను ఆర్‌ఈసీలో చేరేకంటే ముందు హెచ్‌సీయు (యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్) ఎంట్రెన్స్ కూడా రాశాను. సెకండ్ ర్యాంక్ వచ్చింది. ఈ విషయం ఎందుకు చెప్తున్నానంటే నాతోపాటే హెచ్‌సీయూ ఎంట్రెన్స్ రాసిన క్లాస్‌మేట్ పరిచయస్తులెవరైనా ఉన్నారేమో అని వాకబు చేస్తే.. ఆర్‌ఈసీలో నా సీనియరే అక్కడ ఉంటోందని తెలిసింది. ఆ టైమ్‌లో ఆమె ఆంధ్రలోనే ఉంది. సరే.. మద్రాస్ వెళ్లేముందు ఆమెను ఒకసారి కలిసి కొత్తప్రాంతం బెరుకు పోగొట్టుకుందామని మా తమ్ముడిని తీసుకొని వాళ్లింటికి వెళ్లా. మా క్యాస్ట్ తెలిసి, మమ్మల్ని కనీసం ఇంట్లోకి కూడా రానివ్వలేదు. తర్వాత మద్రాస్ క్యాంపస్‌లో ఆమె

యాంట్స్ ఎమాంగ్ ది ఎలిఫెంట్స్



చిన్నప్పటి నుంచీ నన్ను ఒకటే ప్రశ్న వేధించేది.. ''మా కులం తక్కువ'', ''వాళ్ల కులం ఎక్కువ''.. ఎందుకు? అని. ఎవరూ సమాధానం చెప్పలేదు. ''మౌనగీతం'' సినిమా చూశాను. అందులో హీరోయిన్ క్రిస్టియన్. చాలా సంపన్నమైన అమ్మాయి, సోషల్‌గా కూడా మంచి స్టేటస్‌లో ఉంటుంది. మరి మేం కూడా క్రిస్టియన్సే కదా.. మాకెందుకు ఆ సోషల్ స్టేటస్ లేదు? అనుకున్నాను. జవాబు దొరకలేదు. మద్రాస్‌లో ఉన్నప్పుడు క్రిస్టియన్ కేరళైట్స్‌ని అడిగాను ఇదే ప్రశ్న. 'మేం బ్రాహ్మిన్స్‌మి. సెయింట్ థామస్ వచ్చినప్పుడు మేమంతా క్రిస్టియన్స్‌గా కన్వర్ట్ అయ్యాం' అని చెప్పారు వాళ్లు. ఆ కథాకమామీషు ఏంటీ అని మా అమ్మను అడిగా. అప్పుడు మా అమ్మ ఆ హిస్టరీ అంతా చెప్పింది. స్వాతంత్ర్యానికి పూర్వం, అనంతరం.. ఎన్నో కథలు.. నన్ను కదిలించాయి.. ఆలోచింపచేశాయి.. పుస్తకం రాయాలి అని అనుకుంది అప్పుడే. రీసెర్చ్ మొదలుపెట్టాను. 2006 నుంచి 2012 వరకు కొనసాగింది. పుస్తకంగా రాశాను. ముందు స్వాతంత్ర్యం వచ్చేవరకు సంఘటనలనే రాసి ఆపేశాను. ఇంకా యాడ్ చేయమన్నారు పబ్లిషర్స్. ఎక్స్‌టెండ్ చేసేసరికి రెండు వాల్యూమ్స్‌గా వచ్చింది. చాలా ఎక్కువైపోయింది తగ్గించమన్నారు. మొదటి వాల్యూమ్ అంతటినీ ఒక చాప్టర్‌గా కుదించాను. ఈలోపు ఎడిటర్స్ కూడా మారిపోయారు. అందుకే 'యాంట్స్ ఎమాంగ్ ది ఎలిఫెంట్స్' రావడం లైట్ అయింది.

ఒకామె మద్రాస్ ఐఐటీలో కనిపించింది. ఆ అప్పర్ క్యాస్ట్ అమ్మాయి నన్ను చూసి గుర్తుపట్టి.. 'హెచ్‌సీయూ ఎంట్రెన్స్‌లో నీకు సెకండ్ ర్యాంక్ వచ్చింది కదా.. గ్రేట్' అంటూ ఒకపక్క కాంప్లిమెంట్స్ ఇస్తూనే, వెనకాల నా కట్టూ బొట్టూ తీరు గురించి మాత్రం రకరకాల కామెంట్స్ చేసేది.

నిజానికి అప్పటిదాకా కులవివక్షని పెద్దగా ఎదుర్కోలేదు నేను. మద్రాస్ ఐఐటీలోనే ఎదురైంది. అసలక్కడ జాబ్ దొరకగానే.. నన్ను ద్వేషించడమే పనిగా పెట్టుకుంది.

నా బాయ్ ఫ్రెండ్ జైనమతస్థుడు. ఆయనకు ఒక పంజాబీ ఫ్రెండ్ ఉండేవాడు. అతను నా బాయ్‌ఫ్రెండ్‌తో ఊరికే అనేవాడుట.. 'ఆ అమ్మాయితో ఎందుకు తిరుగుతున్నావ్? ఆమెతో స్నేహమేంటి?' అని. కాని నా ఫ్రెండ్ మాత్రం ఏ రోజూ నా క్యాస్ట్ గురించి అడగలేదు. బహుశా నన్ను కేరళైట్ అనుకుని ఉండొచ్చు.. లేదా.. నేను ఫలానా అని గుర్తించలేక పోయుండొచ్చు!

ప్రస్తుతం : 2009లో వచ్చిన రెసిషన్ వల్ల బ్యాంక్‌లో ఉద్యోగం పోయింది. అంతకుముందే న్యూయార్క్‌లో మెట్రో ట్రైన్‌ను ఆడవాళ్లు నడుపుతుంటే చూసి ఇన్‌స్పైర్ అయి నేనూ నడపాలని ఎమ్‌టీఏ (మెట్రో ట్రాన్సిట్ ఆథారిటీ) టెస్ట్‌కు వెళ్లాను. అయితే కండక్టర్‌గా టెస్ట్ క్లియర్ అయింది. డ్రైవర్ టెస్ట్‌కి మళ్లీ చాలా సార్లు ప్రయత్నించాను కాని ఏవో అవాంతరాల వల్ల రాయలేకపోయా. 2009లో ఉద్యోగం పోయాక అప్పుడు రాసిన కండక్టర్ టెస్ట్‌తో ఎమ్‌టీఏలో కండక్టర్‌గా చేరాను. కంటిన్యూ అవుతున్నాను.

అమెరికా.. క్యాస్ట్ ప్రయాణం

1991లో అమెరికా వచ్చాను. న్యూయార్క్‌లోని ఒక బ్యాంక్‌లో చేరాను.. ఐటీగా. ఇండియాలో ఎదుర్కోలేనంత కులవివక్షను ఇక్కడ ఎదుర్కొన్నాను. ఎందుకనో మరి లంచ్‌టైమ్‌లోనే కులం గురించి అడిగేవారు ఎక్కువగా. 'ఈ దళిత్స్‌కు ఈ మధ్య పొగరెక్కువైంది' అంటూ కామెంట్స్ చేసేవారు. రంగు, రూపు, ఆహారపు అలవాట్లను బట్టి క్యాస్ట్‌ను ట్రేస్ చేయడానికి ట్రై చేసేవారు.

నా కన్నా కూడా మా చెల్లి కులవివక్షను ఎక్కువగా ఎదుర్కొంది. తను ఇక్కడ (అమెరికా) రెసిడెంట్ డాక్టర్‌గా చేస్తున్నప్పుడు చాలా వేధింపులనెదు ర్కొంది. ఒకసారి తను ఒక కాన్ఫరెన్స్‌కి వెళ్లింది. దానికి కొంతమంది ఇండియన్స్ కూడా వచ్చారట. లంచ్ అవర్‌లోనో ఎప్పుడో.. ఒక అగ్రకులం అమ్మాయి ''నేను ఫలానా... ఇప్పుడు మీరు మీ కులాలు చెప్తారా?' అని అడిగిందట. అందరూ చెప్పారట. మా చెల్లి వంతు వచ్చినప్పుడు.. తను చెప్పలేను అందిట. అప్పుడు ఆ అమ్మాయి ''నాకు అర్థమైందిలే'' అని హేళన చేసినట్టు మాట్లాడిందిట. దాంతో దానికి తన క్యాస్ట్ చెప్పక తప్పలేదు. మా చెల్లి దళిత్ అని తెలియగానే 'ఇకనేం.. బోర్డ్ ఎగ్జామ్ (రెసిడెన్సీకి సంబంధించి)లో ఈజీగా క్లియర్ అయిపోతావ్' అని తేలిక చేస్తూ మాట్లాడిందట. అమెరికాలో రిజర్వేషన్ ఏముంటుంది క్యాస్ట్ పరంగా? అసలు ఆ అమ్మాయికేమన్నా ఇంగితముందా? కేవలం ఇన్‌సల్ట్ చేయడమొక్కటే గోల్ కాకపోతే? ఇలా ఉంటాయి అమెరికాలో మన వాళ్ల వేధింపులు. పాపం.. చెల్లి చాలా సెన్సిటివ్. తట్టుకోలేక వెళ్లిపోయింది. ఇలాంటివి నాకు మొదట్లోనే అర్థమై త్వరగా ఇండియన్స్‌ను వదిలి ఫారినర్స్‌తో స్నేహం చేయడం మొదలు పెట్టాను. ఇక్కడ రేసిజం మాత్రమే ఉంటుంది. క్యాస్ట్ అంటే వాళ్లకు తెలియదు. అంటరాని తనం అంటే ఏంటో అర్థంకాదు. వాళ్ల రేసిజం మన కులమంత క్రూరంగా ఉండదు. కులం పేరుతో మనిషి అత్మాభిమానాన్ని చంపడం, ఆత్మవిశ్వాసాన్ని కుంగదీయడాలు ఉండవు.

ఏ మార్పూరాదు..

నా పుస్తకం రిసెప్షన్ అమెరికాలో చాలా బాగుంది. ముఖ్యంగా అమెరికన్స్‌కు బాగా నచ్చుతోంది. వీళ్ల విలువలు వేరు. ప్రివిలేజెస్ వల్ల పైకి రావడం నచ్చదు వాళ్లకు. కష్టపడి రావడం నచ్చుతుంది. సెల్ఫ్‌మేడ్ పీపుల్‌ని బాగా ఇష్టపడతారు. గౌరవిస్తారు. అందువల్ల కూడా నా పుస్తకానికి చాలా పాపులారిటీ దొరుకుతుందేమో. ఇక్కడున్న మనవాళ్లు పెద్దగా పట్టించుకోరు అనుకున్నా కాని వాళ్ల నుంచి కూడా రెస్పాన్స్ బాగానే ఉంది. తెలుగు సంఘాల వాళ్లు కూడా సమావేశాలు ఏర్పాటు చేసి, నన్ను మాట్లాడమంటున్నారు. అయితే ఇలాంటి పాపులారిటీకి నేనేం రియాక్ట్ అవట్లేదు. ఇంటలెక్చువల్‌గా ఇదొక టర్న్. కాని ఇమోషనల్‌గా నాకేం అనిపించడంలేదు. దీన్ని మామూలు విషయంగానే తీసుకుంటున్నా. ఎందుకంటే ఈ పుస్తకం వల్ల ఏం మార్పూరాదు. వస్తుందనీ నేను అనుకోవడం లేదు. ఇంతకుముందు కన్నా భారతదేశంలో పరిస్థితులు ఇంకా దారుణంగా తయారవుతున్నాయి. దళితులే ఎక్కువ దౌర్జన్యానికి గురవుతున్నారు. సమాజంలో అప్రెస్ అవుతున్న వాళ్లంతా కలిసి పోరాడితేనే మార్పు వస్తుంది. ప్రతి దేశానికీ సెంట్రల్ క్వశ్చన్ ఉంటుంది. ఆఫ్ఘనిస్తాన్‌కు స్త్రీ సెంట్రల్ క్వశ్చన్. మనకు క్యాస్ట్. అయితే మన దగ్గర స్త్రీలూ అప్రెస్ అవుతున్నారు. అందుకే మన దేశంలో విమెన్ లిబరేషన్, క్యాస్ట్ ఇమాన్సిపేషన్..రెండూ ఒకదానితో ఒకటి ముడిపడిన్నాయి. మొదటి వాల్యూమ్‌ను కుదించాను దాన్ని మళ్లీ వివరంగా ఒక పుస్తకంగా తేవాలనుకుంటున్నా. రైతులు అన్నీ కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కొంతమంది కన్‌స్ట్రక్షన్ కూలీలుగా మారుతున్నారు. అలా మారిన వాళ్లలో నాకు తెలిసిన రైతు కుటుంబాలూ ఉన్నాయి. వాళ్లందరినీ ఇంటర్వ్యూ చేసి ఆ ట్రాన్స్‌ఫర్మేషన్‌ను రాయాలనుకుంటున్నాను.''

– సుజాతా గిడ్ల

(ఫోన్ ఇంటర్వ్యూ: **సరస్వతి రమ**)

సందర్భం

జ్ఞానమూర్తి... గీతాచార్య



శ్రీ మహావిష్ణువు దశావతారాలలో అత్యంత విలక్షణమైనదీ, జ్ఞాన స్ఫూర్తి కలిగినదీ శ్రీ కృష్ణావతారం. సకల జీవులలో తానే ఉన్నానని తనను తాను స్వయంగా భగవానుడిగా ప్రకటించుకున్న మధుసూదనుడాయన. సమస్త భూమండలాలలో యదువంశ శిరోమణి అయిన శ్రీ కృష్ణభగవానుడు అందరినీ మించిన పూజార్హుడని వేదం చెబుతుంది. పిలవగానే పలికే దైవం శ్రీమన్నారాయణుడే అని అనడానికి కారణాలెన్నో ఉన్నాయి కానీ, వాటిలో ముఖ్యమైనవి కొన్ని... వాసుదేవుని ఎంతో ఆరాధించే పాండవులతోపాటు ద్రౌపదికి జరిగిన అవమానం ఇప్పుడు ప్రస్తావిస్తే.. నిస్సహాయులైన తన భర్తలను చూసి రోదిస్తూ నిండుసభలో ద్రౌపది పరాభవ సమయంలో త్వమేవ శరణం అని పిలవగానే వచ్చి తన శీలాన్ని కాపాడిన కృష్ణుడిని సోదర భావంతో ఆరాధించేది. ఎప్పుడు కష్టం కలిగినా, నేనున్నాను అని అన్నయ్య స్థానాన్ని తీసుకుని ద్రౌపదికి ఆపద్బాంధవుడయ్యాడు ఈ గోకుల నందనుడు. తనను ఆరాధించే వారికి తానున్నానంటూ అక్కున చేర్చుకునే దయాహృదయుడు వాసుదేవుడు.

అర్జునుడికి ఒక ఇష్టసఖుడనే కాకుండా తనని ఎప్పుడూ మంచి స్నేహితునిగా చూసే శ్రీకృష్ణభగవానుడు, ధర్మక్షేత్రంగా పేరుగాంచిన కురుక్షేత్ర రణరంగంలో యోధానుయోధుల నడుమ నిలిచి శోక మోహాలలో మునిగిన అర్జునుడికి గురువై తత్వ దర్శనం కలిగించాడు.

శకునికి మాయారూపిగా, విదురునికి ధర్మాత్మునిగా ఇలా అనేకులకు అనేకవిధాలుగా దర్శనం ఇవ్వడం శ్రీమన్నారాయణుడికే సాధ్యం. నీతిశాస్త్ర కోవిదుడు అయిన విదురుడు శ్రీకృష్ణభగవానుడి గురించి అనేక సందర్భాలలో మహారాజు ధృతరాష్ట్రునికి, సభికులందరికీ శ్రీకృష్ణుడి జీవితం ఒక ధర్మశాస్త్రం అని భగవానుడి నోటినుంచి వచ్చే అక్షర ధ్వని వేదప్రమాణం అని తెలిపేవాడు.

మాయాజూదగాడయిన శకునికి ఎవరివద్దనైనా తన మాయ చెల్లుతుంది కానీ శ్రీకృష్ణుని వద్ద మాత్రం సాధ్యం కాదని తెలుసు. అందుకే కృష్ణ భగవానుడు శకునికి మాయా రూపిగా దర్శనం ఇస్తుండేవాడు. ఇలా చెప్పుకుంటూ వెళ్తే మాధవ మేధస్సుకు అందని ఆ గోవిందుడి లీలలు అనేకం. భీష్ముడే శ్రీ కృష్ణుని జగద్గురువుగా కీర్తించాడు. పరమేశ్వరుడు కూడా శ్రీ మహావిష్ణువునే ఆరాధిస్తాడని వేదాలు ఘోషిస్తున్నాయి. జయ జయ కృష్ణ.



– స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి,
శారదాపీఠం, విశాఖపట్నం

స్ఫూర్తి

బంగారమ్మ మురుకులకు 'ఫిదా' అవ్వాల్సిందే..



చిత్తూరు జిల్లాలో 'మొగిలి' తెలియని వారుండరు. కోరిన కోర్కెలు తీర్చే దైవంగా మొగిలీశ్వరస్వామికి ఎంత పేరుందో, మొగిలిలోని బంగారమ్మ మురుకులకూ అంత పేరుంది. ఆమె తయారు చేసే మురుకుల రుచే వాటికి రాష్ట్రవ్యాప్త గుర్తింపును తీసుకొచ్చింది. మొగిలి ఊళ్లో నుంచే చెన్నై– బెంగళూరు హైవే వెళ్తుంది. రోడ్డును ఆనుకొనే బంగారమ్మ మురుకుల అంగడి ఉంటుంది. అటునుంచి వెళ్లే ప్రతి కారు, ఇతర వాహనం ఏదైనా ఆగి బంగారమ్మ మురుకులు కొనుక్కొని వెళ్లాల్సిందే. దిన కూలీ అయినా లక్షల జీతం తీసుకునే ఉద్యోగి అయినా వేరుశనగ, బియ్యం పిండి మిశ్రమంతో బంగారమ్మ తయారు చేసే ఆ నోరూరించే మురుకులకు 'ఫిదా' అవ్వాల్సిందే. బయటి నుంచి చూస్తే బంగారమ్మ దుకాణం చిన్నదిలా కనిపించొచ్చు.. కొంచెం లోపలికి తొంగి చూస్తే కష్టాన్ని ఎదిరించిన స్ఫూర్తి గాథ కనిపిస్తుంది. పదిమందికి ఉపాధి కల్పించాలన్న తపన తాండవిస్తుంది. కుంగిపోయిన జీవితాన్ని కూడా ఉత్తేజపరిచే స్ఫూర్తిమంతమైన బంగారమ్మ మురుకుల నేపథ్యం సాక్షి పాఠకుల కోసం..

కష్టాల సుడి.. కన్నీటి తడి..

బంగారమ్మకు 16 సంవత్సరాలకే మేనమామ ఆదెన్నతో పెళ్లి జరిగింది. కొద్దికాలం బాగానే ఉన్నా, భర్తకున్న రెండెకరాల పొలంలో వానల్లేక పంటలు పండలేదు. తినడానికి తిండిలేని పరిస్థితిలో కట్టెలు అమ్మింది. వచ్చే ఆదాయం దేనికీ సరిపోకపోవడంతో భర్తతో టీ అంగడి పెట్టించింది. కాలక్రమేణా సంసారం పెద్దదైంది. ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కొడుకులు కుటుంబంలో చేరారు. టీ అంగడిలో వచ్చేది తినేందుకే సరిపోలేదు. దీంతో ఎలాగో కష్టపడి మరికొంత అప్పు చేసి, మురుకుల వ్యాపారం ప్రారంభించింది. ఆమె తయారు చేసిన మురుకులు రుచిగా ఉండటంతో త్వరలోనే వ్యాపారం పుంజుకుంది. చూస్తుండగానే చుట్టుపక్కల ప్రాంతాలతోపాటు విదేశాలకు



కూడా ఎగుమతి చేసేంతగా ఎదిగింది. వీటిలో వచ్చిన ఆదాయంతోనే ఇద్దరు కూతుళ్ల పెళ్లిళ్లు చేసింది. అంతా బాగుందనుకున్న సమయంలో కూతుళ్లిద్దరూ వైధవ్యంతో తల్లిపంచన చేరారు. ఈ కష్టం నుంచి కోలుకునేలోగానే ఒక కొడుకు రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. వృద్ధాప్యంతో మంచాన పడ్డ భర్త, ఇద్దరు కూతుళ్ల బాధ్యత, మతిస్థిమితం లేని కుమారుడు, చనిపోయిన కుమారుడి కుటుంబ బరువు అన్నీ బంగారమ్మ మీదే పడ్డాయి. అయితే కష్టాలకు ఆమె కుంగిపోలేదు. ఎదురు నిలిచింది. కన్నీళ్లను మరచిపోడానికి కుటుంబం మొత్తాన్నీ పనిలో నిమగ్నమయేలా చేసింది.

నాణ్యతే ఆమె ట్రేడ్‌మార్క్

ఈ కాలంలో కొంచెం లాభం కనిపించేసరికి ఆశ మొదలవుతుంది. దీంతో కల్తీ చేయడం, నాణ్యత తగ్గించడం లాంటివి చేస్తుంటారు. కానీ బంగారమ్మ నాణ్యతలో ఏ మాత్రం రాజీ పడదు. ముడిసరుకులు స్వయంగా సిద్ధం చేసుకుంటుంది. అందుకే ఇళ్లలో శుభకార్యాలకు, ఇతర ఫంక్షన్లకు అడ్వాన్సులు ఇచ్చి మరీ మురుకులు ఆమె చేత తయారు చేయించుకుంటారు.

ఎక్కడెక్కడినుంచో వస్తారు..!

తాను తయారు చేసే ఈ మురుకుల రుచి చూడటానికి ఎక్కడెక్కడినుంచో వస్తారని బంగారమ్మ మురిపెంగా చెబుతోంది. ప్రస్తుతం రోజూ రూ.10 వేలకు పైగా వ్యాపారం జరుగుతోంది. కష్టకాలంలో తనకు అండగా నిలిచిన వారెవరినీ ఆమె మరచిపోలేదు.

కష్టం ఎంతటి వారినైనా కుంగదీస్తుంది. అయితే దాన్ని ఎదిరించి కొత్త తోవ వెతుక్కోవాలనుకుంటే మాత్రం బంగారమ్మ మురుకులు రుచి చూడాల్సిందే

– **గాండ్లపర్తి భరత్‌రెడ్డి**, సాక్షి, చిత్తూరు
ఫొటోలు:ఎస్.మురళి

కృష్ణార్పణం





అక్కర వడిసాల్

కావలసినవి
బియ్యం–అర కప్పు; పెసరపప్పు–ఒక కప్పు; చక్కెర– ఒక కప్పు; వెన్న తీసిన పాలు– 3 కప్పులు; (ఫుల్ క్రీమ్ మిల్క్ కూడా వాడవచ్చు); వెన్న తీయని పాలు– అర కప్పు; కుంకుమ పువ్వు– నాలుగు రేకలు; బాదం, జీడిపప్పు పలుకులు– టేబుల్ స్పూన్; వెన్న– ఒక కప్పు.

తయారీ
● బియ్యం, పెసర పప్పు కలిపి మందపాటి పెనంలో వేసి సన్న మంట మీద వేయించాలి. మంచి వాసన వచ్చే వరకు వేయించి దించేయాలి. చల్లారిన తర్వాత శుభ్రంగా కడిగి అందులో మూడున్నర కప్పుల పాలు పోసి ఆ గిన్నెను ప్రెషర్‌కుకర్‌లో పెట్టి ఉడికించాలి. ఒక విజిల్ వచ్చిన తర్వాత మంట తగ్గించి ఐదు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. ఈ లోపు... ● అరకప్పు మీగడ పాలను మరిగించి కుంకుమ పువ్వు వేసి పక్కన ఉంచాలి ● పెనంలో రెండు స్పూన్ల వెన్న వేసి జీడిపప్పు, బాదం పలుకులను వేయించి పక్కన పెట్టుకోవాలి ● కుకర్‌లో ఉడికించిన అన్నం, పప్పు మిశ్రమాన్ని గరిటతో మెదపాలి ● ఇప్పుడు వెడల్పాటి పెనంలో వెన్న వేసి కరిగిన తర్వాత అన్నం, పప్పు మిశ్రమం వేసి అందులో చక్కెర కలపాలి. చక్కెర కరిగినప్పుడు అన్నం గరిటె జారుడుగా అవుతుంది. అడుగు పట్టకుండా కలుపుతూ దగ్గరయ్యే వరకు ఉడికించాలి. చివరగా కుంకుమ పువ్వు పాలను పోసి కలిపి, వేయించిన జీడిపప్పు, బాదం పలుకులతో గార్నిష్ చేయాలి.


గమనిక: ప్రెషర్ కుకర్‌లో నీటిని పోసి అందులో అన్నం, పప్పు ఉన్న పాత్రను పెట్టి ఉడికించాలి. ఈ పాత్ర చిన్నదైతే ఉడికేటప్పుడు పాలు ఒలికిపోతాయి. కాబట్టి పాత్ర సగం ఖాళీగా ఉండేటట్లు చూసుకోవాలి. అప్పుడు మిశ్రమం ఉడికిన తర్వాత కూడా పాత్రలో ముప్పావుకు మించదు.



వెన్న ఉండలు

కావలసినవి
మైదా–కప్పు; బియ్యప్పిండి–1/4 కప్పు; పంచదార–కప్పు; ఉప్పు–చిటికెడు; వంటసోడా–చిటికెడు; నూనె– వేయించడానికి సరిపడా.

తయారి
● మైదాలో బియ్యప్పిండి, ఉప్పు, వెన్న, వంటసోడా వేసి బాగా కలిపి తగినన్ని వేడి నీళ్లు పోసి మెత్తగా చపాతీ పిండిలా కలుపుకొని గంటసేపు నాననివ్వాలి ● తర్వాత వాటిని చిన్న చిన్న ఉండలుగా తయారు చేసుకొని వేడినూనెలో తక్కువ మంటమీద బంగారు రంగు వచ్చే వరకు వేయించుకొని పక్కన పెట్టుకోవాలి ● ఒక గిన్నెలో పంచదార తీసుకొని, మునిగే వరకు నీళ్లు పోసి ఉండపాకం వచ్చే వరకు పాకాన్ని ఉడికించాలి ● అప్పుడు వేయించిన ఉండలను పాకంలో వేసి బాగా కలిపి చల్లారనివ్వాలి.



శ్రీఖండ్

కావలసినవి
పెరుగు: మూడు కేజీలు; పంచదార: కేజి; ఏలకుల పొడి: టీ స్పూన్; రోజ్‌వాటర్: 1 టీ స్పూన్; లెమన్ కలర్: కొన్ని చుక్కలు; బాదం పప్పు: 2 టీ స్పూన్లు; పిస్తా: 2 టీ స్పూన్లు

తయారి
● పెరుగుని మెత్తని బట్టలో కట్టి నీళ్లు పోయేటట్లు రెండు గంటలపాటు ఉంచాలి
● ఈ మిశ్రమాన్ని ఒక గిన్నెలోకి తీసుకుని పంచదార, ఏలకుల పొడి, రోజ్‌వాటర్, లెమన్ కలర్ వేసి బాగా కలియపెట్టాలి
● ఇలా తయారైన శ్రీఖండ్‌ని ఫ్రిజ్‌లో చల్లబడేవరకూ ఉంచాలి
● సర్వ్ చేసేముందు పిస్తా, బాదంతో అలంకరించుకోవాలి.



పన్నీర్ లడ్డు

కావలసినవి
పాలు: రెండు లీటర్లు; మైదా: అయిదు టీస్పూన్లు; నెయ్యి: అరకప్పు; పంచదార: రెండు కప్పులు; వెనిగర్: కప్పు; జీడిపప్పు: రెండు టీస్పూన్లు; కిస్‌మిస్: రెండు టీస్పూన్లు

తయారి
● ఒక గిన్నెలో పాలు పోసి వేడి చేయాలి ● మరో చిన్న గిన్నెలో మైదాపిండి తీసుకొని నీళ్లు కలిపి వేడి చేసిన పాలలో పోయాలి ● దీంట్లో వెనిగర్ కలిపితే పాలు విరుగుతాయి ● విరిగిన పాలను సన్నని బట్టలో వేసి చల్లటి నీళ్లలో రెండు నిమిషాలు ఉంచాలి ● నీళ్లు పూర్తిగా పిండేసి గట్టిపడిన మిశ్రమాన్ని ప్లేట్‌లో ఆరనివ్వాలి ● బాణలిలో పంచదార, నెయ్యి, విరిగిన పాల మిశ్రమం వేసి కలపాలి ● చేతికి కొద్దిగా నెయ్యి అద్దుకొని ఈ మిశ్రమాన్ని కొద్ది కొద్దిగా తీసుకుంటూ జీడిపప్పు, కిస్‌మిస్‌లను చేర్చుతూ కావల్సిన సైజులో లడ్డూలు కట్టాలి.

కన్నయ్య వెన్నదొంగ. కన్ను పడిందా... కుండ వణికిందే! ఉట్టికెగిరి ఓ పట్టు పట్టేస్తాడు... అంతిష్టం వెన్నముద్ద అంటే..! కానీ, పాపం! పండగ పూట చిన్ని కృష్ణయ్యకు ఈ పాట్లెందుకు చెప్పండి... బాగా వెన్నపూసను దట్టించి వెరైటీగా మీరే రకరకాల మిఠాయిలు తయారు చేయండి. ఎలా తయారు చేయాలో చెబుతున్నాముగా... చేతకావని దిగులెందుకు... శ్రద్ధతో తయారు చేసి 'కృష్ణార్పణం' అంటూ భక్తితో సమర్పించండి.. ఆ తర్వాత కృష్ణుడి ప్రసాదంగా... మీరు, మీ కుటుంబమంతా హాయిగా లాగించెయ్యండి. తియ్యతియ్యగా..! కార కారంగా



ఉప్ప సీడై

కావలసినవి
బియ్యప్పిండి – ఒక కప్పు; (రెడీమేడ్‌గా పిండి లేకపోతే ఒకటిన్నర కప్పు బియ్యాన్ని కడిగి రెండు గంటల సేపు నానబెట్టి వడపోసి, తడి పోయే వరకు మందపాటి టవల్ మీద ఆరబెట్టి మిక్సీలో పొడి చేసి జల్లించాలి); మినప్పప్పు– 2 టేబుల్ స్పూన్‌లు; ఎండు కొబ్బరి తురుము– 2 టేబుల్ స్పూన్‌లు; వెన్న – ఒక కప్పు; నువ్వులు– ఒక టేబుల్ స్పూన్; ఉప్పు– తగినంత; నూనె – వేయించడానికి సరిపడినంత.

తయారీ
● మందపాటి పెనంలో మినప్పప్పును దోరగా వేయించి చల్లారిన తర్వాత మిక్సీలో పొడి చేయాలి. బియ్యప్పిండి, మినప్పిండిని కలిపి జల్లించాలి. ఈ పిండిలో ఉప్పు, వెన్న, నువ్వులు, కొబ్బరి పొడి వేసి కలపాలి. ఇప్పుడు తగినంత నీటిని వేస్తూ ముద్ద చేయాలి ● బాణలిలో నూనె పోసి కాగేలోపు పిండి మిశ్రమాన్ని చిన్న ఉండలుగా చేసుకోవాలి. నూనెలో కొద్దిగా పిండి వేసిన వెంటనే అది పైకి తేలితే నూనె కాగినట్లు. అప్పుడు ఉండలను వేసి చిల్లుల గరిటెతో కలియతిప్పుతూ బంగారు రంగులోకి వచ్చిన తర్వాత తీసేయాలి. ఇవి కరకరలాడుతూ రుచిగా ఉంటాయి. చల్లారిన తర్వాత గాలి దూరని డబ్బాలో నిల్వ చేస్తే రెండు వారాల వరకు తాజాగా ఉంటాయి.

గమనిక
● ఉండలు బఠాణి గింజల కంటే కొంచెం పెద్దవిగా ఉండాలి. మరీ పెద్దవయితే లోపల సరిగా కాలవు. అలాగే మీడియం ఫ్లేమ్ మీద వేయించాలి. మంట ఎక్కువైతే లోపల పచ్చిగా ఉండగానే పైన నల్లగా అవుతాయి ● వెన్న ఉండలు మరింత మృదువుగా కావాలనుకుంటే బియ్యప్పిండిలో మైదా కూడా కలుపుకోవచ్చు. ఆరోగ్యం కోసం మైదాను మినహాయించడమే మంచిది.





అజ్మీరీ కలాకండ్

కావలసినవి
పాలు: అయిదు లీటర్లు; పంచదార: అరకిలో; నెయ్యి: అరకప్పు; జాజికాయ పొడి: చిటికెడు.

తయారి
● పాలను ఒక బాణలిలో తీసుకుని దానిలో పంచదార వేసి బాగా చిక్కగా అయ్యేవరకు మరగనివ్వాలి ● ఆ తరువాత నెయ్యి చేర్చి బాగా కలియపెట్టాలి
● జాజికాయ పొడిని కలిపి దించాలి.

లవ్ డాక్టర్ | నన్నడగొద్దు ప్లీజ్



ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

హాయ్ సర్! నేను బీటెక్ కంప్లీట్ చేశాను. సాఫ్ట్‌వేర్ కోర్స్ నేర్చుకోవడానికి హైదరాబాద్ వచ్చాను. కోర్స్ పూర్తయింది. నేను ఎప్పుడూ అమ్మాయిల విషయం పెద్దగా పట్టించుకోలేదు. మొదటిసారి ఒక అమ్మాయిని చూసి ఇష్టపడ్డాను. నాకు తెలుసు ఇది కేవలం ఇన్‌ఫాచ్యుయేషన్ అని. నేను నా కెరీర్‌లో ఇంకెలాంటి డిస్ట్రబెన్సూ తెచ్చుకోవడానికి రెడీగా లేను. వన్ ఇయర్‌గా మరచిపోవడానికి ట్రై చేస్తున్నా. కానీ రోజుకు ఒక్కసారైనా ఆ అమ్మాయి గుర్తుకొస్తోంది. ప్లీజ్ ఏదైనా సలహా ఇవ్వగలరు.
- కిరణ్

ఏంటి నీలాంబరీ... అరటిపండును చిన్న చిన్న ముక్కలు చేశావు?

'సార్ మీరు నోరు ఓపెన్ చేసి అక్కడే కూర్చోండి! నేను ఇక్కడ నుంచీ....'

ఏమయినా డస్ట్ బిన్ లాగా కనబడుతుందా నా నోరు...?

'సార్ టార్గెట్ ప్రాక్టీస్ సార్.. ప్లీజ్.. ప్లీజ్!'

నీ దుంప తెగ! నీ టార్గెట్ ప్రాక్టీస్‌కి నన్ను ఇలా వాడుకుంటావా?

'ఏంటి సార్ వాడుకోవడం అంటారు? అంత ప్రేమగా ముక్కలు బాస్కెట్ బాల్ వేసినట్లు వేస్తానంటుంటే... కొంచెం కోపరేట్ చెయ్యండి సార్ ప్లీజ్ ప్లీజ్!!'

నేనే మయినా కిరణ్ ప్రేమించిన అమ్మాయిననుకుంటున్నావా కోపరేట్ చెయ్యడానికి...

'అవును సార్.. ఆ అమ్మాయిని చూసి పడ్డాడు బుట్టలో సార్.. కానీ ఫోకస్ పడకుండా ఉంటున్నాడు.. నేను కూడా కిరణ్‌లా ఫోకస్‌లో ఉండడానికి ముక్క పడకుండా వేస్తా కాసుకోండి సార్!!'

అర్థమయ్యిందా కిరణ్.. ఇన్‌ఫాచ్యుయేషన్ అని లవ్ కాదని.. డెఫినెట్‌గా డిస్టర్బ్ కాకూడదు అనుకున్నప్పుడు...

నీలాంబరి లాగా నువ్వు కూడా అరటి పండు ముక్కలు కోసుకుని...

'కోసుకుని మీ నోట్లోకి పారేయ్యమంటారా సార్?'

తల్లీ... ముక్కలు పైకి ఎగురవేసి మీరే నోటితో పట్టుకోండి... పడకుండా!!

ప్రేమ, ఆకర్షణ, టీనేజ్ అనుబంధాల్లోని అయోమయం మిమ్మల్ని గందరగోళపరుస్తుంటే ప్లీజ్ ఈ అడ్రస్‌కు మాత్రం అస్సలు రాయకండి. లవ్ డాక్టర్, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్, రోడ్ నంబరు 1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. lovedoctorram@sakshi.com

కాసుకో సుడోకు

	1		5					9
9	5	2						8
	3		7	9	2			1
1				5	4		8	
	4	3				5	2	
	2		8	3				7
7			9	4	5		3	
3						1	9	4
2					8		6	

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా,నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరం లోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

రాధ : బామ్మా... నీకు దేవుడు ప్రత్యక్షమై వరం కోరుకోమంటే ఏం అడుగుతావు.
బామ్మ : ఈ వయసులో నాకేం కోరికలుంటాయే స్వర్గం సీరియల్ అయ్యే వరకు బతకనివ్వమంటా.







గోవర్ధనుడు

● ఆవును సాదుకుంటామన్న షరతుపై... 261 మంది రైతులకు ఆవుల పంపిణీ
● 650 కి చేరిన వాటి సంతతి...
● గో సేవలో తరిస్తున్న రాజమౌళి-బాలమణి దంపతులు

'రైతులకు ఆవులను ఇచ్చి వాటి సంతతి వృద్ధి చెందితే రైతు, రైతుపై ఆధారపడ్డ సమాజం... తద్వారా దేశానికి మేలు జరుగుతుందని నమ్మే వారిలో నేనొకడిని. అందుకే రైతులకు గోవులను పంపిణీ చేస్తున్నా' అని కామారెడ్డి జిల్లా మాచారెడ్డి చౌరస్తాకు చెందిన వ్యాపారవేత్త శెనిశెట్టి రాజమౌళిగుప్తా అంటున్నారు. 2011 అక్టోబర్ 24న శెనిశెట్టి రాజమౌళి, బాలమణి దంపతులు 'గోమాత సేవా సంస్థ'ను ప్రారంభించారు. అప్పటినుంచి రైతులకు గోవులను దానం చేయడం మొదలుపెట్టారు. కబేళాకు తరలించే గోవులను కొనుగోలు చేయడం, వాటిని తన ఇంటి వద్ద ఉన్న గోశాలలో సంరక్షించి పేద రైతులకు అందించడం ద్వారా తన సంకల్పాన్ని నెరవేర్చుకుంటున్నారు. రాజమౌళి గుప్తా రైస్‌మిల్ వ్యాపారి. ఆయన ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు అధిక సమయం కేటాయిస్తూ రైతుల ఇంట ఆవులు ఉండాలన్న తన సంకల్పాన్ని నెరవేర్చుకునేందుకు గోమాత సేవా సంస్థను ప్రారంభించి గడచిన ఆరేళ్లుగా రైతులకు గోవులను అందజేస్తున్నారు.

ఆవును సాదుకుంటామన్న అగ్రిమెంట్‌పైనే...

తాము ఆవును సాదుకుంటామని ముందుకు వచ్చి, అగ్రిమెంటు (ప్రమాణపత్రం)పై సంతకం చేస్తేనే ఆ రైతుకు ఆవును అందిస్తున్నారు. ఏ పరిస్థితుల్లోనూ ఆవును అమ్మకూడదు. ఆవును సాదలేని పరిస్థితుల్లో బంధువులకో, స్నేహితులకో ఇచ్చి దాన్ని కాపాడాలన్న కచ్చితమైన నిబంధనను అమలు చేస్తున్నారు. ఇప్పటి వరకు 261 మంది రైతులకు ఆవులను దానం చేయగా, దాదాపు అందరూ వాటిని పెంచి పెద్ద చేసుకుంటున్నారు. వాటిద్వారా గో సంపద 650కి పెరిగింది. ఒక్కో రైతు వద్ద ఒక్క దానితో నాలుగైదు తయారయ్యాయి. రైతుల వద్ద వెయ్యి ఆవులు తయారైతే తన లక్ష్యం నెరవేరినట్టేనని చెబుతున్న రాజమౌళి, త్వరలోనే తన లక్ష్యం నెరవేరుతుందన్న విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

ఇరుగు పొరుగు జిల్లాల రైతులకు కూడా...

మాచారెడ్డి ప్రాంతానికి చెందిన రైతులకే కాకుండా ఇరుగు పొరుగు జిల్లాలకు చెందిన వారికీ ఆవులను అందించారు. ఎక్కువగా సిద్దిపేట, సిరిసిల్లా, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల రైతులకు ఆవులను దానం చేశారు. ఒక్క మాచారెడ్డి మండలంలోనే 16 గ్రామాలకు చెందిన 88 మంది రైతులకు గోవులను అందించాడు. కామారెడ్డి, భిక్కనూరు, సదాశివనగర్, లింగంపేట, తాడ్వాయి, దోమకొండ, గాంధారి మండలాల రైతులతోపాటు నిజామాబాద్ జిల్లాలోని డిచ్‌పల్లి మండలానికి చెందిన కొందరు రైతులకు ఆవులను అందించారు. సిరిసిల్లా జిల్లాలోని గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, సిరిసిల్లా, ముస్తాబాద్, వేములవాడ మండలాలతోపాటు సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక, సిద్దిపేట, హుస్నాబాద్ మండలాలకు చెందిన రైతులకు గోవులను ఇచ్చి ప్రోత్సహిస్తున్నాడీ గో దాన కర్ణుడు. ఇలాంటి వారుంటే సమాజం కొంతయినా అభివృద్ధి చెందుతుందేమో!

- సేపూరి వేణుగోపాలచారి
సాక్షి, కామారెడ్డి
– ఫోటోలు: **జి.అరుణ్**

గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి...

గోజాతి అంతరిస్తున్న కొద్దీ అనర్థాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా గో ఆధారిత వ్యవసాయం దెబ్బతిన్న తరువాత రసాయనాలతో పండించిన ఆహార ఉత్పత్తులు తిని ప్రజలందరూ అనారోగ్యం పాలవుతున్నారు. తద్వారా ఆర్థికంగా నష్టాలను ఎదుర్కొంటున్నాం. రైస్‌మిల్‌కు వచ్చే రైతులు ఎన్నో రకాల కష్టాలు చెప్పుకుంటుంటే, వారికోసం నేను ఏదైనా చేయాలని ఆలోచించాను. నా సంపాదనలో కొంత భాగాన్ని రైతులకు గోవులను అందించడానికి వెచ్చించాలని నిర్ణయించుకుని గోమాత సేవా సంస్థను స్థాపించాను. అనుకున్నట్లు చేస్తున్నాను. ఇప్పటి వరకు ఆవును తీసుకున్న రైతులు గో సంతతిని వృద్ధి చేసుకుంటుండడం ఆనందంగా ఉంది. వెయ్యి ఆవులు తయారైతే నా సంకల్పం పూర్తిగా నెరవేరినట్టే.

– శెనిశెట్టి రాజమౌళిగుప్తా, గోమాత సేవా సంస్థ వ్యవస్థాపకులు

గోమాతను కాపాడుకోవాలె...

ప్రతీ ఇంటి దగ్గర గోమాత ఉంటే ఎంతో మంచి జరుగుతుంది. మా దగ్గర ఆవులు ఉన్నాయని చాలా మంది పండుగలు, పూజా కార్యక్రమాలు, గృహప్రవేశాలు, పెళ్లిళ్ల సందర్భంలో గోమూత్రం, గోపేడ కోసం వచ్చేవారు. రైతుల దగ్గర గోవులు లేకపోవడం వల్లే చాలామంది మా దగ్గరకు వస్తున్నారని, అందుకే రైతులకు గోవులు ఇవ్వాలనుకుని ఐదారేళ్లుగా అందిస్తున్నాం. రైతుల దగ్గర గో సంతతి పెరుగుతోందని తెలిసి ఎంతో సంతోషపడుతున్నాం.

– బాలమణి, గోమాత సేవా సంస్థ ప్రతినిధి

ఒక్కదానితోని నాలుగు అయినయి...

– సూర్య, రైతు, గజ్యానాయక్ తండా

నాలుగేండ్ల కిందట రాజమౌళి సేటు ఆవును ఇచ్చిండు. అప్పటిసంది ఆవును పానం లెక్క సాదుకున్న. ఆవు మూడు ఈతలు ఈనింది. ఇప్పటికి నాలుగు అయినయి. ఎవలకి ఇయ్య. అమ్ముకోను గూడ. ఇంకా పెంచుకుంట. ఏ కష్టం వచ్చినా ఆవును అమ్ముకోను.



● కమల్ హాసన్

అప్పుడు గాంధీగారికి 78 ఏళ్లు... నాకిప్పుడు 60 ఏళ్లే! ప్రయత్నిస్తా!

రాజకీయాలపై తన అభిప్రాయాలను కమల్‌హాసన్ సూటిగా, స్పష్టంగా చెబుతున్నారు. కొన్నాళ్లుగా ప్రస్తుత రాజకీయాలపై ఆయన స్పందిస్తున్న తీరు సంచలనమవుతోంది. ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తున్నారు. త్వరలో రాజకీయ రంగ ప్రవేశం చేయడానికేనా ఇదంతా? అని కమల్‌ను ప్రశ్నిస్తే... ''నేనలా చెప్పానా? మీరు ఎందుకలా ఆలోచిస్తున్నారు?'' అని ఎదురు ప్రశ్నిస్తున్నారు. మరి, మీ లక్ష్యం ఏంటి? అనడిగితే... ''కరప్షన్‌కి వ్యతిరేకంగా పోరాటం చేస్తా, ఉద్యమిస్తా. కేవలం తమిళ రాజకీయాల్లోని కుళ్లుని మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా ఉన్న అవినీతిని కడిగేస్తా'' అంటున్నారు కమల్‌హాసన్. ఒంటి చేత్తో మీరు పోరాటం చేయగలరా? అంటే... ''కనీసం నన్ను ప్రయత్నించనివ్వండి. నా స్ఫూర్తి ప్రదాత గాంధీగారు 78 ఏళ్ల వయసులో కరప్షన్‌కి వ్యతిరేకంగా పోరాడినప్పుడు... 60 ఏళ్ల వయసులో నేను ప్రయత్నించలేనా?'' అని కమల్ పేర్కొన్నారు. ఓ ఆంగ్ల పత్రికతో మాట్లాడుతూ... కమల్ పై విధంగా స్పందించారు. అంతే కాదు... రజనీకాంత్‌కు వ్యతిరేకంగా తానెలాంటి వ్యాఖ్యలూ చేయలేదని స్పష్టం చేశారు.

పెళ్లికి హైట్ చాలు... మంచోడు అక్కర్లేదు



రకుల్‌ప్రీత్ సింగ్ పెళ్లి చేసుకోవాలంటే... అబ్బాయిలో ఏయే లక్షణాలు ఉండాలో తెలుసా? నంబర్ వన్... కుర్రాడు బాగా ఎత్తుండాలి. ముఖ్యంగా రకుల్ కంటే హైట్‌గా ఉండాలి. నెక్స్ట్... బాగా తినాలి, వర్కౌట్స్ చేయాలి. జస్ట్ ఈ లక్షణాలుంటే చాలట! అదేంటి? అబ్బాయి మంచోడు కానక్కర్లేదా? అని రకుల్‌ను అడిగితే... ''రియాలిటీలో ఆలోచించండి. అబ్బాయిలెవరూ మంచోళ్లు కాదు. మన ముందు మంచోళ్లుగా నటిస్తారు. తర్వాత వాళ్ల నిజ స్వరూపాలు బయటపడతాయి. అందుకే, నేను పెళ్లి చేసుకోబోయే అబ్బాయి ఫిజికల్ అప్పియరెన్స్ బాగుంటే చాలు. అతను నా ముందు అబద్ధాలు ఆడుతున్నాడా? లేదా? అనేది నాకు తెలీదు కదా! అందుకని, దాన్ని నేను పట్టించుకోను'' అన్నారు. అదండీ సంగతి!

● రకుల్‌ప్రీత్ సింగ్

డైరెక్షన్‌కి రెడీ!



● నాగచైతన్య

యస్... నాగచైతన్య దర్శకుడిగా మారుతున్నారు. త్వరలో మెగాఫోన్ పట్టుకోవడానికి ఆయన గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చేశారు. అయితే... చైతూ దర్శకత్వం వహించబోతున్నది సినిమాలకు కాదు, యాడ్ ఫిల్మ్స్‌కి! అది కూడా రియల్ లైఫ్‌లో కాదు, రీల్ లైఫ్‌లో నట. చందూ మొండేటి దర్శకత్వంలో హీరోగా నటించనున్న సినిమాలో నాగచైతన్య యాడ్ ఫిల్మ్‌మేకర్‌గా కనిపిస్తారట. క్యారెక్టర్ కోసం డైరెక్షన్ చేయడానికి చైతూ రెడీ అవుతున్నారన్న మాట. సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందనున్న ఈ సినిమాలో చైతూ క్యారెక్టర్, క్యారెక్టరైజేషన్ చాలా కొత్తగా ఉంటాయట! ఆల్మోస్ట్ ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ పూర్తయిందనీ, త్వరలో షూటింగ్ ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారని యూనిట్ సన్నిహిత వర్గాల సమాచారం.

సమంత ఇంట్లో సంతోషం చేరింది

- నాగచైతన్య



● అల్లు అరవింద్, బోయపాటి శ్రీను, నాగచైతన్య



● మన్నార్ చోప్రా



● 'సంతోషం' సురేశ్

''తెలుగు చిత్రసీమ చెన్నై నుంచి హైదరాబాద్ రావడానికి ఎన్టీఆర్, ఏయన్నార్, కృష్ణ, రామానాయుడు వంటి దిగ్గజాలు చేసిన కృషి మరువలేనిది. అప్పట్నుంచి చిత్రసీమ రోజురోజుకూ అభివృద్ధి చెందుతోంది. దీన్ని మరింత అభివృద్ధి చేయడానికి, సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం ముందుంటుంది. ఇక, అవార్డుల విషయానికి వస్తే విలేకరి స్థాయి నుంచి పత్రికాధినేతగా ఎదిగి, 15 ఏళ్లుగా అవార్డుల ప్రదానోత్సవాలు నిర్వహిస్తున్న 'సంతోషం' సురేశ్ కొండేటి ఎంతగా కష్టపడ్డాడో అర్థమవుతోంది'' అని తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లో 'సంతోషం' సౌతిండియన్ ఫిల్మ్ అవార్డుల వేడుక జరిగింది. ఉత్తమ నటుడిగా నాగచైతన్య (ప్రేమమ్), నటిగా సమంత (అఆ), దర్శకుడిగా బోయపాటి శ్రీను (సరైనోడు), నిర్మాతగా రాజ్ కందుకూరి (పెళ్లి చూపులు) అవార్డులు అందుకున్నారు. స్వర్గీయ దాసరి నారాయణరావు పేరు మీద ఈ ఏడాది నుంచి దాసరి స్మారక అవార్డులనూ 'సంతోషం' సురేశ్ ఇవ్వడం ప్రారంభించారు. నిర్మాతగా అల్లు అరవింద్, నటుడిగా మురళీమోహన్, రచయితలుగా పరుచూరి సోదరులు, విలేకరిగా పసుపులేటి రామారావులు దాసరి స్మారక పురస్కారాన్ని, అల్లు రామలింగయ్య స్మారక అవార్డును సప్తగిరి అందుకున్నారు. నటి రోజా రమణి జీవిత సాఫల్య పురస్కారం అందుకున్నారు. ''ప్రేక్షకులు, విమర్శకుల ప్రోత్సాహంతో 'ప్రేమమ్'కు అవార్డు వచ్చింది. అలాగే, సమంత ఇంటినిండా ఉన్న అవార్డుల్లో సంతోషం అవార్డు కూడా చేరింది'' అన్నారు నాగచైతన్య. ''దాసరిగారి పేరు మీద తొలిసారిగా సురేశ్ అవార్డు నెలకొల్పడం, అదీ నేను అందుకోవడం సంతోషం'' అన్నారు అల్లు అరవింద్. ఈ వేడుకకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు.



ఆ సినిమాల్లా 'ఓయ్.. నిన్నే' కూడా హిట్టవ్వాలి

– మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్

''తెలుగు చిత్రపరిశ్రమకు ఎన్టీఆర్, ఏఎన్నార్, దాసరి సహా ఎందరో వేసిన దారి ఇప్పుడు ఎంతో బాగుంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న చిత్రపరిశ్రమకు కొత్త నటీనటులు రావాల్సిన అవసరం ఉంది'' అని తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ అన్నారు. భరత్, సృష్టి జంటగా సత్య చల్లకోటి దర్శకత్వంలో వంశీకృష్ణ శ్రీనివాస్ నిర్మిస్తోన్న సినిమా 'ఓయ్.. నిన్నే'. శేఖర్‌చంద్ర స్వరపరచిన ఈ చిత్రం పాటలను హైదరాబాద్‌లో విడుదల చేశారు. తలసాని మాట్లాడుతూ– ''బాహుబలి, శ్రీమంతుడు' నుంచి ఈ



● వంశీకృష్ణ, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, తలసాని, భరత్, శృష్టి, శివకుమార్, సత్య చల్లకోటి

మధ్య విడుదలైన 'ఫిదా'వరకు మంచి సినిమాలు వస్తూ, ప్రేక్షకాదరణ పొందుతున్నాయి. అదే కోవలో 'ఓయ్.. నిన్నే' విజయం సాధించాలి'' అన్నారు. ''మా బ్యానర్‌లో వచ్చిన సినిమాల్లో 'సోలో' నాకు బాగా నచ్చింది. 'ఓయ్ నిన్నే' చిత్రం 'సోలో' సినిమా కంటే బాగుంటుంది'' అన్నారు నిర్మాత వంశీకృష్ణ శ్రీనివాస్. చిత్రదర్శకుడు సత్య చల్లకోటి, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, శేఖర్‌చంద్ర, సృష్టి, దర్శకులు అనిల్ రావిపూడి, చంద్రసిద్ధార్థ్, రచయిత కోన వెంకట్, గీత రచయితలు రామజోగయ్య శాస్త్రి, కృష్ణచైతన్య పాల్గొన్నారు.

రివర్స్ కాన్సెప్ట్‌తో థ్రిల్!



● మహి వి. రాఘవ్

''పాఠశాల' తర్వాత మరో మంచి సినిమా చేయాలని గ్యాప్ తీసుకున్నా. కథ రాయడానికి, ఆర్టిస్టుల డేట్స్ కుదరడానికీ సమయం పట్టింది'' అన్నారు దర్శకుడు మహి వి. రాఘవ్. తాప్సీ, శ్రీనివాసరెడ్డి, 'వెన్నెల' కిశోర్, 'తాగుబోతు' రమేశ్, 'షకలక' శంకర్ ముఖ్య పాత్రల్లో ఆయన దర్శకత్వంలో విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మించిన 'ఆనందోబ్రహ్మ' ఈ నెల 18న విడుదలవుతోంది. మహి వి.రాఘవ్ మాట్లాడుతూ – ''నేను దేవుణ్ణి, దెయ్యాన్ని నమ్మను. దానికి కారణం భయమే. హారర్ థీమ్‌నే రివర్స్‌లో చెప్పి, థ్రిల్ చేస్తే ఎలా ఉంటుందనే ఆలోచన వచ్చింది. అలా అనుకున్నప్పుడే మనిషికి దెయ్యం భయపడితే ఎలా ఉంటుంది? అని కథ రాసుకున్నా. కథ విని, చేయడానికి తాప్సీ సిద్ధమైంది. ఆమె డేట్స్ కోసం నాలుగు నెలలు వెయిట్ చేశా. సినిమా బాగా రావడానికి నిర్మాత విజయ్‌గారు కూడా ఓ కారణం. హారర్ సినిమాల్లో సౌండ్ చాలా కీలకం. అందుకే మేము సౌండ్ కొత్తగా ఉండాలని చాలా సమయం తీసుకున్నాం. ప్రస్తుతానికి ఏ సినిమా ఒప్పుకోలేదు. ఈ సినిమా రిజల్ట్ కోసం ఎదురుచూస్తున్నా'' అన్నారు.



పెళ్లి సింపుల్‌గా.. షష్టిపూర్తి ఘనంగా...



● మురళి, శ్రీముఖి, హర్షవర్ధన్

నటుడు, రచయిత హర్షవర్ధన్ తొలిసారి దర్శకత్వం వహించడంతో పాటు సంగీతం అందించిన సినిమా 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. మురళి, శ్రీముఖి, కిశోర్, అజయ్ గోష్, హర్షవర్ధన్ ముఖ్య తారలుగా అంజిరెడ్డి ప్రొడక్షన్, ఎస్.కె. విశ్వేష్‌బాబు సమర్పణలో అంజిరెడ్డి నిర్మించిన ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశారు. హర్షవర్ధన్ మాట్లాడుతూ– ''పెళ్లిని ఘనంగా చేస్తుంటారు. కానీ, షష్టిపూర్తి కార్యక్రమాలు అలా జరగడం లేదు. పెళ్లి సైలెంట్‌గా జరగాలి. షష్టిపూర్తి ఘనంగా జరగాలనే ఆలోచన నుంచి పుట్టిన కథే ఈ చిత్రం. సినిమాలో ఏకైక లేడీ పాత్రను శ్రీముఖి చేశారు. 1988–89 కాలంలో ఓ మారుమూల గ్రామంలో జరిగిన ప్రేమకథే ఈ చిత్రం. ఫీల్ గుడ్ ఎలిమెంట్స్‌తో పాటు పక్కా కమర్షియల్ అంశాలూ ఉంటాయి. సంగీత దర్శకుడు కావాలనే నేను హైదరాబాద్ వచ్చా. అందుకే ఈ చిత్రానికి సంగీతం అందించా'' అన్నారు. శ్రీముఖి, విశ్వేష్, కిశోర్, మురళి, సంతోష్, సురేష్, శ్రీధర్, కమల్, టిఎన్ఆర్ తదితరులు పాల్గొన్నారు.

కామెడీ థ్రిల్లర్

తెలుగు, హిందీ, మలయాళంలో పలు చిత్రాలకు స్వరాలందించిన సంగీత దర్శకుడు సాకేత్ సాయిరామ్ కీలక పాత్రలో నటిస్తూ, తొలి సారి దర్శకత్వం వహించిన చిత్రం 'రావోయి.. మా ఇంటికి'. ఆయనే స్వరకర్త. శ్రీధర్, కావ్యా సింగ్, అవంతిక ముఖ్యతారలు. బ్లాక్ పెప్పర్ ప్రిక్స్ పతాకంపై డాలీ భట్ నిర్మించారు. ఈ చిత్రం పాటల సీడీని దర్శక-నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ రిలీజ్ చేసి సీనియర్ దర్శకుడు రేలంగి నరసింహారావుకు అందించారు. ''కామెడీ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రమిది. కథే మా చిత్రంలో హీరో. ప్రతి పాత్రలోనూ వైవిధ్యం ఉంటుంది. పాటలు, సినిమా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది'' అన్నారు సాకేత్ సాయిరామ్. ''కామెడీ చిత్రమైనా నా పాత్రలో రెండు మూడు వేరియేషన్స్ ఉన్నాయి'' అన్నారు హీరో శ్రీధర్. అవంతిక, ఎగ్జిక్యూటివ్ నిర్మాత కె. దిలీప్ కుమార్ రెడ్డి, డి.కె. గోయల్ పాల్గొన్నారు.




● కావ్యాసింగ్



● త్రిష

విక్రమ్, త్రిష జంటగా హరి దర్శకత్వంలో 14 ఏళ్ల క్రితం విడుదలైన 'సామి' చిత్రం బాక్సాఫీసు వద్ద కలెక్షన్స్ పరంగా కేక పుట్టించింది. ఆ తర్వాత ఈ సినిమాను తెలుగు, బెంగాలీ, కన్నడ, హిందీ భాషల్లో రీమేక్ చేశారు. హిట్ ఫార్ములాతో తీసిన 'సామి'కి స్పెషల్ క్రేజ్ ఉంది. ఈ సినిమాకి సీక్వెల్ చేయడానికి హరి-విక్రమ్ రెడీ అయ్యారట. మొదటి భాగంలో లీడ్ రోల్ చేసిన త్రిష ఈ సినిమాలో ఓ కీలక పాత్ర చేయనుండగా, కీర్తి సురేశ్‌ను మెయిన్ హీరోయిన్‌గా తీసుకున్నారట. ఈ సినిమా షూటింగ్ సెప్టెంబర్ 15న స్టార్ట్ కానుందని టాక్. 'సామి'ని సమ్మర్‌లో విడుదల చేశారు. సీక్వెల్‌ని కూడా వచ్చే సమ్మర్‌లో రిలీజ్‌కి టార్గెట్ చేశారట.



✦ మీ 'వైస్రాయ్' నాటకాలు గుర్తుకొస్తున్నాయి

సీఎం చంద్రబాబుకు ఎంపీ కేవీపీ లేఖ



సాక్షి, న్యూఢిల్లీ: కమీషన్లు దండుకునేందుకే కేంద్రం వద్ద ప్రత్యేక హోదాను తాకట్టుపెట్టి.. పోలవరం పనుల బాధ్యత తీసుకున్నారంటూ సీఎం చంద్రబాబుపై కాంగ్రెస్ ఎంపీ కేవీపీ రామచంద్రారావు ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించే కేంద్రం షరతులపైనా నోరు మెదపడం లేదని మండిపడ్డారు. కాఫర్ డ్యాంను ప్రధాన డ్యాంగా చూపుతూ ప్రజల్ని మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా చూస్తుంటే చంద్రబాబు వైస్రాయ్ నాటకాలు గుర్తుకొస్తున్నాయని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టును తాను అడ్డుకుంటున్నట్లు నిరూపిస్తే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసి.. వైదొలుగుతానని సవాల్ విసిరారు. పోలవరం ప్రాజెక్టు గురించి సీఎం చంద్రబాబుకు కేవీపీ బహిరంగ లేఖ రాశారు. దీనిని ఆదివారం ఆయన మీడియాకు విడుదల చేశారు. 'నేను ప్రాజెక్టుకు అడ్డుపడుతున్నానని నిరూపిస్తే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసి.. వైదొలుగుతా. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో కేంద్ర జలవనరుల శాఖ అనుమతించిన డిజైన్ల స్థాయికి పూర్తిగా ప్రాజెక్టును నిర్మించి.. గ్రావిటీ ద్వారా కుడి, ఎడమ కాలువలకు 2019కల్లా నీళ్లు ఇవ్వగలిగితే.. నా శేష జీవితాన్ని మీకు భారతరత్న ఇప్పించేందుకు కృషి చేస్తాను..' అని కేవీపీ పేర్కొన్నారు.

✦ ముద్రగడను మళ్లీ అడ్డుకున్న పోలీసులు



కిర్లంపూడి (జగ్గంపేట): మాజీ ఎంపీ, కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం తలపెట్టిన నిరవధిక పాదయాత్రను ఆదివారం కూడా పోలీసులు అడ్డుకున్నారు. ఓఎస్డీ రవిశంకర్‌రెడ్డి, రంపచోడవరం ఏఎస్పీ నయీమ్‌అద్మీ, పెద్దాపురం డీఎస్పీ రామారావు ముద్రగడ ఇంటి గేటు వద్దకు రాగానే ఎదురుగా వచ్చారు. దీంతో ఈ రోజు కూడా మా జాతికి స్వేచ్ఛ లేదా అంటూ ముద్రగడ వారిపై మండిపడ్డారు. గతంలో ఒక ఎస్సైని ఒక నాయకుడు బంధిస్తే పోలీసులు అంతా ఒక్కటై ప్రభుత్వంపై తిరుగుబాటుకు సిద్ధమయ్యారు. హామీ తప్పిన ప్రభుత్వంపై మా జాతి అంతా ఒక్కటవ్వకూడదా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు నిరసన తెలియజేసే హక్కు లేదా అని మండిపడ్డారు. పోలీసు ఉన్నతాధికారులూ.. గేటు వద్ద కాపలా కాస్తూ మీ స్థాయి దిగజార్చుకోవద్దన్నారు. పాదయాత్ర ఆపే ప్రసక్తి లేదు, ఇవాళ కాకపోతే రేపు చేస్తానని పోలీసులను ఉద్దేశించి ముద్రగడ అన్నారు. పాదయాత్రను అడ్డుకున్నందుకు నిరసనగా గేటు వద్ద జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాదయాత్రకు వెంటనే అనుమతినివ్వాలని డిమాండ్ చేశారు.

✦ ఆర్టీసీకి జాతీయ స్థాయి ప్రతిభా పురస్కారం

ఏఎస్ఆర్టీయూ నుంచి అవార్డు అందుకున్న ఎండీ మాలకొండయ్య

సాక్షి, అమరావతి: ఆర్టీసీకి జాతీయ స్థాయి రవాణా ప్రతిభ పురస్కారం దక్కింది. ప్రజా రవాణా వ్యవస్థలో నూతన ఆవిష్కరణలు అనే అంశంపై ఆల్ ఇండియా స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండర్ టేకింగ్స్ (ఏఎస్ఆర్టీయూ) అంతర్జాతీయ సదస్సు నిర్వహించింది. ఈనెల 10, 11 తేదీల్లో ఢిల్లీలోని మాణిక్ షా సెంటర్‌లో జరిగిన సదస్సులో వాహన తయారీదారులు, వాహన విడి భాగాల తయారీ దారులు పాల్గొన్నారు. జాతీయ, అంతర్జాతీయ రవాణా రంగంలో వివిధ అంశాలపై నివేదికలు సమర్పించారు. 'టెస్ట్ బ్రాండింగ్', మార్కెటింగ్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగంలో నూతన అల్ట్రా డీలక్స్ బ్రాండ్‌ను ఏపీఎస్ఆర్టీసీ ప్రవేశపెట్టినందుకుగాను ఈ పురస్కారం దక్కింది. పురస్కారం కింద ట్రోఫీ, ప్రశంసా పత్రం, రూ.2.50 లక్షల నగదు బహుమతి, ఏపీఎస్ఆర్టీసీకి దక్కాయి. అవార్డును ఎండీ మాలకొండయ్య, డిప్యూటీ ఛీఫ్ మెకానికల్ ఇంజనీర్లు నాగేశ్వరరావు, శ్రీనివాసరావులు అందుకున్నారు.

✦ ట్రాన్స్‌కో ఏఈ పరీక్ష ఫలితాల విడుదల

సాక్షి, అమరావతి: ఏపీ ట్రాన్స్‌కో ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీ నిర్వహించిన 146 అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులకు సంబంధించిన పరీక్ష ఫలితాలు విడులయ్యాయి. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్లను ఈనెల 17వ తేదీన పరిశీలిస్తామని ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్ష ఫలితాలను ఏపీ ట్రాన్స్‌కో అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచినట్టు తెలిపారు.

అధికారం కోసం ఎవరినైనా మోసం చేస్తాడు

చంద్రబాబుపై ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ధ్వజం

- అధికారం కోసం అందరినీ మోసం చేసిన ఘనుడు
- మూడన్నరేళ్లలో లక్షల కోట్ల ప్రజల సొమ్ము దోచుకున్నాడు
- పేదలకు రూ.3 లక్షల ఫ్లాట్‌ను రూ.6 లక్షలకు కట్టబెడతాడట
- డబ్బుల మూటలతో వస్తున్నారు.. లౌక్యంగా వ్యవహరించండి
- చెప్పింది చేస్తాడన్న విశ్వసనీయతే నాకున్న ఆస్తి



నంద్యాలలోని శ్రీనివాస సెంటర్‌లో జరిగిన రోడ్‌షోకు హాజరైన అశేష జనవాహినిని ఉద్దేశించి మాట్లాడుతున్న వైఎస్ జగన్

నంద్యాల నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి

'చంద్రబాబు అధికారం కోసం ఎవరినైనా మోసం చేస్తాడు. ఎన్నికల్లో గెలవడానికి ఎన్ని అబద్ధాలైనా ఆడతాడు. గత ఎన్నికల్లో గెలవడానికి రైతులు చేసిన రూ.86,612 కోట్ల రుణాలను మాఫీ చేస్తానన్నాడు. డ్వాక్రా అక్క, చెల్లెమ్మలకు సంబంధించి రూ.14 వేల కోట్లను పూర్తిగా మాఫీ చేస్తానన్నాడు. ఓట్ల కోసం చదువుకున్న యువతనూ వదిలి పెట్టలేదు. ఇంటింటికీ నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి.. 38 నెలలుగా ప్రతి ఇంటికి రూ.76 వేల చొప్పున బాకీ పడ్డాడు. అధికారంలోకి రావడం కోసం అన్ని సామాజిక వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనుడు చంద్రబాబు. ముఖ్యమంత్రి హోదాలో కర్నూలుకు వచ్చినపుడు అనేక హామీలు ఇచ్చి జిల్లా ప్రజలను మోసం చేశాడు. ఇచ్చిన హామీల్లో నేటికీ ఒక్కటంటే ఒక్క హామీని నెరవేర్చక పోవడం ఆయన మోసకారి తనానికి నిదర్శనం. ముఖ్యమంత్రిగా స్వాతంత్య్ర దినోత్సవం నాడు అబద్ధాలు ఆడే గొప్ప వ్యక్తి ఆయన ఒక్కడే' అని ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఐదవ రోజు ఆదివారం రోడ్‌షో నంద్యాల పట్టణంలోని శ్రీనివాస సెంటర్ నుంచి ప్రారంభమై ఏడవ వార్డులోని వెంకప్ప అంగడి మీదుగా 8, 9, 10, 11, 12వ వార్డుల్లో సాగింది. నంద్యాల ఉప ఎన్నిక ధర్మానికి అధర్మానికి మధ్య జరుగుతున్న యుద్ధమని, నంద్యాల ప్రజలు ధర్మం వైపే నిలబడాలని.. రాబోయే కురుక్షేత్ర మహా సంగ్రామానికి ఇక్కడి నుంచే నాంది పలకాలని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. మీరు వేసే ఓటు రాజకీయ వ్యవస్థను మార్చబోతోంది.. మోసాలు చేసి డబ్బుతో ఓటు కొనుగోలు చేయవచ్చని అనుకునే వారికి బుద్ధి చెప్పేలా ఉంటుంది.. ఈ ఉప ఎన్నిక బరిలో నిలిచిన శిల్పా మోహన్‌రెడ్డిని గెలిపించి మార్పునకు నాంది పలకాలని కోరారు. శ్రీనివాస సెంటర్, గుడిపాటిగడ్డ సెంటర్లలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. జగన్ ప్రసంగం ఆయన మాటల్లోనే..

ఏకగ్రీవానికి అంగీకరించి ఉంటే ఒక్క రూపాయి ఇచ్చేవాడు కాదు..

''ఉప ఎన్నికల బరిలో వైఎస్సార్‌సీపీ తన అభ్యర్థిని పోటీలో నిలబెట్టింది కాబట్టే నంద్యాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.కోట్లు కేటాయించాడు. అదే పోటీ పెట్టకుండా.. ఏకగ్రీవానికి అంగీకరించి ఉంటే.. ఈవేళ నంద్యాల రోడ్లపై ముఖ్యమంత్రి, ఆయన తనయుడు, వారి కేబినెట్ మొత్తం కనిపించేది కాదు. సీనియర్ నాయకులు లాడ్జీల్లో తిష్ట వేసేవారు కాదు. అధికారం కోసం ఏ మోసానికైనా సిద్ధపడే చంద్రబాబు.. ఉప ఎన్నికల కోసం తాను మూడున్నరేళ్ల పరిపాలనలో దోచుకున్న లక్షల కోట్ల రూపాయల్లో కొన్ని వందల కోట్లు ఖర్చు పెట్టబోతున్నాడు.

పేదల ఇల్లు.. అతి పెద్ద స్కాం!

ప్రతీ పేదవాడికి 3 సెంట్ల స్థలం.. పక్కా ఇల్లు కట్టిస్తానన్నాడు. కానీ ఒక్క ఇల్లు కట్టించలేదు. ఇప్పుడు కట్టించబోతున్నానంటున్నాడు. అందులోనూ చంద్రబాబు మార్కు అవినీతి ఉంది. అతిపెద్ద స్కాంకు పక్కాగా స్కెచ్ వేశాడు. పేదల కోసం కేవలం రూ.3 లక్షల వ్యయమయ్యే ఫ్లాట్‌ను బాబు రూ.6 లక్షలకు కట్టిస్తానంటున్నాడు. ఒక ఫ్లాట్ కట్టడానికి ఒక చదరపు అడుగుకు మహా అయితే రూ.1000 అవుతుంది. చంద్రబాబు కట్టించి ఇస్తానంటున్న 300 చదరపు అడుగుల ఫ్లాట్‌కు రూ.3 లక్షలు మాత్రమే ఖర్చవుతుంది. మిగిలిన రూ.3 లక్షలు పేదల నెత్తిన వేస్తున్నాడు. కేవలం తన మామూళ్ల కోసం ధర రూ.6 లక్షలకు పెంచేశాడు. బినామీ కాంట్రాక్టర్‌కు మాత్రం అడుగుకు రూ.2075 చెల్లించేలా ఒప్పందం చేసుకున్నాడు. దీనిని అభివృద్ధి అంటారా? అభివృద్ధి అంటే ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేయడం.

లౌక్యంగా వ్యవహరించండి..

చంద్రబాబు తన మూడున్నరేళ్ల పాలనలో ప్రజల నుంచి దోచుకుని అవినీతి డబ్బుల మూటలతో నంద్యాల ఓటర్లను కొనుగోలు చేయడానికి వస్తున్నాడు. ఓటుకు రూ.5 వేల చొప్పున ఇచ్చి.. చేతిలో దేవుని పటం పెట్టి ప్రమాణం చేయిస్తాడు. ఏ దేవుడు పాపానికి ఓటు వేయమని చెప్పడు. దెయ్యాలు మాత్రమే ఆ మాట చెబుతాయి. కాబట్టి మీ వద్దకు తెలుగుదేశం నాయకులు వచ్చినప్పుడు ధర్మం వైపే ఉంటామని మనసులో తలుచుకోండి. దెయ్యాల దగ్గర లౌక్యంగా వ్యవహరించండి. అంతిమంగా మీరు ధర్మానికే ఓటు వేసి శిల్పా మోహన్‌రెడ్డిని గెలిపించండి. మోసం చేసే వారిని ప్రజలు కాలరు పట్టుకుని నిలదీస్తారనే భయం రాజకీయ నేతల్లో కలగాలి. అప్పుడే రాజకీయాల్లో విశ్వసనీయత వస్తుంది.

అధికారం కోసం నేను చంద్రబాబులా అబద్ధాలు ఆడను. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడం నాకు చేతకాదు. జగన్ చెప్పింది చేస్తాడన్న విశ్వసనీయతే నాకున్న ఆస్తి అని గర్వంగా చెప్పగలను. దివంగత నేత రాజశేఖరరెడ్డి నాకు ఇచ్చిన ఇంత పెద్ద కుటుంబమే నా ఆస్తి. చంద్రబాబులా రైతులను, డ్వాక్రా అక్క చెల్లెమ్మలను, విద్యార్థులను మోసం చేసే గుణం నాలో లేదు. ప్రతి పేదవాడిలో చిరునవ్వు.. రైతుల మోహంలో ఆనందం.. అవకాశం వస్తే తొమ్మిది నవరత్నాలను ప్రతి ఇంటికీ అందించి వారిని బాగుపరుస్తానన్న నమ్మకమే నా ఆస్తి'' అని జగన్ అన్నారు.

ఓటు వేయకపోతే అభివృద్ధి ఆగిపోతుంది

నంద్యాలలో మంత్రులు

సాక్షి బృందం, నంద్యాల: ఉప ఎన్నికలో టీడీపీకి ఓటు వేయకపోతే నంద్యాలలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు ఆగిపోయే అవకాశం ఉందని మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, అమరనాథ్‌రెడ్డి, కాలువ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం సాయంత్రం వారు కర్నూలు జిల్లా నంద్యాల పట్టణంలోని విశ్వనగర్‌లో విశ్వబ్రాహ్మణులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నంద్యాలలో చేపట్టిన అభివృద్ధి పనుల కోసమైనా టీడీపీని ఆదరించాలని కోరారు. టీడీపీకి ఓటు వేస్తే విశ్వ బ్రాహ్మణుల సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. విశ్వ బ్రాహ్మణుల సమావేశం అనంతరం మంత్రులు ఓ ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకున్నారు. సుమారు పదిహేను నిమిషాలు అక్కడ స్థానిక ముఖ్య నాయకులతో మాట్లాడారు.


మీ పాలన ఆధారంగా ఓట్లడిగే దమ్ముందా?

బాబుకు వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ సవాల్



సాక్షి, హైదరాబాద్: తన పాలనను చూసి ఓట్లేయమని నంద్యాల ఓటర్లను కోరే దమ్ము, ధైర్యం ముఖ్యమంత్రి చంద్రబాబు కు లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ విమర్శించారు. చంద్రబాబుకు దమ్ముంటే అభివృద్ధిని రెఫరెండంగా తీసుకొని నంద్యాల ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. పాపాల పుట్ట ఎక్కడ పగులుతుందోనని, మూడేళ్లలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని నంద్యాల ప్రజలకు తెలిసిపోతుందని భయపడుతున్న కారణంగానే ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై పనిగట్టుకుని విమర్శలకు దిగుతున్నారని ఆమె మండిపడ్డారు. హైదరాబాద్‌లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆమె ఆదివారం విలేకరులతో మాట్లాడారు. అమరావతిలో కూర్చున్నా.. నంద్యాలలో కూర్చున్నా.. జగన్‌ను దూషించడమే పనిగా పెట్టుకున్నారని పద్మ విమర్శించారు. టీడీపీ నేతలు సోమిరెడ్డి, దేవినేని ఉమా, ఆదినారాయణ, వర్ల రామయ్య నంద్యాలలో ప్రెస్‌మీట్లు పెట్టి బూతులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పలానా అభివృద్ధి చేశాం మాకు ఓట్లు వేయండి అని కోరే పరిస్థితి టీడీపీకి లేదని ఎద్దేవా చేశారు. సర్వేల పేరుతో చంద్రబాబు పంపిన విద్యార్థులు ఓటర్లను బెదిరిస్తున్నారని ఆరోపించారు.

✦ కొత్తపార్టీ పెట్టను: గద్దర్



సంగారెడ్డి క్రైం: తాను కొత్త పార్టీ పెట్టడం లేదని ప్రజా గాయకుడు గద్దర్ అన్నారు. సంగారెడ్డిలో ఆదివారం నిర్వహించిన టీ-మాస్ (తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్య వేదిక) ఆవిర్భావ వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా 'సాక్షి'తో మాట్లాడారు. రాష్ట్రంలో సామాజిక వర్గాలను ప్రజలను, ప్రజా సంఘాలను ఐక్యం చేయడమే తన లక్ష్యమన్నారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పిందని, స్వప్రయోజనాల కోసమే ప్రభుత్వం కొనసాగుతోందని గద్దర్ విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా సామాజిక వర్గాలపై ప్రభుత్వం దాడులు చేస్తోందని, ప్రశ్నించిన వారి గొంతు నొక్కుతోందని విమర్శించారు. రాజ్యాధికారం కోసం దళితులు పోరాటం చేస్తుంటే వారిపై దాడులు చేస్తోందని దుయ్యబట్టారు. నాడు ప్రత్యేక తెలంగాణను వ్యతిరేకించిన వారు ప్రస్తుతం అధికార పార్టీలో కొనసాగుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనతో ప్రజలు పూర్తిగా విసిగిపోయారన్నారు. టీ-మాస్‌తో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను చైతన్యవంతులను చేసి ప్రభుత్వంపై తిరగబడటమే కాకుండా రాబోయే రోజుల్లో కేసీఆర్‌ను ఇంటికి పంపించడం ఖాయమని గద్దర్ హెచ్చరించారు.

✦ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి

దుమ్ముగూడెం: చత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా కిష్టారం అటవీ ప్రాంతంలోని పాలోడు వద్ద ఆదివారం పోలీసులు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. మావోయిస్టుల కదలికలు ఎక్కువ కావడంతోపాటు ఆగస్టు 15న నల్ల జెండాలు ఎగురవేయకుండా అడ్డుకోవడానికి డిస్ట్రిక్ట్ రిజర్వ్ గ్రూప్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్టీఎఫ్) బలగాలు కూంబింగ్ చేస్తుండగా మావోయిస్టులు తారసపడినట్లు సమాచారం. దీంతో ఇరువర్గాల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఆ ప్రాంతంలో గాలింపు చేపట్టగా ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలు, ఒక పిస్టల్, ఒక తపంచా లభ్యమైనట్లు తెలిసింది.

✦ ఏజెన్సీలో కరపత్రాల కలకలం

గోదావరిలోయ స్పెషల్ ఏరియా కమిటీ పేర కరపత్రాలు



ఏటూరునాగారం(ములుగు): జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని ఏటూరునాగారం- రెడ్డిగూడెం ప్రధాన రహదారిలో జిల్లా పరిషత్ పాఠశాల వద్ద శనివారం రాత్రి గోదావరిలోయ స్పెషల్ ఏరియా కమిటీ సీపీఐ (ఎంఎల్), సీపీ (చంద్రపుల్లారెడ్డి) బాట పేరుతో కనిపించిన కరపత్రాలు కలకలం సృష్టించాయి. వీటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనతో ఏజెన్సీలో పదేళ్లుగా స్తబ్దుగా ఉన్న సీపీ గ్రూపు మళ్లీ బలపడే ప్రయత్నం చేస్తోందని, అందుకే ఈ కరపత్రాలను గోదావరి తీర ప్రాంతమైన ఏటూరునాగారంలో వేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

✦ 102 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

చెన్నారావుపేట: వరంగల్ రూరల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి శివారులోని జీడిగడ్డ తండా సమీపంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఉప్పరపల్లిలో ఆదివారం తెల్లవారుజామున పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కొందరు వ్యక్తులు లారీని వదిలేసి పారిపోయారన్నారు. లారీ వద్దకు వెళ్లి చూడగా అందులో 102 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉందన్నారు.

✦ ఇద్దరు రైతుల ఆత్మహత్య

చిట్యాల(భూపాలపల్లి)/మల్లాపూర్(కోరుట్ల): అప్పుల బాధతో వేర్వేరుచోట్ల ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చింతకుంటరామయ్యపల్లికి చెందిన రైతు బోగం నర్సయ్య గతంలో వ్యవసాయం కోసం రూ.2 లక్షలు అప్పుచేశాడు. ఈ సారి పత్తి వేశాడు. 5 రోజుల క్రితం భార్యతో గొడవపడి ఇంటినుంచి వెళ్లిపోయాడు. ఆదివారం నవాబుపేట శివారులోని భూమి వద్ద చెట్టుకు నర్సయ్య ఉరివేసుకుని కనిపించాడు. జగిత్యాల జిల్లా మల్లాపూర్‌కి చెందిన రైతు గుజ్జుల కాశీంరెడ్డి(48) పంటల సాగు, కూతురు, కుమారుడి పెళ్లిళ్లు, బోరు బావి కోసం సుమారు రూ. 8 లక్షల వరకు అప్పులు చేశాడు. పంటల ఎండి పోవడంతో అప్పులు తీర్చే మార్గం కనిపించక పురుగుమందు తాగాడు.

తెలంగాణ

బాసర



బాసర సరస్వతీ క్షేత్రం ఆదివారం భక్తులతో కిక్కిరిసింది. 915 మంది చిన్నారుల అక్షర శ్రీకార పూజలు జరిగాయి. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎంపీ కవిత కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. కవిత తన మరిది అరుణరావు కుమార్తె ఆరాధ్యకు అక్షరాభ్యాస పూజలు జరిపించారు. - భైంసా/ముథోల్

వేములవాడ



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో ఆదివారం భక్తులు పోటెత్తారు. రాజన్నను దర్శించుకుని మొక్కులు, తలనీలాలు సమర్పించారు. దాదాపు 40 వేల మంది భక్తులు రాజన్నను దర్శించుకున్నారని, రూ.26 లక్షల ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు తెలిపారు. - వేములవాడ

యాదాద్రి



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనారసింహస్వామి దేవస్థానంలో ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. గర్భాలయం, ఆలయ పరిసరాలు, క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. 25 వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. దర్శనానికి 4 గంటల సమయం పట్టిందని భక్తులు పేర్కొన్నారు. -యాదగిరికొండ (ఆలేరు)

కల్యాణిఖని ఓసీపీ సిద్ధం

సింగరేణి ఖాతాలోకి మరో ఓపెన్‌కాస్ట్

ఈ నెలాఖరులోగా ఉత్పత్తి ప్రారంభం ● లక్ష్యం ఏటా 2 మిలియన్ టన్నులు



సాక్షి, మంచిర్యాల: సింగరేణి ఖాతాలోకి మరో ఓపెన్‌కాస్ట్ గని చేరింది. మంచిర్యాల జిల్లాలోని మందమర్రి ప్రాంతంలో ప్రతిపాదించిన కల్యాణిఖని ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు పనులు శరవేగంతో సాగుతున్నాయి. ఈ నెలాఖరులోగా గని నుంచి బొగ్గు ఉత్పత్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. దీంతో సింగరేణిలో ఓపెన్‌కాస్ట్ గనుల సంఖ్య 19కి చేరనుంది.

భూగర్భ గనుల స్థానంలోనే..

సింగరేణి మందమర్రి ఏరియాలో సోమగూడెం 1, 1ఏ, 3 గనులతోపాటు కల్యాణిఖని 2, 2ఏ పేరుతో భూగర్భ గనులు ఉండేవి. భూగర్భగనుల ద్వారా బొగ్గు వెలికితీతతో నష్టాలు వస్తుండడంతో వీటిని 2006-07 లోనే మూసివేసి ఓపెన్‌కాస్ట్ గనిని తేవాలని సంస్థ నిర్ణయించింది. ఓపెన్‌కాస్ట్‌లపై స్థానికంగా వ్యతిరేకత ఎదురవడం, భూ సమస్య, 1/70 గిరిజన చట్టం నేపథ్యంలో ప్రణాళికాబద్ధంగా సోమగూడెం 1వ గనితోపాటు కేకే 2 గని జీవితకాలాన్ని తగ్గించి మూసివేసింది. కాసిపేట ఓపెన్‌కాస్ట్ పేరుతో కొత్త గనికి అంకురార్పణ చేసేందుకు జరిగిన ప్రయత్నాలను స్థానికులు వ్యతిరేకించారు. దీంతో 2013లో మందమర్రి ఏరియాలోని కల్యాణిఖని-2 వద్ద ప్రజాభిప్రాయం చేపట్టి, కళ్యాణిఖని ఓపెన్‌కాస్ట్‌కు శ్రీకారం చుట్టింది.

945 హెక్టార్ల భూమి అవసరం

కల్యాణిఖని ఓపెన్‌కాస్ట్ కోసం ప్రస్తుతం సింగరేణి సంస్థ అధీనంలో 246.17 హెక్టార్ల భూమి ఉండగా, మరో 250 హెక్టార్ల వరకు భూసేకరణ ద్వారా స్వాధీనం చేసుకుంది. మరో 250 హెక్టార్ల వరకు స్వాధీనం చేసుకోవాల్సి ఉంది. పలు వివాదాల నేపథ్యంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న 500 హెక్టార్ల భూమిలో పనులు ప్రారంభించాలని నిర్ణయించి, మార్చి 24న భూమిపూజ చేశారు. ప్రస్తుతం ఓబీ (మట్టి) తొలగింపు పనులు శరవేగంగా సాగుతున్నాయి. కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ నిర్మాణం పూర్తయింది.


కల్యాణిఖని ఓపెన్‌కాస్ట్ ప్రొఫైల్..

ఓపెన్‌కాస్ట్ కోసం అవసరమైన భూమి: 945.21 హెక్టార్లు
గని విస్తీర్ణం: 799.98 హెక్టార్లు
ముంపు గ్రామాలు: కాసిపేట మండలంలోని దుబ్బగూడెం, గొండుగూడెం
గని జీవిత కాలం: 19 సంవత్సరాలు
బొగ్గు నిల్వలు: 45.32 మిలియన్ టన్నులు
భూగర్భం ద్వారా తీసిన బొగ్గు: సోమగూడెం -1, 1ఏ, 3, కె.కె-2, 2 ఏ ద్వారా 10.25 మిలియన్ టన్నులు
తీయాల్సిన బొగ్గు: 30.54 మి.టన్నులు
బొగ్గు గ్రేడ్ : జీ-10
ఉత్పత్తి లక్ష్యం: ఏటా 2 మిలియన్ టన్నులు
పెట్టుబడి: రూ. 417.33 కోట్లు
బొగ్గు, మట్టి వెలికితీత రేషియో: 1:12
బొగ్గు లభించే లోతు: 15 నుంచి 250 మీ.
గనిలో తీసే మట్టి (ఓబీ): 365.49 మిలియన్ క్యూబిక్ మీటర్లు

ఎస్సారెస్పీ పునరుజ్జీవన పనులు ప్రారంభం

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పునరుజ్జీవన పథకం పనులు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు శంకుస్థాపన చేసిన రెండు రోజులకే పనులు ప్రారంభించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి రివర్స్ పంపింగ్ ద్వారా ఎస్సారెస్పీని నింపడమే పునరుజ్జీవన పథకం ప్రధాన ఉద్దేశం. వరద కాలువ హెడ్‌రెగ్యులేటర్ నుంచి 100 మీటర్ల దూరంలో నిర్మిస్తున్న మూడో పంపు నిర్మాణ పనులు శరవేగంగా ప్రారంభమయ్యాయి. వరద కాలువ 102 కిలోమీటర్ నుంచి 73 కిలోమీటర్ వద్ద ఒక పంపు, 34 కిలోమీటర్ వద్ద రెండో పంపు, 100 మీటర్ల దూరంలో మూడో పంపు నిర్మాణం చేపట్టేలా డిజైన్ చేశారు. మూడో పంపు నిర్మాణ పనులు ముప్కాల్ మండల కేంద్ర శివారులో కొనసాగుతున్నాయి. ఒక్కో పంపు హౌస్ వద్ద 8 పంపులు నిర్మిస్తున్నారు.

న్యూయార్క్ సదస్సులో జహీరాబాద్ కుర్రోడు




జహీరాబాద్: తెలంగాణ బిడ్డ సాయిప్రణీత్‌రెడ్డి న్యూయార్క్ సదస్సులో ప్రసంగించారు. ఈ నెల 9 నుంచి 12 వరకు న్యూయార్క్‌లో నిర్వహించిన 'సమ్మర్ యూత్ అసెంబ్లీ- 2017' సదస్సులో మన దేశం తరపున పాల్గొని యువత ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను ప్రస్తావించారు. యువతలో ప్రావీణ్యం ఉన్నప్పటికీ తగిన ఉద్యోగ అవకాశాలు లభించడం లేదని తెలిపారు. పేదరికం ఉత్తమ విద్యార్జనకు అడ్డు కాకూడదని పేర్కొన్నారు. యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. చివరి రోజున జరిగిన సదస్సులో సాయిప్రణీత్‌రెడ్డి భారత దేశ సంస్కృతి, ఔన్నత్యాన్ని తన ప్రసంగంలో చాటి చెప్పారు. దేశ, రాష్ట్ర సంస్కృతిని చాటే చేనేత వస్త్రాలను ధరించి హాజరయ్యాడు. సదస్సులో భాగంగా పలువురు ప్రముఖులను ఆయన కలుసుకున్నాడు. సాయిప్రణీత్‌రెడ్డి కోహీర్ మండలం పోతిరెడ్డిపల్లికి చెందిన వాడు.

సెలూన్‌కు రూ.1.27 లక్షల కరెంట్ బిల్లు



పటాన్‌చెరు: చిన్న హెయిర్ కటింగ్ సెలూన్‌కు వచ్చిన కరెంటు బిల్లు అక్షరాలా రూ.1.27లక్షలు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ముత్తంగికి చెందిన శ్రీనివాస్ స్థానికంగా హెయిర్ కటింగ్ సెలూన్ నిర్వహిస్తున్నాడు. ప్రతీనెల (విద్యుత్ మీటర్ నంబర్ 0558 02239) రూ.200 నుంచి ఎక్కువలో ఎక్కువ రూ.1,000 వరకు కరెంటు బిల్లు వచ్చేది. అంతకుమందు నెల రూ.971 బిల్లు రాగా జూన్ 28న చెల్లించాడు. ఇక జూలైకి సంబంధించిన బిల్లు ఈ నెల 10న వచ్చింది. బిల్లు చూసిన శ్రీనివాస్‌కు ఒక్కసారిగా కళ్లు బైర్లు కమ్మాయి. రూ.1,27,751 అంకె చూడగానే అతని గుండె గు'బిల్లు'మంది. బిల్లుపై జూన్ 14 నుంచి ఆగస్టు 10 వరకు అని, 12,782 యూనిట్లు వినియోగించినట్లు చూపుతోంది. స్థానిక విద్యుత్ అధికారులను సంప్రదిస్తే సంగారెడ్డిలో లోక్ అదాలత్ నిర్వహిస్తారని అప్పుడు నీ సమస్య చెప్పుకోమని ఉచిత సలహా ఇచ్చారు.

పెండింగ్‌లో ఉంటే బెయిల్ ఇవ్వొద్దు



న్యూఢిల్లీ: ట్రయల్ కోర్టులు వాటికంటే పై స్థాయి కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించి నిందితులకు బెయిల్ మంజూరు చేయరాదని సుప్రీంకోర్టు ఆదేశించింది. కొందరు నిందితులు సుప్రీంకోర్టులోనో, హైకోర్టుల్లోనో, లేదా సెషన్స్ కోర్టుల్లోనో ముందస్తు బెయిలు పొంది...అనంతరం ట్రయల్ కోర్టుల్లో సాధారణ బెయిల్‌కు దరఖాస్తు చేస్తున్నారు. అలాంటి వారికి ట్రయల్ కోర్టులు ఇప్పటివరకు బెయిల్ మంజూరు చేస్తుండేవి. ఇలాంటి కొన్ని కేసులు తమ దృష్టికి వచ్చాయనీ, ఇకపై ట్రయల్ కోర్టులు వాటి పై స్థాయి కోర్టుల్లో పెండింగ్‌లోని కేసుల్లో బెయిల్ ఇవ్వకూడదని జస్టిస్ రంజన్ గొగోయ్, జస్టిస్ నవీన్ సిన్హాల ధర్మాసనం ఆదేశించింది.

ట్రిపుల్ తలాక్‌పై రిట్ కొట్టివేత

న్యూఢిల్లీ: ట్రిపుల్ తలాక్ రాజ్యాంగబద్ధతను ప్రశ్నిస్తూ దాఖలైన మరో రిట్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఈ అంశంలో తుది తీర్పు ఇప్పటికే రిజర్వులో ఉన్నందున మరో పిటిషన్ దాఖలు చేయాల్సిన అవసరం లేదని సీజేఐ జస్టిస్ జేఎస్ ఖేహర్, జస్టిస్ డీవై చంద్రచూడ్‌ల ధర్మాసనం అభిప్రాయపడింది. పిటిషనర్ గురుదాస్ మిత్రా ట్రిపుల్ తలాక్ విషయంలో ప్రస్తుతం లేవనెత్తుతున్నఅంశాలు ఇంతకు ముందు దాఖలైన పిటిషన్లలోనే ఉన్నాయని భావిస్తున్నట్లు సుప్రీం పేర్కొంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది సౌమ్యా చక్రవర్తి వాదనలు వినిపిస్తూ ట్రిపుల్ తలాక్‌లోని మూడు అంశాలైన అహసన్ తలాక్, హసన్ తలాక్, తలాక్ ఉల్ బిద్దత్ అనేవి ముస్లిం మహిళల ప్రాథమిక హక్కుల్ని ఉల్లంఘిస్తున్నాయని కోర్టుకు తెలిపారు.

18న తొలి వైమానిక వర్సిటీ ప్రారంభం



న్యూఢిల్లీ: దేశంలోనే మొదటి వైమానిక విశ్వవిద్యాలయాన్ని ఈ నెల 18న ఉత్తరప్రదేశ్‌లో ఘనంగా ప్రారంభించనున్నారు. రాయ్ బరేలీ జిల్లాలో నిర్మించిన ఈ యూనివర్సిటీ ప్రారంభ కార్యక్రమానికి పౌర విమానయాన శాఖ మంత్రి అశోక్ గజపతి రాజు, ఆ శాఖ సహాయ మంత్రి జయంత్ సిన్హా, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ తదితరులు హాజరవనున్నారు. విశ్వవిద్యాలయానికి రాజీవ్ గాంధీ నేషనల్ ఏవియేషన్ యూనివర్సిటీ (ఆర్‌జీఎన్‌ఏయూ) అని పేరుపెట్టారు. 2013లో నాటి యూపీఏ-2 ప్రభుత్వ హయాంలో యూనివర్సిటీ నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రారంభించింది.

‘నీట్’పై ఆర్డినెన్స్ తెస్తే.. సహకరిస్తాం: కేంద్రం

చెన్నై: నీట్ నుంచి ప్రభుత్వ కాలేజీలకు ఏడాదిపాటు మినహాయింపు కోరుతూ తమిళనాడు ఆర్డినెన్స్ తీసుకొస్తే కేంద్రం సహకరిస్తుందని మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. దీంతో రాష్ట్ర ఆరోగ్య మంత్రి సి.విజయభాస్కర్ వెంటనే స్పందిస్తూ సోమవారం ఉదయమే కేంద్రానికి ఆర్డినెన్స్‌ను సమర్పిస్తామని అన్నారు. సీఎంతో చర్చించిన తరువాత ఆర్డినెన్స్‌ను అధికారికంగా జారీచేస్తామని పేర్కొన్నారు.

భారతీయులకు చైనాలో అవమానం

బీజింగ్: భారతీయ ప్రయాణికులను చైనాలోని ఓ విమానాశ్రయ సిబ్బంది అవమానించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఉత్తర అమెరికా పంజాబీ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్నమ్ సింగ్ చహల్ ఆగస్టు 6న ఢిల్లీ నుంచి శాన్‌ఫ్రాన్సిస్కోకు వెళ్లడానికి చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ విమానం ఎక్కారు. చైనాలోని పుడాంగ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం విమానం నుంచి దిగుతున్న భారతీయులను అక్కడి ఎయిర్‌పోర్ట్ సిబ్బంది దుర్భాషలాడారని విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై సంబంధిత ఎయిర్‌లైన్స్ అధికారులకు ఫిర్యాదు చేయగా..వారు తనపైనే ఆగ్రహం వ్యక్తం చేశారని చహల్ వాపోయారు.

అస్సాంలో వరదలు.. 10 మంది దుర్మరణం



గువాహటి: భారీ వర్షాలకు బ్రహ్మపుత్ర సహా పది నదులు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో అస్సాంలో మరో 10 మంది మృత్యువాత పడ్డారు. దీంతో సహాయక చర్యల కోసం కేంద్రం సైన్యాన్ని రంగంలోకి దించింది. వరదలకు రాష్ట్రంలో 2,734 గ్రామాలు నీట మునగగా..1.35 లక్షల హెక్టార్లలోని పంటలు దెబ్బతిన్నాయని అధికారులు తెలిపారు. మొత్తం 21 జిల్లాల్లో దాదాపు 22.50 లక్షల మంది ప్రజలు వరద తాకిడికి గురైనట్లు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 678 పునరావాస కేంద్రాల్లో 1,83,584 మందికి ఆశ్రయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

నేపాల్లో వరదల్లో చిక్కుకున్న భారతీయులు


కఠ్మాండు: నేపాల్‌లో పోటెత్తు తున్న వరదల్లో చిత్వాన్ జిల్లాలో 600 మంది యాత్రికులు చిక్కుకు పోయారు. వీరిలో భారత్‌కు చెందిన వారు 200 మంది ఉన్నారు. గత మూడు రోజులుగా నేపాల్‌లో భారీ వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే. వరదల్లో చిక్కుకున్న వారిని సమీపంలోని దేవ్‌ఘాట్‌కు తరలిస్తున్నామని జిల్లా ముఖ్యఅధికారి నారాయణ్ ప్రసాద్ భట్టా తెలిపారు. భారీ వర్షాల కారణంగా ఇప్పటి వరకు సుమారు 400 మంది మరణించగా, 35వేల ఇళ్లు పాక్షికంగా, 1,000 ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి.

రేప్ చేసి నాలుగో అంతస్తు నుంచి తోసివేత

న్యూఢిల్లీ: ఢిల్లీలో 20 ఏళ్ల యువతిపై ఆమెకు పరిచయమున్న వ్యక్తి అత్యాచారం చేసి నాలుగో అంతస్తు నుంచి తోసేశారు. నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. బాధితురాలు ఆగస్టు 10 రాత్రి తన బాయ్‌ఫ్రెండ్, నిందితుడు (22 ఏళ్లు), మరో ఫ్రెండ్‌తో కలసి బయటకు వెళ్లింది. నలుగురు కలసి కొద్దిసేపు తిరిగాక ఆమె బాయ్‌ఫ్రెండ్, ఫ్రెండ్ ఆటోలో వెళ్లిపోయారు. నిందితుడు బాధితురాలిని కార్‌లో డ్రాప్ చేస్తానని చెప్పాడు. కారు ఇంట్లో ఉందనీ, తెచ్చుకుందామని నమ్మించి ఆమెను ఇంటికి తీసుకెళ్లాడు. ఆ తర్వాత నిందితుడు యువతిని అర్ధనగ్నంగా చేసి నాలుగో అంతస్తు నుంచి తోసేస్తుండగా కొందరు చూసి ఆస్పత్రికి తరలించారని పోలీసులు తెలిపారు. యవతిపై నిందితుడి అత్యాచారం చేసి ఉండొచ్చనీ, ఆమె ప్రతిఘటించడంతో తోసేశాడని పోలీసులు చెబుతున్నారు.

అహ్మద్ పటేల్ గెలుపుతో కాంగ్రెస్‌కు ఉత్తేజం

న్యూఢిల్లీ: ఇటీవల గుజరాత్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల్లో తమ అభ్యర్థి అహ్మద్ పటేల్ నాటకీయ విజయం వరుస ఓటములతో కుదేలైన తమ పార్టీకి కొండంత శక్తిని ఇచ్చిందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. పటేల్ విజయం దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలకు నైతిక బలాన్ని ఇచ్చిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, గుజరాత్ వ్యవహారాల ఇన్‌చార్జి అశోక్ గెహ్లాట్ అన్నారు. ఈ సానుకూల ప్రభావం త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే గుజరాత్‌లోనే కాకుండా, దేశమంతా ఉంటుందని పేర్కొన్నారు.



ఆదివారం ముంబైలో ‘విశ్వ శాంతి, సమైక్యత’ సదస్సులో యోగా గురువు బాబా రాందేవ్ గడ్డాన్ని సరదాగా లాగుతున్న దలైలామా





శనివారం వర్జీనియాలో నిరసనకారులపైకి వేగంగా దూసుకొచ్చిన కారు... ఓక్లాండ్‌లో ట్రాఫిక్‌ను అడ్డుకుంటున్న ఆందోళనకారులు

శ్వేతజాతీయుల నిరసనలో హింస

అమెరికాలోని చార్లట్స్‌విల్‌లో ఘటన

- గుంపులోకి కారు దూసుకురావడంతో ఒకరి మృతి
- సమీపంలో పోలీసు హెలికాప్టర్ కూలి ఇద్దరి దుర్మరణం
- అంతర్యుద్ధ కమాండర్ విగ్రహం తొలగింపు ప్రతిపాదనపై శ్వేతజాతీయుల నిరసన
- వారికి వ్యతిరేకంగా మరో వర్గం ప్రజల ఆందోళన



గాయపడ్డ మహిళను ఆసుపత్రికి తరలిస్తున్న భద్రతా సిబ్బంది

వాషింగ్టన్: అమెరికాలో వర్జీనియా రాష్ట్రంలో శ్వేతజాతీయవాదులు చేపట్టిన నిరసన ప్రదర్శన హింసాత్మకంగా మారింది. గుంపులోకి ఓ కారు దూసుకురావడంతో ఒక మహిళ మృతిచెందగా, 19 మంది గాయపడ్డారు. మరోపక్క.. ఆందోళనను గమనిస్తున్న పోలీసు హెలికాప్టర్ ఘటనాస్థలానికి సమీపంలో కూలిపోవడంతో అందులోని ఇద్దరు పోలీసు అధికారులు చనిపోయారు. అమెరికా అంతర్యుద్ధంలో పాల్గొన్న కాన్ఫెడరేట్ కమాండర్ రాబర్ట్ లీ విగ్రహాన్ని తొలగించాలన్న అధికారుల ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ వేలాది శ్వేతజాతీయవాదులు, నయానాజీలు శనివారం ఆ విగ్రహం ఉన్న చార్లట్స్‌విల్ నగరంలోని పార్కును ఆక్రమించుకుని నిరసనకు దిగారు. ఈ సందర్భంగా నిరసనకారులకు, వారు పార్కును ఆక్రమించుకోవడాన్ని వ్యతిరేకిస్తున్న ప్రజలకు మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఇరుపక్షాలు పిడిగుద్దులు, రసాయనిక స్ప్రేలు, వాటర్‌బాటిళ్లతో పరస్పర దాడులు చేసుకున్నాయి. ఘర్షణలు సద్దుమణిగాక శ్వేతజాతీయులకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న జనంలోకి ఒక కారు వేగంగా దూసుకొచ్చి, మళ్లీ వెనక్కి వెళ్లిపోయింది. ఈ ఘటనలో 32 ఏళ్ల మహిళ ఒకరు మృతిచెందారు. కారును నడిపిన ఒహాయో రాష్ట్రవాసి జేమ్స్ ఫీల్డ్స్(20)ను పోలీసులు అరెస్ట్ చేసి హత్యాభియోగాలు నమోదు చేశారు. ఘర్షణల్లో మరో 15 మంది గాయపడ్డారు. నగరంలో శాంతిభద్రతలను అదుపుచేస్తున్న బలగాలకు సాయపడుతున్న హెలికాప్టర్ ప్రమాదవశాత్తూ కూలిపోవడంతో అందులోని ఇద్దరు పోలీసులు దుర్మరణం చెందారు. ఉద్రిక్తత నేపథ్యంలో అధికారులు వర్జీనియా రాష్ట్రంలో ఎమర్జెన్సీ విధించి, పెద్ద సంఖ్యలో భద్రతా బలగాలను మోహరించారు. ఇటీవలి కాలంలో తాము నిర్వహించిన అతిపెద్ద ర్యాలీ ఇదేనని శ్వేతజాతీయవాదులు చెప్పారు.

హింసకు అమెరికాలో చోటులేదు: ట్రంప్

చార్లట్స్‌విల్‌లో జరిగిన హింస భయంకర ఘటన అని దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ‘దారుణమైన విద్వేషాన్ని, దురభిమాన ప్రదర్శనను, హింసను గట్టిగా ఖండిస్తున్నాం.. ఇలాంటివి మన దేశంలో చాలా కాలం నుంచి సాగుతున్నాయి. వీటికి అమెరికాలో స్థానం లేదు. అమాయకుల ప్రాణాలను రక్షించి, శాంతిభద్రతలను త్వరగా పునరుద్ధరించడమే తక్షణ కర్తవ్యం’ అని ఆయన న్యూజెర్సీలో విలేకర్లతో అన్నారు. ఆందోళనకారులు తిరిగి ఇళ్లకు వెళ్లాలని చార్లట్స్‌విల్ మేయర్ మైక్ సింగ్ కోరారు. ఇది ప్రజాస్వామ్యంపై దాడి అని విపక్ష డెమొక్రటిక్ పార్టీ అధినేత టామ్ పెరెజ్ వ్యాఖ్యానించారు. జాత్యహంకారులను నియంత్రించడానికి అన్ని చర్యలూ తీసుకోవాలని భారత సంతతికి చెందిన కాంగ్రెస్ సభ్యుడు రాజాకృష్ణమూర్తి.. అటార్నీ జనరల్ జెఫ్ సెషన్స్‌ను కోరారు. ఈ ఉదంతంపై విచారణ జరిపించాలని మానవ హక్కుల నేత వనితా గుప్తా.. ఎఫ్‌బీఐని డిమాండ్ చేశారు. 50వేల జనాభా ఉన్న చార్లట్స్‌విల్‌లో పరిమిత సంఖ్యలో భారతీయ అమెరికన్లు కూడా ఉన్నారు.

గోరఖ్‌పూర్‌లో ప్రాంతీయ వైద్య కేంద్రం



మృతుల సంఖ్యపై తప్పుడు కథనాలు: యోగి

గోరఖ్‌పూర్: ఉత్తరప్రదేశ్ ఆసుపత్రిలో చిన్నారుల మృతి ఘటనపై కేంద్రం ప్రభుత్వం నష్టనివారణ చర్యలు ప్రారంభించింది. బీఆర్డీ ఆసుపత్రి ఘటనతో గోరఖ్‌పూర్‌లో ప్రాంతీయ వైద్య కేంద్రాన్ని ఏర్పాటుచేయనున్నట్లు కేంద్రం ప్రకటించింది. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి ఆదివారం బీఆర్డీ ఆసుపత్రిని సందర్శించిన కేంద్ర వైద్య మంత్రి జేపీ నడ్డా.. రూ. 85 కోట్లతో ఈ కేంద్రాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. కేంద్రం పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని.. రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని రకాలుగా సాయం చేస్తామని నడ్డా వెల్లడించారు. తూర్పు ఉత్తరప్రదేశ్‌లో దోమల ద్వారా వ్యాప్తి చెందుతున్న వ్యాధులపై యుద్ధం చేయాలంటే ప్రత్యేకమైన పరిశోధన కేంద్రం అవసరమని యోగి తెలిపారు. మృతిచెందిన చిన్నారుల సంఖ్య విషయంలో మీడియా తప్పుడు వార్తలను ప్రసారం చేసి ఆందోళన సృష్టించిందని యోగి మండిపడ్డారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.

మాదే అసలైన జేడీయూ

14 రాష్ట్రాల విభాగాల మద్దతుందన్న శరద్ యాదవ్ వర్గం




న్యూఢిల్లీ: జేడీయూ సీనియర్ నేత శరద్ యాదవ్‌ను రాజ్యసభలో పార్టీ నాయకుడిగా, పార్టీ ప్రధాన కార్యదర్శిగా తొలగించిన నేపథ్యంలో తమదే అసలు జేడీయూ అని చాటేందుకు శరద్ యాదవ్ వర్గం సిద్ధమవుతోంది. 14 రాష్ట్రాల జేడీయూ విభాగాలు శరద్ యాదవ్ వెంట ఉన్నాయనీ, సీఎం నితీశ్ కుమార్ బిహార్‌కే పరిమితమని శరద్‌యాదవ్ సన్నిహితుడైన అరుణ్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. శరద్ యాదవ్‌కు ఇద్దరు రాజ్యసభ సభ్యులు, పార్టీలోని పలువురు ఆఫీస్ బేరర్ల మద్దతు కూడా ఉందని ఆయన వెల్లడించారు. జేడీయూ ఒక్క బిహార్‌లో మాత్రమే నమోదిత పార్టీ అని నితీశ్ అనడాన్ని అరుణ్ ప్రస్తావిస్తూ తమది ఎప్పుడూ జాతీయ పార్టీనేనని పేర్కొన్నారు. గతంలో నితీశ్ కుమారే తన సమతా పార్టీని జేడీయూలో విలీనం చేశారని అరుణ్ గుర్తుచేశారు. ‘మేం (శరద్ యాదవ్ వర్గం) పార్టీని వీడి వెళ్లం. బిహార్ బయట పార్టీనే లేదని నితీశ్ స్వయంగా చెబుతున్నారు. కానీ మాది జాతీయపార్టీ. దానిని లాక్కోవడానికి నితీశ్ యత్నించకూడదు. బిహార్ కోసం నితిశ్ ఓ ప్రత్యేక పార్టీని ఏర్పాటు చేసుకోవాలి’ అని అరుణ్ అన్నారు. రాజ్యసభ ఎంపీలు అలీ అన్వర్ అన్సారీ, వీరేంద్ర కుమార్‌లు శరద్ యాదవ్‌కు మద్దతిస్తున్నారు. ఢిల్లీ పర్యటనలో నితీశ్ మాట్లాడుతూ శరద్ యాదవ్‌తో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. బీజేపీతో కలవడం తన ఒక్కడి నిర్ణయం కాదనీ, పార్టీ అభిలాష మేరకే తాము కమలదళంతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేశామనీ, శరద్ యాదవ్‌కు ఈ విషయంలో భిన్నాభిప్రాయం ఉంటే ఉండొచ్చునని నితీశ్ అన్నారు.

‘నవభారతం’ ప్రతిబింబించేలా కార్యక్రమాలు

- స్వాతంత్ర్య దినోత్సవాలపై రాష్ట్రాలకు కేంద్రం సూచన
- తిరస్కరించిన పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం

న్యూఢిల్లీ: విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేలా, ప్రధాని నరేంద్ర మోదీ ‘నవ భారతం’ దార్శనికతను ప్రతిబింబించేలా పాఠశాలల్లో స్వాతంత్ర్యవేడుకలు నిర్వహించాలని కేంద్రం అన్ని రాష్ట్రాలకు లేఖ రాసింది. అయితే కేంద్రం పంపిన లేఖలోని అంశాలను పట్టించుకోవద్దంటూ పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలలను ఆదేశించింది. పశ్చిమబెంగాల్ ప్రభుత్వం అలా నిర్ణయం తీసుకోవడం దురదృష్టకరమని మానవవనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ వ్యాఖ్యానించారు. అయితే బెంగాల్ ప్రభుత్వం కేంద్రం లేఖలో పేర్కొన్న అంశాలను తిరస్కరించడానికి గల కారణాలు తెలియరాలేదు. మరోవైపు స్వాతంత్ర్య దినోత్సవాల్లో విద్య, పారిశుద్ధ్యం, పర్యావరణం, డిజిటైజేషన్, బాలికల అక్షరాస్యత పెంపు తదితరాలపై ప్రసంగించాల్సిందిగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి వేలాది సలహాలు వచ్చాయి. గత నెల 30న మన్‌కీబాత్‌లో మోదీ మాట్లాడుతూ ఆగస్టు 15న ఎర్రకోటపై తాను చేసే ప్రసంగంలో ఉండాల్సిన అంశాలను సూచించాల్సిందిగా ప్రజలను కోరడం తెలిసిందే. దాదాపు 6 వేల మంది నరేంద్ర మోదీ యాప్, మైగవ్ పోర్టల్ ద్వారా సలహాలు పంపారు.

ఆరు బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం



న్యూఢిల్లీ: రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన మూడు వారాల్లో రామ్‌నాథ్ కోవింద్ ఆరు బిల్లులకు ఆమోదం తెలిపారు. ద అడ్మిరాలిటీ(న్యాయ పరిధి, సముద్ర జలాలపై అధికారం) చట్టం- 2017తో పాటు పలు బిల్లులు ఇందులో ఉన్నాయి. బ్రిటిష్ హయాం నాటి ఈ చట్టం ప్రకారం సముద్ర వివాదాల్ని బాంబే, కలకత్తా, మద్రాసు హైకోర్టుల్లో పరిష్కరించుకోవాలి. తాజా సవరణతో విచారణ పరిధిని విస్తరించారు. ‘రైట్ ఆఫ్ చిల్డ్రన్ టు ఫ్రీ అండ్ కంపల్సరీ ఎడ్యుకేషన్(సవరణ) బిల్లు, కలెక్షన్ ఆఫ్ స్టాటస్టిక్స్(సవరణ) బిల్లు 2017, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం) చట్టం 2017, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (సవరణ) చట్టం 2017, ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ యాక్ట్ బిల్లుల్ని ఆమోదించారు.

‘గూర్ఖాలాండ్’పై చర్చలు ప్రారంభించండి

న్యూఢిల్లీ: ప్రత్యేక గూర్ఖాలాండ్ రాష్ట్రం కోసం గత 60 రోజులుగా ఆందోళన చేస్తున్న ఉద్యమకారులతో చర్చలు ప్రారంభించాలని కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీకి విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాడిక్కడ గూర్ఖాలాండ్ ఉద్యమ సమన్వయ కమిటీ నేతలతో ఆయన భేటీ అయ్యారు. డార్జిలింగ్‌లో హింసపై రాజ్‌నాథ్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యేక గూర్ఖాలాండ్ కోసం ప్రారంభించిన నిరవధిక దీక్షను విరమించాలని ఉద్యమకారులను కోరారు.



1947 ఆగస్టు 15న తమిళనాడులోని ఫోర్ట్ సెయింట్ జార్జిలో ఎగురవేసిన తొలి జాతీయ జెండా ఇది. ప్రస్తుతం దీన్ని చెన్నైలో ప్రదర్శనకు ఉంచారు.



ఆగస్టు 15న ప్రధాని ప్రసంగించే పోడియం బుల్లెట్ ప్రూఫ్ గాజుపై ఎర్రకోట ప్రతిబింబం. ఆదివారం జరిగిన రిహార్సల్స్‌లో పాల్గొన్న విద్యార్థులు.


ఉగ్రవాదులు పారిపోతున్నారు!

- నోట్ల రద్దు, ఎన్ఐఏ ప్రయత్నాలతో తోకముడుస్తున్నారు
- వారి సంఖ్య బాగా తగ్గిపోతోంది
- పాక్ కుట్రలను సమర్థవంతంగా తిప్పికొడుతున్నాం: జైట్లీ
- షోపియాన్‌లో ఎన్‌కౌంటర్.. హిజ్బుల్ కశ్మీర్ చీఫ్ ఇట్టూ హతం



న్యూఢిల్లీ/శ్రీనగర్: కశ్మీర్ లోయలో జమ్మూకశ్మీర్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలతో తట్టుకోలేక ఉగ్రవాదులు పలాయనం చిత్తగిస్తున్నారని రక్షణ మంత్రి అరుణ్‌జైట్లీ స్పష్టం చేశారు. లోయ నుంచి సాయుధ మిలిటెంట్లను పంపించేయటమే ప్రభుత్వ ముఖ్యోద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో జైట్లీ మాట్లాడుతూ.. ‘పెద్ద నోట్ల రద్దు వల్ల ఆర్థిక సమస్యలు పెరగటం, అక్రమ విదేశీ నిధులు, జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న అక్రమ కార్యక్రమాలపై నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) ప్రత్యేక దృష్టి పెట్టడంతో ఉగ్రవాదులపై ఒత్తిడి తీవ్రమైంది. దీనికితోడు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా దాడులు చేసేందుకు ఉగ్రవాదులు ధైర్యం చేయలేకపోతున్నారు. లోయలో భయాందోళనలను సృష్టించే ప్రయత్నాలనూ విరమించుకుంటున్నారు. కొద్ది నెలలుగా.. వారి సంఖ్య కూడా తగ్గిపోతోంది’ అని జైట్లీ పేర్కొన్నారు. ‘దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని పాక్ ఎప్పుడూ అంగీకరించలేదు. సాంప్రదాయ యుద్ధం చేస్తూనే ఉంది. వీటిని కూడా భారత్ సాంప్రదాయ పద్ధతిలోనే తిప్పికొట్టింది. దీంతో ఏం చేయాలో అర్థం కాక భారత్‌లోకి ఉగ్రవాదాన్ని చొప్పిస్తోంది’ అని జైట్లీ పేర్కొన్నారు. ఇకపై చొరబాట్లు ఉగ్రవాదులకు అంత సులువేం కాదన్నారు.

ముగ్గురు హిజ్బుల్ ఉగ్రవాదుల హతం



యాసిన్ ఇట్టూ

లోయలో ఉగ్ర కార్యక్రమాలపై మరోసారి బలగాలు భారీ దెబ్బ కొట్టాయి. దక్షిణ కశ్మీర్‌లోని షోపియాన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిజ్బుల్ కశ్మీర్ వ్యవహారాల చీఫ్ కమాండర్ యాసిన్ ఇట్టూ అలియాస్ గజ్‌నవీతో సహా ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టాయి. శనివారం రాత్రి నుంచి కొనసాగిన ఈ ఎన్‌కౌంటర్ ఆదివారం మధ్యాహ్నం ముగిసింది. గస్తీలో ఉన్న జవాన్లపైకి ఉగ్రవాదులు కాల్పులు జరపటంతో అప్రమత్తమైన బలగాలు షోపియాన్ ప్రాంతంలో కార్డన్ సెర్చ్ నిర్వహించాయి. ఈ ప్రయత్నంలో ఇట్టూతో పాటు మరో ముగ్గురు ఉగ్రవాదుల జాడను కనిపెట్టి.. వీరిని ముట్టడించి మట్టుబెట్టాయి. జమ్మూకశ్మీర్ పోలీసులు, ఆర్మీ, సీఆర్పీఎఫ్ సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను నిర్వహించాయి. 1996లో హిజ్బుల్‌లో చేరిన ఇట్టూ.. 2007లో సరెండర్ అయ్యాడు. 2014లో మళ్లీ హిజ్బుల్‌లో చేరాడు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు జవాన్లకు గాయాలవగా.. ఇద్దరు జవాన్లు చికిత్స పొందుతూ మరణించారు.



మిలిటెంట్లు దాక్కున్న ఇంటిని చుట్టుముడుతున్న భద్రతా దళాలు

పాక్ కాల్పుల ఉల్లంఘన..

ఎల్వోసీ వెంట ఆర్మీ పోస్టులపై ఆదివారం పాక్ కాల్పుల ఉల్లంఘనకు పాల్పడింది. ఈ కాల్పుల్లో ముగ్గురు భారత జవాన్లు గాయపడ్డారు.

పార్టీ శ్రేణులకు శశికళ లేఖ



సాక్షి, చెన్నై: తమిళనాడును, అన్నాడీఎంకే పార్టీని రక్షించుకుందామని అన్నాడీఎంకే కార్యకర్తలకు శశికళ పిలుపునిచ్చారు. అక్రమాస్తుల కేసులో బెంగళూరులోని పరప్పన అగ్రహార జైలులో శిక్ష అనుభవిస్తున్న ఆమె..కారాగారం నుంచే లేఖ రాశారు. మరోవైపు పార్టీ ఉప ప్రధాన కార్యదర్శిగా శశికళ మేనల్లుడు దినకరన్ నియామకం చెల్లదని సీఎం పళనిస్వామి వర్గం తీర్మానించడంతో పార్టీలో తన బలాన్ని చాటుకునేందుకు దినకరన్ సిద్ధమవుతున్నారు. మదురై జిల్లా మేలూరులో సోమవారం జరగనున్న ఎంజీఆర్ శతజయంతి వేడుకలను ఇందుకు ఉపయోగించుకుంటున్నారు. ఏఐఏడీఎంకే (అమ్మ), ఏఐఏడీఎంకే (పురచ్చితలైవి అమ్మ) వర్గాల విలీనం విషయమై ప్రధాని నరేంద్ర మోదీతో చర్చించేందుకు మాజీ సీఎం పన్నీర్ సెల్వం ఢిల్లీకి వెళ్లారు.

సాక్షి భవిత
స్వర్ధయా వర్ధతే విద్య
సోమవారం 14-8-2017

విద్య నేటి విద్యలో..
- జనరల్ స్టడీస్: ఇండియన్ జాగ్రఫీ
- బ్యాంక్ పీవోస్, క్లర్క్స్: ఇంగ్లిష్ లాంగ్వేజ్

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన ఈ-మెయిల్
sakshieducation@gmail.com

దరఖాస్తు చేశారా?

- ఐఐటీ బాంబేలో సీనియర్ స్పోర్ట్స్ ఆఫీసర్, మేనేజర్ తదితర 7 పోస్టులకు చివరి తేదీ: ఆగస్టు 16
- మిధానిలో 6 'మేనేజర్' పోస్టులకు చివరి తేదీ: ఆగస్టు 16
- నేషనల్ సెంటర్ ఫర్ సస్టెయినబుల్ కోస్టల్ మేనేజ్‌మెంట్ (ఎన్‌సీఎస్‌సీఎం)లో ప్రాజెక్ట్ సైంటిస్ట్, ప్రాజెక్ట్ ఇంజనీర్ తదితర 15 పోస్టులకు చివరి తేదీ: ఆగస్టు 16



Vice President



Former Union Minister M Venkaiah Naidu has been elected as the Vice-President of India. Naidu was administered the oath of office by President Ram Nath Kovind on 11th August 2017.

Constitutional Background

The Vice-President occupies the second highest office in the country. He is accorded a rank next to the President in the official warrant of precedence. This office is modelled on the lines of the American Vice-President.

- Article 63: There shall be a Vice President of India.
- Status (Article 64): He is the Ex – officio Chairman of Rajya Sabha.
- Succession to the Presidency (Article 65): The Vice President acts as the President in case of vacancy in the post of President.
- Election (Article 66-1): He is elected by an Electoral College. It comprises of the following..

a) 233 elected and 12 nominated members of the Rajya Sabha. (Total: 245)
b) 543 elected and 2 nominated members of the Lok Sabha(Total: 545). Total number of members in the Electoral College: 790.

The electoral college does not include the members of the state legislative assemblies (in the case of President, the elected members of the state legislative assemblies are included). Explaining the reason for this difference, Dr B R Ambedkar observed:

"The President is the head of the State and his power extends both to the administration by the Centre as well as to the States. Consequently, it is necessary that in his election, not only members of Parliament should play their part, but the members of the state legislatures should have a voice. But, when we come to the Vice-President, his normal functions are to preside over the Council of States. It is only on a rare occasion, and that too for a temporary period, that he may be called upon to assume the duties of the President. That being so, it does not seem necessary that the members of the state legislatures should also be invited to take part in the election of the Vice- President"

Manner of Election

The manner of election is the same in both in case of President and Vice President. Thus, the Vice-President's election, like that of the President's election, is held in accordance with the system of proportional representation by means of the single transferable vote and the voting is by secret ballot.

Election related facts

1. Members of Parliament will use special pens for marking their choice. Votes marked with any other pen are liable to be rejected.
2. The ballot paper shall contain the names of the contesting candidates, but does not contain any election symbol.

Election disputes: Disputes arising out of the election of the Vice President can be challenged only in the Supreme Court.

Disqualification (Article 66-2):
1. If a person is a sitting member of Parliament or State Legislature (MP / MLA / MLC), he cannot contest as the Vice President.
2. A person holding office of profit in the union or state or local government cannot contest.

Support to the candidature

A candidate needs 20 electors as proposers and at least another 20 electors as seconders for his nomination.

Election deposit

The candidate also has to make a security deposit of Rs. 15,000. It is returned if the candidate gets 1/6th of the total votes.

Re-electability

A person is eligible to be re-elected as the Vice President for any number of times.

Qualification (Article 66-3):
a. Citizenship of India.
b. 35 years of age.
c. Qualified to be a member of the Rajya Sabha.
d. He should not hold an office of profit (Article 66-4).

Term of office (Article 67): 5 years.
Resignation (Article 67-a): The Vice President has to address his resignation to the President.
Removal (Article 67-b): There is no formal process of impeachment for the removal of the Vice President. The Vice President is removed by a removal motion initiated by the Rajya Sabha after giving a 14 days prior notice. It should be approved by a majority of all the members of the Rajya Sabha. After the motion is adopted by the Rajya Sabha, the Lok Sabha has to approve it with a majority of the members present and voted.

Succession

There is no successor to the post of Vice President in case of a sudden vacancy arising out of death, or removal or resignation etc. The only way out is holding a fresh election for the next incumbent.

Holding Office (Article 67-c): The Vice President shall hold office till the successor enters his office.

Election to fill a vacancy

In case of expiry of term (68-1) vacancy has to be filled before the expiry of the term.
In case of death, resignation, removal or otherwise (68-2) the vacancy has to be filled as soon as possible.

Oath (Article 69):
- Administered by the President.
- The oath contains a promise to be truthful, faithful to the constitution and faithful discharge of functions.

Salary:
- The Vice President as a Vice President is not entitled to any salary.
- But he is eligible for the salary as the Chairperson of Rajya Sabha, which presently amounts to Rs 1,25,000 per month.

Facts about the 2017 Vice Presidential Election

1. Rajya Sabha Secretary-General Shumsher K. Sheriff served as the Returning Officer for the 15th Vice-Presidential election.
2. Mr Naidu won the election against Gopala Krishna Gandhi from UPA.
3. Of 790 seats in Parliament, 5 seats were vacant during the election.
4. Venkaiah Naidu secured 516 votes (67.89%) and his opponent secured 244 seats (32.11%).
5. Total number of valid votes: 760
6. Invalid votes: 11
7. Abstentions: 14
8. Total Number o f Electors: 785

Information about Mr. Venkaiah Naidu:
Birth details:
He was born on 1st July 1949 (age 68) in Nellore, AP.

The previous offices he held:
1. Minister of Information and Broadcasting (2016–2017).
2. Minister of Urban Development (2014–2017).
3. Minister of Housing and Urban Poverty Alleviation (2014–2017).
4. Minister of Rural Development (2000–2002).
5. Rajya Sabha Member from Karnataka (1998-2016).
6. Member, Andhra Pradesh Legislative Assembly (1978-1983).
7. President of the Bharatiya Janata Party.
8. Minister of Parliamentary Affairs (2014–2016)

Krishna pradeep
Director,
21st Century IAS, Hyd.



Comparison of the offices of President and Vice President

The President	The Vice President
Similarities:	
A. Qualifications: 1.Citizenship of India 2. 35 years of age	
B. Term of office: 5 years	
C. Eligible for re election for any number of times	
D. Notice for the removal: 14 days	
Qualified to be a member of Lok Sabha	Qualified to be a member of Rajya Sabha
Electoral college includes members of the state legislative assemblies (MLAs)	Electoral college does not consist of the MLAs
Nominated members of Lok Sabha (Anglo Indians) and Rajya Sabha (12 Eminent persons) are a part of the electoral college.	Nominated members of the both the houses are the members of the electoral college.
Oath administered by the Chief Justice	Oath administered by the President
Removed by impeachment	There is no impeachment procedure. Only a removal motion.
Addresses resignation to the Vice President.	Addresses resignation to the President.
Succession: Vice president; Chief Justice of Supreme Court; or the next senior most judge of the Supreme Court	Succession: in case of vacancy, there is no succession. Immediate election has to be held.

కిణ్వ ప్రక్రియ అంటే ఏమిటి?

1. కిణ్వ ప్రక్రియ అనగానేమి? పారిశ్రామికంగా కిణ్వ ప్రక్రియ ద్వారా ఆల్కహాల్(ఇథనాల్)ను ఉత్పత్తి చేసే విధానాన్ని తెలపండి?



చక్కెర పదార్థాలను సూక్ష్మజీవుల సమక్షంలో పులియబెట్టి విటమిన్లు, ఆల్కహాల్స్, అమైనో ఆమ్లాల వంటి ఉత్పత్తులను తయారు చేసే విధానాన్నే 'కిణ్వ ప్రక్రియ' అంటారు. అనేక ఏళ్లుగా చక్కెర పదార్థాలను పులియబెట్టడం ద్వారా ఆల్కహాల్, సారాయిలను తయారు చేస్తున్నారు. కిణ్వ ప్రక్రియలో ఈస్ట్ (సకారోమైసిస్ సర్విసియే) అనే శిలీంధ్రం ప్రధాన పాత్ర పోషిస్తుంది. దీంతోపాటు క్లువిరోమైసిన్ ఫ్రాజిలిస్ అనే శిలీంధ్రం కూడా కొంతవరకు ఉపయోగపడుతుంది.
పారిశ్రామికంగా ఇథనాల్ ఉత్పత్తిలో మూడు ముఖ్యాంశాలు ఉంటాయి. అవి..
1. ముడి పదార్థం తయారీ
2. కిణ్వ ప్రక్రియ 3. బాష్పీభవనం

ముడి పదార్థం తయారీ

పారిశ్రామిక పద్ధతిలో ఆల్కహాల్ తయారీకి పిండి పదార్థాలు అధికంగా ఉన్న భాగాలను ముడి పదార్థాలుగా ఉపయోగిస్తారు. ప్రధానంగా చెరకు నుంచి తీసిన మొలాసిస్ అనే వ్యర్థ పదార్థాన్ని వాడతారు. అంతేకాకుండా బంగాళాదుంపలు, మొక్కజొన్న, గింజలు, గోధుమలు, సెల్యులోజ్‌ను అధికంగా కలిగి ఉండే కలప వంటి వాటి నుంచి సంగ్రహించిన స్టార్చ్(పిండి పదార్థం)ను ముడి పదార్థంగా ఉపయోగిస్తారు. ఆయా భాగాలను మెత్తగా నలగ్గొట్టి, రుబ్బి, పిండి పదార్థాన్ని వేరుచేయాలి. వడపోత ద్వారా వ్యర్థ పదార్థాలను వేరుచేసి, మిగిలినదాన్ని ఆరబెట్టాలి. దాన్ని అధిక పీడనం వద్ద మరిగించి ద్రవీభవనం చెందించాలి. చల్లార్చిన తర్వాత అమైలేజ్ అనే ఎంజైమ్‌ను కలపాలి. ఫలితంగా పిండి పదార్థ ద్రావణం గ్లూకోజ్ ద్రావణంగా మారుతుంది.

$$\text{పిండి పదార్థం} \xrightarrow{\text{అమైలేజ్}} \text{గ్లూకోజ్}$$

కిణ్వ ప్రక్రియ

మొదటి దశలో ఏర్పడిన గ్లూకోజ్‌ను కిణ్వ ప్రక్రియకు గురిచేస్తారు. ఈ ప్రక్రియ రియాక్టర్‌లో జరుగుతుంది. గ్లూకోజ్ ద్రావణానికి ఈస్ట్ (సకారోమైసిస్ సర్విసియే) కణాల పొడి, డీఏపీని కలుపుతారు. రియాక్టర్‌లో ఉష్ణోగ్రత 35°C వద్ద, pH 5.0 వద్ద ఉండేటట్లు నియంత్రిస్తారు. ఈ పరిస్థితుల్లో ఈస్ట్.. జైమేజ్(Zymase) అనే ఎంజైమ్‌ను విడుదల చేస్తుంది. కిణ్వనం ప్రారంభమైన 12-24 గంటల వ్యవధిలో ఈస్ట్‌లోని జైమేజ్ ఎంజైమ్ గ్లూకోజ్‌ను ఇథైల్ ఆల్కహాల్, CO_2 రూపంలోకి మార్చుతుంది. CO_2 వాయువు రూపంలో బయటకు పోయి ఇథైల్ ఆల్కహాల్ మిగులుతుంది.

$$\text{గ్లూకోజ్} \xrightarrow[\text{ఈస్ట్ } (35^0C)]{\text{జైమేజ్ – } pH\ 5.0} \text{ఇథైల్ ఆల్కహాల్+ కార్బన్ డై ఆక్సైడ్}$$

బాష్పీభవనం

ఇలా ఏర్పడిన ఇథైల్ ఆల్కహాల్‌ను బాష్పీభవనానికి గురిచేస్తారు. స్వేదనంలో 80 శాతం శుభ్రమైన ఇథనాల్ లభిస్తుంది. రెండు, మూడు సార్లు స్వేదనం చేయడం ద్వారా 99 శాతం శుద్ధ ఇథనాల్ లభిస్తుంది.

ఇథనాల్ ఉపయోగాలు

- రంగులు, డిటర్జెంట్లు, పెస్టిసైడ్లు, రెజిన్ల తయారీలో వాడతారు.
- ఆల్కహాల్‌ను పరిశ్రమల్లో ముడి పదార్థంగా వినియోగిస్తారు.
- కృత్రిమ దారాల ఉత్పత్తికి ఉపయోగిస్తారు.
- బీరు, విస్కీ, బ్రాందీ, రమ్ వంటి వాటి తయారీకి వాడతారు.
- గ్యాసోహాల్ అనే ఇంధనం తయారీకి ఉపయోగిస్తున్నారు.
- దగ్గు, జలుబు నివారణకు ఉపయోగించే సిరప్‌లు, ఇతర ఔషధాల తయారీలో వినియోగిస్తారు.

2. కిణ్వ ప్రక్రియ ద్వారా పారిశ్రామికంగా సిట్రిక్ ఆమ్లం తయారీ విధానాన్ని వివరించండి?

కిణ్వ ప్రక్రియలో చక్కెర పదార్థాలను సూక్ష్మజీవుల సమక్షంలో పులియబెట్టడం వల్ల అనేక కర్బన ఆమ్లాలను విడుదల చేస్తాయి. కర్బన ఆమ్లాలకు ఉదాహరణలుగా ఫార్మిక్ ఆమ్లం, సిట్రిక్ ఆమ్లం, లాక్టిక్ ఆమ్లాలను పేర్కొనవచ్చు. పారిశ్రామికంగా సూక్ష్మజీవుల సహాయంతో కర్బన ఆమ్లాలను ఉత్పత్తి చేస్తారు.

పారిశ్రామికంగా సిట్రిక్ ఆమ్లం తయారీ



సిట్రిక్ ఆమ్లం సహజంగా నిమ్మ, నారింజ, బత్తాయి వంటి ఫలాల్లో లభిస్తుంది. అయితే ఆ సిట్రస్ జాతి నుంచి తయారుచేసే సిట్రిక్ ఆమ్లం చాలా తక్కువ మోతాదులో లభిస్తుంది. అస్పెర్‌జిల్లస్ నైగర్



అనే శిలీంధ్రం సహాయంతో కిణ్వ ప్రక్రియ ద్వారా అధిక మోతాదులో సిట్రిక్ ఆమ్లాన్ని పారిశ్రామికంగా తయారుచేస్తారు.

- 1789లో Scheele.. నిమ్మరసం నుంచి సిట్రిక్ ఆమ్లాన్ని తయారుచేశాడు.
- 1880లో గ్రిమాక్స్, ఆడమ్స్.. గ్లిజరాల్ నుంచి సిట్రిక్ ఆమ్లాన్ని తయారుచేశారు.
- 1922లో మెలియార్డ్.. అస్పెర్‌జిల్లస్ నైగర్ అనే శిలీంధ్రం నుంచి సిట్రిక్ ఆమ్లాన్ని తయారుచేశాడు.

సిట్రిక్ ఆమ్లం తయారీలో కింది దశలుంటాయి.
1. పోషక యానకం తయారీ
2. సూక్ష్మజీవి సంవర్ధనం 3. కిణ్వ ప్రక్రియ
4. సిట్రిక్ ఆమ్లాన్ని సంగ్రహించడం

పోషక యానకం తయారీ

చక్కెరలు, పిండి పదార్థాలు ఎక్కువ మోతాదులో ఉండే చెరకు రసం, మొక్కజొన్న స్టార్చ్, బీట్ మొలాసిస్, కేన్ మొలాసిస్, గ్లూకోస్, సుక్రోస్ వంటి వాటితో పోషకయానకాన్ని తయారుచేయాలి. ఒకవేళ మొలాసిస్‌ను తీసుకుంటే దానికి కొద్ది మొత్తంలో ఫెర్రో సయనైడ్‌ను కలపాలి. తర్వాత పోషక యానకాన్ని స్టెరిలైజేషన్‌కు గురిచేసి సూక్ష్మజీవ రహితంగా చేయాలి. pH 3.5 వద్ద ఉండేట్లు చూడాలి.

సూక్ష్మజీవి సంవర్ధనం

అనేక శిలీంధ్రాలు, బ్యాక్టీరియాలకు సిట్రిక్ ఆమ్లాన్ని ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉన్నప్పటికీ అస్పెర్‌జిల్లస్ నైగర్ అనే శిలీంధ్రం అధికంగా సిట్రిక్ ఆమ్లాన్ని ఉత్పత్తి చేస్తుంది. కాబట్టి దీన్ని కృత్రిమంగా సంవర్ధనం చేయాలి. అగార్-అగార్ అనే యానకంపై అస్పెర్‌జిల్లస్ నైగర్(శిలీంధ్రం)ను ఉంచితే కొద్ది రోజుల్లోనే భాగా అభివృద్ధి చెందుతుంది.

కిణ్వ ప్రక్రియ

రెండో దశలో సూక్ష్మజీవి సంవర్ధనం ద్వారా అభివృద్ధి చేసిన అస్పెర్‌జిల్లస్ నైగర్ శిలీంధ్రాన్ని మొదటి దశలో తయారు చేసిన పోషక యానకంపై ప్రవేశపెట్టాలి. దీన్నే ఇనాక్యులేషన్(లేదా) అంతర్నివేశం అంటారు. ఆ శిలీంధ్రం పోషక యానకంపై అభివృద్ధి చెంది 5-14 రోజుల్లో సిట్రిక్ ఆమ్లాన్ని 27-33°C ఉష్ణోగ్రత వద్ద విడుదల చేస్తుంది. కిణ్వ ప్రక్రియకు 3 పద్ధతులు ఉన్నాయి
1. కోజి కిణ్వ ప్రక్రియ.
2. ద్రవ ఉపరితల వర్ధన కిణ్వ ప్రక్రియ.
3. ద్రవంలో మునిగి వర్ధనం చెందే కిణ్వ ప్రక్రియ.

పై మూడు విధానాల్లో రెండో విధానాన్నే పారిశ్రామికంగా సిట్రిక్ ఆమ్ల తయారీకి వాడుతున్నారు. కిణ్వ ప్రక్రియ భాగా జరిగేందుకు ప్రస్తుతం బహుళ ట్యాంకుల(Multiple Tanks) విధానాన్ని అనుసరిస్తున్నారు.

సిట్రిక్ ఆమ్లాన్ని సంగ్రహించడం

మూడో దశలో జరిగిన కిణ్వ ప్రక్రియ ఫలితంగా సిట్రిక్ ఆమ్లం తెట్టు రూపంలో పైకి తేలుతుంది. అయితే దీంట్లో అనేక మలినాలు ఉంటాయి. కాబట్టి శుద్ధి చేయడం కోసం కాల్షియం హైడ్రాక్సైడ్(సున్నం-$Ca(OH)_2$)ను కలుపుతారు. అప్పుడు కాల్షియం సిట్రేట్ అవక్షేపం ఏర్పడుతుంది. దీనికి H_2SO_4(సల్ఫ్యూరిక్ ఆమ్లం) కలిపినప్పుడు సిట్రిక్ ఆమ్లం ఏర్పడుతుంది. దీన్ని స్ఫటికీకరించి పౌడర్ రూపంలో మార్కెట్‌లోకి విడుదల చేస్తారు.

సిట్రిక్ ఆమ్లం ఉపయోగాలు

- శీతల పానీయాలు, పండ్ల రసాల తయారీలో సిట్రిక్ ఆమ్లం ఉపయోగపడుతుంది.
- జామ్, జెల్లీల తయారీలో, చాక్లెట్ల తయారీలో వాడతారు.
- షాంపూలు, హెయిర్ కండిషనర్ల వంటి సౌందర్య సాధనాల తయారీలో ఉపయోగిస్తారు.
- తోళ్లు, వస్త్ర తయారీ పరిశ్రమల్లో
- అనేక మందుల తయారీలో Solventగా వాడతారు.
- సిరా, రంగుల(dye's) తయారీలో ఉపయోగిస్తారు.
- ఎలక్ట్రోప్లేటింగ్, రసాయన పరిశ్రమల్లో వాడతారు
- ప్లాస్టిక్ పరిశ్రమల్లో వినియోగిస్తారు.

ప్రవీణ్ దత్తు
అధ్యాపకులు, ఎల్.హెచ్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం.




కాంపిటీటివ్ కౌన్సెలింగ్

పోటీపరీక్షలకు సంబంధించి సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగానికి ఎలా సిద్ధమవాలి?
- ఎస్.మధుప్రియ, హైదరాబాద్

తొలుత ఎస్ అండ్ టీలోని అనేక విభాగాలు, వాటి పరిధి గురించి తెలుసుకోవాలి. ఎస్ అండ్ టీలోని ముఖ్యాంశాలు.. అంతరిక్షం (స్పేస్), రక్షణ రంగం (డిఫెన్స్), శక్తి రంగం (ఎనర్జీ), అణుశక్తి (న్యూక్లియర్ ఎనర్జీ), బయోటెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), నానో టెక్నాలజీ, రోబోటిక్స్, బయో మెడికల్ ఇంజనీరింగ్.

- అంతరిక్ష రంగంలో భారత అంతరిక్ష కార్యక్రమం, అంతర్జాతీయ అంతరిక్ష కార్యక్రమం అనే ఉప అంశాలున్నాయి. భారత అంతరిక్ష కార్యక్రమం ప్రారంభ దశలో అంతరిక్ష మూల పరిశోధనలు



ప్రారంభమైన 1962 నుంచి 1969లో ఇస్రో ఏర్పాటు; 1972లో అంతరిక్ష సంఘం, అంతరిక్ష విభాగం ఏర్పాటు; ఎస్ఎల్‌వీ-3, ఏఎస్ఎల్‌వీ రాకెట్ల అభివృద్ధి; ఆర్యభట్ట, భాస్కర, రోహిణి, యాపిల్ ఉపగ్రహాల ప్రయోగం తదితరాల గురించి చదవాలి. ప్రస్తుతం ఇస్రో.. ఇన్‌శాట్/జీశాట్, ఐఆర్ఎస్, ఐఆర్ఎన్ఎస్ఎస్ వ్యవస్థల్లో ఉపగ్రహాలను రూపొందిస్తోంది. వీటిని ప్రయోగించడానికి పీఎస్ఎల్‌వీ, జీఎస్ఎల్‌వీ రాకెట్లను అభివృద్ధి చేస్తోంది. ఏ రాకెట్‌తో ఏ ఉపగ్రహాన్ని ప్రయోగించారు? ఉపగ్రహం బరువు? తదితర ప్రశ్నలు వస్తాయి. ఇతర అంతరిక్ష ఏజెన్సీలతో భారత్ ఒప్పందాలు, ఇస్రో కేంద్రాల గురించి తెలుసుకోవాలి. చంద్రయాన్-1, మంగళయాన్, ఆస్ట్రోశాట్, భవిష్యత్‌లో నిర్వహించనున్న చంద్రయాన్-2, మానవ సహిత అంతరిక్ష మిషన్ వంటి కార్యక్రమాలపై కూడా అవగాహన అవసరం.
- బయో టెక్నాలజీ రంగంలో క్లోనింగ్, డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్, మూల కణాలు, జన్యు మార్పిడి మొక్కలు, జంతువులు, జీవ ఎరువులు, జీవ క్రిమి సంహారకాలు, బయో ఇన్ఫర్మేటిక్స్, జీవ ఇంధనాలు, టీకాలు, వ్యాధి నిర్ధారణ పద్ధతుల గురించి తెలుసుకోవాలి. వివిధ దేశాల్లో క్లోనింగ్ ద్వారా సృష్టించిన జంతువులు, వాటి పేర్లు, బయోటెక్నాలజీ రంగంలో వివిధ విధానాలను అభివృద్ధి చేసిన శాస్త్రవేత్తలు, భారత్‌లో ఈ రంగంలో పరిశోధన చేస్తున్న సంస్థలు, సాధించిన విజయాలను అభ్యసించాలి.
- శక్తి రంగం విభాగంలో సంప్రదాయ, సంప్రదాయేతర శక్తి వనరులు, దేశంలో వాటి అభివృద్ధి, వినియోగంపై సమాచారం సేకరించాలి.
- రక్షణ రంగానికి సంబంధించి క్షిపణి రకాలు, వాటి పరిధి, శ్రేణిపై ప్రశ్నలు వస్తాయి. యుద్ధ నౌకలు, యుద్ధ విమానాలు తదితర రక్షణ వ్యవస్థలపై, సంబంధిత సాంకేతిక అంశాలపై దృష్టి సారించాలి.
- నానో టెక్నాలజీ, రోబోటిక్స్ లాంటి ఆధునిక టెక్నాలజీ రంగాల్లో ఎక్కువగా ప్రాథమిక అంశాలపై దృష్టి సారించాలి. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కంప్యూటర్స్ అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలి. డిజిటల్ ఇండియా, ఇ-గవర్నెన్స్, ఈ- కామర్స్ వంటి కార్యక్రమాలు, అనువర్తనాలపై దృష్టి సారించాలి. ఎస్ అండ్ టీ రంగంలో సమకాలీన అంశాల కోసం సైన్స్ రిపోర్టర్, వివిధ దినపత్రికల్లోని సైన్స్ కాలమ్స్ నుంచి సమాచారం సేకరించాలి.

గ్రాడ్యుయేట్స్ స్పెషల్

ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్(ఐఎఫ్ఎస్) ఎగ్జామినేషన్.. సివిల్స్ తర్వాత అంత క్రేజ్ ఉన్న పరీక్ష. సివిల్స్‌కు నిర్వహించే ప్రిలిమ్స్ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగానే ఐఎఫ్ఎస్ మెయిన్స్ పరీక్షకు అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలు ఇటీవల వెలువడ్డాయి. అర్హులకు డిసెంబర్ 3 నుంచి ఐఎఫ్ఎస్ మెయిన్ పరీక్షలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఐఎఫ్ఎస్ మెయిన్స్‌లో విజయం సాధించి, తుది దశ ఇంటర్వ్యూకు చేరుకునేందుకు వ్యూహాలు..



ఐఎఫ్ఎస్ ఎగ్జామ్

మెయిన్స్‌లో మెరుపులకు..

ఐఎఫ్ఎస్ వైపు ఎక్కువగా సైన్స్ నేపథ్యమున్న అభ్యర్థులు మొగ్గుచూపేవారు. ప్రస్తుతం ఇంజనీరింగ్ విద్యార్థులూ పోటీపడుతున్నారు. సక్సెస్ రేటు కూడా అన్ని విభాగాల విద్యార్థుల పరంగా ఏటా పెరుగుతోంది.
ఐఎఫ్ఎస్-2017 రిక్రూట్‌మెంట్‌లో భాగంగా సుమారు 110 ఖాళీలను భర్తీ చేయనున్నారు. వీటికోసం నిర్వహించిన ప్రిలిమ్స్‌లో 1353 మంది విజయం సాధించి మెయిన్స్‌కు అర్హత సాధించారు.

ఐఎఫ్ఎస్ మెయిన్స్ స్వరూపం

పేపర్	మార్కులు
1: జనరల్ ఇంగ్లిష్	300
2: జనరల్ నాలెడ్జ్	300
3: ఆప్షనల్ సబ్జెక్ట్-1; పేపర్-1	200
4: ఆప్షనల్ సబ్జెక్ట్-1; పేపర్-2	200
5: ఆప్షనల్ సబ్జెక్ట్-2; పేపర్-1	200
6: ఆప్షనల్ సబ్జెక్ట్-2; పేపర్-2	200
మొత్తం మెయిన్ ఎగ్జామినేషన్ మార్కులు	1400

ఇంగ్లిష్... నిర్లక్ష్యం వద్దు

చాలామంది ఇంగ్లిష్ పేపర్‌ను నిర్లక్ష్యం చేస్తుంటారు. ఇది సరికాదు. కాసింత దృష్టి పెట్టి చదివితే మంచి స్కోరు సాధించేందుకు అవకాశమున్న సబ్జెక్టు ఇది. రిపోర్ట్ రైటింగ్, ప్రెసిస్ రైటింగ్ వంటి వాటిని బాగా ప్రాక్టీస్ చేయాలి. కనీసం రెండు రోజులు వీటిపైన దృష్టిపెట్టినా మెరుగైన మార్కులు తెచ్చుకోవచ్చు. ఇంగ్లిష్‌పై దృష్టిసారించక గతంలో చాలా మంది మెరిట్ అభ్యర్థులు 140 మార్కులతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

కరెంట్ అఫైర్స్‌తో కలిపి జీకే

అభ్యర్థులు అత్యంత శ్రద్ధతో దృష్టిసారించాల్సిన పేపర్ జనరల్ నాలెడ్జ్. ఈ పేపర్‌లో హిస్టరీ, పాలిటీ, ఎకానమీ, జాగ్రఫీ తదితర కోర్ సబ్జెక్టులు మొదలు సమకాలీన వ్యవహారాల వరకు వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగేందుకు అవకాశముంటుంది. దీన్ని పరిగణనలోకి తీసుకొని, అభ్యర్థులు ఆయా సబ్జెక్టులకు సంబంధించి బేసిక్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలి. వర్తమాన అంశాలను విశ్లేషించగలిగే నైపుణ్యం అలవరచుకోవాలి.

బేసిక్స్‌పై పట్టు!

అభ్యర్థులు రెండు సబ్జెక్టులను ఆప్షనల్స్‌గా ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. ఒకే స్వరూపమున్న సబ్జెక్టులను రెండు ఆప్షనల్స్‌గా తీసుకోకూడదనే నిబంధన ఉంది. ఉదాహరణకు అగ్రికల్చర్ సబ్జెక్టులను ఒక ఆప్షనల్‌గా ఎంపిక చేసుకున్న అభ్యర్థులు రెండో ఆప్షనల్‌గా అగ్రికల్చరల్ ఇంజనీరింగ్‌ను ఎంపిక చేసుకునేందుకు వీల్లేదు. కాబట్టి అభ్యర్థులు తప్పనిసరిగా ఒక ఆప్షనల్‌ను తమ అకడమిక్ నేపథ్యంతో సంబంధమున్న సబ్జెక్టుల నుంచి ఎంపిక చేసుకుంటారు. మరొకటి కొత్త సబ్జెక్టు. ఆప్షనల్ సబ్జెక్టుల ప్రిపరేషన్ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. బేసిక్స్, కాన్సెప్టులు, ఫార్ములాలు, సిద్ధాంతాలపై అవగాహన పెంపొందించుకోవాలి. ముఖ్యాంశాలపై పట్టు సాధించాలి.

గత ప్రశ్నపత్రాల సాధన

గతంలో కంటే ఈసారి సివిల్స్ మెయిన్స్‌కు, ఐఎఫ్ఎస్ మెయిన్స్‌కు మధ్య సమయం ఎక్కువగా ఉంది. ఇది అభ్యర్థులకు చక్కటి అవకాశం. దీన్ని సద్వినియోగం చేసుకోవాలి. గత ప్రశ్నపత్రాలను ప్రాక్టీస్‌చేయడం ద్వారా విజయానికి మార్గం వేసుకోవచ్చు. గత పదేళ్ల ప్రశ్నపత్రాలను ప్రాక్టీస్ చేయాలి.

- ప్రిపరేషన్ సమయంలో అప్లికేషన్ ఓరియెంటేషన్‌కు ప్రాధాన్యమివ్వాలి. ఒక సబ్జెక్టుకు సంబంధించి బేసిక్స్, కాన్సెప్టులపై పట్టు సాధిస్తూనే వాటిని వాస్తవ పరిస్థితుల్లో అన్వయించే విధంగా నైపుణ్యం సొంతం చేసుకోవాలి.
- 'ప్రశ్న - సమాధానం' కోణంలో స్వయంగా విశ్లేషించుకునే లక్షణాన్ని అలవరచుకోవాలి. దీని వల్ల తాము సదరు సబ్జెక్ట్, టాపిక్ పరంగా ఏ స్థాయిలో ఉన్నామో తెలుసుకునే వీలు లభిస్తుంది. అదే విధంగా తాము మెరుగుపరచుకోవాల్సిన నైపుణ్యాలపైనా అవగాహన వస్తుంది.

అన్నింటికీ సమయం కేటాయించేలా

ప్రిపరేషన్ సమయంలో అన్ని సబ్జెక్టులకు సమయం కేటాయించేలా టైంటేబుల్ రూపొందించుకోవాలి. కనీసం రోజుకు పది గంటలు చదివేలా చూసుకోవాలి. అంతేకాకుండా ప్రతి సబ్జెక్టుకు నిర్దిష్టంగా సమయం కేటాయించుకొని, ఆ సమయంలోపు దాన్ని పూర్తిచేసి, వెంటనే మరో సబ్జెక్టుపై దృష్టిసారించాలి.

సివిల్స్‌లోనూ..

అధిక శాతం మంది అభ్యర్థులు ఐఎఫ్ఎస్‌తో పాటు సివిల్స్‌పైనా దృష్టిసారిస్తున్నారు. ఈ క్రమంలో ఆప్షనల్ పరంగా రెండు పరీక్షలకు ఒకే సబ్జెక్టును ఎంపిక చేసుకుంటే, రెండు పరీక్షల సిలబస్‌ను బేరీజు వేసుకుంటూ ప్రిపరేషన్ సాగించాలి.

- ప్రిలిమ్స్‌లో విజయం సాధించిన వారు యూపీఎస్సీ ఆన్‌లైన్ అప్లికేషన్ పోర్టల్ ద్వారా డీఏఎఫ్ (డిటైల్డ్ అప్లికేషన్ ఫార్మ్)ను పూర్తిచేయాలి.
- **డీఏఎఫ్ దరఖాస్తు తేదీలు:** సెప్టెంబర్ 7-సెప్టెంబర్ 20.
- **వెబ్‌సైట్: www.upsc.gov.in**
- **ఇంటర్వ్యూ:** మెయిన్ ఎగ్జామినేషన్‌లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు మలిదశలో 300 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహించి, తుది జాబితా విడుదల చేస్తారు.

ఐఎఫ్ఎస్-2016 కటాఫ్ మార్కులు

దశ	జనరల్	ఓబీసీ	ఎస్సీ	ఎస్టీ
మెయిన్ (1400)	580	485	493	435
ఫైనల్ (1400+300)	841	781	742	764

గత ప్రశ్నపత్రాల సాధనతో ఎంతో మేలు



"ఐఎఫ్ఎస్ మెయిన్స్‌కు సంబంధించి గత ప్రశ్నపత్రాల సాధనతో 90 శాతం మేర సన్నద్ధత లభిస్తుందని చెప్పొచ్చు. పదేళ్ల ప్రశ్నపత్రాలను ప్రాక్టీస్ చేయడం ద్వారా మెయిన్స్‌లో విజయావకాశాలను ఖాయం చేసుకోవచ్చు. ఈసారి సివిల్స్, ఐఎఫ్ఎస్ మెయిన్స్ పరీక్షల మధ్య వ్యవధి ఎక్కువగా ఉంది. ఇది అభ్యర్థులకు చక్కటి అవకాశం. సైన్స్ సబ్జెక్టులను ఆప్షనల్‌గా ఎంచుకునే వారు ఎక్కువ మార్కులు పొందే వీలుంది.

- బి.సునీల్ కుమార్ రెడ్డి, ఐఎఫ్ఎస్-2015 విజేత.

సెక్యూరిటీ గార్డు తనయుడు
సీఏ టాపర్

చార్టర్డ్ అకౌంటెన్సీ(సీఏ).. విజయావకాశాలు తక్కువగా ఉండే కోర్సు! అందుకే దీని పట్ల విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నా చేరేందుకు ధైర్యం చూపేవారు తక్కువ. కానీ, పటిష్ట ప్రణాళికతో, లక్ష్యాన్ని చేరుకోవాలనే తపనతో చదివితే సీఏ కోర్సు పెద్ద కష్టమేమీ కాదంటున్నాడు తిరుమలశెట్టి పవన్ కుమార్. ఇటీవల వెలువడిన సీఏ ఫైనల్ ఫలితాల్లో అఖిల భారత స్థాయిలో 22వ ర్యాంకు సాధించిన (తెలుగు రాష్ట్రాల్లో టాపర్) పవన్ సక్సెస్ స్పీక్స్..



సక్సెస్ స్పీక్స్

మాది గుంటూరు సమీపంలోని తుర్కపాలెం. నాన్న.. తిరుమలశెట్టి శ్రీనివాసరావు. ఆంధ్రప్రదేశ్ బేవరేజెస్ కార్పొరేషన్‌లో నాలుగో తరగతి ఉద్యోగి(సెక్యూరిటీ గార్డు). అమ్మ.. రమాదేవి. గృహిణి. అన్న.. వెంకటేష్. ఎంబీఏ చదువుతున్నాడు. నేను పదో తరగతి వరకు కేంద్రీయ విద్యాలయంలో చదివాను. పదో తరగతిలో ఉన్నప్పుడు ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు మూర్తి ఇచ్చిన సలహాతో సీఏ చదవాలని నిర్ణయించుకున్నా. 21 ఏళ్లకే దూరవిద్యలో పట్టా, సీఏ కోర్సు పూర్తి చేసే వీలు, ఆకర్షణీయమైన వేతనంతో కొలువులు దక్కించుకునే అవకాశం ఉన్నట్లు తెలియడంతో సీఏ చేయాలనుకున్నా. ఇంట్లో వారితో చెబితే వారు నా ఇష్టానికే ఓటేశారు. దీంతో పదో తరగతి తర్వాత మాస్టర్ మైండ్స్‌లో ఎంఈసీ గ్రూపులో చేరాను. సీఏ కోచింగ్ కూడా ఇక్కడే తీసుకున్నాను.

ఇంటర్‌లో స్టేట్ పదో ర్యాంకు

ఇంటర్(ఎంఈసీ)లో 971 మార్కులు వచ్చాయి. నాది స్టేట్‌లో పదో ర్యాంకు. దీంతో ఆత్మవిశ్వాసం రెట్టింపు అయ్యింది. సీఏను విజయవంతంగా పూర్తి చేయగలననే నమ్మకం ఏర్పడింది. రెట్టించిన ఉత్సాహంతో సీఏ సీపీటీ కోర్సు, సీఏ ఐపీసీసీ కోర్సులు పూర్తి చేశాను.

ప్రిపరేషన్ ఇలా..

సీఏ ఫైనల్ పరీక్షకు ఏడాది ముందు నుంచే సీరియస్‌గా సన్నద్ధత ప్రారంభించాను. 2016, మేలో కోచింగ్‌లో జాయిన్ అయ్యాను. నాలుగు నెలల్లో కోచింగ్ పూర్తయింది. డిసెంబర్ నుంచి రోజుకు 13-14 గంటలు శ్రమించాను. ఈ ఏడాది మేలో పరీక్ష రాశాను. ఇది మొదటి ప్రయత్నమే. ఉత్తీర్ణత సాధిస్తానని అనుకున్నా కానీ, 22వ ర్యాంకు(తెలుగు రాష్ట్రాల్లో టాపర్) వస్తుందని ఊహించలేదు. కోచింగ్.. ప్రిపరేషన్‌కు చాలా ఉపయోగపడింది. సీఏకు కోచింగ్ తప్పనిసరా? అని అడిగితే గైడెన్స్ కోసం తీసుకోవచ్చని సూచిస్తా. ఇక విద్యార్థులు ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) ఇచ్చే ప్రాక్టీస్ మాన్యువల్స్‌ను వీలైనన్ని సార్లు సాధన చేసి, పరీక్షకు హాజరవ్వాలి. వీటికి తోడు ఇన్‌స్టిట్యూట్స్ ఇచ్చే నోట్స్ అత్యంత కీలకం. ఐసీఏఐ అందించే స్టడీ మెటీరియల్‌ను నిర్లక్ష్యం చేయకూడదు.

తీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్నా..

సీఏ ఫైనల్ ప్రిపరేషన్‌లో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వచ్చింది. సిలబస్ ఎక్కువగా ఉండటం, ఎంత చదువుతున్నా తరగడం లేదనే ఆందోళనతో ఒత్తిడికి గురయ్యాను. ఒకానొక దశలో ఎందుకు చేరానా అని అనుకున్నా. అలాంటి సందర్భాల్లో ఒకరోజు పాటు చదవడం ఆపేసేవాడిని. ఇంట్లో వారు ధైర్యం చెప్పేవారు. వారు ఇచ్చిన భరోసాతో ప్రిపరేషన్‌లో ముందడుగు వేశాను. క్రికెట్ ఆడటం, సంగీతం వినడం లాంటి పనులతో కాసింత ఒత్తిడి తగ్గించుకునే ప్రయత్నం కూడా చేశా. సీఏలో చేరే విద్యార్థులు సిలబస్, పరీక్ష విధానం పూర్తిగా తెలుసుకొని కోర్సులో చేరడం మేలు. కెరీర్ ఆకర్షణీయంగా ఉన్నా కోర్సు క్లిష్టత స్థాయిని అర్థం చేసుకోవాలి. కోర్సు పూర్తిచేయడానికి చెమటోడ్చాల్సి ఉంటుందనే విషయాన్ని గుర్తెరిగి నిర్ణయం తీసుకోవాలి. అన్నింటి కంటే ముఖ్యంగా కుటుంబం మద్దతు లేకపోతే సీఏ సాధించడం కష్టమవుతుంది.

సోషల్ మీడియా.. తాజా సమాచారం కోసమే..

ప్రిపరేషన్ సమయంలో టెక్నాలజీకి దూరంగా ఉండాల్సిన అవసరం లేదు. అయితే ఎంత వరకు ఉపయోగమో ఆ మేరకే వాడుకోవాలి. సోషల్ మీడియాను కేవలం ఎడ్యుకేషన్ సంబంధిత సమాచారం కోసమే ఉపయోగించుకోవాలి. సీఏ సంబంధిత ఫేస్‌బుక్ పేజీల ద్వారా సదరు రంగంలో జరుగుతున్న తాజా పరిణామాలను తెలుసుకునేందుకు వీలుంటుంది.

ఉద్యోగంలో చేరతా..

ప్రస్తుతం ఉద్యోగంలో చేరడాన్ని లక్ష్యంగా నిర్దేశించుకున్నాను. ఈ నెల 20 నుంచి క్యాంపస్ ఇంటర్వ్యూలు ఉన్నాయి. ఏదైనా మంచి కంపెనీలో ఉద్యోగం సాధిస్తాననే నమ్మకం ఉంది. ప్రభుత్వ శాఖల్లో అవకాశాలు పొందేందుకు ప్రయత్నిస్తున్నాను. నా వయసు 21 ఏళ్లే కాబట్టి కొంత పని అనుభవం తర్వాత సివిల్స్‌కు ప్రిపరేషన్ ప్రారంభించాలనే ఆలోచన కూడా ఉంది.

బులెటిన్ బోర్డ్

బెల్‌లో 16 అసిస్టెంట్ ఇంజనీర్ ఖాళీలు

బెంగళూరులోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్-బెల్).. 16 సీనియర్ అసిస్టెంట్ మేనేజర్ ఖాళీల భర్తీకి తగిన అర్హతలున్న మాజీ సైనికోద్యోగుల నుంచి నుంచి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టు పేరు: సీనియర్ అసిస్టెంట్ ఇంజనీర్.
వేతనం: రూ.12,600-రూ.32,500.
అర్హతలు: డిప్లొమా (ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/టెలి కమ్యూనికేషన్). అలాగే ఆర్మీ/ఎయిర్‌ఫోర్స్/నేవీలో జేసీవో ర్యాంకు హోదాలో కనీసం 15 ఏళ్ల ఉద్యోగానుభవం.
వయోపరిమితి: 2017, సెప్టెంబర్ 1 నాటికి 52 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు నిబంధనలను అనుసరించి వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
ఎంపిక విధానం: రాతపరీక్ష, ఇంటర్వ్యూ.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలి.
దరఖాస్తు కాపీలు చేరడానికి చివరి తేదీ: ఆగస్టు 31, 2017.
వెబ్‌సైట్: www.bel-india.com

ఎన్ఐపీసీసీడీలో 25 ఖాళీలు



న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కోఆపరేషన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్(ఎన్ఐపీసీసీడీ).. 25 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టు పేరు: కన్సల్టెంట్.
వేతనం: రూ.45,000.
అర్హతలు: కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు/పబ్లిక్ సెక్టార్ పరిధిలోని సంస్థల్లో డైరెక్టర్/డిప్యూటీ డైరెక్టర్ హోదాలో పనిచేసి రిటైరైన వారు లేదా మాస్టర్స్ డిగ్రీ (సైన్స్/కామర్స్/సోషల్ సైన్స్) లేదా తత్సమాన విద్యార్హత ఉండి 55 శాతం మార్కులు మించిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. పీహెచ్‌డీ/ఎంఫిల్/ప్రొఫెషనల్/టెక్నికల్ క్వాలిఫికేషన్ అభిలషణీయం.
వయోపరిమితి: 65 ఏళ్లు మించకూడదు.
ఎంపిక విధానం: రాతపరీక్ష, స్కిల్‌టెస్ట్ (ఎంఎస్ వర్డ్, ఎక్సెల్, పవర్‌పాయింట్), ఇంటర్వ్యూ.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలి.
దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: ఆగస్టు 31, 2017.
వెబ్‌సైట్: www.nipccd.nic.in

పోటీ ప్రపంచం.. రోజుకో కొత్త నైపుణ్యం పొందాల్సిన ఆవశ్యకత. అదే సమయంలో ఉద్యోగాన్వేషణలో సరైన వేదికల గురించి అవగాహన తప్పనిసరి. ఈ రెండింటి మధ్య సమతుల్యత ఉంటేనే విజయం. ఈ అవకాశాలను కల్పిస్తూ.. ఉద్యోగార్థులకు, యాజమాన్యాలకు అనుసంధాన వేదికగా నిలుస్తూ.. లక్షల మందికి చేయూతనిస్తున్న నేషనల్ కెరీర్ సర్వీస్ వివరాలు..!

కెరీర్ గైడెన్స్

National Career Service
सही अवसर, सही समय
Right Opportunities, Right Time

ఎన్‌సీఎస్

కేంద్ర కార్మిక శాఖ నేతృత్వంలో ఏర్పాటైన ప్రత్యేక సదుపాయం నేషనల్ కెరీర్ సర్వీస్ సెంటర్. ఇందులో పేరు నమోదు ద్వారా.. యువత తమ అర్హతలకు సరితూగే.. ఉద్యోగాలను అన్వేషించొచ్చు. అకడమిక్ నేపథ్యానికి సంబంధించి క్షేత్ర స్థాయి శిక్షణ తీసుకోవచ్చు.

53 రంగాల్లో..

నేషనల్ కెరీర్ సర్వీస్ ప్రత్యేకత.. జాతీయ స్థాయిలో 53 రంగాల్లో మూడు వేలకు పైగా వృత్తులకు సంబంధించిన అవకాశాలను చూపడం. యాజమాన్యాలు, ఉద్యోగార్థులు అనుసంధానమయ్యేలా ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తేవడం. ఫలితం.. ఉద్యోగార్థులకు ఇటు ప్రభుత్వ, అటు ప్రైవేటు రంగాల్లోని అవకాశాల గురించి తెలుస్తుంది. అప్పటికేవారు అప్‌లోడ్ చేసిన ప్రొఫైల్‌కు అనుగుణంగా.. అర్హతలకు సరితూగే ఉద్యోగాల జాబితాను కూడా సులువుగా వీక్షించొచ్చు.

ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌లతో అనుసంధానం

నేషనల్ కెరీర్ సర్వీస్ మరో ప్రత్యేకత.. జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాల్లో అభ్యర్థుల స్థానికత ఆధారంగా సంబంధిత జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌లతో అనుసంధానం చేసేలా డేటాను మేనేజ్ చేయడం. తద్వారా తక్కువ అర్హతలు(ఉదా: పదో తరగతి, ఇంటర్మీడియెట్ తదితర) ఉన్న అభ్యర్థులకు తమ ప్రాంతంలో ఉన్న సంస్థల్లోనే ఉద్యోగం అన్వేషించే అవకాశం.

జాబ్ ఫెయిర్స్

నేషనల్ కెరీర్ సర్వీస్ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో పలు ప్రాంతాల్లో నిరంతరం జాబ్ ఫెయిర్స్ జరుగుతున్నాయి. ఔత్సాహిక అభ్యర్థులు నేషనల్ కెరీర్ సర్వీస్ ఐడీ ఆధారంగా వీటిలో పాల్గొనొచ్చు. జాబ్‌మేళాకు వచ్చిన కంపెనీల్లో తమ అర్హతలకు సరితూగే సంస్థల ప్రతినిధుల వద్ద నేరుగా జాబ్ అప్లికేషన్ ఇచ్చే అవకాశం కూడా ఉంటుంది.

ప్రధానంగా వృత్తి విద్య

నేషనల్ కెరీర్ సర్వీస్ ప్రస్తుతం అందిస్తున్న సదుపాయాలను పరిగణనలోకి తీసుకుంటే ప్రధానంగా తక్కువ స్థాయి విద్యార్హతల వారిని, వృత్తి విద్య శిక్షణను లక్ష్యంగా చేసుకున్నట్లు చెప్పొచ్చు. నిరుద్యోగ అభ్యర్థులకు శిక్షణ కోణంలో మొత్తం 53 సెక్టార్లలోనూ అధిక శాతం వృత్తి విద్య శిక్షణ (ఉదాహరణకు.. బ్యూటీ కేర్, ఇండస్ట్రియల్ పెయింటర్, ఫ్లోరికల్చర్ తదితర) కోర్సులే ఎక్కువగా ఉన్నాయి.

కౌన్సెలింగ్ సదుపాయం

నేషనల్ కెరీర్ సర్వీస్... కెరీర్ కౌన్సెలింగ్ సదుపాయాన్ని కూడా అందుబాటులో ఉంచింది. ఫలితంగా ఈ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకున్న కెరీర్ కౌన్సెలర్ల జాబితాను పరిశీలించి సంప్రదించే అవకాశం ఉంటుంది. వారి ద్వారా సరితూగే ఉద్యోగాలపై, కొత్తగా పొందాల్సిన నైపుణ్యాల గురించి కూడా అవగాహన కల్పిస్తారు.

శిక్షణ సైతం

నేషనల్ కెరీర్ సర్వీస్ ద్వారా నిరుద్యోగ యువతకు ఆసక్తి ఉన్న రంగాల్లో శిక్షణ సదుపాయం కూడా అందుబాటులో ఉంటోంది. అభ్యర్థులు ఎన్‌సీఎస్ వెబ్‌సైట్ ద్వారా తమ ప్రాంతంలోని స్కిల్ ప్రొవైడర్స్ జాబితాను పరిశీలించి ఇష్టమైన అంశంపై ప్రొవైడర్ వద్ద శిక్షణ పొందొచ్చు.

యాజమాన్యాలకూ అనుకూలంగా

నేషనల్ కెరీర్ సర్వీస్.. ఇటు ఉద్యోగార్థులకే కాకుండా యాజమాన్యాలకు సైతం ఎంతో అనుకూలంగా ఉంటోంది. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా సంస్థలకు ఎంతో ఉపయోగపడుతోంది. నేరుగా నియామకాలు చేపట్టే విషయంలో ఎదురయ్యే వ్యయ, ప్రయాసల నుంచి ఉపశమనం కలుగుతోంది. అప్పటికే ఈ సర్వీస్‌లో రిజిస్టర్ చేసుకున్న అభ్యర్థుల ప్రొఫైల్స్‌ను పరిశీలించడం ద్వారా అర్హులైనవారికి నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించి నియామకాలు ఖరారు చేసే సదుపాయం అందుబాటులో ఉంది. దీనివల్ల ఒక ఖాళీని భర్తీ చేసేందుకు ప్రకటన ఇవ్వడం, దానికి స్పందనగా వచ్చే వందల కొద్దీ దరఖాస్తులను పరిశీలించి షార్ట్‌లిస్ట్ చేయడం వంటి వ్యయ ప్రయాసలు తప్పుతాయనేది నిపుణుల అభిప్రాయం.

వినియోగించుకోవడం ఇలా..

నేషనల్ కెరీర్ సర్వీస్ ద్వారా.. వివిధ రంగాల్లోని ఉద్యోగావకాశాల గురించి తెలుసుకోవడం, శిక్షణ తీసుకోవడం వంటి సదుపాయాలు పొందాలంటే అభ్యర్థులు ముందుగా సదరు వెబ్‌సైట్‌లో తమ ప్రొఫైల్‌ను నమోదు చేసుకోవాలి. ఒకసారి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకున్న అభ్యర్థులు.. తర్వాత అప్‌డేట్ చేసుకునే అవకాశం కూడా ఉంది. పేరు నమోదు తర్వాత నిర్దిష్టంగా ఒక ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు.. ఆ ఉద్యోగం, తమను ఇంటర్వ్యూకు ఎంపిక చేసిన సంస్థల జాబితాను కూడా 'మై ఇంటర్వ్యూస్' ఆప్షన్‌పై క్లిక్ చేయడం ద్వారా తెలుసుకోవచ్చు.

ఎన్‌సీఎస్ యంగ్ ప్రొఫెషనల్స్ స్కీమ్

నేషనల్ కెరీర్ సర్వీస్.. ప్రొఫెషనల్ కోర్సుల అభ్యర్థులకు, ఉన్నత విద్యార్హతలున్న వారికి అందిస్తున్న మరో వినూత్న అవకాశం యంగ్ ప్రొఫెషనల్స్ స్కీమ్. ఏటా రెండంచెల ఎంపిక ప్రక్రియలో యంగ్ ప్రొఫెషనల్స్‌ను ఎంపిక చేస్తారు. వీరు డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ ఆధ్వర్యంలో కనీసం ఏడాదిపాటు విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. ఈ వ్యవధిని మూడేళ్లకు పొడిగించే అవకాశం కూడా ఉంది. యంగ్ ప్రొఫెషనల్స్‌గా ఎంపికైనవారు ఎన్‌సీఎస్ పరిధిలోని మోడల్ కెరీర్ సెంటర్స్‌ను మరింత సమర్థంగా తీర్చిదిద్దడం, జాబ్ మార్కెట్ ట్రెండ్స్‌ను గమనిస్తూ దానికి అనుగుణంగా మోడల్ కెరీర్ సెంటర్స్‌లో మార్పుచేర్పుల గురించి సలహాలు ఇవ్వడం వంటి విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది.



నమోదు: తొలి స్థానంలో గుజరాత్. తర్వాతి స్థానాల్లో తమిళనాడు, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, కేరళ

ఎన్‌సీఎస్-ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ అనుసంధానంతో ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌ల ద్వారా ఉపాధి పొందిన వారి సంఖ్య
27,600

"ఎన్‌సీఎస్‌పై యువతలో అవగాహన పూర్తి స్థాయిలో ఏర్పడలేదు. ఉత్తరాది రాష్ట్రాలు ఈ విషయంలో కొంత ముందంజలో ఉన్నాయి. ఎన్‌సీఎస్ ద్వారా వృత్తి విద్య కోర్సుల్లో శిక్షణ పొందడంతోపాటు ఆన్‌లైన్ విధానంలో ఉద్యోగాన్వేషణ సాగించే అవకాశం లభిస్తుంది.

- టి.వి.ఎల్.ఎన్.రావు, ఏటీఐ, హైదరాబాద్.

సాక్షి ప్రాఫిట్ ప్లస్
సోమవారం 14-8-2017

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
318 ▼	109 ▼
31,214	9,711

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం...
www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (శుక్రవారం ముగింపు)

నాస్‌డాక్	6,257	▲	40
డోజోన్స్	21,858	▲	14
ఎఫ్‌టీఎస్ఈ 100	7,310	▼	80
డాక్స్	12,014	▼	1
షాంఘై	3,210	▼	52
నికాయ్ (10న ముగింపు)	19,730	▼	9

● అమెరికా ● బ్రిటన్ ● జర్మనీ ● చైనా ● జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			● కొనుగోలు	● అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	63.40	65.08
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	81.94	84.93
€	యూరో	ఎస్‌బీఐ	74.34	76.96
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	57.95	59.98
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	49.45	51.25
SS	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	46.36	47.94
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	15.54	18.42
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	15.91	18.60
¥	చైనా యువాన్	థామస్‌కుక్	6.81	11.05

ప్రతినెలా ఆదాయం కోరుకునే పెద్దల కోసం కేంద్రం... 'ప్రధానమంత్రి వయ వందన యోజన' పేరిట ఓ పథకాన్ని తెచ్చింది. ఒకేసారి ఏకమొత్తం పెట్టుబడి పెడితే, దానిపై 8 శాతం వడ్డీ రేటుతో ప్రతి నెలా ఆదాయం వస్తుంటుంది. దీని నిర్వహణ బాధ్యతల్ని ప్రభుత్వరంగ సంస్థ ఎల్ఐసీ చూస్తోంది. అసలు ఈ పాలసీ ప్రయోజనాలేంటి? ఇతర నిబంధనలేంటి? ఇది మంచిదేనా? ఇలాంటి ప్రత్యామ్నాయాలు వేరే కూడా ఉన్నాయా? ఇవన్నీ ఒకసారి చూద్దాం...

- వడ్డీ రేటు తక్కువే; కానీ స్థిరంగా పదేళ్లు
- గరిష్టంగా రూ. 7.5 లక్షలు మాత్రమే పెట్టొచ్చు
- అంటే ఒక కుటుంబానికి నెలకొచ్చేది రూ. 5 వేలే
- ఇది చాలదు కనక దీనిపై ఆధారపడలేం: నిపుణులు
- పోస్టాఫీసు పథకం కొంత బెటర్; వడ్డీ 8.3 శాతం
- కానీ దీన్లో కాలపరిమితి ఐదేళ్లే; తరవాత వడ్డీ మారొచ్చు
- వడ్డీ తగ్గుతున్న ఈ సమయంలో స్థిర రేటు మంచిదే!!




వయ వందన యోజన.. మంచిదేనా?

ప్రధానమంత్రి వయ వందన యోజన పథకం విధి, విధానాలు అన్నీ కూడా ఎల్ఐసీ గత పథకం వరిష్ట బీమా యోజనలో మాదిరిగానే ఉన్నాయి. వరిష్ట బీమా యోజనను 2014 ఆగస్టు నుంచి 2015 ఆగస్టు వరకు ఏడాది కాలం పాటు పెట్టుబడుల కోసం అందుబాటులో ఉంది. దీని స్థానంలో తాజాగా వచ్చిందే వయ వందన యోజన. కాకపోతే వరిష్ట బీమా యోజనలో 9 శాతం వడ్డీ రేటు ఉండగా, తాజా పథకంలో అది 8 శాతంగా మారిపోయింది. ఈ పథకంలో చేరేందుకు 2018 మే 3 వరకు అవకాశం ఉంది. ఇది తక్షణం పెన్షన్‌ను అందించే పాలసీ. పెట్టుబడి పెట్టిన మొత్తంపై 8 శాతం వడ్డీ ప్రకారం ప్రతి నెలా చెల్లింపులు జరుగుతాయి. ఇన్వెస్ట్ చేసిన మరుసటి నెల నుంచే పెన్షన్ అందుతుంది. 60 ఏళ్లు దాటినవారే ఇందులో చేరేందుకు అర్హులు. కాల వ్యవధి పదేళ్లు. కాల వ్యవధి తీరిన తర్వాత పెట్టుబడి పెట్టిన మొత్తాన్ని వెనక్కి ఇచ్చేస్తారు. ఒకవేళ పాలసీదారుడు కాల వ్యవధి తీరక ముందే కాలం చేస్తే, పెట్టుబడి మొత్తాన్ని నామినీకి చెల్లించడం జరుగుతుంది. ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్‌లో కూడా పాలసీని కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించారు. వడ్డీ రేట్లు తగ్గిపోతున్న పరిస్థితుల్లో పదేళ్ల కాలానికి 8 శాతం వడ్డీ రేటు చెల్లింపు హామీ ఇవ్వడం అన్నది ఆకర్షణీయమైనదేనని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే, ఇందులో గరిష్ట పెట్టుబడికి పరిమితి ఉంది కనుక, ఒకరు పూర్తిగా దీనిపైనే ఆధారపడలేని పరిస్థితి ఉన్నట్టు చెబుతున్నారు.



సదుపాయాలు



ప్రతి నెలా లేదా మూడు నెలలు లేదా ఆరు నెలలు, ఏడాదికోసారి పెన్షన్ అందుకునే సౌలభ్యం ఉంది. ప్రతి నెలా పెన్షన్ కోరుకుంటే 8 శాతం, ఏడాదికోసారి పెన్షన్ ఆశిస్తే 8.3 శాతం వడ్డీ ప్రకారం రాబడి ఉంటుంది. ప్రతి నెలా పెన్షన్ వచ్చే ఆప్షన్ కోరుకుంటే కనీసం రూ.1.5 లక్షలు ఇన్వెస్ట్ చేయాలి. అప్పుడు దీనిపై రూ.1,000 పెన్షన్‌గా లభిస్తుంది. గరిష్టంగా రూ.7.50 లక్షలే ఇన్వెస్ట్ చేయడానికి వీలుంది. అప్పుడు నెలవారీ పెన్షన్ రూ.5,000 వస్తుంది. అదే ఏడాదికోసారి పెన్షన్ రావాలనుకుంటే అప్పుడు కనీసం రూ.1,44,578 ఇన్వెస్ట్ చేస్తే చాలు. ఏడాదికి రూ.12,000 చొప్పున పదేళ్ల పాటు చెల్లిస్తారు. గరిష్టంగా రూ.7,22,892 ఇన్వెస్ట్ చేస్తే అప్పుడు ఏటా రూ.60,000 చొప్పున పదేళ్ల పాటు పెన్షన్ వస్తుంది. ఇక్కడ గమనించాల్సిందేమిటంటే... గరిష్ట పరిమితి పాలసీదారుడికి మాత్రమే పరిమితం కాదు. పాలసీదారుడి కుటుంబం మొత్తానికి గరిష్ట పరిమితి వర్తిస్తుంది. అంటే ఇన్వెస్ట్ చేసే వ్యక్తి, జీవిత భాగస్వామి, పిల్లల్ని కలిపి ఒక కుటుంబంగా పరిగణిస్తారు.

రుణం కూడా తీసుకోవచ్చు

ఈ పాలసీలో ఇన్వెస్ట్ చేసిన వారికి ఉన్న మరో సదుపాయం అవసరమైన సందర్భాల్లో రుణం తీసుకోవటం. కాకపోతే ఇందుకోసం మూడేళ్లు వేచి చూడాల్సి ఉంటుంది. పెట్టుబడి మొత్తంపై గరిష్టంగా 75 శాతం వరకు రుణంగా ఇస్తారు. వడ్డీ రేటు 10 శాతం.



వైదొలగటానికీ అవకాశం!

పథకం కాల వ్యవధి పదేళ్లు కాగా, ఈ లోపే తప్పుకునేందుకు ఒక్క అవకాశం ఉంది. పాలసీదారుడు లేదా వారి జీవిత భాగస్వామి ప్రాణాంతక వ్యాధుల బారినపడితే (ఏవన్నది నిర్వచించ లేదు) పెట్టుబడి పెట్టిన మొత్తంలో 98 శాతాన్ని వెనక్కి ఇవ్వడం జరుగుతుంది.



ఈ పథకంలో ఒక లోపం గరిష్ట పెట్టుబడిని రూ.7,50,000 పరిమితం చేయడమే నంటున్నారు విశ్లేషకులు. గరిష్ట పెట్టుబడిపై వచ్చే పెన్షన్ కేవలం రూ.5,000. రిటైర్ అయిన తర్వాత వృద్ధాప్యంలో ఎదురయ్యే ఖర్చులను ఈ మొత్తం తీర్చలేదు. రిటైర్ అయిన తర్వాత తమపై జీవిత భాగస్వామి, మరెవరైనా ఆధారపడి ఉంటే అధిక మొత్తంలో కావాల్సి ఉంటుంది. పైగా దీని గడువు పదేళ్లతో తీరిపోతుంది. ఆ తర్వాత మరో

అనుకూలమేనా..?

పథకం చూసుకోవాల్సిందే. ప్రస్తుతం మార్కెట్లో పెట్టుబడి పెట్టిన వెంటనే తక్షణం పెన్షన్‌ను ఇచ్చే యాన్యుటీ పథకాలపై వడ్డీ రేటు 6–7 శాతం మించి లేదు. ఆ ప్రకారం చూసుకుంటే వడ్డీ రేటు పరంగా ఈ పథకం మెరుగైనదే. బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు ఇచ్చే వడ్డీ రేటు కూడా 7.50 శాతం మించిలేదు. ఇక పోస్టాఫీసు అందించే సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ ఒక్కటే కొంచెం ఆశాజనకంగా కనిపిస్తోంది. ఈ పథకంలో ఒకరు గరిష్టంగా రూ.15 లక్షలు పెట్టుబడి పెట్టొచ్చు. వడ్డీ వార్షికంగా 8.3 శాతం ఉంది. కాకపోతే కాల వ్యవధి ఐదేళ్లు మాత్రమే. ఆ తర్వాత మరో మూడేళ్లు పొడిగించుకునే అవకాశం ఉంది. నెలవారీ పెన్షన్ సదుపాయం ఇందులో లేదు. మూడు నెలలకోసారి మాత్రమే చెల్లిస్తారు. పైగా వయ వందన యోజనలో పదేళ్లూ వడ్డీ రేటు మారదు. కానీ సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ పథకంపై వడ్డీ రేటును కేంద్ర ప్రభుత్వం ప్రతీ మూడు నెలలకోసారి సమీక్షిస్తుంటుంది. ఇటీవలి కాలంలో ఇది క్రమంగా తగ్గుతూ వస్తోంది. దీంతో ఐదేళ్ల పాటు వడ్డీ రేటు మారదు. ఇన్వెస్ట్ చేసిన సమయంలో ఉన్న వడ్డీ రేటే అమలవుతుంది. కానీ, ఆ తర్వాత మరో మూడేళ్లకు పొడిగించుకునే సమయంలో అమల్లో ఉన్న వడ్డీ రేటే వర్తిస్తుంది. వయ వందన యోజనలో ఎక్కువ మొత్తంలో పెట్టుబడికి అవకాశం లేదు కనుక పరిమితి మేరకు ఇన్వెస్ట్ చేసుకుని, అదనంగా సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్‌ను ఎంచుకోవడాన్ని పరిశీలించొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. లేదు కచ్చితంగా ప్రతీ నెలా ఆదాయం రావాలనుకుంటే వయ వందన యోజనతోపాటు బీమా కంపెనీలు ఆఫర్ చేసే యాన్యుటీ పథకాలను పరిశీలించొచ్చు.



యుద్ధ భయాలతో గోల్డ్ రష్..!

- వారంలో 37 డాలర్లు పెరుగుదల
- మళ్లీ డాలర్ ఇండెక్స్ నేల చూపు
- పసిడిది బుల్‌ట్రెండే అంటున్న నిపుణులు

న్యూఢిల్లీ/న్యూయార్క్: అంతర్జాతీయంగా అమెరికా – ఉత్తర కొరియా మాటల 'యుద్ధం' పసిడిపై ప్రభావం చూపుతోంది. తక్షణ తమ పెట్టుబడుల రక్షణకు ఇన్వెస్టర్లు పసిడిని సాధనంగా ఎంచుకుంటున్నారు. ఈక్విటీ మార్కెట్ల నుంచి సైతం డబ్బు పసిడికి వైపునకు తరలుతోందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. న్యూయార్క్‌లోని అంతర్జాతీయ ఫ్యూచర్స్ మార్కెట్– నైమెక్స్‌లో ఆగస్టు 4వ తేదీతో ముగిసిన వారంలో వారం వారీగా 11 డాలర్లు తగ్గి, 1,258 డాలర్లకు చేరిన ఔన్స్ (31.1గ్రా) పసిడి ధర తాజాగా ముగిసిన వారంలో (ఆగస్టు 11) మళ్లీ ఒక్కసారిగా ఊపందుకుని 37 డాలర్ల లాభంతో 1,295 డాలర్ల వద్ద ముగిసింది. ఒక దశలో 1,297 డాలర్లను సైతం దాటింది. భౌగోళిక ఉద్రిక్తతలతోపాటు, డాలర్ ఇండెక్స్ వారీ వారీగా 93.37 డాలర్ల నుంచి 92.99 డాలర్లకు తగ్గడమూ పసిడికి లాభంగా మారింది. అమెరికా వృద్ధి ధోరణులు, ఫెడ్ ఫండ్ రేటు పెంపుపై సైతం అనిశ్చితులు ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పసిడిది బులిష్ ధోరణేననీ, తగ్గినప్పుడల్లా అది కొనుగోళ్లకు అవకాశమనీ నిపుణులు చెబుతున్నారు. పసిడికి 1,240 డాలర్ల వద్ద పటిష్ట మద్దతు ఉందనీ, అటు తర్వాత 1,204 వద్ద మరో మద్దతు లభిస్తుందని వివరిస్తున్నారు. ఇక పై స్థాయిలో కీలక 1,275 డాలర్లు దాటింది కాబట్టి, తరువాత నిరోధం 1,300 డాలర్లని వారి విశ్లేషణ. ఇదీ దాటితో 1,345 డాలర్ల వద్ద మరో నిరోధం ఉందని టెక్నికల్స్ పేర్కొంటున్నాయి. ప్రస్తుత పరిస్థితులు ఇదే విధంగా కొనసాగితే, మరో నెల రోజుల్లో పసిడి 1,390డాలర్లకు చేరుతుందని ఫండమెంటల్స్ వైపు నుంచి అంచనాలూ ఉన్నాయి. 1,204 వరకూ పడిపోయిన పసిడి తిరిగి నెలతిరక్కుండానే 100 డాలర్లు ఎగయడం గమనార్హం.



దేశంలోనూ పరుగే...: అంతర్జాతీయంగా పసిడి పరుగు ధోరణి దేశీయంగానూ స్పష్టంగా కనిపించింది. ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్ మారకంలో రూపాయి విలువ వారం వారీగా భారీగా 63.75 (రూ.1.71) నుంచి 64.05కు బలహీనపడ్డమూ దేశీయంగా పసిడి పరుగుకు కొంత కారణమైంది. ఈ నేపథ్యంలో దేశీయ ఫ్యూచర్స్ మార్కెట్– మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్‌లో పసిడి వారంలో భారీగా రూ.897 పెరిగి రూ.29,203కి చేరింది. ఇక దేశీయ డిమాండ్ తోడు కావడంతో ముంబై ప్రధాన మార్కెట్‌లో వారం వారీగా పసిడి 99.9 స్వచ్ఛత 10 గ్రాముల ధర రూ.520 ఎగసి రూ.29,210కి చేరింది. ఇక 99.5 స్వచ్ఛత విషయంలో ధర ఇదే స్థాయిలో పెరిగి రూ. 29,060కు చేరింది. వెండి కేజీ ధర కూడా భారీగా 1,160 పెరిగి రూ. 39,110కి చేరింది.



అప్పు కోసం యాప్ చాలు!

లేదంటే ఏటీఎంకు వెళితే సరి! ● పోటీ నేపథ్యంలో కస్టమర్ల చెంతకే 'రుణ' సేవలు
ప్రైవేటు బ్యాంకులు, ఆర్థిక సంస్థల ఆఫర్ ● వాటితో జతకట్టి స్టార్టప్‌లూ రంగంలోకి...

ఒకప్పుడు రుణం కావాలంటే చెప్పులు అరిగిపోయేలా బ్యాంకులో లేకపోతే ఆర్థిక సంస్థల చుట్టూనో తిరగాల్సి వచ్చేది. కానీ ఆ రోజులు పోయాయి. ఇప్పుడంతా 'రుణం తీసుకోండి' అంటూ వెంటపడే రోజులు. 'బ్యాంకు వరకూ రావక్కర్లేదు ఏటీఎం మెషీన్ నుంచే దరఖాస్తు చేసుకుంటే చాలు. అదే రోజు రుణం మొత్తం ఖాతాలో జమ అవుతుంది' ఇదీ తాజాగా బ్యాంకు లిస్తున్న ఆఫర్. మీ దగ్గర స్మార్ట్‌ఫోన్ ఉంటే చిటికెలో రుణాలిచ్చే ఫైనాన్షియల్ యాప్స్ కూడా ఎన్నో వచ్చేశాయి. ఆ వివరాలివిగో...

ఏటీఎంల నుంచే...

ప్రైవేట్ రంగంలో అతిపెద్ద బ్యాంకు ఐసీఐసీఐ... ఇటీవలే ఏటీఎంల ద్వారా రూ.15 లక్షల వరకు వ్యక్తిగత రుణాలను మంజూరు చేసే వినూత్న విధానాన్ని ప్రారంభించింది. కాకపోతే అందరికీ కాకుండా తన బ్యాంకులో వేతన ఖాతాలున్న ఎంపిక చేసిన కొందరికే తొలుత దీన్ని పరిమితం చేసింది. రుణాలను తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని సూచించే క్రెడిట్ స్కోరు మెరుగ్గా ఉన్నవారికి ఈ అవకాశం కల్పించింది. తర్వాత కాలంలో మరింత మందికి ఈ విధంగా రుణాలు మంజూరు చేసే అవకాశాన్ని పరిశీలిస్తామనీ తెలిపింది. అర్హత కలిగిన వారు ఏటీఎంలో ఏదైనా లావాదేవీ నిర్వహించిన తర్వాత స్క్రీన్‌పై రుణానికి సంబంధించిన సందేశం కనిపిస్తుంది. ఓకే చెబితే చాలు! కస్టమర్ ఖాతాలో రుణం జమవుతుంది. ఏటీఎం స్క్రీన్‌పైనే రుణ వడ్డీ రేటు, ఈఎంఐ, ప్రాసెసింగ్ ఫీజు వివరాలన్నీ కనిపిస్తాయి. ఇక హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సైతం నెట్‌బ్యాంకింగ్ నుంచే పర్సనల్ లోన్ తీసుకునే సదుపాయాన్ని అందిస్తోంది. బ్యాంకుల్లో రుణం లభించాలంటే క్రెడిట్ స్కోరు మెరుగ్గా ఉండాలన్న విషయాన్ని మర్చిపోకూడదు. ఒకవేళ మీకు క్రెడిట్ హిస్టరీ లేకున్నా, లేదా బ్యాంకుతో దీర్ఘకాలిక అనుబంధం లేకున్నా సులభంగా రుణం కావాలనుకున్నా స్టార్టప్ యాప్‌లను సంప్రదించాల్సిందే. ఎర్లీశాలరీ డాట్ కామ్, లోన్‌ట్యాప్ ఇటువంటివే.

యాప్ ఉంటే చాలు

ఎటువంటి రుణ చరిత్రలేని కస్టమర్లను స్టార్టప్‌లు తమ వ్యాపార విస్తరణకు ప్రధాన లక్ష్యంగా చేసుకుంటున్నాయి. కాకపోతే వివిధ రకాల అంశాల ఆధారంగా రుణ అర్హతను తేల్చేస్తాయి. దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించడం, స్నేహితుల జాబితా, వారి ఖర్చుల తీరు, బ్యాంకు ఖాతా స్టేట్‌మెంట్ ఆధారంగా ఆర్థిక సామర్థ్యం, చరిత్రను విశ్లేషించి చూస్తాయి. ఎర్లీశాలరీ డాట్‌కామ్ అయితే ఒక రోజు నుంచి ఒక నెల కాలానికి పర్సనల్ లోన్స్‌ను మంజూరు చేస్తోంది. యాప్ ద్వారా రుణ దరఖాస్తును పూర్తి చేసి, కేవైసీ పత్రాలను జత చేసిన తర్వాత, అర్హత ఉంటే కొన్ని గంటల్లోపే రుణం మంజూరు అవుతుంది. కేవైసీ అన్నది మొదటిసారి మాత్రమే. ఒకసారి కేవైసీ ఇచ్చి, పర్సనల్ లోన్ తీసుకుని ఉన్నవారు, ఆ తర్వాత ఎప్పుడు రుణం కావాలన్నా అప్పటికప్పుడే పొందొచ్చు. దరఖాస్తుదారుల్లో 35% మంది కొత్తగా రుణాలు తీసుకుంటున్నవారే ఉంటున్నారని ఎర్లీశాలరీ సహ వ్యవస్థాపకుడు మెహరోత్రా తెలిపారు. ఇక లోన్‌ట్యాప్ అయితే రూ.5 లక్షల్లోపు రుణం ఆఫర్ చేస్తోంది. ఒక రోజు నుంచి ఐదేళ్ల వ్యవధికి రుణాన్ని తీసుకోవచ్చు. ఈ సంస్థ అందించే రుణం క్రెడిట్ కార్డును పోలి ఉంటుంది. రుణం తీసుకున్న తర్వాత కనీస మొత్తం చెల్లించి, మిగిలిన రుణంపై వడ్డీ చెల్లిస్తే సరిపోతుందని లోన్‌ట్యాప్ సీఈవో సత్యం తెలిపారు.



ఇతర సంస్థలు సైతం

ఇక క్యుబెరా డాట్ కామ్ వంటి మధ్యవర్తిత్వ సంస్థలు కూడా ఉన్నాయి. ఈ సంస్థ ఆర్‌బీఎల్ బ్యాంక్, పేసెన్స్‌తో జత కట్టి రుణాలను ఆఫర్ చేస్తోంది. ఇండియా ఇన్ఫోలైన్ ఫైనాన్స్ కూడా ఈ తరహాలోనే పనిచేస్తోంది. క్యుబెరా, పేసెన్స్ సంస్థల నుంచి రుణాలు తీసుకుంటున్న వారిలో పెద్ద బ్యాంకుల ఖాతాదారులు సైతం ఉంటున్నారు. రుణ మంజూరులో ఉన్న వెసులుబాటే అందుకు కారణం. ఒకసారి కస్టమర్‌కు రుణాన్ని మంజూరు చేసి వారితో అనుబంధం ఏర్పడితే ఇక ఆ తర్వాత ఇన్‌స్టంట్‌గానే రుణాన్ని అందిస్తున్నట్టు పేసెన్స్ వ్యవస్థాపకుడు సయాలి కరంజ్‌కార్ తెలిపారు. అయితే, రుణాలు తీసుకోవడంలో ఉన్న ఈ సౌలభ్యాన్ని చూసి రుణ ఉచ్చులో చిక్కుకోవద్దని ఆర్థిక పండితులు సూచిస్తున్నారు. రుణం చెల్లించడంలో విఫలమైతే అవి క్రెడిట్ బ్యూరోకు సమాచారం చేరవేస్తాయి. దీంతో ఆ తర్వాత ప్రైవేటు సంస్థల వద్ద కూడా రుణం లభించడం కష్టతరమవుతుంది.

అత్యవసరమైతేనే

అత్యవసర పరిస్థితుల్లోనే ఈ తరహా సంస్థల నుంచి రుణాలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అంతేకానీ, సాధారణ ఖర్చుల కోసం రుణాన్ని ఆశ్రయించి చిక్కులు తెచ్చుకోవద్దంటున్నారు. వ్యయాలు నియంత్రించుకోలేని పరిస్థితుల్లోనే సాధారణ వ్యక్తులు ఎక్కువ సందర్భాల్లో ఆర్థిక ఇబ్బందుల్లో పడుతుంటారని హెచ్చరిస్తున్నారు. ఒకసారి రుణం తీసుకున్న తర్వాత మరోసారి తిరిగి రుణం తీసుకోకుండా ఉండడం కష్టమేనని సర్టిఫైడ్ ఫైనాన్షియల్ ప్లానర్ మల్హార్ మజుందార్ పేర్కొన్నారు.



“ విజయం దరికి చేరాలంటే.. కష్టపడాల్సిందే!
-హీథర్ బ్రెస్చ్, మైలాన్ సీఈవో ”

పొదుపు-మదుపు



ఐటీ నోటీసొచ్చిందా? కంగారొద్దు!



- వచ్చిన నోటీసు ఏంటన్నది చూడాలి
- అవసరమైతే ఆధారాలతో రిటర్నులను సవరించొచ్చు
- కొన్ని సందర్భాల్లో ఫీజు, పెనాల్టీ చెల్లించక తప్పదు
- పన్ను వర్తించే ఆదాయం ఉంటే రిటర్నులు తప్పనిసరి

ఈ ఏడాదికి వార్షిక ఆదాయ రిటర్నులను ఫైల్ చేశారా? గడువు అయిపోయింది కనక దాదాపు అందరూ రిటర్నులు వేసే ఉంటారు. అయితే గడువు లోపట రిటర్నులు దాఖలు చేయడం ఒక్కటే కాదు!!, వాటిని తప్పుల్లేకుండా దాఖలు చేయడం కూడా ముఖ్యం. ఇలా చేయకుంటే మీకు ఆదాయపన్ను శాఖ నుంచి నోటీసు రావచ్చు. మరి నోటీసొస్తే కంగారు పడిపోవాలా? అలాంటిదేమీ అక్కర్లేదు. మొదట ఆ నోటీసు ఏ సెక్షన్ కింద జారీ అయిందన్నది పరిశీలించండి. అప్పుడు దానికి ఏ విధంగా స్పందించాలన్నది తెలుస్తుంది. ఆదాయపన్ను చట్టం ప్రకారం సాధారణంగా నోటీసులు జారీ అయ్యే సెక్షన్లు ఇవే....

సెక్షన్ 139 (9)



తప్పులతో రిటర్నులు దాఖలు చేసినట్టయితే సెక్షన్ 139 (9) కింద ఆదాయపన్ను శాఖ నోటీసు జారీ చేస్తుంది. ఆదాయపన్ను రిటర్నులకు (ఐటీఆర్) సంబంధించి పలు పత్రాలున్నాయి. ఒక్కో వర్గం వారికి ఒక్కో తరహా ఐటీఆర్‌ను కేటాయించారు. ఆ వర్గం వారు విధిగా ఆ పత్రంలోనే రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది. అలా కాకుండా ఒకదానికి బదులు మరొక ఐటీఆర్ దాఖలు చేసినట్టయితే నోటీసు జారీ అవుతుంది. అలాగే, కట్టాల్సినంత పన్ను కట్టకపోయినా... తగ్గించిన పన్నుకు సంబంధించి రిఫండ్‌ను క్లెయిమ్ చేసి, సంబంధిత ఆదాయాన్ని చూపకపోయినా.. ఐటీఆర్‌లోని పేరుకు, పాన్ కార్డులో పేరుకు మధ్య పోలిక లేకపోయినా... పన్నులు చెల్లించి ఆ ఆదాయాన్ని రిటర్నుల్లో చూపకపోయినా... అప్పుడు ఈ సెక్షన్ కింద నోటీసు వచ్చే అవకాశం ఉంటుంది.

ఎప్పట్లో స్పందించాలి?

సెక్షన్ 139(9) కింద నోటీసు అందుకుంటే అప్పటి నుంచి 15 రోజుల్లోపల ఐటీ విభాగానికి మీ స్పందన లిఖితపూర్వకంగా తెలియజేయాలి. అంతకుమించి గడువు కావాలంటే స్థానిక అసెసింగ్ అధికారి వద్ద అనుమతి కోరవచ్చు.

ఏం చేయాలి?

ఈ నోటీసు అందుకుంటే ఆదాయపన్ను శాఖ ఈ ఫైలింగ్ సైట్ http://incometaxindiaefiling.gov.in/ కు వెళ్లాలి. సంబంధిత అసెసింగ్ సంవత్సరానికి అమల్లో ఉన్న ఐటీఆర్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆ తర్వాత సెక్షన్ 139(9) కింద జారీ అయిన నోటీసుకు స్పందన అని, అంతకుముందు దాఖలు చేసిన రిటర్నుల్లో తప్పులున్నాయనే ఆప్షన్ ఎంపిక చేసుకోవాలి. అందులో రిఫరెన్స్ నంబర్, అకనాలెడ్జ్‌మెంట్ నంబర్ పేర్కొని, తప్పులను సవరించాలి. ఈ ఫైల్ ఆప్షన్‌లో 'ఈ ఫైల్ ఇన్ రెస్పాన్స్ టు నోటీస్ అజ్ 139(9)' అన్నది సెలక్ట్ చేసుకోవాలి. మీకు వచ్చిన నోటీసులో ఉన్న పాస్‌వర్డ్ సాయంతో డౌన్‌లోడ్ చేసుకున్న పత్రాన్ని తిరిగి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

సెక్షన్ 143(1)

ఇది మీరు దాఖలు చేసిన రిటర్నుల గురించి తెలియజేస్తూ జారీ చేసే నోటీసే. సెక్షన్ 143 (1) కింద మూడు రకాల నోటీసులు అందుకునే అవకాశం ఉంది. 1. రిటర్నులకు సంబంధించి ఫైనల్ అసెస్‌మెంట్‌లో పన్ను లెక్కింపు సరిగ్గానే ఉందని తెలియజేసేది. 2. అధిక పన్ను చెల్లించినట్టు అసెసింగ్ అధికారి భావిస్తే దాన్ని తిరిగి చెల్లించేందుకు వీలుగా జారీ చేసే రిఫండ్ నోటీసు. 3. పన్ను చెల్లింపు తక్కువగా ఉందని భావించినా ఈ సెక్షన్ కింద డిమాండ్ నోటీసు జారీ చేస్తారు. రిటర్నులు దాఖలు చేసిన ఆర్థిక సంవత్సరంలోపు జారీ చేసే అవకాశం ఉంటుంది.

పన్ను బకాయి ఉన్నారంటూ నోటీసు వస్తే 30 రోజుల్లోపు చెల్లించాల్సి ఉంటుంది. రిటర్నుల్లో ఎటువంటి తేడాలు లేకపోతే చేయాల్సింది ఏమీ ఉండదు. మీకు రిఫండ్ రావాల్సి ఉంటే రిటర్నుల్లో పేర్కొన్న బ్యాంకు ఖాతాకు జమ చేస్తారు. ఒకవేళ జమ కాకపోతే అప్పుడు రిఫండ్‌ను తిరిగి జారీ చేయాలని కోరొచ్చు.

ఎన్ని రోజుల్లోపు స్పందించాలి?



సెక్షన్ 143 (1ఏ)

వాస్తవానికి ఇది గతంలో ఉన్న నిబంధన. అయినప్పటికీ కంప్యూటర్ ఆధారిత నోటీసులు చాలా మందికి వస్తున్నాయి. రిటర్నుల్లో ఆదాయానికి సంబంధించి ఇచ్చిన వివరాల్లో వ్యత్యాసం ఉంటే, అలాగే, ఫామ్ 16 వివరాల్లో తేడా ఉన్నా, సెక్షన్80సీ లేదా 6ఏ, ఫామ్ 26ఏఎస్ విభాగాల్లో మినహాయింపులకు సంబంధించిన ఇచ్చిన వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నా వివరాలు కోరుతూ ఈ నోటీసు జారీ చేయడం జరుగుతుంది.

ఎన్ని రోజుల్లోపు...

నోటీసు అందిన తర్వాత 30 రోజుల్లోపు స్పందించాలి. ఈట్యాక్స్ ఫైలింగ్ సైట్‌లో 'ఈ ప్రొసీడింగ్' సెక్షన్‌లోకి వెళ్లి ఐటీ శాఖ లేవనెత్తిన సందేహాలకు సమాధానాలతో పాటు అనుబంధ డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

సెక్షన్ 143 (2)



రిటర్నుల పత్రాల పరిశీలనకు సంబంధించి జారీ చేసే నోటీసు ఇది. ఇందులోనూ మూడు రకాలు ఉన్నాయి. 1. లిమిటెడ్ పర్పస్ స్క్రూటినీ. ఇది పూర్తి స్థాయి పరిశీలనకు సంబంధించిన నోటీసు కాదు. ఒకటి రెండు అంశాలకు సంబంధించి రుజువులు కోరుతూ దాఖలు చేసే నోటీసు. 2. పూర్తిస్థాయి పరిశీలనకు సంబంధించిన నోటీసు ఇది. మీరు దాఖలు చేసిన రిటర్నుల్లో తీవ్ర స్థాయిలో తేడాలు గుర్తిస్తే పూర్తి స్థాయి వివరాలు కోరుతూ జారీ చేసే నోటీసు. లిమిటెడ్ పర్పస్ స్క్రూటినీ, కంప్లీట్ స్క్రూటినీ అన్నవి కంప్యూటర్ జారీ చేసే నోటీసులు. 3. మాన్యువల్ స్క్రూటినీ అన్నది అసెస్‌మెంట్ అధికారి నేరుగా జారీ చేసేది. ఆదాయపన్ను కమిషనర్ ఆమోదం తీసుకున్న అనంతరం దీన్ని జారీ చేస్తారు. అసెస్‌మెంట్ సంవత్సరం ముగిసిన ఆరు నెలల్లోపల ఈ నోటీసులు జారీ చేసే అవకాశం ఉంటుంది.

సెక్షన్ 148

ఆదాయపన్ను రిటర్నుల పత్రాల్లో ఏదైనా ఆదాయాన్ని పేర్కొనకపోతే ఈ సెక్షన్ కింద నోటీసు వస్తుంది. రిటర్నుల్లో చూపించని ఆదాయం రూ.లక్ష లోపు ఉంటే అసెస్‌మెంట్ ఏడాది ముగిసిన తర్వాత నాలుగేళ్లలోపు నోటీసు ఎప్పుడైనా రావొచ్చు. రూ.లక్షకు మించి ఉంటే ఆరేళ్లలోపు ఎప్పుడైనా జారీ చేస్తారు.

ఏం చేయాలి?

ఈ నోటీసు అందితే అసెసింగ్ అధికారి ఆదేశాల మేరకు సంబంధిత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రిటర్నులను మళ్లీ సమర్పించి అవసరమైతే పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఇందుకు 30 రోజుల గడువు.

సెక్షన్ 234(ఎఫ్)

ఆదాయపన్ను చట్టంలో కొత్తగా ప్రవేశపెట్టిన సెక్షన్ ఇది. మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రిటర్నులను జూలై 31లోపు విధిగా దాఖలు చేయాలి. రిటర్నులు దాఖలు చేయకపోతే ఫీజు లేదా పెనాల్టీ విధించే అధికారం ఆదాయపన్ను శాఖకు ఉంటుంది. ''ఇప్పటి వరకు రిటర్నులు దాఖలు చేయకపోతే అసెసింగ్ అధికారి తన విచక్షణ మేరకు రూ.5,000 పెనాల్టీ విధించేవారు. కానీ 2018-19 అసెస్‌మెంట్ సంవత్సరం నుంచి గడువు దాటిన తర్వాత అదే ఏడాది డిసెంబర్ 31లోపు రిటర్నులు దాఖలు చేస్తే రూ.5,000 ఫీజు వసూలు చేస్తారు. ఆ గడువు దాటిన తర్వాత అయితే రూ.10,000 వసూలు చేస్తారు'' అని అశోక్ మహేశ్వరి అండ్ అసోసియేట్స్‌కు చెందిన అమిత్ మహేశ్వరి వెల్లడించారు. అయితే, అదే సమయంలో రిటర్నులు ఆలస్యంగా దాఖలు చేసిన వారి వార్షిక ఆదాయం రూ.5 లక్షల్లోపు ఉంటే పెనాల్టీ గరిష్టంగా రూ.1,000 వరకే ఉంటుందని తెలిపారు.



ఎంత గడువు?

నోటీసులో పేర్కొన్న తేదీన అసెసింగ్ అధికారి ముందు హాజరుకావాల్సి ఉంటుంది. తాము హాజరుకాలేనప్పుడు ప్రతినిధిని పంపించొచ్చు. ఆదాయ, వ్యయాలకు సంబంధించిన అన్ని వివరాలు, డాక్యుమెంట్లతో హాజరుకావాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ విచారణకు డుమ్మా కొట్టకూడదు. అలా డుమ్మా కొట్టిన పక్షంలో అసెసింగ్ అధికారి తానే ఓ నిర్ణయం తీసుకుంటారు. సెక్షన్ 271(1)(బి) కింద రూ.10,000 జరిమానా లేదా సెక్షన్ 276డి కింద విచారించేందుకు అవకాశాలున్నాయి.

● యాప్‌కీ కహానీ...

సీఎన్‌బీసీ

బిజినెస్ న్యూస్, ఫైనాన్షియల్ ఇన్‌ఫర్మేషన్, మార్కెట్ డేటా కోసం చూస్తున్నారా? బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ కోరుకుంటున్నారా? మార్కెట్లకు ఎప్పుడూ టచ్‌లో ఉండాలనుకుంటున్నారా? అయితే సీఎన్‌బీసీ యాప్‌ను ఉపయోగించి చూడండి. ఈ యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

CNBC




ప్రత్యేకతలు

- యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్‌ఫేస్.
- కస్టమైజబుల్ వాచ్‌లిస్ట్ ద్వారా మనకు నచ్చిన స్టాక్స్‌ను ఎప్పటికప్పుడు ట్రాక్ చేయవచ్చు.
- మ్యాడ్ మనీ, ద ప్రాఫిట్, అమెరికన్ గ్రీడ్ వంటి మీకు నచ్చిన ఫేవరేట్ షోలను చూడొచ్చు.
- సీఎన్‌బీసీ టీవీ స్ట్రీమ్ లైవ్ ఆప్షన్ కూడా అందుబాటులో ఉంది.
- రియల్‌టైమ్ స్టాక్ మార్కెట్ కోట్స్, గ్లోబల్ మార్కెట్ డేటాను పొందొచ్చు.
- చార్ట్స్, ప్రి-మార్కెట్, ట్రేడింగ్ డేటా వివరాలు తెలుసుకోవచ్చు.

స్టాక్స్ వ్యూ


సియట్ — కొనొచ్చు



బ్రోకరేజ్ సంస్థ: మోతిలాల్ ఓస్వాల్
ప్రస్తుత ధర: రూ.1,695 ; **టార్గెట్ ధర:** రూ.2,029

ఎందుకంటే: ఆర్‌పీజీ గోయంకా గ్రూప్‌కు చెందిన ఈ కంపెనీ... ఆదాయం పరంగా భారత్‌లో నాలుగో అతి పెద్ద టైర్ల కంపెనీ. రోజుకు 95 వేల టైర్ల ఉత్పత్తి సామర్థ్యం ఉన్న ఈ కంపెనీకి దేశవ్యాప్తంగా పటిష్టమైన డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ఉంది. కంపెనీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక ఆర్థిక ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఆదాయం అంచనాలకు అనుగుణంగా ఉండగా, నికర లాభం, ఇబిటా అంచనాలను అందుకోలేకపోయాయి. ఆదాయం 1% క్షీణించి రూ.1,628 కోట్లకు తగ్గింది. ముడిపదార్థాల వ్యయాలు చెప్పుకోదగ్గ స్థాయిలో పెరగడంతో గత క్యూ1లో రూ.185 కోట్లుగా ఉన్న ఇబిటా ఈ క్యూ1లో రూ.55 కోట్లకు తగ్గింది. ఫలితంగా నికర లాభం రూ.104 కోట్ల నుంచి 99% క్షీణించి రూ.కోటికి పడిపోయింది. సహజ రబ్బరు ధరలు 30%, సింథటిక్ రబ్బర్ ధరలు 50% పెరగడం బాగా ప్రభావం చూపించింది. ఈ ఆర్థిక సంవత్సరం క్యూ2లో ఇప్పటికే సగటు ముడి పదార్థాల వ్యయాలు 10% తగ్గాయి. ఇవి మరింతగా తగ్గే అవకాశాలున్నాయి. దీంతో మార్జిన్లు పుంజుకుంటాయని భావిస్తున్నాం. పంక్చర్ లెస్, మైలేజీ అధికంగా ఇచ్చే వంటి వినూత్నమైన టైర్లను మార్కెట్లోకి తెస్తుండటంతో ప్రయాణికుల సెగ్మెంట్ టైర్ల అమ్మకాలు పెరుగుతాయని అంచనా వేస్తున్నాం. గత ఏడాది సెప్టెంబర్‌లో మార్కెట్లోకి తెచ్చిన ట్రక్, బస్ రేడియల్(టీబీఆర్) టైర్ల సెగ్మెంట్ 70-80 % వృద్ధి సాధించగా, భవిష్యత్తులో మరో 10-15% వృద్ధికి అవకాశాలున్నాయని కంపెనీ అంచనా వేస్తోంది. ముడి పదార్థాలు ధరలు తగ్గుతుండడం, జీఎస్‌టీ అమలు తర్వాత రికవరీ జరిగే అవకాశాలు, చైనా నుంచి దిగుమతయ్యే టైర్లపై యాంటీ డంపింగ్ సుంకం విధింపు కారణంగా దేశీయ టైర్ల కంపెనీల మార్కెట్ వాటా పెరిగే అవకాశాలు.. ఇవన్నీ సానుకూలాంశాలు. రెండేళ్లలో ఆదాయం 8 శాతం, నికర లాభం 17% చొప్పున చక్రగతిన వృద్ధి చెందే అవకాశాలున్నాయి.

ఫ్యూచర్ రిటైల్ — కొనొచ్చు



బ్రోకరేజ్ సంస్థ: యాక్సిస్ డైరెక్ట్
ప్రస్తుత ధర: రూ.443 ; **టార్గెట్ ధర:** రూ.560

ఎందుకంటే: ఫ్యూచర్ రిటైల్ సంస్థ-బిగ్‌బజార్, ఫుడ్‌హాల్, ఫుడ్ బజార్, ఈజీ డే ఫార్మాట్ స్టోర్స్‌ను, ఎఫ్‌బీబీ, హోమ్ టౌన్(హోమ్ అండ్ ఫర్నిషింగ్స్), ఈజోన్(ఎలక్ట్రానిక్స్ రిటైల్) స్టోర్స్‌ను నిర్వహిస్తోంది. 2005-10 కాలంలో భారీగా విస్తరించడం, సంబంధం లేని వ్యాపారాల్లోకి ప్రవేశించిండం వంటి కారణాల వల్ల కంపెనీ రుణ భారం పెరిగిపోయింది. 2011-12 ఏడాది నుంచి పునర్వ్యవస్థీకరణ చేపట్టింది. పాంటలూన్స్ సంస్థను విక్రయించింది. బిగ్‌బజార్ స్టోర్స్‌ను పునర్వ్యవస్థీకరించింది. వీటన్నింటి ఫలితంగా ఆరోగ్యకరమైన ఆర్థిక స్థితిగతులతో.. భారత్‌లో అగ్రస్థాయి మల్టీ ఫార్మాట్ రిటైలర్ కంపెనీగా అవతరించింది. చౌక ధరల్లో ఉత్పత్తులందించే రిటైల్ చెయిన్‌గా 2001లో ప్రారంభమైన బిగ్‌బజార్‌ను పూర్తి స్థాయి వెరైటీ డిపార్టమెంటల్ స్టోర్‌గా పునర్వ్యవస్థీకరించింది. యువతను ఆకర్షించేందుకు బిగ్‌బజార్ జెన్ నెక్స్ట్ పేరుతో కొత్త స్టోర్స్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఫ్యాషన్ బిగ్ బజార్(ఎఫ్‌బీబీ)ను కూడా మారుతున్న ఫ్యాషన్ ట్రెండ్స్‌కు అనుగుణంగా మార్పుచేర్పులు చేసింది. ఈజీ డే, హెరిటేజ్ రిటైల్ స్టోర్స్‌ను కొనుగోలు చేసి, స్మాల్ ఫార్మాట్ స్టోర్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టం చేసుకుంది. స్వంత బ్రాండ్ కొర్యా ఉత్పత్తుల విక్రయాల పెంపుపై దృష్టి సారిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో రూ.1,100 కోట్లుగా ఉన్న నికర రుణ భారం వచ్చే ఏడాది కల్లా పూర్తిగా తగ్గిపోగలదన్న అంచనాలున్నాయి. పాంటలూన్స్‌లో మెజారిటీ వాటాను విక్రయించడం, క్యాపిటల్ ఫస్ట్‌లో పూర్తి వాటాను అమ్మేయడం, జెనరాలి సంస్థతో ఏర్పాటు చేసిన రెండు బీమా జేవీల్లో వాటాలను కూడా విక్రయించి రుణభారాన్ని తగ్గించుకుంది. హోమ్, ఫర్నిషింగ్స్ విభాగం హోమ్ టౌన్‌ను డీమెర్జ్ చేయాలని యోచిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 3.4 శాతంగా ఉన్న ఆపరేటింగ్ మార్జిన్ 2021-22 ఆర్థిక సంవత్సరానికి 5.5 శాతానికి పెరగగలదని అంచనా వేస్తున్నాం.

గమనిక: ఈ కాలమ్‌లో షేర్లపై ఇచ్చిన సలహాలు, సూచనలు, వివిధ బ్రోకరేజి సంస్థలు వ్యక్తం చేసిన అభిప్రాయాలు మాత్రమే.

గతవారం బిజినెస్

సేవింగ్స్‌పై వడ్డీ కోత: యాక్సిస్ బ్యాంక్



యాక్సిస్ బ్యాంక్ పొదుపు ఖాతాలపై వడ్డీ రేటును అరశాతం తగ్గించింది. సేవింగ్స్ అకౌంట్లో డిపాజిట్లు రూ. 50 లక్షల కన్నా తక్కువుంటే ఇకపై 3.5% వడ్డీ రేటు మాత్రమే చెల్లించనుంది. రూ. 50 లక్షలు పైబడిన మొత్తం ఉంటే మాత్రం యథాప్రకారం 4% గానే కొనసాగించనున్నట్లు బ్యాంకు వెల్లడించింది.

ప్రత్యక్ష పన్ను వసూళ్లలో 19 శాతం వృద్ధి

ప్రత్యక్ష పన్ను వసూళ్లు గతేడాది ఇదే కాలంతో పోలిస్తే ఈ ఏడాది ఏప్రిల్-జూలై మధ్య 19 శాతం పెరిగాయి. విలువ రూపంలో ఇది రూ.1.90 లక్షల కోట్లు. 2017-18 మధ్య కాలంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.9.80 లక్షల కోట్లుగా ఉండాలని బడ్జెట్‌లో లక్ష్యించారు. తాజా వసూళ్ల మొత్తం ఇందులో 19.5 శాతంగా ఉంది.

ఆర్‌బీఐ డివిడెండ్ చిక్కి సగమైంది!

కేంద్రానికి ఆర్‌బీఐ చెల్లించే డివిడెండ్ గడిచిన ఆర్థిక సంవత్సరం భారీగా సగానికి సగం పడిపోయింది. ఈ కాలానికి సంబంధించి ఆర్‌బీఐ రూ.30,659 కోట్లు మాత్రమే చెల్లించింది. అంతకు ముందటి ఆర్థిక సంవత్సరంలో ఈ మొత్తం రూ.65,876 కోట్లు.

ఎంసీఎక్స్‌లో బంగారం ఆప్షన్ల కాంట్రాక్టులు

బంగారంపై ఆప్షన్ల కాంట్రాక్టులను ప్రారంభించేందుకు మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)కు సెబీ ఆమోదం తెలిపింది. ''బంగారం ఫ్యూచర్స్‌లో ఆప్షన్ల కాంట్రాక్టులను ప్రవేశపెట్టేందుకు సెబీ నుంచి అనుమతి వచ్చింది. ఇప్పటికే మాక్ ట్రేడింగ్ కూడా నిర్వహించాం. ఇన్వెస్టర్లలో అవగాహన కోసం కార్యక్రమాలు నిర్వహించాం. రానున్న కొన్ని వారాల్లో ఆప్షన్ల కాంట్రాక్టు సైజు, ఇతర వివరాలతోపాటు, ప్రారంభ తేదీని ప్రకటిస్తాం'' అని ఎంసీఎక్స్ ప్రతినిధి గిరీష్‌దేవ్ తెలిపారు.

జారుడు బల్లపైకి పారిశ్రామిక ఉత్పత్తి!



పారిశ్రామిక రంగం ఉత్పత్తి జూన్ నెల్లో అత్యంత నిరాశను మిగిల్చింది. పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ) అసలు వృద్ధిలేకపోగా -0.1 % క్షీణతలోకి జారిపోయింది. అంటే 2016 జూన్ నెల ఉత్పత్తితో పోల్చితే 2017 జూన్‌లో ఉత్పత్తిలో అసలు వృద్ధిలేకపోగా -0.1% క్షీణించిందన్నమాట. 2016 జూన్‌లో వృద్ధి భారీగా 8%గా ఉంది. గడిచిన 12 నెలల కాలాన్ని చూస్తే, 'క్షీణ' ఫలితం ఇదే తొలిసారి. మొత్తం సూచీలో దాదాపు 77% వాటా ఉన్న తయారీ రంగం పేలవ పనితీరును ప్రదర్శించింది.

వాహన విక్రయాలు రయ్ రయ్



ప్యాసింజర్ వాహన విక్రయాల్లో జూలై నెలలో రెండంకెల వృద్ధి నమోదయ్యింది. జీఎస్‌టీ అమలు తర్వాత డీలర్లు స్టాక్‌ను మళ్లీ నింపుకోవడం దీనికి ప్రధాన కారణం. సియామ్ తాజా గణాంకాల ప్రకారం.. ప్యాసింజర్ వాహన విక్రయాలు వార్షిక ప్రాతిపదికన జూలైలో 15.12 శాతం వృద్ధితో 2,59,720 యూనిట్ల నుంచి 2,98,997 యూనిట్లకు పెరిగాయి. కార్ల అమ్మకాలు 8.52 శాతం వృద్ధి చెందాయి. ఇవి 1,77,639 యూనిట్ల నుంచి 1,92,773 యూనిట్లకు ఎగశాయి.

ఆరు కంపెనీలపై ట్రేడింగ్ ఆంక్షలు ఎత్తివేత

పార్శ్వనాథ్ డెవలపర్స్ సహా ఆరు కంపెనీలకు ఊరట దక్కింది. ఈ కంపెనీల షేర్ల ట్రేడింగ్‌పై సెబీ విధించిన ఆంక్షలను స్టే రూపంలో శాట్ పక్కన పెట్టింది. జాబితాలో పార్శ్వనాథ్ డెవలపర్స్, కవిట్ ఇండస్ట్రీస్, పిన్‌కాన్ స్పిరిట్, సిగ్నెట్ ఇండస్ట్రీస్, ఎస్ క్యూఎస్ ఇండియా బీఎఫ్ఎస్ఐ, కెకల్పన ఇండస్ట్రీస్ ఉన్నాయి. ఈ కంపెనీల వాదన వినాలని, వీటి వ్యాపారాలపై దర్యాప్తు నిర్వహించాలని శాట్ ఆదేశించింది. 331 అనుమానిత షెల్ కంపెనీలపై సెబీ ట్రేడింగ్ ఆంక్షలకు ఆదేశించిన విషయం తెలిసిందే.

డీల్స్..



- ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌లో జపాన్‌కి చెందిన సాఫ్ట్‌బ్యాంక్ భారీగా పెట్టుబడులు పెట్టింది. సాఫ్ట్ బ్యాంక్ తన విజన్ ఫండ్ ద్వారా 2.5 బిలియన్ డాలర్లు (సుమారు రూ.16,000 కోట్లు) ఇన్వెస్ట్ చేసింది. తద్వారా ఫ్లిప్‌కార్ట్‌లో అతి పెద్ద ఇన్వెస్టర్లలో ఒకటిగా మారింది.
- భారతి ఎయిర్‌టెల్..తన టవర్ల కంపెనీ భారతి ఇన్‌ఫ్రాటెల్‌లో 3.65 శాతం వాటా (6.5 కోట్ల షేర్లు) విక్రయించి, రూ. 2,570 కోట్ల నిధుల్ని సమీకరించింది.
- సాఫ్ట్‌వేర్ కన్సల్టింగ్ కంపెనీ నెట్‌లింక్స్.. శ్రీవెంకటేశ్వర గ్రీన్ పవర్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్‌లో 51% వాటాను కొనుగోలు చేసింది.
- పీకల్లోతు కష్టాలోఉన్న సహారా గ్రూప్‌కు చెందిన యాంబీ వ్యాలీ ప్రాజెక్ట్‌లో 1.67 బిలియన్ డాలర్ల (దాదాపు రూ. 10,700 కోట్లు) పెట్టుబడికి మారిషస్‌కు చెందిన ఇన్వెస్టర్ రాయలీ పార్ట్‌నర్స్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ ఆఫర్ ఇచ్చింది.
- పెన్నార్ ఇండస్ట్రీస్ తన అనుబంధ కంపెనీ అయిన పెన్నార్ రెన్యువబుల్స్‌లో తనకున్న వాటాను గ్రీన్‌కో సోలార్ ఎనర్జీకి విక్రయిస్తున్నట్టు ప్రకటించింది.

ఐపీవో కాలమ్..



- జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా (జీఐసీ) ప్రతిపాదిత ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్‌కి (ఐపీవో) సంబంధించిన ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను(డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. ఐపీవోలో 12.4 కోట్ల షేర్లను విక్రయించనున్నారు.
- న్యూ ఇండియా అష్యూరెన్స్ (ఎన్ఐఏ) ఐపీవోకు అనుమతి కోరుతూ ముసాయిదా పత్రాలను సెబీ వద్ద దాఖలు చేసింది. ఎన్ఐఏ ఐపీవో ద్వారా కేంద్రం 9.6 కోట్ల షేర్లను, ఎన్ఐఏ సొంతంగా 2.4 కోట్ల షేర్లను ఆఫర్ చేయనున్నాయి.

2017-18 క్యూ1 ఆర్థిక ఫలితాలు

కంపెనీ	నికర లాభం(కోట్లలో) 2017-18	2016-17	వృ/క్షీ(%)	మొత్తం ఆదాయం (కోట్లలో) 2017-18	2016-17	వృ/క్షీ(%)
అమరరాజా బ్యాటరీస్	100	--	-23	1,685	--	15
టాటా స్టీల్	921	-3,183	--	30,973	25,970	19
టాటా కెమికల్స్	298	640	-53	2,667	3,340	-20
జిందాల్ స్టీల్	-420	-1,238	--	6,126	--	19
ఎన్‌సీసీ	63	--	21	2,034	1,930	5
కావేరి సీడ్స్	202	--	31	595	499	19
నాల్కో	129	135	-4	1,997	1,800	11
అరబిందో ఫార్మా	518	--	-11.4	3,678	--	-2.3
ఐషర్ మోటార్స్	459	376	22	2,332	1,801	29
ఎన్‌ఎండీసీ	969	711	36	2,842	1,721	65
ఎస్‌బీఐ	2,006	2,521	- 20	62,911	48,929	29
గోద్రెజ్ ఇండస్ట్రీస్	76	112	-32	2,273	2,126	7
జీవీకే	6.8	-51	--	22	17	--
సెయిల్	-801	-536	--	13,073	10,425	25
జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ	217	365	-40	2,232	2,450	-9
హిందాల్కో	290	294	-1.5	10,663	8,386	27
బీవోబీ	203	424	-52	12,104	11,878	2
ఓబీసీ	-486	101	--	5,204	5,398	-4
అలహాబాద్ బ్యాంక్	29	-565	--	4,969	5,123	-3
కార్పొరేషన్ బ్యాంక్	60	36	67	5,113	5,241	-2
ఐఓబీ	-499	-1,450	--	5,174	5,868	-12
బీహెచ్‌ఈఎల్	80	77	4	5,732	5,820	-2
స్పైస్ జెట్	173	149	16	1,890	1,544	22
హెరిటేజ్ ఫుడ్స్	7.64	16.4	-53	610.74	--	32
టీవీఎస్ మోటార్స్	129	121	7	3,800	3,188	19

సాక్షి




బొమ్మ-బొరుసు

> నాయకత్వ లక్షణాల్లో విలువలు, వ్యక్తిత్వం అనేవి రెండు ప్రధానమైన అంశాలు. ఎవరి జీవితమైనా వీటి ఆధారంగానే నడుస్తుంది.
>
> – ఎల్లెన్ జె కల్‌మన్, అమెరికా బిజినెస్ ఉమెన్



గణాంకాలపై మార్కెట్ దృష్టి..

- భౌగోళిక అంశాలూ కీలకమే: విశ్లేషకుల అంచనా
- స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం సెలవు
- ట్రేడింగ్ నాలుగు రోజులే



ద్రవ్యోల్బణ గణాంకాలు, భౌగోళిక రాజకీయ అంశాలు ఈ వారం స్టాక్ మార్కెట్‌పై ప్రభావం చూపుతాయని నిపుణులంటున్నారు. వీటితో పాటు ప్రపంచ మార్కెట్ల పోకడ, విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడుల సరళి, డాలర్‌తో రూపాయి మారకం కదలికలు, అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరల గమనం, ఈ వారంలో వెలువడే కంపెనీల క్యూ1 ఫలితాలు, రుతుపవనాల విస్తరణ ఈ వారం మన స్టాక్ సూచీల కదలికలను నిర్దేశిస్తాయని వారంటున్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న(మంగళవారం) స్టాక్ మార్కెట్‌కు సెలవు. దీంతో స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ ఈ వారంలో నాలుగు రోజులకు పరిమితం కానున్నది.

క్షీణించిన ఐఐపీ...

గత శుక్రవారం మార్కెట్ ముగిసిన తర్వాత వెలువడిన జూన్ నెల పారిశ్రామికోత్పత్తి గణాంకాలకు(ఐఐపీ) సోమవారం మార్కెట్ ప్రతిస్పందిస్తుంది. తయారీ, క్యాపిటల్ గూడ్స్ రంగాలు క్షీణించడంతో జూన్‌లో పారిశ్రామికోత్పత్తి 0.1 శాతానికి క్షీణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పారిశ్రామికోత్పత్తి క్షీణించడం ఇదే మొదటిసారి. జూలై నెల టోకు ధరల ద్రవ్యోల్బణ గణాంకాలు నేడు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ జరుగుతున్నప్పుడే వెలువడతాయి. రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలు నేడు మార్కెట్ ముగిసిన తర్వాత వస్తాయి. ఇక నేడు (సోమవారం-ఆగస్టు 14న) కోల్ ఇండియా, ఐడీబీఐ బ్యాంక్, టాటా పవర్ కంపెనీలు ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ప్రకటించనున్నాయి.

ఒత్తిడి కొనసాగుతుంది....

డొల్ల కంపెనీలంటూ మూడొందలకు పైగా కంపెనీలపై మార్కెట్ నియంత్రణ సంస్థ, సెబీ ఆంక్షలు విధించడం దేశీయంగా ఇన్వెస్టర్ల విశ్వాసాన్ని దెబ్బతీసిందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ చెప్పారు. సెబీ చర్య సమీప భవిష్యత్తులో లిక్విడిటీపై ప్రభావం చూపనున్నదని ఆయన అభిప్రాయపడ్డారు. అమెరికా-ఉత్తర కొరియాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల ప్రభావం ఈ వారం మార్కెట్‌పై పడనున్నదని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ హెడ్(బిజినెస్, ప్రైవేట్ క్లయింట్ గ్రూప్) వి.కె. శర్మ పేర్కొన్నారు. అమెరికా, ఉత్తర కొరియాల మధ్య మాటల యుద్ధం నేపథ్యంలో గ్లోబల్ ఫండ్స్ తమ పోర్ట్‌ఫోలియోలను రీబ్యాలన్స్ చేస్తాయని, ఫలితంగా మన మార్కెట్లపై కొన్ని రోజుల పాటు ఒత్తిడి ఉంటుందని ఈక్వినామిక్స్ రీసెర్చ్ వ్యవస్థాపకులు జి. చొక్కలింగమ్ పేర్కొన్నారు. కాగా గతవారంలో సెన్సెక్స్ 1,112 పాయింట్లు, నిఫ్టీ 356 పాయింట్లు నష్టపోయాయి.

డెట్‌లో జోరుగా విదేశీ పెట్టుబడులు

విదేశీ ఇన్వెస్టర్లు ఈ నెలలో ఇప్పటిదాకా రూ.10 వేల కోట్లకు పైగా డెట్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేశారు. కీలక రేట్లను ఆర్‌బీఐ తగ్గించడంతో ఈ స్థాయిలో విదేశీ పెట్టుబడులు వచ్చాయని, ఈ ఏడాది జూలైలో ప్రభుత్వ సెక్యూరిటీల్లో ఎఫ్‌పీఐల పెట్టుబడుల పరిమితిని సెబీ పెంచడం కూడా విదేశీ పెట్టుబడుల జోరును పెంచిందని నిపుణులంటున్నారు. అయితే స్టాక్ వేల్యూయేషన్లు అధికంగా ఉండటంతో ఈక్విటీ మార్కెట్ నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు(ఎఫ్‌పీఐ) రూ.2,000 కోట్ల మేర పెట్టుబడులు వెనక్కి తీసుకున్నారు. ఈ ఏడాది ఇప్పటివరకూ డెట్‌లో విదేశీ పెట్టుబడులు రూ.1.24 లక్షల కోట్లకు పెరిగాయి.

ఏసీ ఎక్కడున్నా 18 శాతం జీఎస్‌టీ

రెస్టారెంట్లలో పన్నుపై సీబీఈసీ స్పష్టత



న్యూఢిల్లీ: ఏసీ రెస్టారెంట్లలో జీఎస్‌టీ కింద 18 శాతం పన్ను ప్రస్తుతం అమల్లో ఉండగా, అదే రెస్టారెంట్‌లో ఏసీ లేని విభాగంలో వడ్డించే ఆహారంపైనా, తీసుకెళ్లే పార్సిళ్లపైనా 18 శాతం పన్ను పడనుంది. ఈ విషయాన్ని కేంద్ర ఎక్సైజ్ కస్టమ్స్ మండలి (సీబీఈసీ) స్పష్టం చేసింది. వాస్తవానికి ఏసీ లేని హోటళ్లు, రెస్టారెంట్లలో జీఎస్‌టీ 12 శాతంగా, ఏసీ రెస్టారెంట్లు, లిక్కర్ లైసెన్స్ కలిగి ఉన్న వాటిపై 18 శాతం, 5 స్టార్ హోటళ్లపై 28 శాతం జీఎస్‌టీని ఖరారు చేశారు. ఈ నేపథ్యంలో రెస్టారెంట్, బార్ కలిగి ఉన్న చోట ఏసీ, నాన్ ఏసీ రెండు విభాగాలనూ నిర్వహిస్తుండడంతో పన్ను రేటు ఎంత పడుతుందన్న సందేహాలు ఎదురయ్యాయి. వీటికి సీబీఈసీ స్పష్టత ఇచ్చింది. రెస్టారెంట్‌లో ఎక్కడో ఒక చోట ఏసీ ఉంటే, ఆహారం ఏ విభాగంలో సరఫరా చేశారన్న దానితో సంబంధం లేకుండా 18 శాతం జీఎస్‌టీ వర్తిస్తుందని పేర్కొంది.

జోయాలుక్కాస్ బ్రాండ్ అంబాసిడర్‌గా కాజోల్ దేవగణ్



జోయాలుక్కాస్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికైన కాజోల్. ఆమె పక్కన జోయాలుక్కాస్ గ్రూపు ఈడీ జాన్‌పాల్ అలుక్కాస్, డైరెక్టర్ సోనియా అలుక్కాస్

హైదరాబాద్: ప్రముఖ అంతర్జాతీయ రిటైల్ ఆభరణాల విక్రయ సంస్థ జోయాలుక్కాస్ బాలీవుడ్ నటీమణి కాజోల్ దేవగణ్‌ను తమ బ్రాండ్ అంబాసిడర్(ప్రచారకర్త)గా నియమించుకుంది. ఎన్నో అవార్డులు గెలుచుకుని, అసాధారణ నటిగా పేరొందిన కాజోల్ తమ బ్రాండ్ అంబాసిడర్‌గా తగిన వారని జోయాలుక్కాస్ ఎండీ మిస్టర్ జోయ్ అలుక్కాస్ పేర్కొన్నారు. జోయ్ అలుక్కాస్‌కు ప్రతిరూపంగా ఆమె వ్యవహరించనుండడం సంతోషకరమన్నారు. ఈ సంస్థకు మనదేశం తోపాటు యూఏఈ, బ్రిటన్, అమెరికా, కెనడా, సింగపూర్, మలేషియా, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, బహ్రెయిన్, కువైట్ తదితర దేశాల్లో 140 ఆభరణాల షోరూమ్‌లు ఉన్నాయి.

బ్రోకర్ల నుంచి బాలీవుడ్ వరకు

షెల్ కంపెనీల సాయంతో నల్లధన చలామణీ

సెబీ, దర్యాప్తు సంస్థల నిఘాలో 500 సంస్థలు



న్యూఢిల్లీ: అనుమానిత షెల్ కంపెనీలంటూ 331 లిస్టెడ్ సంస్థలపై ఆంక్షలకు ఆదేశించి సంచలనం సృష్టించిన సెబీ, త్వరలో మరింత మందికి షాక్ ఇవ్వనుంది. బాలీవుడ్ రంగానికి చెందిన వారితో పాటు బ్రోకర్లు, బిల్డర్ల నల్లధన ప్రవాహానికి కొన్ని షెల్ కంపెనీలుగా వ్యవహరించినట్టు సమాచారం. అంతేకాదు, మరో 100కుపైగా అన్‌లిస్టెడ్ కంపెనీలు అక్రమ ధనంతో షేర్ల ట్రేడింగ్‌కు పాల్పడినట్టు సెబీ వర్గాలు తెలిపాయి. 331 లిస్టెడ్ కంపెనీలకు షోకాజు నోటీసుల జారీని సెబీ ప్రారంభించింది. కొన్ని సంస్థలు సెబీ ఆదేశాలకు వ్యతిరేకంగా శాట్‌కు వెళ్లి స్టే తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఆయా సంస్థలపై దర్యాప్తునకు శాట్ కూడా అడ్డుచెప్పలేదు. ప్రముఖ కంపెనీలు సైతం నల్లధన చలామణికి వాహకంగా ఉపయోగపడ్డాయని ఓ ఉన్నతాధికారి పేర్కొన్నారు. అనుమానిత షెల్ కంపెనీల్లో పలువురు చిన్న బ్రోకర్లు ఉన్నారని, పెద్ద బ్రోకరేజీ సంస్థలతో వీటికున్న సంబంధాలపై సెబీ ఆరా తీస్తోందని ఆ అధికారి వెల్లడించారు. మరోవైపు 331 కంపెనీలపై సెబీ ఆంక్షల తర్వాత స్టాక్ మార్కెట్లో భయానక వాతావరణం కల్పించడం వెనుక కొంత మంది బ్రోకర్ల పాత్రపైనా సెబీ పరిశీలన జరుపుతున్నట్టు ఆయన తెలిపారు. మైనారిటీ వాటాదారుల ప్రయోజనాలు కాపాడేందుకు తీసుకున్న చర్య అదని, కానీ వీటిల్లో వాటాలున్న బ్రోకర్లు తమ వాటాలను సొమ్ము చేసుకోవాలని అనుకుంటున్నారని పేర్కొన్నారు.

దర్యాప్తు సంస్థల విచారణ: సెబీ దర్యాప్తులో ఉన్న ఈ కంపెనీలపై ఆదాయపన్ను శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఎస్‌ఎఫ్‌ఐవో కూడా దృష్టి సారించాయి. పెద్ద నోట్ల రద్దు తర్వాత వీటిలో కొన్ని కంపెనీలు భారీ నగదు లావాదేవీలకు పాల్పడినట్టు సైతం సెబీ అనుమానిస్తోంది. దీంతో సెబీ, ఇతర దర్యాప్తు సంస్థలు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోనున్నట్టు ఆ అధికారి తెలిపారు. నియంత్రణ, దర్యాప్తు సంస్థలు సుమారు 500 సంస్థలపై దర్యాప్తు చేస్తున్నాయని, సున్నిత అంశం దృష్ట్యా, దర్యాప్తునకు విఘాతం కలగకూడదన్న ఉద్దేశంతో కొన్నింటి పేర్లను బయటపెట్టలేదని పేర్కొన్నారు.

ఆధార్‌తో 9.3 కోట్ల పాన్‌కార్డుల అనుసంధానం



న్యూఢిల్లీ: రిటర్నుల దాఖలుకు తుది గడువైన ఈ నెల 5 నాటికి ఆధార్‌తో అనుసంధానమైన పాన్ కార్డుల సంఖ్య 9.3 కోట్లకు చేరినట్టు ఆదాయపన్ను శాఖ వెల్లడించింది. మొత్తం 30 కోట్ల పాన్ కార్డుల్లో ఇవి 30 శాతంగా పేర్కొంది. ఈ నెల చివరి వరకు గడువు ఉన్నందున ఆధార్‌తో మరిన్ని కార్డులు అనుసంధానమవుతాయని ఆశాభావం వ్యక్తం చేసింది. ఆధార్‌తో అనుసంధానించుకునేంత వరకు ఆయా రిటర్నులను ప్రాసెస్ చేయడం జరగదని ఓ అధికారి తెలిపారు. ఈ ఏడాది జూలై 1 నుంచి కొత్తగా పాన్ కార్డు తీసుకునే ప్రతి ఒక్కరూ ఆధార్ నంబర్ తప్పనిసరిగా ఇవ్వడంతోపాటు, ఇప్పటికే కార్డులు తీసుకుని ఉన్నవారు రిటర్నుల దాఖలుకు గాను ఆధార్‌తో లింక్ చేసుకోవాలని ఐటీ శాఖ కోరిన విషయం తెలిసిందే.


జీఎంఆర్ ఇన్‌ఫ్రాకు రూ.136 కోట్ల నష్టం

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: జీఎంఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ జూన్ త్రైమాసికం కన్సాలిడేటెడ్ ఫలితాల్లో రూ.136 కోట్ల నికరనష్టం నమోదైంది. గతేడాది ఇదే కాలంలో కంపెనీకి రూ.235 కోట్ల నికర నష్టం వచ్చింది. టర్నోవరు రూ.2,316 కోట్ల నుంచి రూ.3,274 కోట్లకు ఎగసింది. ఎబిటా 11% మెరుగై రూ.845 కోట్లుంది. జేవీ అయిన గోల్డెన్ ఎనర్జీ మైన్స్ నికరలాభం రూ.10 కోట్ల నుంచి రూ.210 కోట్లకు పెరిగింది.

ఈక్విటీ మార్కెట్ల ర్యాలీ కొనసాగుతుంది: ఎడెల్వీజ్

న్యూఢిల్లీ: మనదేశ ఆర్థిక వ్యవస్థ బలమైన దశలోకి అడుగుపెట్టిందని ఎడెల్వీజ్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ నివేదిక పేర్కొంది. దీంతో స్టాక్ మార్కెట్లు, బాండ్లు, కమోడిటీలు ర్యాలీ చేస్తాయని... 2018లో నిఫ్టీ 11,500 పాయింట్లకు చేరుకోగలదని అంచనా వేసింది. వినియోగం, ఎగుమతులు ఆర్థిక వృద్ధికి ప్రధానంగా దోహదపడతాయని తెలిపింది. డీమోనిటైజేషన్ తర్వాత పడిపోయిన వినియోగం.. వేగంగా కోలుకుందని, పెట్టుబడులకు సంబంధించి ప్రభుత్వం నుంచే మద్దతు కొనసాగుతోందని, ఇది చాలదని అభిప్రాయపడింది. స్టాక్ మార్కెట్ల ర్యాలీకి ద్రవ్యోల్బణం తక్కువగా ఉండడం, పొదుపు పెరగడమే కారణంగా పేర్కొంది.

దివిస్ వైజాగ్ విస్తరణకు కేంద్రం ఓకే



హైదరాబాద్: ఔషధ రంగ సంస్థ దివిస్ ల్యాబొరేటరీస్ విశాఖపట్నంలోని బల్క్ డ్రగ్ యూనిట్ విస్తరణ ప్రతిపాదనకు కేంద్ర పర్యావరణ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విస్తరణకు కంపెనీ రూ.100 కోట్లు వ్యయం చేయనుంది. ఇది పూర్తి అయితే కొత్తగా 8,000 మందికి ఉపాధి లభించనుంది. కంపెనీకి ప్రస్తుతం 387 ఎకరాల స్థలం ఉంది. ఆధునీకరణ ప్రాజెక్టుకు అదనంగా 108.59 ఎకరాలను రెండు దశల్లో వాడనుంది.

నేటి బోర్డు మీటింగ్స్

➤ కోల్ ఇండియా ➤ అపోలో హాస్పిటల్స్ ➤ టాటా పవర్ ➤ జేకే టైర్ అండ్ ఇండస్ట్రీస్ ➤ యూనిటెక్ ➤ డీబీ రియల్టీ ➤ ఐడీబీఐ బ్యాంక్ ➤ ఐవీఆర్‌సీఎల్ ➤ జైన్ ఇరిగేషన్ ➤ ఎన్‌బీసీసీ ➤ వీనస్ రెమిడీస్ ➤ గాయత్రి ప్రాజెక్ట్స్ ➤ పెన్నార్ ఇండస్ట్రీస్

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్ /100కు రూ.లలో) 14-8-2017

విజయవాడ	355-00
గోదావరి	355-00
విశాఖ	360-00
చిత్తూరు	380-00
వరంగల్	350-00
ముంబై	388-00
చెన్నై	387-00
నమక్కల్	375-00
13-8-2017 ఫామ్ ధర...	
హైదరాబాద్	348-00
రిటైల్ (ఒక గుడ్డుకు)	4.10
బెంగళూరు	375-00
ఢిల్లీ	370-00
కోల్‌కతా	382-00

మోదీ ఇక ప్రజాకర్షక మంత్రం!

- భారీ సంస్కరణలకు ఇక బ్రేక్...
- పన్నుల భారం తగ్గించే అవకాశం...
- వచ్చే ఎన్నికలకు సమాయత్తం కావడమే లక్ష్యం
- బార్‌క్లేస్ ఇండియా విశ్లేషణ



ముంబై: పెద్ద నోట్ల రద్దు, జీఎస్‌టీ వంటి కీలక సంస్కరణలతో దేశవాసులను ఉక్కిరిబిక్కిరి చేసిన మోదీ సర్కారు.. వచ్చే 2019 సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా ప్రజాకర్షక మంత్రాన్ని జపించనుందా? బార్‌క్లేస్ ఇండియా తాజా నివేదికలో ఇదే అంశాన్ని ప్రధానంగా విశ్లేషించింది. భారీ సంస్కరణలకు ఇక విరామం ఇచ్చి... ఇప్పటివరకూ ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరించే విధంగా ప్రచారం చేసుకునే అవకాశం ఉందని పేర్కొంది. అంతేకాకుండా పన్నుల తగ్గింపు తాయిలాల ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యే ప్రణాళికలను కూడా అమలు చేయొచ్చని ఈ నివేదిక చెబుతోంది.

'2019 ఎన్నికల ప్రచార సన్నాహాల్లో భాగంగా కొత్త సంస్కరణల జోలికి వెళ్లకపోవచ్చు. దీనికంటే ఇప్పటికే మొదలుపెట్టిన పలు మౌలికసదుపాయాల ప్రాజెక్టులు, కీలక సంస్కరణలకు సంబంధించిన విజయాలను ప్రచారం చేసుకోవడంపైనే ప్రధాని నరేంద్ర మోదీ ప్రధానంగా దృష్టిసారించే అవకాశం ఉంది. అదేవిధంగా స్థూల ఆర్థిక అంశాల్లో చట్టపరమైన కొత్త సంస్కరణలు కాకుండా పాలనాపరమైన చర్యలకే ఎక్కువ ప్రాధాన్యం ఇవొచ్చు. 2014లో అధికారం చేపట్టిననాటి నుంచి వరుసగా అనేక భారీ సంస్కరణలను మోదీ సర్కారు అమలు చేసింది. మళ్లీ ఎన్నికలకు రెండేళ్లకంటే తక్కువ వ్యవధే ఉన్నందున రాజకీయంగా ఎత్తుగడల అమలుకు విధానపరంగా మోదీ చర్యలు ఇకపై చాలా ఆచితూచి ఉండొచ్చు. ఇప్పటివరకూ తనపైఉన్న సంస్కరణవాది ముద్రను పక్కనబెట్టి.. బీజేపీ అనుసరిస్తున్న జాతీయవాద అజెండాను మరింత ముందుకుతీసుకెళ్లడంపై మోదీ దృష్టిసారించవచ్చు' అని బార్‌క్లేస్ ఇండియా చీఫ్ ఎకనమిస్ట్ సిద్ధార్థ సన్యాల్ వారాంతపు నివేదికలో విశ్లేషించారు.

ఎన్నికల ప్రచారానికి '3సీ' ఫార్ములా..!

2019 సార్వత్రిక ఎన్నికల ప్రచారం కోసం మోదీ సర్కారు విధాన చర్యల్లో '3సీ' ఫార్ములాను అనుసరించవచ్చని సన్యాల్ చెబుతున్నారు. అవినీతిపై పోరాటం, ప్రస్తుత పాలసీ చర్యలను పూర్తి చేయడం (బ్యాంకుల మొండిబకాయిలకు పరిష్కారం, జీఎస్‌టీని సమర్థంగా తీర్చిదిద్దడం, మౌలిక ప్రాజెక్టుల పూర్తి; తమ సర్కారు తీసుకున్న పలు కీలక విధాన నిర్ణయాలు సామాన్యులకు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎలా ఉపయోగపడ్డాయో వివరించి చెప్పడం... ఈ మూడు అంశాలు ఇందులో ఉంటాయని విశ్లేషించారు. నల్లధనానికి అడ్డుకట్ట వేయడానికి తమ సర్కారు తీసుకున్న చర్యలను(పెద్ద నోట్ల రద్దు ఇతర త్రా చర్యలు) ప్రచారంలో ప్రధానంగా వాడుకునే అవకాశం ఉందని సన్యాల్ పేర్కొన్నారు.

గత వారం హీరోలు

స్టాక్స్	11 ముగింపు	4 ముగింపు	మార్పు(%)
ఎడిల్‌వీస్ ఫైనాన్షి.	237	225	6
క్రాంప్టన్ గ్రీవ్స్ క.	225	214	5
బ్రిటానియా	4,100	3,913	5
బజాజ్ హోల్డింగ్స్	2,505	2,415	4
టాటా స్టీల్	596	575	4
టొరెంట్ పవర్	194	188	3
ఇంద్రప్రస్థ గ్యాస్	1,216	1,182	3
పెట్రోనెట్ ఎల్‌ఎన్‌జీ	212	208	2
జూబిలంట్ ఫుడ్‌వర్క్స్	1,297	1,279	1
బాటా ఇండియా	637	630	1

ఎందుకు పెరిగాయంటే...

ఎడిల్‌వేజ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ డెట్ ఇష్యూలకు క్రిసిల్ సంస్థ ఏ వన్ ప్లస్ రేటింగ్‌ను ఇవ్వడంతో ఎడిల్‌వేజ్ షేర్ 6 శాతం వరకూ దూసుకుపోయింది. క్యూ1 ఫలితాలు అంచనాలను మించడంతో బ్రిటానియా ఇండస్ట్రీస్ షేర్ 5 శాతం వరకూ పెరిగింది. గత క్యూ1లో రూ.1,168 నష్టాలు రాగా, ఈ క్యూ1లో రూ.921 నికర లాభం రావడంతో టాటా స్టీల్ షేర్ 4 శాతం వరకూ లాభపడింది. షేర్ల విభజనకు బోర్డ్ ఆమోదం తెలపడంతో ఇంద్రప్రస్థ గ్యాస్‌షేర్ 3 శాతం పెరిగింది.

గత వారం జీరోలు

స్టాక్స్	11 ముగింపు	4 ముగింపు	మార్పు(%)
నాట్కో ఫార్మా	702	949	-26
డీఎల్‌ఎఫ్	155	190	-18
అదానీ ఎంటర్‌ప్రైజెస్	114	138	-17
అదానీ పవర్	27	33	-17
సీబీఐ	73	87	-16
వెల్‌స్పన్ ఇండియా	70	82	-15
టాటా మోటార్స్	374	435	-14
సుజ్లాన్ ఎనర్జీ	15	18	-14
స్ట్రైడ్స్ షాసున్	875	1,011	-13
గోద్రెజ్ ఇండస్ట్రీస్	563	650	-13

ఎందుకు తగ్గాయంటే...

నికర లాభం రెట్టింపు కావడంతో షేర్ ధర బాగా పెరిగి, ఆ తర్వాత లాభాల స్వీకరణ చోటు చేసుకోవడంతో నాట్కో ఫార్మా షేర్ 26% క్షీణించింది. పర్యావరణవాదుల నుంచి వ్యతిరేకత, బొగ్గు ధరల క్షీణతతో ఆస్ట్రేలియాలోని బొగ్గు ప్రాజెక్టుకు అదానీ గ్రూప్ నిధులు సమీకరించగలుగుతుందా అన్న ఆందోళన కారణంగా అడానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ 17% పడిపోయింది. క్యూ1లో నికర నష్టాలు 2 రెట్లు పెరిగిన నేపథ్యంలో అదానీ పవర్ 17% పడింది.

మల్టీ క్యాప్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయొచ్చా?

ఒక రిటైల్ ఇన్వెస్టర్ పోర్ట్‌ఫోలియోలో ఒక బ్యాలన్స్‌డ్ ఫండ్ తప్పనిసరిగా ఉండాలని మిత్రుడొకరు అంటున్నారు. ఇప్పుడు ఈక్విటీ మార్కెట్ బాగా ఉన్నప్పుడు ఈక్విటీ ఫండ్స్‌లోనే ఇన్వెస్ట్ చేస్తే మంచిదని మరికొందరు అంటున్నారు. నా ఇన్వెస్ట్‌మెంట్స్‌లో కొంత ఈక్విటీ ఫండ్‌లోనూ, మరికొంత బ్యాలన్స్‌డ్ ఫండ్‌లోనూ ఇన్వెస్ట్ చేద్దామనుకుంటున్నాను. అలా కాకుండా మొత్తం ఈక్విటీ ఫండ్‌లోనో, బ్యాలన్స్‌డ్ ఫండ్‌లోనో ఇన్వెస్ట్ చేయమంటారా ? ఇన్వెస్ట్ చేయడానికి కొన్ని మంచి బ్యాలన్స్‌డ్ ఫండ్స్‌ను సూచించండి.
–రవీందర్, విజయవాడ

స్టాక్ మార్కెట్ చక్రీయమైనది. మార్కెట్ పెరుగుదల, పతనం సహజమైన అంశాలు. ఇటీవల కాలంలో ఈక్విటీ ఫండ్స్ మంచి పనితీరు కనబరుస్తున్నాయి. ఇప్పుడు ఈక్విటీ మార్కెట్ బాగా పెరిగిందనే ఒకే ఒక ఉద్దేశంతో ఈక్విటీ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయడం సరైన నిర్ణయం కాదు. సొంత ఇల్లు సమకూర్చుకోవడం, రిటైర్మెంట్ నిధి ఏర్పాటు, పిల్లల పైచదువులు.. తదితర దీర్ఘకాల లక్ష్యాల కోసం దీర్ఘకాలం పాటు (కనీసం ఐదేళ్లకు మించి) ఈక్విటీ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తే మంచి రాబడులు పొందవచ్చు. ఇక రిటైల్ ఇన్వెస్టర్ల పోర్ట్‌ఫోలియోలో ఒక బ్యాలన్స్‌డ్ ఫండ్ తప్పనిసరిగా ఉండాలని మీ మిత్రుడు చెప్పిన మాట నిజమే. దీనికి పలు కారణాలున్నాయి. బ్యాలన్స్‌డ్ ఫండ్స్ స్థిరాదాయ సాధనాల్లో 25 % వరకూ ఇన్వెస్ట్ చేస్తాయి. ఫలితంగా సదరు ఫండ్‌కు మరింత స్థిరత్వం వస్తుంది. ఒక ఏడాది దాటిన బ్యాలన్స్‌డ్ ఫండ్ ఇన్వెస్ట్‌మెంట్స్‌పై ఎలాంటి పన్ను భారం ఉండదు. బ్యాలన్స్‌డ్ ఫండ్‌ను నిర్వహించే ఫండ్ మేనేజర్ ఈ ఫండ్‌ను ప్రతి రోజూ రీబ్యాలన్స్ చేస్తారు. స్టాక్ మార్కెట్ కదలికలకు అనుగుణంగా ఇలా రీబ్యాలన్స్ చేయడం వల్ల బ్యాలన్స్‌డ్ ఫండ్ పనితీరు ఎప్పటికప్పుడు మెరుగవుతుంది. మరో ముఖ్యమైన విషయమేమిటంటే బ్యాలన్స్‌డ్ ఫండ్స్‌లో ఒకేసారి పెద్ద మొత్తంలో ఇన్వెస్ట్ చేయకూడదు. సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్(సిప్)విధానంలో ఇన్వెస్ట్ చేయాలి. ఇక మీరు ఇన్వెస్ట్ చేయడానికి... ఐసీఐసీఐ ప్రుడెన్షియల్, ఫ్రాంక్లిన్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ, టాటా, ఎస్‌బీఐల బ్యాలన్స్‌డ్ ఫండ్స్‌ను పరిశీలించవచ్చు.



ధీరేంద్ర కుమార్
సీఈవో, వ్యాల్యూ రీసెర్చ్

ఎన్‌పీఎస్ (నేషనల్ పెన్షన్ సిస్టమ్) ఫండ్ మేనేజర్‌గా ఎస్‌బీఐను ఎంచుకుందామనుకుంటున్నాను. ఎన్‌పీఎస్ ప్లాన్‌ల విషయమై నా ఇన్వెస్ట్‌మెంట్స్‌ను ఎలా కేటాయించాలి ?
–తులసి, విశాఖపట్టణం

ఎన్‌పీఎస్ ఫండ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్న వివిధ సంస్థల పనితీరుల్లో పెద్దగా తేడాలు లేవు. ఎస్‌బీఐ పనితీరు సమంజసమైన స్థాయిలోనే ఉంది. మీరు మీ ఎన్‌పీఎస్ ఖాతా ఫండ్ మేనేజర్‌గా ఎస్‌బీఐను ఎంచుకోవచ్చు. ఎన్‌పీఎస్‌లో ప్రధానంగా మూడు ప్లాన్‌లు ఉన్నాయి. ఈక్విటీ(ఈ), ప్రభుత్వ బాండ్లు(జి), కార్పొరేట్ బాండ్లు(సి). ఎన్‌పీఎస్ ఈ(ఈక్విటీ) ప్లాన్‌లో గరిష్టంగా 50 శాతం వరకూ ఇన్వెస్ట్ చేయవచ్చు. మీరు 15-20 ఏళ్ల పాటు ఎన్‌పీఎస్‌లో ఇన్వెస్ట్ చేయాలనుకుంటే, మీ ఇన్వెస్ట్‌మెంట్స్‌లో 50 శాతం వరకూ ఈ ప్లాన్‌లో ఇన్వెస్ట్ చేయండి. ఇక ప్రభుత్వ బాండ్లలో 25 శాతం, కార్పొరేట్ బాండ్లలో 25 శాతం చొప్పున ఇన్వెస్ట్ చేయవచ్చు.

మల్టీ క్యాప్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయడం మంచిదా లేక విడివిడిగా లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్‌చేయడం మంచిదా ?
–సిరాజ్, హైదరాబాద్

ఈక్విటీ, డెట్ మార్కెట్లు చక్రీయంగా ఉంటాయి. ఈ మార్కెట్లలో పెరుగుదల, తరుగుదల సహజమైన విషయాలు. అందుకని కొన్నిసార్లు లార్జ్ క్యాప్ ఫండ్స్ మంచి పనితీరు చూపించవచ్చు. ఒక్కోసారి మిడ్ క్యాప్ ఫండ్స్ మంచి లాభాలు సాధించవచ్చు. మరొక్కసారి స్మాల్ క్యాప్ ఫండ్స్ మనం ఊహించని రాబడులనివ్వవచ్చు. అయితే స్టాక్ మార్కెట్ పతన బాటలో ఉన్నప్పుడు మాత్రం స్మాల్ క్యాప్స్ కూడా తీవ్రంగా పతనమవుతాయి. మిడ్ క్యాప్ ఫండ్స్‌పై కూడా తీవ్రమైన ప్రభావమే ఉంటుంది. లార్జ్ క్యాప్స్ మాత్రం ఒకింత తట్టుకోగలుగుతాయి. ఒక వేళ మీరు మల్టీ క్యాప్ ఫండ్‌లో ఇన్వెస్ట్ చేసినట్లయితే,..ఈ మల్టీక్యాప్ ఫండ్ స్మాల్, మిడ్, లార్జ్ క్యాప్ కంపెనీల్లో ఇన్వెస్ట్ చేస్తుంది కనుక, తగిన స్థాయిలో డైవర్సిఫికేషన్ ఉంటుంది. మూడేళ్ల క్రితం మీరు కొంత, కొంత మొత్తాలను లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్‌ల్లో ఇన్వెస్ట్ చేశారనుకుందాం. ఇప్పుడు వాటి రాబడులను పరిశీలిస్తే, స్మాల్, మిడ్ క్యాప్‌ల్లో మీ ఇన్వెస్ట్‌మెంట్స్ రెండు రెట్లు పెరిగి ఉండేవి. ఇక లార్జ్ క్యాప్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఒకటిన్నర రెట్లు మాత్రమే పెరిగేవి. దీంతో స్మాల్, మిడ్‌క్యాప్‌ల్లోనే ఇన్వెస్ట్ చేయడానికి మీరు మొగ్గు చూపేవారు. అయితే 2008 నాటి పతనంలో మిడ్, స్మాల్ క్యాప్ ఫండ్స్ 70-80% వరకూ పతనమయ్యాయి. లార్జ్ క్యాప్ ఫండ్స్ మాత్రం 40-45% రేంజ్‌లోనే నష్టపోయాయి. ఫండ్ మేనేజర్ మంచి సమర్థత గలవాడైతే, మల్టీ క్యాప్ ఫండ్‌లో ఇన్వెస్ట్ చేయడం మంచిది. మీరు కనుక మంచి ఫండ్ మేనేజర్‌ను ఎంచుకోగలిగితే మీరు మల్టీ క్యాప్ ఫండ్‌లో నిరభ్యంతరంగా ఇన్వెస్ట్ చేయవచ్చు. మిడ్/స్మాల్ క్యాప్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయాలనుకుంటే మీరు మార్కెట్‌ను ఎప్పటికప్పుడు క్షుణ్నంగా పరిశీలించాల్సి ఉంటుంది. మీ పోర్ట్‌ఫోలియోను ఎప్పటికప్పుడు రీబ్యాలన్స్ చేయాల్సి ఉంటుంది. రిస్క్‌ను భరించగలిగితే స్మాల్, మిడ్ క్యాప్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయొచ్చు. మార్కెట్లో తీవ్ర ఒడిదుడుకులు చోటు చేసుకున్నప్పుడు మీరు ఇన్వెస్ట్ చేసిన స్మాల్, మిడ్ క్యాప్ ఫండ్స్ పనితీరు తీవ్రంగా ప్రభావితమవుతుందనే విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి. చాలామంది సాధారణ ఇన్వెస్టర్లు డైవర్సిఫికేషన్ నిమిత్తం మల్టీ క్యాప్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తారు. అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకొని ఏ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయాలో నిర్ణయించుకోండి.

సెన్సెక్స్ తక్షణ మద్దతు 30,960 పాయింట్లు

మార్కెట్ పంచాంగం


భారత్‌తోపాటే ప్రపంచవ్యాప్తంగా ఈక్విటీ మార్కెట్లలో రిస్క్ పెరిగిన సాంకేతిక సంకేతాలు కనిపిస్తున్నాయంటూ మూడు వారాలుగా ఈ కాలమ్‌లో హెచ్చరిస్తూవస్తున్నాం. ఆ సంకేతాలకు అనుగుణంగానే గతవారం ప్రపంచ మార్కెట్లలో కరెక్షన్ జరిగింది. ఇతర అంతర్జాతీయ మార్కెట్లకంటే అధిక విలువలకు ట్రేడ్‌అవుతున్న భారత్ సూచీల్లో కరెక్షన్ కాస్త అధికంగా జరిగింది. మన సూచీలు గరిష్ట స్థాయి నుంచి 4.5 శాతం వరకూ పడిపోయాయి. ఇంతటి వేగవంతమైన కరెక్షన్ గత ఏడాదిన్నర కాలంగా ఇదే ప్రథమం. దేశీయంగా మార్కెట్‌ను కదల్చగల చోదకాలు సమీప భవిష్యత్తులో ఏవీ లేనందున, మరో కొద్దివారాలు అంతర్జాతీయ ట్రెండ్‌కు అనుగుణంగా భారత్ మార్కెట్ కదలవచ్చు. ఇక సూచీల సాంకేతిక అంశాల విషయానికొస్తే...

సెన్సెక్స్ సాంకేతికాలు



ఆగస్టు 11తో ముగిసినవారంలో బీఎస్‌ఈ సెన్సెక్స్ 32,396 పాయింట్ల గరిష్టస్థాయి నుంచి గత మార్కెట్ పంచాంగంలో ప్రస్తావించిన 32,100 పాయింట్ల కీలక మద్దతుస్థాయిని కోల్పోయినంతనే వేగంగా 31,128 పాయింట్ల కనిష్టస్థాయికి పతనమయ్యింది. చివరకు అంతక్రితంవారంతో పోలిస్తే 1,112 పాయింట్ల భారీ నష్టంతో 31,214 పాయింట్ల వద్ద ముగిసింది. ఈ వారం మార్కెట్ క్షీణత కొనసాగితే 30,960 పాయింట్ల సమీపంలో తొలి మద్దతు లభ్యమవుతున్నది. ఈ స్థాయిని కోల్పోతే 30,680 పాయింట్లస్థాయికి తగ్గవచ్చు. ఈ స్థాయి సెన్సెక్స్‌కు రానున్న రోజుల్లో కీలకమైనది. ఇది వదులుకుంటే మరింత పతనం వేగంగా సంభవించే ప్రమాదం వుంటుంది. ఈ వారం ప్రస్తుతస్థాయి లేదా 30,960 పాయింట్ల స్థాయిని పరిరక్షించుకోగలిగితే 31,470 పాయింట్ల వరకూ పెరిగే అవకాశం వుంటుంది. ఆపైన ముగిస్తే 31,750 పాయింట్ల వరకూ రిలీఫ్ ర్యాలీ కొనసాగవచ్చు. అటుపైన స్థిరపడితే 31,970 పాయింట్ల స్థాయిని అందుకోవొచ్చు.

నిఫ్టీ తక్షణ మద్దతు 9,640



ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ గతవారం 10,088 పాయింట్ల గరిష్టస్థాయి నుంచి 9,685 పాయింట్ల కనిష్ట స్థాయికి పతనమయ్యింది. చివరకు అంతక్రితంవారంతో పోలిస్తే 356 పాయింట్ల భారీ నష్టంతో 9,711 పాయింట్ల వద్ద ముగిసింది. ఈ వారం మార్కెట్ క్షీణత కొనసాగితే 9,640 పాయింట్ల వద్ద నిఫ్టీకి తక్షణ మద్దతు లభిస్తున్నది. ప్రస్తుత స్థాయి లేదా 9,640 పాయింట్ల మద్దతు స్థాయిని పరిరక్షించుకోగలిగితే నిఫ్టీ 9,780 పాయింట్ల తొలి నిరోధస్థాయివరకూ రిలీఫ్‌ర్యాలీ జరపవచ్చు. ఆపైన ముగిస్తే 9,890 పాయింట్ల వరకూ కూడా ర్యాలీ కొనసాగే ఛాన్స్ వుంటుంది. అటుపైన అవరోధస్థాయి 9,950 పాయింట్లు. ఈ వారం 9,640 పాయింట్ల మద్దతుస్థాయిని కోల్పోయి, ముగిస్తే తదుపరి మద్దతుస్థాయిలు 9,595 పాయింట్లు, 9,530 పాయింట్లు.

– పి. సత్యప్రసాద్

సాక్షి స్పోర్ట్స్

సోమవారం 14-8-2017





ట్రాక్‌పై బోల్ట్ విలవిల

- గాయంతో ఆగిన పరుగు
- పతకం లేకుండానే కెరీర్‌కు వీడ్కోలు

గుండెల్లో 'బోల్ట్' దిగింది!

జీవితంలో రెండు ఘటనలు ఎప్పుడూ జరగవని నమ్మాను... ఒకటి బోల్ట్ ఓడిపోవడం, రెండు బోల్ట్ పరుగు పూర్తి చేయలేకపోవడం... కానీ వారం వ్యవధిలో ఈ రెండింటినీ చూసేశాను... ఒక అభిమాని బాధ ఇది. నంబర్‌వన్‌గా నిలవకుండా మూడో స్థానంలో వచ్చిన రోజే ఆ పరుగు తడబడుతోందని అర్థమైంది. కానీ ఘనమైన ముగింపు ఇచ్చేందుకు మరో అవకాశం ఉందని ప్రపంచం సర్ది చెప్పకుంది. కానీ ఆ వేదన ఇప్పుడు రెట్టింపయింది. బంగారు పతకాన్ని అందుకోవటాన్ని మార్నింగ్ వాక్‌కు వెళ్లినంత సులువుగా మార్చుకున్న ఆ పాదాలు... చివరకు దారి మధ్య లోనే ఆగిపోయాయి. మరో పది అంగల్లో ఎదురుగా లక్ష్యం కనిపిస్తున్నా ఇక నా వల్ల కాదంటూ, అడుగు పడలేదంటూ మొరాయించాయి. అవును...ఉసేన్ బోల్ట్ పరుగు పరాజయంతో ముగిసిపోయింది. ఇక ఈ 'బ్యాటన్'ను ముందుకు తీసుకువెళ్లలేను అన్నట్లుగా కుప్పకూలిపోయి అతను పరుగు చాలించాడు.

ట్రాక్‌కు కళ్లు లేవు... లేదంటే కన్నీరు కార్చేది. పతకానికి నోరు లేదు... ఉంటే గోడు వెళ్లబోసుకునేది. బ్యాటన్‌కు హృదయం లేదు... ఉంటే ద్రవించేది. నిజమే! వాటికి ఇవేవీ లేవు కాబట్టే... బోల్ట్ కథని ఇలా ముగించాయి. పరుగే ప్రాణంగా... పతకమే శ్వాసగా... విజయమే లక్ష్యంగా... ఇన్నాళ్లు సాగిన పయనం చివరకు విషాద గాయంతో ముగిసింది. బోల్ట్ అంటే చిరుత. బోల్ట్ అంటే విజేత. అతని అడుగుల వేగానికి మురిసిపోయిన అథ్లెటిక్స్ ట్రాక్‌లు కూడా ఇకపై వెక్కివెక్కి ఏడుస్తాయేమో!

కానీ నిజం. ఈ వీడ్కోలు బాధించింది. 4X100 మీటర్ల రిలేలో విజయం చేరువైనంతలోపే దూరమైంది. పది సెకన్ల కాలం తీరని వేదనను మిగిల్చింది. పాదాల తాకిడినే మధుర స్పర్శగా భావించే ట్రాక్‌కు గుండె పగిలినంత పనైంది. బరిలోకి దిగితే పతకాల పనిపట్టే ఓ యోధుడి చివరి మజిలీ ఇలా అర్ధంతరంగా ముగిసింది. లక్ష్యం చేరే చివరి అంచెలో రాకాసి గాయం బోల్ట్‌కు అనుకోని విషాదాన్ని మిగిల్చింది. ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌కే ఊహించని మలుపునిచ్చింది.

లండన్: ఒక్క ఉసేన్ బోల్ట్‌నో... కోట్లాది మంది అభిమానుల్నో... ఆతిథ్య వేదికనో కాదు... యావత్ అథ్లెటిక్స్ ప్రపంచాన్నే నిరాశకు గురి చేసిన దృశ్యం ఆవిష్కృతమైంది. బోల్ట్ చివరి పరుగు అనూహ్యంగా ముగిసింది. కళ్లకు అందని విషాదాన్ని మిగిల్చింది. తొడ కండరాల గాయంతో జమైకన్ స్టార్ ట్రాక్ పైనే కూలబడ్డాడు. మెరుపు టైమింగ్‌లతో రికార్డులు బద్దలు కొట్టిన అతని పరుగు అసలు లక్ష్యాన్నే పూర్తిచేయకపోవడం కెరీర్‌లో ఇదే తొలిసారి. చివరిసారి కూడా! క్రీడాలోకమే మూగబోయే రేస్ శనివారం అర్ధరాత్రి జరిగింది. పురుషుల 4X100 మీటర్ల రిలేలో బోల్ట్ పూర్తిగా విఫలమయ్యాడు. ఎప్పట్లాగే నాలుగో రేసర్‌గా బోల్ట్ చివరి అంచెలో ట్రాక్‌పై సిద్ధంగా ఉన్నాడు. సహచరుడు యోహన్ బ్లేక్ నుంచి బ్యాటన్‌ను అందుకున్న బోల్ట్ రివ్వున దూసుకెళ్తున్నాడు. అతని కంటే ముందు ఇద్దరే ఉన్నారు. ఇంకో ఏడెనిమిది సెకన్లలో స్వర్ణం, లేదంటే రజతంతో ముగించే రేసును ఎడమ తొడ కండరాల గాయం మింగేసింది. అంతే బోల్ట్ విలవిలలాడాడు. జమైకన్ ప్రజలు, అభిమానుల 'బోల్ట్... బోల్ట్...' కేకలు ఒక్కసారిగా నిశబ్దాన్ని ఆవహించాయి. రేసు ముగియకుండానే కెరీర్ ముగిసింది. అయ్యో... బోల్ట్‌కు ఏమిటీ విషమ పరీక్ష అంటూ క్రీడాలోకమే నివ్వెరపోయింది. నిజానికి ఈ ప్రపంచ చాంపియన్‌షిప్‌కు బోల్టే సెంటర్ ఆఫ్ అట్రాక్షన్. కెరీర్‌కు ఘనంగా వీడ్కోలు పలకాలనే లక్ష్యంతో బరిలోకి దిగిన బోల్ట్‌పైనే అందరి కళ్లున్నాయి. కానీ ఆ కళ్లే అతని ట్రాక్ విలాపాన్ని చూశాయి.

సరిగ్గా ఐదేళ్ల క్రితం (2012)... ఇదే ఒలింపిక్ స్టేడియంలో బోల్ట్ తన బీజింగ్ (2008) విశ్వరూపాన్ని మరోమారు కళ్లకు కట్టాడు. ట్రిపుల్ గోల్డ్ చాంపియన్‌షిప్‌ను నిలబెట్టుకొని ప్రపంచంలోనే చురుకైన దిగ్గజంగా ఘనతకెక్కాడు. ఇప్పుడు మాత్రం కెరీర్‌ను వీడాల్సిన సమయంలో పతకాన్ని జారవిడుచుకోవాల్సి వస్తుందని ఏ ఒక్కరు కూడా ఊహించి ఉండరు. కానీ ఊహకందనిదే జరిగింది. బోల్ట్ పరుగు పూర్తిచేయకుండానే... టైమింగ్ నమోదు కాకుండానే రేసు ఓటమితో ముగిసింది. భారత కాలమానం ప్రకారం శనివారం రాత్రి 2 గంటల 40 నిమిషాలకు జరిగిన ఈ రిలే రేసులో చిజిందు ఉజా, అడమ్ జెమిలి, డానియెల్ టాల్‌బోట్, నెథనీల్ మిచెల్ బ్లేక్‌లతో కూడిన బ్రిటన్ (37.47 సెకన్లు) జట్టు బంగారు పతకం గెలుపొందింది. రోడ్జర్స్, గాట్లిన్, బాకన్, కోల్మన్‌లతో కూడిన అమెరికా (37.52 సెకన్లు) జట్టు రజతం, జపాన్ (38.04 సెకన్లు) బృందం కాంస్యం చేజిక్కించుకున్నాయి. కూలబడిన బోల్ట్‌ను సహచరులు మెక్‌లీడ్, జులియన్ ఫోర్ట్, బ్లేక్‌లు ఊరడించారు. ట్రాక్‌పై అతని వెన్నంటే నడిచి రేస్‌ను తోడుగా ముగించి వీడ్కోలు పలికించారు.

ఆ పోజు ఇక చరిత్రే...



పరుగుల చిరుతగా చరిత్రకెక్కిన బోల్ట్ రేసును విజయనాదంతో ముగించగానే 'లైట్‌నింగ్ బోల్ట్'గా రెండు చేతుల్ని ఆకాశానికెత్తి చూపించే 'టు ద వరల్డ్' పోజు ఇక చరిత్రలో కలిసిపోయింది. మైదానంలో, టీవీల్లో ఇక ప్రత్యక్షంగా కనిపించదు.

ఫలితాల జాబితాలో డీఎన్‌ఎఫ్...

రికార్డు టైమింగ్‌లతో లేదంటే విజయ బావుటాతో ఫలితం జాబితా (రిజల్ట్ షీట్)లో అగ్రస్థానంలో ఉండే బోల్ట్ బృందం తొలిసారి డీఎన్‌ఎఫ్ (డిడ్ నాట్ ఫినిష్–రేసును ముగించలేదు)తో కనబడింది.

అన్నీ స్వర్ణాలే...


ఇక్కడికి రాకముందు బోల్ట్ ఒలింపిక్స్‌లో 8 స్వర్ణాలు, ప్రపంచ చాంపియన్‌షిప్‌లో 11 పసిడి పతకాలు గెలిచాడు. ఈ సారి కాంస్యం (100 మీ.) అంతకుముందు ఒసాకా ప్రపంచ చాంపియన్‌షిప్ (2007)లో రజతాలు (200 మీ., 4X100 మీ. రిలే) గెలిచాడు. మొత్తం మీద 22 పతకాల్లో 19 బంగారు పతకాలున్నాయి.



'బోల్ట్ గాయం నన్ను బాధపెట్టింది. నేను అర్థం చేసుకోగలను. టీవీల కోసం, ఇతరత్రా హైలైట్ల కోసం మమ్మల్ని నిరీక్షించేలా చేశారు. కానీ ట్రాక్ సూట్లను విడిచి రేస్‌కు సిద్ధం కావడంతో చలి కాస్త ఇబ్బంది పెట్టింది. అలా చాలాసేపు ఉండటం ఫలితాన్ని ప్రభావితం చేసింది.'
- గాట్లిన్, రజతం నెగ్గిన అమెరికా రిలే జట్టు సభ్యుడు

"నిర్వాహకులు మమ్మల్ని అదే పనిగా నిరీక్షణలో ఉంచారు. ఇది చాలా దుర్మార్గం. వార్మప్‌లో సుదీర్ఘ నిరీక్షణ వల్లే బోల్ట్ గాయపడ్డాడు. ఎవరైనా పోటీకి సిద్ధమై ఉండి... 20 నిమిషాల వెయిటింగ్‌లో ఉంచుతారా? దీని వల్లే ఆ దిగ్గజం (బోల్ట్) సతమతమయ్యాడు. పతకం గెలవకపోవడంతో బోల్ట్ సారీ చెప్పాడు. కానీ అతను సారీ చెప్పాల్సిన అవసరం లేదు. కెరీర్‌లో అతనెంతో సాధించాడు. - జమైకన్ అథ్లెట్ యోహాన్ బ్లేక్"

యువరాజ్‌పై వేటు



న్యూఢిల్లీ: శ్రీలంకతో వచ్చే వారంలో మొదలయ్యే ఐదు వన్డేల సిరీస్, ఏకైక టి20 మ్యాచ్ కోసం 15 మంది సభ్యులతో కూడిన భారత క్రికెట్ జట్టును ఆదివారం ప్రకటించారు. ఈ రెండు జట్లలో సీనియర్ ఆటగాడు 35 ఏళ్ల యువరాజ్ సింగ్‌కు చోటు లభించలేదు. చాంపియన్స్ ట్రోఫీలో పాక్‌పై అర్ధ సెంచరీ చేసిన యువరాజ్ చివరి ఏడు వన్డేల్లో 162 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. విండీస్ పర్యటనలో చోటు దక్కించుకున్న యువ ఆటగాడు రిషభ్ పంత్‌ను తప్పించి రాహుల్‌కు చోటిచ్చారు. నలుగురు సీనియర్ బౌలర్లు షమీ, ఉమేశ్ యాదవ్, అశ్విన్, జడేజాలకు విశ్రాంతి కల్పించారు.

జట్టు: కోహ్లి (కెప్టెన్), రోహిత్ శర్మ (వైస్ కెప్టెన్), ధావన్, రాహుల్, మనీష్ పాండే, రహానే, కేదార్ జాదవ్, ధోని, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యజువేంద్ర చాహల్, బుమ్రా, భువనేశ్వర్, శార్దుల్ ఠాకూర్.

లంక అంతర్జాతీయ జట్టేనా?

సునీల్ గావస్కర్

తొలి రెండు టెస్టుల మాదిరిగానే మూడో మ్యాచ్‌లోనూ శ్రీలంక తేలిపోయింది. ప్రదర్శన పరంగా భారత్‌తో ఏ విభాగంలోనూ లంక పోటీనివ్వడంలేదు. ఒక టెస్టు మ్యాచ్‌లోని తొలి ఇన్నింగ్స్‌లో ఓ జట్టు 38 ఓవర్లు కూడా బ్యాటింగ్ చేయలేకపోతే ఆ జట్టును అంతర్జాతీయ జట్టుగా పరిగణించాల్సిన అవసరం లేదు. మందకొడిగా ఉన్న ఫ్లాట్ పిచ్‌పై రెండో ఇన్నింగ్స్‌లో శ్రీలంక ఎన్ని పరుగులు చేస్తుందనేది అప్రస్తుతం. ఆ జట్టులో అసలు పోరాట పటిమనే కనిపించడంలేదు. వారి ఆటతీరు చూస్తుంటే ఈ పోటీని టెస్టు మ్యాచ్ అనాలనిపించడంలేదు. రెండో టెస్టు రెండో

ఇన్నింగ్స్‌లో శ్రీలంక బ్యాటింగ్‌లో ఎలాంటి లోపాలు కనిపించలేదు. అయితే ఇక్కడ లంక బ్యాట్స్‌మెన్ ఆటతీరు తీసికట్టుగా ఉంది. వారి బౌలింగ్ అయితే ప్లేట్ గ్రూప్‌లోని రంజీ జట్టుతో కూడా పోల్చలేం.

మరోవైపు శిఖర్ ధావన్ మరోసారి సెంచరీ సాధించి జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ఇక హార్దిక్ పాండ్యా మెరుపు సెంచరీ సాధించి టెస్టుల్లో ఇంత అలవోకగా కూడా శతకం కొట్టొచ్చని నిరూపించాడు. లంక బౌలింగ్‌లో పదును లేకపోయినా పాండ్యా సెంచరీని తక్కువ చేసి చూడలేం. బంతితో కూడా పాండ్యా ఆకట్టుకున్నాడు. మాథ్యూస్ వికెట్‌ను తీయడంతోపాటు ఓ క్యాచ్ కూడా తీసుకొని రెండో రోజు ఆటలో హైలైట్‌గా నిలిచాడు. రవీంద్ర జడేజా సస్పెండ్ కావడంతో అతని స్థానంలో తుది జట్టులో స్థానం పొందిన కుల్దీప్ యాదవ్ తన ఎంపికకు న్యాయం చేశాడు. రెండేళ్ల క్రితం స్వాతంత్ర్య దినోత్సవం రోజున శ్రీలంక చేతిలో తొలి టెస్టులో భారత్ ఓడిపోయింది. ఈసారి మాత్రం టీమిండియా సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని కోరుకుంటున్నాను.

క్లీన్‌స్వీప్ ఇక ఖాయమే!



కెప్టెన్ కోహ్లి, ధావన్, కుల్దీప్, పాండ్యా ఉత్సాహం

సిరీస్‌లో తొలిసారి మెరుగ్గా ఆడుతున్నట్టు కనిపించిన శ్రీలంక రెండో రోజే చేతులెత్తేసింది. టి20 తరహాలో చెలరేగిన హార్దిక్ పాండ్యా వీరోచిత సెంచరీతో భారత్‌కు భారీ స్కోరును అందించగా... 'చైనామన్' కుల్దీప్ యాదవ్ (4/40) స్పిన్ మ్యాజిక్‌తో లంకను చుట్టేశాడు. ప్రస్తుతం మరో 333 పరుగులు వెనకబడిన దశలో లంక పోరాడుతుందా? లేక మూడో రోజే వైట్‌వాష్‌కు గురవుతుందా? అనేది వేచి చూడాలి.

పల్లెకెలె: శ్రీలంకతో జరుగుతున్న మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్ చేయడం ఇక లాంఛనమే అనుకోవాలి. కెరీర్‌లో మూడో టెస్టు ఆడుతున్న యువ బ్యాట్స్‌మన్ హార్దిక్ పాండ్యా (96 బంతుల్లో 108; 8 ఫోర్లు, 7 సిక్సర్లు) లంక స్పిన్నర్లపై విరుచుకుపడి తన తొలి శతకాన్ని అందుకున్నాడు. దీంతో భారత్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 122.3 ఓవర్లలో 487 పరుగులకు ఆలౌటైంది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన లంక తమ తొలి ఇన్నింగ్స్‌లో 37.4 ఓవర్లలో 135 పరుగులకే కుప్పకూలింది. భారత్‌కు 352 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. ఈ దశలో ఫాలోఆన్ కోసం బరిలోకి దిగిన లంక ఆట ముగిసేసరికి రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 19 పరుగులు చేసింది. ఇంకా మూడు రోజుల ఆట మిగిలి ఉండగా... లంక ఇన్నింగ్స్ ఓటమి తప్పించుకునేందుకు మరో 333 పరుగులు చేయాల్సి ఉంది.

ఆకాశమే హద్దుగా: రెండో రోజు భారత్ ఆటలో హార్దిక్ పాండ్యా టెయిలెండర్లను అండగా చేసుకుని వీరవిహారం చేశాడు. లంచ్ సెషన్‌లోపే సెంచరీ చేశాడు. 329/6 ఓవర్‌నైట్ స్కోరుతో ఆట ప్రారంభించిన భారత్ సాహా (16) రూపంలో త్వరగానే వికెట్ కోల్పోయింది. అయితే కుల్దీప్‌తో(26; 2 ఫోర్లు) కలిసి పాండ్యా ఎనిమిదో వికెట్‌కు 62 పరుగులు జత చేశాడు. తన తొలి అర్ధ సెంచరీని 61 బంతుల్లో చేసిన పాండ్యా... ఆ తర్వాత 25 బంతుల్లోనే మరో 50 పరుగులు చేసి తొలి సెంచరీని అందుకున్నాడు. **పుష్పకుమార వేసిన ఇన్నింగ్స్ 116వ ఓవర్లో పాండ్యా వరుసగా 2 ఫోర్లు, 3 సిక్సలు కొట్టి 26 పరుగులు సాధించాడు. దీంతో భారత్ తరపున టెస్టుల్లో ఒకే ఓవర్లో అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు.** చివర్లో ఉమేశ్‌తో కలిసి 26 బంతుల్లోనే 50 పరుగులు జత చేసిన పాండ్యా... సందకన్ బౌలింగ్‌లో అవుటయ్యాడు.

మూడో టెస్టులోనూ భారత్ జోరు

- హార్దిక్ పాండ్యా మెరుపు సెంచరీ
- శ్రీలంకకు ఫాలోఆన్
- భారత్ తొలి ఇన్నింగ్స్ 487

టప టపా వికెట్లు: తొలి ఇన్నింగ్స్‌ను ఆరంభించిన లంక వరుస విరామాల్లో వికెట్లను కోల్పోయింది. చండిమాల్ (48; 6 ఫోర్లు), డిక్‌వెలా (29; 4 ఫోర్లు) మినహా అంతా విఫలమయ్యారు.ఓపెనర్లను షమీ పెవిలియన్‌కు చేర్చగా... కుల్దీప్, అశ్విన్ స్పిన్ ఉచ్చులో మిగతా వారు విలవిల్లాడారు.

స్కోరు వివరాలు

భారత్ తొలి ఇన్నింగ్స్: ధావన్ (సి) చండిమాల్ (బి) పుష్పకుమార 119; రాహుల్ (సి) కరుణరత్నే (బి) పుష్పకుమార 85; పుజారా (సి) మాథ్యూస్ (బి) సందకన్ 8; కోహ్లి (సి) కరుణరత్నే (బి) సందకన్ 42; రహానే (బి) పుష్పకుమార 17; అశ్విన్ (సి) డిక్‌వెలా (బి) ఫెర్నాండో 31; సాహా (సి) పెరీరా (బి) ఫెర్నాండో 16; పాండ్యా (సి) పెరీరా (బి) సందకన్ 108; కుల్దీప్ (సి) డిక్‌వెలా (బి) సందకన్ 26; షమీ (సి అండ్ బి) సందకన్ 8; ఉమేశ్ నాటౌట్ 3; ఎక్స్‌ట్రాలు 24; **మొత్తం (122.3 ఓవర్లలో ఆలౌట్) 487.**

వికెట్ల పతనం: 1–188, 2–219, 3–229, 4–264, 5–296, 6–322, 7–339, 8–401, 9–421, 10–487. **బౌలింగ్:** ఫెర్నాండో 26–3–87–2; లాహిరు 23–1–104–0; కరుణరత్నే 7–0–30–0; పెరీరా 8–1–36–0; సందకన్ 35.3–4–132–5; పుష్పకుమార 23–2–82–3.

శ్రీలంక తొలి ఇన్నింగ్స్: కరుణరత్నే (సి) సాహా (బి) షమీ 4; తరంగ (సి) సాహా (బి) షమీ 5; మెండిస్ (రనౌట్) 18; చండిమాల్ (సి) రాహుల్ (బి) అశ్విన్ 48; మాథ్యూస్ ఎల్బీడబ్ల్యూ (బి) పాండ్యా 0; డిక్‌వెలా (స్టంప్డ్) సాహా (బి) కుల్దీప్ 29; పెరీరా (సి) పాండ్యా (బి) కుల్దీప్ 0; పుష్పకుమార (బి) కుల్దీప్ 10; సందకన్ (సి) ధావన్ (బి) అశ్విన్ 10; ఫెర్నాండో (బి) కుల్దీప్ 0; లాహిరు నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు 11; **మొత్తం (37.4 ఓవర్లలో ఆలౌట్) 135.**

వికెట్ల పతనం: 1–14, 2–23, 3–38, 4–38, 5–101, 6–107, 7–125, 8–125, 9–135, 10–135.


బౌలింగ్: షమీ 6.5–1–17–2; ఉమేశ్ 3.1–0–23–0; పాండ్యా 6–1–28–1; కుల్దీప్ 13–2–40–4; అశ్విన్ 8.4–2–22–2.

శ్రీలంక రెండో ఇన్నింగ్స్: 19/1 (13 ఓవర్లలో) (కరుణరత్నే బ్యాటింగ్ 12; తరంగ 7, ఉమేశ్ 1/3).

దవీందర్‌కు 12వ స్థానం

లండన్: ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో భారత క్రీడాకారుల ఫ్లాప్ షో ముగిసింది. జావెలిన్ త్రోయర్ దవీందర్ సింగ్ కంగ్, మహిళల 20 కి.మీ. రేస్‌లో కుష్‌బీర్ కౌర్ నిరాశపరిచారు. 13 మంది పోటీపడిన పురుషుల జావెలిన్ త్రో ఫైనల్లో దవీందర్ సింగ్ 12వ స్థానంలో నిలిచాడు. అతను ఈటెను 80.02 మీటర్ల దూరం విసిరాడు. 52 మంది మహిళలు బరిలోకి దిగిన 20 కి.మీ. నడకలో కుష్‌బీర్ కౌర్ 42వ స్థానంలో నిలిచింది. ఆమె గంటా 36 నిమిషాల 41 సెకన్లలో గమ్యానికి చేరింది.

రష్మీ జంటకు స్వర్ణం



అస్తానా (కజకిస్తాన్): ఆసియా షాట్‌గన్ షూటింగ్ చాంపియన్‌షిప్‌ను భారత్ స్వర్ణ పతకంతో ముగించింది. ఆదివారం చివరిరోజు హైదరాబాద్ షూటర్ రష్మీ రాథోడ్ తన భాగస్వామి మేరాజ్ అహ్మద్ ఖాన్‌తో కలిసి భారత్‌కు స్కీట్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో పసిడి పతకాన్ని అందించింది. ఫైనల్లో రష్మీ–మేరాజ్ ద్వయం 28–27తో లియా జియాంగ్‌చి–గావో జియానీ (చైనా) జోడీపై విజయం సాధించింది. సెమీఫైనల్లో రష్మీ–మేరాజ్ జంట 28–27తో వ్లాదిస్లావ్–ఓల్గా పనారినా (కజకిస్తాన్) జోడీపై గెలిచి ఫైనల్‌కు చేరింది. ఈ పోటీల్లో ఓవరాల్‌గా భారత్ ఎనిమిది పతకాలు సాధించింది.

జైపూర్‌పై గుజరాత్ గెలుపు

అహ్మదాబాద్: ప్రొ కబడ్డీ లీగ్‌లో గుజరాత్ ఫార్చూన్ జెయింట్స్ నాలుగో విజయాన్ని నమోదు చేసింది. ఆదివారం జరిగిన పోరులో గుజరాత్ 27–20తో జైపూర్ పింక్ పాంథర్స్‌పై గెలుపొందింది. గుజరాత్ తరపున సచిన్ (7), మిథున్ (4), ఫజెల్ (4) రాణించారు. పట్నా పైరేట్స్, యూపీ యోధ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ 27–27తో టైగా ముగిసింది. నేడు లీగ్‌కు విశ్రాంతి రోజు. మంగళవారం జరిగే పోటీల్లో బెంగాల్ వారియర్స్‌తో పుణేరి పల్టన్, గుజరాత్ జెయింట్స్‌తో బెంగళూరు బుల్స్ తలపడతాయి.

శ్రీవారిని దర్శించుకున్న
జస్టిస్ నాగార్జునరెడ్డి



శ్రీవారి ఆలయం వద్ద జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి. పక్కన సన్యాసినాయుడు

సాక్షి, తిరుమల: తెలుగు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి, మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఇందిరా బెనర్జీ ఆదివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం నైవేద్య విరామ సమయంలో వారు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి ఆలయానికి వచ్చారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కుకుని, అనంతరం శ్రీవారిని, వకుళమాతను దర్శించుకుని, హుండీలో కానుకలు సమర్పించారు. ఆలయాధికారులు వీరికి ప్రత్యేక దర్శనం కల్పించి, లడ్డూప్రసాదాలు అందజేశారు. జస్టిస్ నాగార్జునరెడ్డి వెంట తిరుమల ప్రొటోకాల్ జడ్జి సన్యాసినాయుడు ఉన్నారు.

❑ తిరుమల కొండ నిండింది



వరుస సెలవుల నేపథ్యంలో తిరుమల భక్తులతో కిటకిటలాడుతోంది. శనివారం 93,290 మంది, ఆదివారం 69,939 మంది శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానికి సర్వదర్శనం భక్తులకు 16 గంటలు, కాలిబాట, రూ. 300 టికెట్ల భక్తులకు 2 నుంచి 3 గంటలు పడుతోంది. హుండీ ద్వారా రూ.3.42 కోట్లు లభించాయి. - సాక్షి, తిరుమల

❑ శ్రీశైలానికి లక్ష మంది భక్తులు



శ్రీశైలం పుణ్యక్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. వరుస సెలవులు కావడంతో ఆదివారం ఉదయానికి లక్షకు పైగా భక్తులు క్షేత్రానికి వచ్చినట్లు అధికారులు అంచనా వేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా శనివారం నుంచి ఈ నెల 15 వరకు పూజావేళల్లో పలు మార్పులు చేశారు. ఉచిత దర్శనానికి 3గంటలు, ప్రత్యేక దర్శనానికి గంటన్నరకుపైగా సమయం పడుతోంది. - శ్రీశైలం

శబరి ఎక్స్‌ప్రెస్ ఏసీ బోగీలో చోరీ

సాక్షి, చెన్నై: కేరళ వెళుతున్న శబరి ఎక్స్‌ప్రెస్ ఏసీ రైలు బోగీలో ప్రయాణికుల ఆభరణాలు చోరీకి గురయ్యాయి. బాధితుల్లో మంత్రి శిద్దా రాఘవరావు బంధువు కూడా ఉన్నారు. ఘటన వివరాలను తమిళనాడు పోలీసులు ఆదివారం సాయంత్రం వెల్లడించారు. తిరువనంతపురం వెళ్తున్న శబరి ఎక్స్‌ప్రెస్ శనివారం అర్ధరాత్రి తమిళనాడులోని సేలం స్టేషన్‌కు చేరుకుంది. ఆ సమయంలో ఏసీ బోగీలో ఉన్న షర్మిల అనే మహిళతో పాటు మరికొందరు తమ బ్యాగ్‌లు కనిపించడం లేదంటూ ఫిర్యాదు చేశారు. దిండుగల్‌లో ఉంటున్న షర్మిల అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు బంధువని పోలీసులు పేర్కొన్నారు. మంత్రి ఇంట్లో ఓ కార్యక్రమానికి హాజరై తిరిగి వెళ్తుండగా ఆమె నగలు అపహరణకు గురైనట్లు చెబుతున్నారు. 40 సవర్ల నగలు చోరీకి గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మరికొందరి బ్యాగుల్లో ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్లతోపాటు మరో బోగీలో ఉన్న సికింద్రాబాద్‌కు చెందిన కవిత జేమ్స్ బాగ్ సైతం మాయం కావడంతో ఈరోడ్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాగ్‌లో 11 సవర్ల నగలు ఉన్నట్టు పేర్కొన్నారు. అయితే చోరీలు నెల్లూరు–చిత్తూరు మధ్య జరిగి ఉండొచ్చని సేలం పోలీసులు తెలిపారు. దుండగులు నెల్లూరు–చిత్తూరు స్టేషన్లలో ప్రయాణికుల మాదిరిగా ఎక్కి చోరీకి పాల్పడి పరారైనట్లు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముగ్గురు ప్రయాణికుల నుంచి అందిన ఫిర్యాదులను చిత్తూరు పోలీసులకు అందచేయాలని నిర్ణయించారు.

పిడుగుపాటుకు చీలిన తిరుమల ఘాట్ రోడ్డు



చీలిన రోడ్డు భాగాన్ని ఎర్రమట్టితో నింపిన దృశ్యం

సాక్షి, తిరుమల: తిరుమల నుంచి తిరుపతికి వచ్చే మొదటి ఘాట్‌లో పిడుగుపాటుకు రోడ్డు చీలింది. అలిపిరి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు 40 మంది ప్రయాణికులతో ఆదివారం తిరుపతి వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. కొద్దిగా వర్షం కురుస్తున్న సమయంలో బస్సుకు 20 మీటర్ల దూరంలో ఉదయం 7.50 గంటల సమయంలో రెండో కిలోమీటరు సూచికరాయి వద్ద భారీ శబ్దంతో పిడుగు పడింది. క్షణాల్లో ఆ ప్రాంతంలో దట్టమైన పొగ అలుముకోవటంతో అప్రమత్తమైన డ్రైవర్ బస్సును ఆపేశారు. పొగ తగ్గిన తరువాత రోడ్డు చీలినట్టు గుర్తించిన డ్రైవర్ ఘాట్ రోడ్డు సిబ్బందికి సమాచారం అందించారు. ఘాట్ రోడ్డు ఇంజినీర్లు వెంటనే అక్కడకు చేరుకుని చీలిన రోడ్డును పరిశీలించారు. మూడు అంగుళాల మందం, ఆరు అడుగుల పొడవు, పది అడుగుల వెడల్పు పరిమాణంలో రోడ్డు చీలినట్లు గుర్తించారు. వర్షం కురుస్తుండటంతో ఆ ప్రాంతాన్ని మెత్తని ఎర్రమట్టితో నింపారు.

46 మంది దుర్మరణం

కొండ చరియలు విరిగిపడి లోయలోకి పడిపోయిన బస్సులు.. హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం



కొండచరియలు విరిగిపడిన ప్రాంతంలో సహాయక చర్యలు చేపట్టిన భద్రతాదళాలు

సిమ్లా/నార్కట్‌పల్లి/బీబీనగర్ (భువనగిరి): భారీ వర్షాలకు హిమాచల్‌ప్రదేశ్‌లో పెను ప్రమాదం జరిగింది. హిమాచల్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన రెండు బస్సులపై భారీ కొండచరియలు విరిగిపడటంతో 46 మంది ప్రయాణికులు దుర్మరణం చెందారు. అదే సమయంలో జీపులో వెళ్తున్న తెలంగాణకు చెందిన ఇద్దరు వ్యక్తులు కూడా మృతి చెందారు. మండి–పఠాన్‌కోట్ జాతీయ రహదారి కొత్పురి వద్ద శనివారం అర్ధరాత్రి ఈ ఘోర ప్రమాదం జరిగింది. ఇప్పటివరకు 46 మృతదేహాలను వెలికితీయగా 23 మందిని గుర్తించారు. అందులో నల్లగొండ జిల్లాకు చెందిన దుబ్బాక కొండల్‌రెడ్డి (48), యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన కొంతం రాజిరెడ్డి (52) ఉన్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు ఎన్‌డీఆర్‌ఎఫ్, ఆర్మీ, పోలీసు బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి.

ఛిద్రమైన మృతదేహాలు

ఘటనా స్థలాన్ని హిమాచల్ ముఖ్య మంత్రి వీరభద్ర సింగ్ సందర్శించారు. చివరి మృత దేహం వెలికి తీసే వరకు సహాయక చర్యలు కొన సాగుతాయని ఆయన తెలిపారు. మనాలీ–కత్రా వోల్వో బస్సులో 8 మంది ప్రయాణిస్తుండగా.. ఇందులో ముగ్గురు చనిపోయారు. ఐదుగురిని కాపాడి మండి ఆసుపత్రికి తరలించారు. మనాలీ నుంచి చంబా వెళ్తున్న మరో బస్సులో 47 మంది ప్రయాణికులున్నట్లు వీరభద్ర సింగ్ వెల్లడించారు. గాయపడిన వారి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. మృతుల కుటుంబాలను పరామర్శించి సంతాపం తెలిపారు. చాలా మృతదేహాలు ఛిద్రమవటంతో గుర్తుపట్టడం కష్టంగా మారింది. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం అందిస్తామని వీరభద్ర సింగ్ ప్రకటించారు. ఈ ఘటనతో రహదారిలో రాకపోకలు నిలిపివేశారు. దీంతో ఇరువైపులా వందలాది వాహనాలు నిలిచిపోయాయి. హిమాచల్‌లో గతంలోనూ రెండుసార్లు ఈ తరహా ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. 1988లో సిమ్లా జిల్లా మతియానాలో కొండచరియలు పడి 45 మంది, 1994లో కులు జిల్లా లుగ్గార్ హాతీలో 42 మంది ప్రయాణికులు మృత్యువాత పడ్డారు.

ప్రధాని సంతాపం

హిమాచల్ ప్రమాదంపై ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. 'మండి ఘటన చాలా బాధాకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ప్రమాదంలో గాయపడిన వారు వెంటనే కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. ఆ రాష్ట్రానికి అవసరమైన సహాయాన్ని చేసేందుకు సిద్ధంగా ఉన్నాం' అని మోదీ ట్వీట్ చేశారు.

టీ విరామం కోసం ఆపగా..

ఓ బస్సు మనాలి నుంచి కాత్రాకు, మరో బస్సు మనాలి నుంచి చంబాకు వెళుతున్న క్రమంలో శనివారం అర్ధ రాత్రి టీ విరామం కోసం కొత్పురి వద్ద ఆపారు. ఈ సమయంలో వీటిపై భారీ కొండచరియలు విరిగిపడటంతో ఈ బస్సులు 800 మీటర్ల లోతునున్న లోయలో పడ్డాయి. చుట్టుపక్కన ఉన్న పలు వాహనాలు, ఇళ్లు కూడా ఈ ఘటనలో ధ్వంసమయ్యాయి.

ఆఫీసు పనిపై వెళ్లి..



రాజిరెడ్డి (ఫైల్)



కొండల్‌రెడ్డి (ఫైల్)

నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం ఔరవాణికి చెందిన దుబ్బాక కొండల్ రెడ్డి (48), యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం జంపల్లికి చెందిన కొంతం రాజిరెడ్డి (52).. హైదరాబాద్‌లోని సుశీ హైటెక్ కంపెనీలో మేనేజర్లు. ఆఫీసు పనిలో భాగంగా హిమాచల్ ప్రదేశ్‌కు వెళ్లారు. ఈ నేపథ్యంలో వీరు ప్రయాణిస్తున్న జీపుపై కొండచరియలు పడ్డాయి. జీపు లోయలో పడిపోయింది. ఘటనలో కొండల్‌రెడ్డి, రాజిరెడ్డి మృతి చెందారు. రాజిరెడ్డి మృతదేహాన్ని ఆదివారం ఎల్‌బీనగర్‌లోని ఆయన నివాసానికి తరలించారు. కొండల్‌రెడ్డి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చేందుకు మూడు రోజులు పడుతుందని కుటుంబీకులు చెప్పారు.



రెండు గ్రాముల బంగారంతో ఎర్రకోట

సాక్షి, చెన్నై: తమిళనాడులోని చిదంబరానికి చెందిన స్వర్ణకారుడు రెండు గ్రాముల బంగారంతో బుల్లి ఎర్రకోటను తయారుచేసి దేశభక్తిని చాటుకున్నాడు. చిదంబరంలోని విశ్వనాథన్ పిళ్లై వీధికి చెందిన జయపాల్ పత్తర్ కుమారుడు జె.ముత్తుకుమరన్ (36) నగల వ్యాపారం చేస్తున్నాడు. అలాగే అతి తక్కువ బంగారంతో సూక్ష్మ ఆకృతులను తయారు చేస్తూ ఆకట్టుకుంటున్నాడు. భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 2.150 గ్రాముల బంగారంతో ఢిల్లీలోని రెడ్ ఫోర్ట్ నమూనా తయారుచేశాడు. ఒక సెంటీ మీటర్ ఎత్తు, 1.5 సెంటీ మీటర్ వెడల్పు గల ఈ నమూనాను ఐదు రోజులు శ్రమించి రూపొందించినట్టు ముత్తుకుమరన్ ఆదివారం తెలిపాడు.

ఆల్కహాల్ వల్లే మనుగడ



లండన్: గడ్డ కట్టిన నదుల్లో గోల్డ్ ఫిష్ ఏ విధంగా మను గడ సాధిస్తోందన్న ప్రశ్నకు యూనివర్సిటీ ఆఫ్ ఓస్లో, యూనివర్సిటీ ఆఫ్ లివర్ పూల్ శాస్త్రవేత్తల బృందం సమాధానం కనుగొంది. సాధార ణంగా గడ్డ కట్టిన నదుల్లో ఆక్సిజన్ లభించకపోవటం వల్ల వెన్నెముక గల జీవాలు వెంటనే మరణిస్తాయి. కానీ గోల్డ్ ఫిష్, క్రూసియన్ కార్ప్ చేపలు మాత్రం 5 నెలలు జీవి స్తాయి. గోల్డ్ ఫిష్, క్రూసియన్ కార్ప్ శరీరంలో రెండు సెట్ల ఎంజైములు ఉన్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. మొదటి ఎంజైమ్ ఇతర జీవుల్లో పనిచేసే మాదిరిగానే పనిచేస్తుంది. రెండో సెట్ మాత్రం ఆక్సిజన్ లేనప్పుడు లాక్టిక్ యాసిడ్‌ను ఇథనాల్‌గా మార్చి మొప్పలు ద్వారా బయటకు పంపుతాయి. ఇలా చేయటం వల్ల వాటి శరీరంలో లాక్టిక్ యాసిడ్ అధికంగా ఉత్పత్తి కాకుండా ఉంటుంది. ఇది 80లక్షల ఏళ్ల క్రితమే గోల్డ్ ఫిష్‌లో చోటు చేసుకుంది.

రెడ్ వైన్‌తో రోగ నిరోధక శక్తి



వాషింగ్టన్: మీకు రోజు టీ, రెడ్ వైన్ వంటి పానియాల ను తాగే అలవాటు ఉందా? అయితే వ్యాధికారిక వైరస్ లు మీ దరికి చేరే అవకాశం లేదని తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఈ పానియాల్లో ఉండే ఓ మిశ్రమం మనుషుల్లో వ్యాధి నిరోధక శక్తిని పెం చుతుందని వాషింగ్టన్ యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తలు చెబుతున్నారు. మనిషి శరీరంలోని చిన్న పేగుల్లో ఉండే సూక్ష్మజీవులు కేవలం ఆహారాన్ని జీర్ణం చేస్తాయి. తీవ్రమైన వైరస్‌ల నుంచి కూడా రక్షణ కల్పిస్తాయని పరిశోధకులు గుర్తించారు. ఈ సూక్ష్మజీవులు ఫ్లావనాయిడ్స్‌గా పిలిచే కొన్ని మిశ్రమ సమ్మేళాలను విచ్ఛిన్నం చేసి ఈ 'ఫ్లూ'ల బారి నుంచి కాపాడతాయన్నారు. ఫ్లావనాయిడ్స్ మనం తీసుకునే రోజువారి ఆహారంలో భాగమై ఉంటాయని, అలాగే టీ, రెడ్ వైన్, బ్లూబెర్రిస్‌లో ఇవి సమృద్ధిగా ఉంటాయన్నారు.

పెద్ద కేసా.. పెండింగే..

- పాత కేసులపైనే సీఐడీ సమీక్షలు
- కీలక కేసులపై ఉదాసీనత
- పెండింగ్‌లో 1,350 కేసులు
- అధికారుల కొరత అంటున్న సీఐడీ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర పోలీస్ శాఖకు సీఐడీ విభాగం కీలకమైనది. ఎన్నో సంచలన కేసులు విచారించింది. ప్రభుత్వానికి ఏసీబీ ఓ చేతిలాంటిదైతే.. సీఐడీ మరో చేయి. అలాంటి సీఐడీ ఇప్పుడు నీరసపడింది. గడిచిన మూడేళ్లలో సంచలన కేసుల దర్యాప్తు ప్రారంభించిన ఈ విభాగం.. వాటిని తుదిదశకు చేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏళ్ల నాటి కేసులపై నిత్యం సమీక్షలు నిర్వహిస్తున్న ఆ శాఖాధికారులు, కీలక కేసులపై మాత్రం ఉదాసీనత ప్రదర్శిస్తున్నారు. పాత కేసుల బూజు దులపడం అవసరమే అయినా కీలక కేసులను పెండింగ్‌లో పెట్టడంపై సర్వత్రా చర్చ జరుగుతోంది.



ఏళ్లుగా ఉత్తర ప్రత్యుత్తరాలే..

రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ సీఐడీకి 1,350 పెండింగ్ కేసులు కేటాయించారు. వీటిలో ఎక్కువగా ఆర్థిక నేరాలున్నాయి. ఈ కేసుల్లో పలు విభాగాలకు ఏళ్లుగా ఉత్తర ప్రత్యుత్తరాలు తప్ప దర్యాప్తులో సాధించిన పురోగతి లేదు. పెండింగ్ కేసులపై వివరణ కోరగా సీఐడీలో తీవ్రమైన అధికారుల కొరత ఉందని, అందుకే దర్యాప్తు ముందుకు సాగడం లేదని ఆ విభాగం అధికారులు చెబుతున్నారు.

'ఇళ్ల పథకం' కేసు మూడేళ్లుగా..

గృహ నిర్మాణ శాఖలో భారీ అవినీతి జరిగిందని ఇందిరమ్మ ఇళ్ల పథకంపై రాష్ట్ర విభజన జరిగిన కొత్తలో సీఐడీ విచారణ ప్రారంభించింది. మూడేళ్లు గడిచినా ఒక్క వ్యక్తిని గానీ, అధికారిని గానీ అరెస్టు కాదు కదా.. అదుపులోకి తీసుకొని ప్రశ్నించిన దాఖలాల్లేవు. అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్‌ఎఫ్) నిధుల్లో భారీగా పక్కదారి పట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వమే విచారణకు ఆదేశించింది. 2014 నవంబర్‌లో పట్టాలెక్కిన కేసు దర్యాప్తు ఇంకా తుదిదశకు చేరలేదు. ఇక ఎంసెట్–2 ప్రశ్నపత్రం లీకేజీలో బ్రోకర్లు, సూత్రధారులను అరెస్టు చేసిన సీఐడీ.. కేసులో అధికారుల పాత్రపై పూర్తి విచారణ చేయలేకపోయింది. బోధన్ కమర్షియల్ ట్యాక్స్ స్కాంలో చిన్న చిన్న చేపలను వలవేసి పట్టిన సీఐడీ అధికారులు.. అసలు నిందితులను వదిలేశారని ఆరోపణలున్నాయి. ప్రధాన నిందితుడు శివరాజుతో కలసి లబ్ధి పొందిన డీలర్లు, రైస్ మిల్లర్లు, ఇతరత్రా ప్రముఖులను సీఐడీ విచారించలేకపోయిందని, ఇందుకు పై స్థాయి నుంచి ఒత్తిళ్లున్నాయన్న వార్తలు వినిపించాయి. ఇలా కీలక కేసుల్లో దర్యాప్తుపై కనీసం చార్జిషీట్‌కు కూడా వెళ్లలేని దుస్థితిలో సీఐడీ ఉందని ప్రచారం సాగుతోంది.

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director, on behalf of Jagati Publications Limited, Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034,
Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Survey No. 127, Plot No. 12, Mallapur Village, Nacharam, Medchal District. Editor: V. Murali, Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.